ముక్తాప్రవాళసికతాः స్ఫాటికాంతరకుట్టిమాः।
కాంచనైస్తరుభిశ్చిత్రైः తీరజైరుపశోభితాः। 23

ఫుల్లపద్మోత్పలవనాः చక్రవాకోపకూజితాः।
నత్యూహరుతసంఘుష్టా హంససారసనాదితాः। 24

దీర్ఘాభిర్ద్రుమయుక్తాభిः సరిద్భిశ్చ సమంతతः।
అమృతోపమతోయాభిः శివాభిరుపసంస్కృతాः। 25

లతాశతైరవతతాः సంతానకుసుమావృతాः।
నానాగుల్మావృతఘనాः కరవీరకృతాంతరాः। 26

తతోఽంబుధరసంకాశం ప్రవృద్ధశిఖరం గిరిమ్।
విచిత్రకూటం కూటైశ్చ సర్వతः పరివారితమ్। 27

శిలాగృహైరవతతం నానావృక్షైస్సమావృతమ్।
దదర్శ హరిశార్దూలో రమ్యం జగతి పర్వతమ్। 28

దదర్శ చ నగాత్ తస్మాత్ నదీం నిపతితాం కపిः।
లంకాదివ సముత్పత్య ప్రియస్య పతితాం ప్రియామ్। 29

జలే నిపతితాగ్రైశ్చ పాదపైరుపశోభితామ్।
వార్యమాణామివ క్రుద్ధాం ప్రమదాం ప్రియబంధుభిः। 30

పునరావృత్తతోయాం చ దదర్శ స మహాకపిः।
ప్రసన్నామివ కాంతస్య కాంతాం పునరుపస్థితామ్। 31

తస్యాఽదూరాత్ సపద్మిన్యో నానాద్విజగణాయుతాः।
దదర్శ హరిశార్దూలో హనూమాన్ మారుతాత్మజः। 32

ఆ దిగుడుబావుల అడుగు భాగములు స్ఫటికశిలలతో నిర్మితములై యుండెను. వాటిపై ఇసుకకు మాఱుగా ముత్యములు, పగడములు విలసిల్లుచుండెను. వాటితీరముల యందు కాంచన వృక్షములు (సంపెంగలు, పొన్నలు) మొదలగు అద్భుతములైన వృక్షములుశోభిల్లుచుండెను. ఆసరస్సులు బాగుగా వికసించినకమలములతోను, కలువలతోను భాసిల్లుచుండెను. చక్రవాకముల కూజితములతోను, వానకోయిలల కలకలములతోను, హంసల నాదములతోను, బెగ్గురుపక్షులధ్వనులతోను ఒప్పుచుండెను. ఆ దిగుడు బావులకు నలుదెసల చిన్నచిన్న కాల్వలు గలవు. ఆ కాల్వలదఱులపై ఎత్తైనవృక్షములు గలవు. వాటియందలి జలములు అమృతతుల్యములు. ఆ కాల్వలు మంగళకరములు, అలంకృతములు. ఆ బావుల పరిసరములు అసంఖ్యాకములైన లతలతోను, కల్పవృక్ష పుష్పములతోను, వివిధములగు పొదలతోను, గన్నేరు చెట్లతోను వ్యాప్తములైయుండెను. (22-26)

పిమ్మట కపీశ్వరుడు మేఘములను తాకుచున్న ఎత్తైన శిఖరముగల పర్వతమును జూచెను. ఆ పర్వతమునందు పెక్కుగుహలు ఏర్పడియుండెను. అది వివిధ వృక్షములతో శోభిల్లుచుండెను. ఆపర్వతము రమ్యాతిరమ్యమైనది. (27-28)

ఆ కొండనుండిక్రిందికి ప్రవహించుచున్న ఒకనదిని హనుమంతుడుదర్శించెను. అనది ప్రణయకుపితయైన ప్రియురాలు ప్రియునియొడినుండి తటాలున దిగిపోవుచున్నట్లుగాఒప్పుచుండెను. కుపితయైన ఆ ప్రమదను తమచేతులతోఅడ్డగించి వారించుచున్న ప్రియ (సఖులవలె)బంధువులవలె, నదీతీరమునగల చెట్లకొమ్మలు జలములను తాకునంతగా వంగి, ప్రవాహమును అడ్డగించుచున్నవాయనునట్లు శోభిల్లుచుండెను. ప్రియ సఖులువారించి నచ్చజెప్పగా ప్రసన్నురాలై తనప్రియుని జేరుటకు వెనుదిరిగిన కాంతవలె దారిమరల్చుకొని పర్వతాభిముఖముగా ప్రవహించుచున్న పునరావృతమైన నదిని ఆకపివరుడు మఱల గాంచెను. (29-31)

హరిప్రవరుడైన వాయునందనుడు ఆ పర్వత సమీపమున వివిధములగు పక్షులగుంపులతో గూడిన పద్మసరస్సులనుగాంచెను. (32)

కృత్రిమాం దీర్ఘికాం చాపి పూర్ణాం శీతేన వారిణా।
మణిప్రవరసోపానాం ముక్తాసికతశోభితామ్। 33

వివిధైర్మృగసంఘైశ్చ విచిత్రాం చిత్రకాననామ్।
ప్రాసాదైస్సుమహద్భిశ్చ నిర్మితైర్విశ్వకర్మణా। 34

కాననైః కృత్రిమైశ్చాపి సర్వతస్సుమలంకృతామ్।
యే కేచిత్ పాదపాస్తత్ర పుష్పోపగఫలోపగాః। 35

సచ్ఛత్రాస్సవితర్దికాః సర్వే సౌవర్ణవేదికాః।
లతాప్రతానైర్బహుభిః పర్ణైశ్చ బహుభిర్వృతామ్। 36

కాంచనీం శింశుపామేకాం దదర్శ హరియూథపః।
వృతాం హేమమయీభిస్తు వేదికాభిస్సమంతతః। 37

సోఽపశ్యద్భూమిభాగాంశ్చ నగప్రస్రవణాని చ।
సువర్ణవృక్షానపరాన్ దదర్శ శిఖినస్నిభాన్। 38

తేషాం ద్రుమాణాం ప్రభయా మేరోరివ దివాకరః।
అమన్యత తదా వీరః కాంచనోఽస్మీతి వానరః। 39

తాం కాంచనైస్తరుగణైః మారుతేన చ వీజితామ్।
కింకిణీశతనిర్ఘోషాం దృష్ట్వా విస్మయమాగమత్। 40

స పుష్పితాగ్రాం రుచిరాం తరుణాంకురపల్లవామ్।
తామారుహ్య మహాబాహుః శింశుపాం పర్ణసంవృతామ్। 41

ఇతో ద్రక్ష్యామి వైదేహీం రామదర్శనలాలసామ్।
ఇతశ్చేతశ్చ దుఃఖార్తాం సంపతంతీం యదృచ్ఛయా। 42

అశోకవనికా చేయం దృఢం రమ్యా దురాత్మనః।
చంపకైశ్చందనైశ్చాపి వకుళైశ్చ విభూషితా। 43

అచట శీతలజలములతోనిండిన ఒకదీర్ఘికను (సరస్సును) అతడుచూచెను. అది మణిమయ సోపానములతోనూ, ముక్తాసికతములతోను శోభిల్లుచుండెను. దానిసమీపమున వివిధమృగసమూహములతో గూడి, ఆశ్చర్యమునుగొలుపు విచిత్రవనములుండెను, విశ్వకర్మచే నిర్మితములైన మహాప్రాసాదములు విలసిల్లుచుండెను. అది విచిత్రములైన వనములతో అన్ని వైపులయందును చక్కగా అలంకృతమై యుండెను. అచటి వృక్షములలో కొన్నిపుష్పసలభరితములై యుండెను. అవి పెక్కులతావితానములతో బంగారువేదికలతో ఒప్పుచుండెను. అచట హనుమంతుడు ఒక శింశుపా వృక్షమునుజూచెను. దానిచుట్టును దట్టముగా ఆకులు లతలుఅల్లుకొనియుండెను. అదిబంగారు వేదికలతో పరివృతమైయుండెను. (33-37)

అచటివివిధప్రదేశములను, కొండలను, సెలయేళ్లను, అగ్నికాంతులనువిరజిమ్ము బంగారువన్నెగల ఇతర వృక్షములను హనుమంతుడు దర్శించెను. (38)

మేరుపర్వత(సువర్ణ)ప్రభలతో ప్రకాశించు సూర్యునివలె, ఆ బంగారువన్నెల చెట్లకాంతులమధ్య విరాజిల్లు మారుతి తనను బంగారుదేహముగలవానినిగా భావించుకొనెను.(39)

ఆ శింశుపావృక్షమునకు చుట్టును కాంచనతరువులు గలవు. ఆ శింశుపావృక్షమునకు చిఱుగంటలు అమర్చబడి యుండెను. వాయుప్రసారమునకు కదలుచున్న ఆగంటలు నిర్విరామముగా ధ్వనించుచుండెను. అట్టి ఆ దృశ్యమును గాంచి హనుమంతుడు ఆశ్చర్యపడెను. (40)

ఆశింశుపావృక్షముయొక్క కొమ్మలపై పుష్పములు విరబూసియుండెను. అదిచక్కనిమొగ్గలతో చిగుళ్లతో మనోహరముగా ఉండెను. దట్టమైనఆకులతో అలరారుచున్న ఆ శింశుపావృక్షమునెక్కి మారుతి ఇట్లు తలంపసాగెను.(41)

దుఃఖార్తయై, రామునిదర్శించుటకై ఎదురుతెన్నులు చూచుచు, ఇటునటు సంచరించెడి వైదేహి దైవవశమున ఇటువచ్చినచో ఆమెను నేను చూచెదను. (42)

దుర్మార్గుడైన రావణుని ఈ అశోకవనము సంపెంగ చెట్లతో, చందనవకుళవృక్షములతో అలంకృతమై యుండుట వలన ఇది వర్ణనాతీతమై రమ్యముగా నున్నది. (43)

ఇయం చ నళినీ రమ్యా ద్విజసంఘనిషేవితా।
ఇమాం సా రామమహిషీ నూనమేష్యతి జానకీ। 44

పక్షిగణములచేసేవింపబడుచున్న ఈపద్మ సరస్సుగూడ మిక్కిలిమనోహరముగానున్నది. కనుక శ్రీరామపత్నియైన జానకి (పతియెడబాటువలన కలిగినతాపమును ఉపశమింప జేసికొనుటకై) ఈచల్లని ప్రదేశమునకు తప్పక రాగలదు. (44)

సా రామా రామమహిషీ రాఘవస్య ప్రియా సతీ।
వనసంచారకుశలా ధ్రువమేష్యతి జానకీ। 45

సీతాదేవి శ్రీరామునకుప్రాణప్రియమైనది. ఆమె వనసంచారముసదక్షురాలు. సాధ్వియైనఆ జానకి ఇచటికి వచ్చుటనిశ్చయము. (45)

అథవా మృగశాబాక్షీ వనస్యాస్య విచక్షణా।
వనమేష్యతి సాఽఽర్యేహ రామచింతానుకర్శితా। 46

అందమైననేత్రములుగలదియు, శ్రీరామునిధ్యాసతో కృశించినదియు, ఈవనవిషయములను బాగుగా ఎఱింగినదియు, పూజ్యురాలునుఐనఆసీతాదేవి ఈ వనమునసంచరించుచు ఇచటికితప్పకరాగలదు. (46)

రామశోకాభిసంతప్తా సా దేవీ వామలోచనా।
వనవాసే రతా నిత్యమ్ ఏష్యతే వనచారిణీ। 47

శ్రీరామునికై పరితపించుచున్నదియు, పదునాల్గు సంవత్సరములపాటు నిత్యము వనవాసనియమములను పాటించుచున్నదియుఐన ఆ వామలోచన (సీతాదేవి) ఇచ్చటికి తప్పక రాగలదు. (47)

వనేచరాణాం సతతం మానం స్పృహయతే పురా।
రామస్య దయితా భార్యా జనకస్య సుతా సతీ। 48

జనకసుతయు, శ్రీరామునిప్రియపత్నియుఐన సీతాసాధ్వి లోగడ ఎల్లప్పుడును వనచరులయెడ ఎంతగానో ఆదరాభిమానములను చూపుచుండెడిది. (48)

సంధ్యాకాలమనాశ్యామా ధ్రువమేష్యతి జానకీ।
నదీం చేమాం శివజలాం సంధ్యార్థే వరవర్ణినీ। 49

శ్రేష్ఠమైనదేహము గలదియు, అక్షయయౌవన సంపన్నురాలును, ప్రాతస్సంధ్యాకాలమును గమనించునదియుఐన జానకి పవిత్రజలములుగల ఈ నదీతీరమునకు స్నానధ్యానాదులకై తప్పకవచ్చును. (49)

తస్యాశ్చాప్యనురూపేయమ్ అశోకవనికా శుభా।
శుభా యా పార్థివేంద్రస్య పత్నీ రామస్య సమ్మతా। 50

రాజశ్రేష్ఠుడైనశ్రీరామచంద్రునకు ప్రాణతుల్యయైన సీతాదేవి మిక్కిలి శుభలక్షణములుగలది. మంగళప్రదమైన, ఈఅశోకవనము ఆమె ఉనికికి అన్ని విధములుగతగినట్టిది. (50)

యది జీవతి సా దేవీ తారాధిపనిభాననా।
ఆగమిష్యతి సాఽవశ్యమ్ ఇమాం శివజలాం నదీమ్। 51

చంద్రబింబాననయైన ఆదేవి బ్రతికియున్నచో పవిత్ర జలములుగల ఈ నదికడకు తప్పకరాగలదు. (51)

ఏవం తు మత్వా హనుమాన్ మహాత్మా
ప్రతీక్షమాణో మనుజేంద్రపత్నీమ్।
అవేక్షమాణశ్చ దదర్శ సర్వం
సుపుష్పితే పర్ణఘనే నిలీనః। 52

మహాత్ముడైన హనుమంతుడు ఇట్లుఆలోచించి, శ్రీరామపత్నిదర్శననునకై నిరీక్షించుచు, బాగుగా పుష్పించియున్న దట్టమైనఆకులమధ్యదాగినవాడై నలువైపుల పరికించిపరికించి చూడసాగెను. (52)

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే సుందరకాండే చతుర్దశస్సర్గః *(14)*

వాల్మీకిమహర్షి విరచితమై ఆదికావ్యమైన శ్రీమద్రామాయణమునందలి సుందరకాండమునందు ఇది పదునాల్గవ సర్గము.

-- * * * --

15. పదునైదవ సర్గము

వనశోభను పరిశీలించిచూచుచు, హనుమంతుడు ఒక చైత్య ప్రాసాదముకడ దీనయైయున్న సీతనుచూచుట, గుర్తించుట, సంతోషపడుట.

స వీక్షమాణస్తత్రస్థో మార్గమాణశ్చ మైథిలీమ్।
అవేక్షమాణశ్చ మహీం సర్వాం తామన్వవైక్షత। 1

సంతానకలతాభిశ్చ పాదపైరుపశోభితామ్।
దివ్యగంధరసోపేతాం సర్వతస్సమలంకృతామ్। 2

తాం స నందనసంకాశాం మృగపక్షిభిరావృతామ్।
హర్మ్యప్రాసాదసంబాధాం కోకిలాకులనిస్వనామ్। 3

కాంచనోత్పలపద్మాభిః వాపీభిరుపశోభితామ్।
బహ్వాసనకుథోపేతాం బహుభూమిగృహాయుతామ్। 4

సర్వర్తుకుసుమై రమ్యాం ఫలవద్భిశ్చ పాదపైః।
పుష్పితానామశోకానాం శ్రియా సూర్యోదయప్రభామ్। 5

ప్రదీప్తామివ తత్రస్థో మారుతిస్సముదైక్షత।
నిష్పత్రశాఖాం విహగైః క్రియమాణామివాసకృత్। 6

వినిష్పతద్భిశ్చతశః చిత్రైః పుష్పావతంసకైః।
ఆమూలపుష్పనిచితైః అశోకైశ్శోకనాశకైః। 7

పుష్పభారాతిభారైశ్చ స్పృశద్భిరివ మేదినీమ్।
కర్ణికారైః కుసుమితైః కింశుకైశ్చ సుపుష్పితైః। 8

అశోకవృక్షముసైచేరియున్న ఆహనుమంతుడు సీతాదేవి దర్శనమునకై ఎదురుచూచుచు, ఆ ప్రదేశము నంతయు పరికించుచు అశోకవనమును పాకల్యముగా కలయజూచెను.(1)

ఆ అశోకవనము లతాలంకృతములైన కల్పవృక్షముల తోడను, ఇతర పాదపములతోడను శోభిల్లుచుండెను. ఆ వనమునందు ఎల్లెడల దివ్యగంధరసములు గుబాళించు చుండెను. అది అంతటను శోభలనువెలార్చుచుండెను. మృగములతో, పక్షిగణములతోనిండి, ఇంద్రుని నందనవన సదృశమై యొప్పుచుండెను. అచట హర్మ్యములు, ప్రాసాదములు క్రిక్కిరిసియుండెను. కోకిలలు మధుర స్వరములతో పీనులవిందు గావించుచుండెను. అచటి దిగుడుబావులు సంపెంగలతో, కలువలతో, కమలములతో శోభిల్లుచుండెను. అక్కడక్కడ పలువిధములైన ఆసనములు, ఆస్తరణములు ఏర్పఱచబడియుండెను. అచటపెక్కు భూగృహములు దర్శనమిచ్చుచుండెను. అన్ని ఋతువుల యందును అచటి వృక్షములు పుష్పఫల భరితములై విలసిల్లుచుండుటచే అది మిక్కిలి మనోహరమై యుండెను. విరబూసిన అశోకవృక్షముల శోభలతో ఆవనము ఉదయ సూర్యకాంతులను విరజిమ్ముచున్నదానివలె ఒప్పుచుండెను. వందలకొలది పక్షులు సదేపదే చెట్లపైవచ్చివ్రాలుచుండుట వలన ఆ కొమ్మలపై పక్షులు తప్ప ఆకులే లేవన్నట్లుండెను. ఆ పక్షులు పుష్పములను ముక్కులగఱచుకొని, ఎగిరి పోవుచుండగా అవి చిత్రములైనపూవులతో అలంకరింప బడినట్లుండెను. ఈ విధముగా పక్షులు చెట్లపై వ్రాలుచుండుటను, అచటినుండిఎగిరిపోవుటను హనుమంతుడు చూచెను. ఆమూలాగ్రముగా వ్యాపించిన అశోకవృక్షములు చూచువారి శోకములనుహరించి వేయుచుండెను. తలకుమించిన పూల బరువులచేవంగి నేలను స్పృశించుచున్నట్లుఉన్న గన్నేరుచెట్లతోను, బాగుగా విరబూసిన మోదుగుచెట్లతోను విరాజిల్లుచున్న ఆ అశోకవనమును అచటనున్న మారుతి కలయజూచెను.(2-8)

స దేశ: ప్రభయా తేషాం ప్రదీప్త ఇవ సర్వత:।
పున్నాగాస్సప్తవర్ణాశ్చ చంపకోద్దాలకాస్తథా। 9

వివృద్ధమూలా బహవ: శోభంతే స్మ సుపుష్పితా:।
శాతకుంభనిభా: కేచిత్ కేచిదగ్నిశిఖోపమా:। 10

నీలాంజననిభా: కేచిత్ తత్రాఽశోకాస్సహప్రభ:।
నందనం విబుధోద్యానం చిత్రం చైత్రరథం యథా। 11

అతివృత్తమివాచింత్యం దివ్యం రమ్యం శ్రియావృతమ్।
ద్వితీయమివ చాకాశం పుష్పజ్యోతిర్గణాయుతమ్। 12

పుష్పరత్నశతైశ్చిత్రం పంచమం సాగరం యథా।
సర్వర్తుపుష్పైర్నిచితం పాదపైర్మధుగంధిభి:। 13

నానానినాదైరుద్యానం రమ్యం మృగగణైర్ద్విజై:।
అనేకగంధప్రవహం పుణ్యగంధం మనోరమమ్।
శైలేంద్రమివ గంధాఢ్యం ద్వితీయం గంధమాదనమ్। 14

అశోకవనికాయాం తు తస్యాం వానరపుంగవ:।
స దదర్శావిదూరస్థం చైత్యప్రాసాదముచ్ఛ్రితమ్। 15

మధ్యే స్తంభసహస్రేణ స్థితం కైలాసపాండురమ్।
ప్రవాళకృతసోపానం తప్తకాంచనవేదికమ్। 16

ముష్ణంతమివ చక్షూంషి ద్యోతమానమివ శ్రియా।
విమలం ప్రాంశుభావత్వాత్ ఉల్లిఖంతమివాంబరమ్। 17

ఆ వనప్రదేశమంతయును వృక్షములశోభచే తేజోమయమై యొప్పుచుండెను. బాగుగాలావెక్కిన బోదెలుగల అసంఖ్యాకములైన పున్నాగవృక్షములు, ఏడాకులఅరటిచెట్లు, సంపెంగలు, విరిగిచెట్లు పుష్పభరితములైశోభిల్లుచుండెను. వేలకొలదిగానున్న ఆ అశోకవృక్షములలో కొన్నిబంగారువన్నెలతోడను, మఱికొన్ని అగ్నికాంతులతోడను, ఇంకనుకొన్ని నీలవర్ణములతోడను, కాటుకరంగులతోడను రాజిల్లుచుండెను. అది దివ్యమైన నందనోద్యానమువలెను, ఆశ్చర్యమునుగొలుపు చైత్రరథము (కుబేరుని ఉద్యానవనము) రీతి విలసిల్లుచుండెను. (9-11)

అంతేగాదుఆవనము నందనోద్యానము, చైత్రరథముల కంటెను ఉత్కృష్టమైవిలసిల్లుచుండెను. అది ఊహాతీతమై, దివ్యమై, మనోహరమై, బహువిధశోభలకు నెలవై, నక్షత్రముల వలె మిలమిలలాడు పుష్పములతో తేజరిల్లుచు మఱియొక ఆకాశమువలె అలరారుచుండెను. (12)

అసంఖ్యాకములైనపుష్పములనెడి రత్నములతోగూడిన ఆ వనము లంకచుట్టునుగల నాలుగుసముద్రములకు తోడుగా ఐదవరత్నాకరమువలె రాజిల్లుచుండెను. అక్కడి వృక్షములు ఆఱు ఋతువులలోను పుష్పించుచు కమ్మని సువాసనలను వెదజల్లుచుండెను. నానావిదములైన మృగములశబ్దములతోను, పక్షుల కూజితములతోడను అది మిక్కిలి రమ్యముగానుండెను, సువాసనలతోగూడి, బహువిధములైన పరిమళములను వెదజల్లుచు మనోహరమైన ఆవనము సుగంధభరితమై రెండవ గంధ మాదనపర్వతమువలె ఒప్పుచుండెను. (13-14)

ఆ అశోకవనమునందు తానున్నప్రదేశమునకు సమీపమున ఎత్తైన ఒకచైత్యప్రాసాదమును ఆ వానరోత్తముడు గాంచెను. వేయిస్తంభములతో నిర్మితమైన ఆ ప్రాసాదము కైలాసమువలె ధవళకాంతుల నీనుచుండెను. పగడములు పొదిగిన సోపానములతో, మేలిమిబంగారువేదికలతో ఆ ప్రాసాదము మనోజ్ఞములైన కాంతులను ప్రసరింపజేయుచు కన్నులకు మిఱుమిట్లు గొల్పుచుండెను. ఇంకను అది (ప్రాసాదము) నిర్మలమై అత్యున్నతమై ఆకాశమును తాకుచున్నట్లుండెను. (15-17)

తతో మలినసంవీతాం రాక్షసీభి స్సమావృతామ్। 18

ఉపవాసకృశాం దీనాం నిశ్శ్వసంతీం పున: పున:।
దదర్శ శుక్లపక్షాదౌ చంద్రరేఖామివామలామ్। 19

ఇంతలో హనుమంతుడు మలినవస్త్రములను ధరించిన ఒకస్త్రీనిచూచెను. ఆమెచుట్టును రాక్షసస్త్రీలు చేరియుండిరి. ఆమె ఉపవాసములచే కృశించినదై, శుక్లపక్ష ప్రారంభమునందలి నెలవంకవలె స్వచ్ఛముగానుండెను. ఆ అమలాంగి దీనురాలై, మాటిమాటికిని నిట్టూర్పులు విడుచుచుండుటను అతడుగమనించెను. (18-19)

మందప్రఖ్యాయమానేన రూపేణ రుచిరప్రభామ్।
పినద్ధాం ధూమజాలేన శిఖామివ విభావసోః। 20

పీతేనైకేన సంవీతాం క్లిష్టేనోత్తమవాససా।
సపంకామనలంకారాం విపద్మామివ పద్మినీమ్। 21

జాజ్వల్యమానముగా ప్రకాశించుచున్న అగ్నిజ్వాలను పొగ కప్పివేసినప్పుడు దానికాంతి స్పష్టముగాగోచరింపదు. అట్లే మనోహరకాంతులుగల ఆమెరూపలావణ్యశోభలు హేతుబద్ధముగా ఆలోచించినప్పుడే గుర్తించుటకు సాధ్యమగును.[1] ఆమె ఒకే ఒక పచ్చనిపట్టువస్త్రమును ధరించియుండెను. అది మలినమైనను ఉత్తమమైనది. ఆమె అలంకారరహితయై పద్మములులేనట్టి బురదతో గూడిన సరస్సువలె తోచుచుండెను. (20-21)

ప్రీతితాం దు:ఖసంతప్తాం పరిమ్లానాం తపస్వినీమ్।
గ్రహేణాంగారకేణేవ పీడితామివ రోహిణీమ్। 22

ఆమె దు:ఖసంతప్తయై తటిగిసోయిన శరీరచ్ఛాయతో ధ్యానస్థితిలోఉన్నదై బిడియముతోతలవంచుకొని, పాపగ్రహమైన అంగారకునిచే పీడింపబడిన రోహిణివలె నుండెను. (22)

అశ్రుపూర్ణముఖీం దీనాం కృశామనశనేన చ।
శోకధ్యానపరాం దీనాం నిత్యం దు:ఖపరాయణామ్। 23

సంతతధారగా కన్నీరుగార్చుచున్నదై, ఆహారమును మానివేయుటవలనకృశించినదై, శోకించుచు ధ్యానమగ్నయై, నిరంతరదు:ఖపరాయణయై ఆమె అతి దీనావస్థలో నుండెను. (23)

ప్రియం జనమపశ్యంతీం పశ్యంతీం రాక్షసీగణమ్।
స్వగణేన మృగీం హీనాం శ్వగణాభివృతామివ। 24

ఆత్మీయులకుదూరమై, అనుక్షణము రాక్షసీగణముచే ఆవృతమైయున్న ఆమె, తనజాతిలేళ్లకుదూరమై వేటకుక్కలమధ్యచిక్కుపడిన ఆడులేడివలె బిక్కమొగముతో నుండెను. (24)

నీలనాగాభయా వేణ్యా జఘనం గతయైకయా।
నీలయా నీరదాపాయే వనరాజ్యా మహీమివ। 25

జడగట్టిన ఆమెకేశపాశము నల్లత్రాచునుబోలి, కటి ప్రదేశమువఱకు వ్రేలాడుచుండెను. అప్పుడామె శరత్కాలమునందు నల్లనివృక్షపంక్తితోగూడిన భూమివలె ఒప్పుచుండెను. (25)

సుఖార్హాం దు:ఖసంతప్తాం వ్యసనానామకోవిదామ్।
తాం సమీక్ష్య విశాలాక్షీమ్ అధికం మలినాం కృశామ్। 26

తర్కయామాస సీతేతి కారణైరుపపాదిభి:।
హ్రియమాణా తదా తేన రక్షసా కామరూపిణా। 27

ఏమాత్రము కష్టములనుఎఱుగనదియు, సర్వసుఖములను పొందుటకు యోగ్యురాలయ్యును దు:ఖములపాలైనదియు, మలినవస్త్రధారిణియు, మిక్కిలి కృశించినదియుఅగు ఆ విశాలాక్షినిజూచి, తాను అనుకొనిన కారణములనుబట్టి కామరూపియైన ఆ రావణునిచే అపహరింపబడి తీసికొని రాబడిన **ఆనాటిసీత ఈమెయే**- అని హనుమంతుడు భావింపసాగెను. (26-27)

1. ఇప్పుడుహనుమంతుడు యుక్తియుక్తముగాతర్కించుకొని, ఆమెనుగుర్తించుటకై పరిపరివిధముల ఆలోచించుచున్నాడు.

యథారూపా హి దృష్టా సా తథారూపేయమంగనా।
పూర్ణచంద్రాననాం సుభ్రూం చారువృత్తపయోధరామ్। 28

కుర్వంతీం ప్రభయా దేవీం సర్వా వితిమిరా దిశః।
తాం నీలకేశీం బింబోష్ఠీం సుమధ్యాం సుప్రతిష్ఠితామ్। 29

సీతాం పద్మపలాశాక్షీం మన్మథస్య రతిం యథా।
ఇష్టాం సర్వస్య జగతః పూర్ణచంద్రప్రభామివ। 30

భూమౌ సుతనుమాసీనాం నియతామివ తాపసీమ్।
నిశ్శ్వాసబహులాం భీరుం భుజగేంద్రవధూమివ। 31

శోకజాలేన మహతా వితతేన న రాజతీమ్।
సంసక్తాం ధూమజాలేన శిఖామివ విభావసోః। 32

తాం స్మృతిమివ సందిగ్ధామ్ బుద్ధిం నిపతితామివ।
విహతామివ చ శ్రద్ధామ్ ఆశాం ప్రతిహతామివ। 33

సోపసర్గాం యథా సిద్ధిం బుద్ధిం సకలుషామివ।
అభూతేనాపవాదేన కీర్తిం నిపతితామివ। 34

రామోపరోధవ్యథితాం రక్షోహరణకర్శితామ్।
అబలాం మృగశాబాక్షీం వీక్షమాణాం తతస్తతః। 35

బాష్పాంబుపరిపూర్ణేన కృష్ణవక్త్రాక్షిపక్ష్మణా।
వదనేనాప్రసన్నేన నిశ్శ్వసంతీం పునః పునః। 36

మలపంకధరాం దీనాం మండనార్హామమండితామ్।
ప్రభాం నక్షత్రరాజస్య కాలమేఘైరివావృతామ్। 37

తస్య సందిదిహే బుద్ధిః సుహృస్స్నేహాం నిరీక్ష్య తు।
ఆమ్నాయానామయోగేన విద్యాం ప్రశిథిలామివ। 38

ఋశ్యమూకపర్వతముమీదుగా వెళ్లుచున్నప్పటి అంగనరూపురేఖలే ఈమెయందుగోచరించుచున్నవి. ఈమెనిండుచందురునిబోలిన ముఖముగలది. చక్కని కనుబొమ్మలుగలది. సర్వాంగసౌందర్యముగలది. ఈ దేవి తన తనుశోభలచే అన్నిదిశలయందునుఅలముకొనిన చీకట్లను పాఱద్రోలుచున్నది. ఈమె నల్లనికురులు, దొండపండువంటిపెదవులు, చక్కనినడుముగలిగి, సర్వాంగసౌష్ఠవముతో విలసిల్లుచున్నది. తామరరేకుల వంటికన్నులుగలిగి ఈమె మన్మథసతియైన రతీదేవివలె శోభిల్లుచున్నది. నిండుపున్నమినాటి వెన్నెలవలె అందటికిని ఆహ్లాదమునుగూర్చునది. కనుక నిజముగా ఈమె సీతయే- (28-30)

ఈమె ఆనువైన తనుసౌభాగ్యముగలిగి, భూమిపై స్థిరముగా ఆసీనయైయున్నది. తపోనియమములను పాటించుచున్నది. భయమునకులోనై ఇతరులను దరిజేరనీయని అడుసర్పము వలె నిట్టూర్పులు విడుచుచున్నది. పాగచే ఆవృతమైన అగ్నిశిఖవలె ఈమె దుర్భరశోకకారణముగ కాంతి తఱిగియున్నది. (31-32)

సందేహమునకుతావిచ్చుచున్న ధర్మశాస్త్రమువలెను, క్షీణించినసంపదవలెను, సన్నగిల్లినశ్రద్ధవలెను, నెఱవేఱని ఆశవలెను, విఘ్నములెదురగుటచే నిష్ఫలమైన కార్యసిద్ధివలెను, కలుషితమైనబుద్ధివలెను, నిరాధారమైన అపవాదముచే దెబ్బతినినకీర్తివలెను ఒప్పుచు, రావణునిచే అపహరింపబడుట వలన కృశించినదై, శ్రీరాముని యెడబాటునకు వ్యథచెందినదై, అబలయైన జింకపిల్లవలె అటునిటు బిత్తరచూపులతో చూచుచున్న సీతాదేవిని మారుతి గాంచెను. (33-35)

ఆమెకన్నులు అశ్రుపూర్ణములైయుండెను. కనుఱెప్పల వెంట్రుకలునల్లనై వంకరగానుండెను. పదేపదే నిట్టూర్పులు విడుచుచున్న ఆమెవదనము అప్రసన్నముగా నుండెను. తపశ్చర్యకారణముగ ఆమెశరీరమున ధూళి చేరియుండెను. అలంకారములకు అర్హురాలయ్యును ఎట్టి అలంకారములనుగూడ ధరింపక దీనురాలై, ఆమె కారుమేఘములచే కప్పబడిన పూర్ణచంద్రునివలెనుండెను. (36-37)

పఠనపాఠనములు (అవృత్తులు) లేక వేదాదివిద్యల విషయమున సందేహములు పొడసూపినట్లు, సీతను జూచిన హనుమంతునకు ఆమెసీతాదేవి ఔనా? కాదా? అనుసందేహములుపొడసెను. (38)

దుఃఖేన బుబుధే సీతాం హనుమాననలంకృతామ్।
సంస్కారేణ యథా హీనాం వాచమర్థాంతరం గతామ్। 39

వ్యుత్పత్తి, వ్యాకరణ- ఉచ్చారణాదులసంస్కారము (అవగాహన) లేనప్పుడు విపరీతార్థములనుదెలుపు వాక్యమునువలె, తైలాదిసంస్కారములులేక అలంకారరహితమైన సీతాదేవిని ఆ మారుతి అతికష్టముమీద గుర్తింపగల్గెను. (39)

తాం సమీక్ష్య విశాలాక్షీం రాజపుత్రీమనిందితామ్।
తర్కయామాస సీతేతి కారణైరుపపాదిభిః। 40

సౌశీల్యవతియు, జనకసుతయు, విశాలాక్షియుఐన ఆమెను బాగుగాపరిశీలనగాజూచి, తానుగమనించిన లక్షణములనుబట్టి హనుమంతుడు ఆమెసీతాదేవియే అని నిశ్చయించుకొనెను.(40)

వైదేహ్యా యాని చాంగేషు తదా రామోఽన్వకీర్తయత్।
తాన్యాభరణజాలాని శాఖాశోభీన్యలక్షయత్। 41

జానకీదేవి ధరించెడిఆభరణములనుగూర్చి శ్రీరాముడు హనుమంతునకు తెలిపియుండెను. అవియన్నియును కొమ్మలకు వ్రేలాడుచుండుటను అతడు గాంచెను. (41)

సుకృతా కర్ణవేష్టౌ చ శ్వదంష్ట్రౌ చ సుసంస్థితౌ।
మణివిద్రుమచిత్రాణి హస్తేస్థాభరణాని చ। 42

చక్కగారూపొందింపబడినకర్ణకుండలములు, బాగుగా అమరియున్న 'శ్వదంష్ట్రములు' అనుపేరుగల శ్రవణాభరణములు, మణులతో, పగడములతోగూడి చిత్రవిచిత్రముగానున్నహస్తాభరణములు ఇచట గలవు, చాలకాలముధరింపబడుటచే[1] నల్లబడి (శరీర తాపముచే నల్లబాటి) యున్నని. అట్లే శాఖలపైనుంచబడినవిగూడ నల్లబడినవి. 'ఇవియే నాడుశ్రీరాముడువర్ణించిన ఆభరణములు - అని నేనుభావింతును. (42-43)

శ్యామాని చిరయుక్తత్వాల్ తథా సంస్థానవంతి చ।
తాన్యేవైతాని మన్యేఽహం యాని రామోఽన్వకీర్తయత్। 43

తత్ర యాన్యవహీనాని తాన్యహం నోపలక్షయే।
యాన్యస్యా నావహీనాని తానీమాని న సంశయః। 44

రావణుడు సీతాదేవినిఅపహరించుకొని పోవునప్పుడు ఋశ్యమూకపర్వతముపై (ఆమెజారవిడువగా) పడిన ఆభరణములు ఇచటకన్పించుటలేదు. ఆమెచే జారవిడువబడని ఆభరణములు ఇవియే. సందేహమేలేదు. (44)

పీతం కనకపట్టాభం స్రస్తం తద్వసనం శుభమ్।
ఉత్తరీయం నగాసక్తం తదా దృష్టం ప్లవంగమైః। 45

ఆనాడు ఋశ్యమూకపర్వతముపై జారవిడువబడిన బంగారపుటంచుగల పచ్చనిఉత్తరీయము చెట్లకు తగుల్కొని యుండగా ఆవస్త్రమును వానరులుచూచిరి. (45)

భూషణాని చ ముఖ్యాని దృష్టాని ధరణీతలే।
అనయైవాపవిద్ధాని స్వనవంతి మహాంతి చ। 46

ఈమెచేతనే భూమిపై పడవేయబడిన గలగలలాడు శ్రేష్ఠములైన, అతిముఖ్యములైన భూషణములనుగూడ ఆ వానరులుచూచిరి. (46)

ఇదం చిరగృహీతత్వాత్ వసనం క్లిష్టవత్తరమ్।
తథాఽపి సూనం తద్వర్ణం తథా శ్రీమద్యథేతరత్। 47

చాలాకాలమునుండి ఈమెధరించుచుండుటచే ఈ వస్త్రముమిక్కిలిమాసినట్లున్నది. కాని దానివన్నెలు, చిన్నెలు ఏమాత్రముతఱుగలేదు. అక్కడ జారవిడువబడిన వస్త్రముయొక్కశోభలుగూడ ఇట్లేయున్నవి. (47)

1. పతివిరహమునకులోనైనప్పుడు బాధతో స్త్రీలు ఆభరణములను ధరింపరుగదా! అని పావనితలంచెను. వీటిని ముత్తైదువలు తప్పకధరించుచుందురు.

ఇయం కనకవర్ణాంగీ రామస్య మహిషీ ప్రియా।
ప్రణష్టాపి సతీ యాఽస్య మనసో న ప్రణశ్యతి। 48

ఇయం సా యత్కృతే రామ: చతుర్భి: పరితప్యతే।
కారుణ్యేనానృశంస్యేన శోకేన మదనేన చ। 49

స్త్రీ ప్రణష్టేతి కారుణ్యాత్ ఆశ్రితేత్యానృశంస్యత:।
పత్నీ నష్టేతి శోకేన ప్రియేతి మదనేన చ। 50

అస్యా దేవ్యా యథారూపమ్ అంగప్రత్యంగసౌష్ఠవమ్।
రామస్య చ యథారూపం తస్యేయమసితేక్షణా। 51

అస్యా దేవ్యా మనస్తస్మిన్ తస్య చాస్యాం ప్రతిష్ఠితమ్।
తేనేయం న చ ధర్మాత్మా ముహూర్తమపి జీవతి। 52

దుష్కరం కృతవాన్ రామో హీనో యదనయా ప్రభు:।
ధారయత్యాత్మనో దేహం న శోకేనావసీదతి। 53

దుష్కరం కురుతే రామో య ఇమాం మత్తకాశినీమ్।
సీతాం వినా మహాబాహు: ముహూర్త మపి జీవతి। 54

ఏవం సీతాం తదా దృష్ట్వా హృష్ట: పవనసంభవ:।
జగామ మనసా రామం ప్రశశంస చ తం ప్రభుమ్। 55

బంగారువన్నెతనువుగలఈసాధ్వి రామునకు అత్యంత ప్రేమపాత్రయైన సీతాదేవియే. శారీరికముగా ఈమె రామునకు దూరముగానున్నను ఆయనమనస్సులో మాత్రము సుస్థిరముగానే యున్నది. (48)

ఆపత్కాలమునందు స్త్రీలను అవశ్యముగా ఆదుకొనవలెను. సీతను ఆపదలో రక్షింపలేకపోయితిని గదా! అని కనికరము, తననుఆశ్రయించినవారిని రక్షించుస్వభావముగలవాడు రాముడు- కావునదయ, భార్య దూరమైనందుకు శోకము, తనకుప్రియురాలైన సీతయెడబాటునకు విరహము, సీతానిమిత్తముగా పై నాల్గింటికిలోనై శ్రీరాముడు పరితపించుచున్నాడు. (49-50)

అంగప్రత్యంగసౌష్ఠవములచే అతిలోకసుందరి సీతాదేవి. అందచందములకు కుదురైనశ్రీరాముడు పురుషమోహనాకారుడు. అన్నివిధములుగా వీరు ఒకరికొకరుతగినవారు. కావున ఈతన్వి శ్రీరామునకు తగినభార్య. (51)

శ్రీరామునిమనస్సునందంతటను సీతాకృతియే నిండియున్నది. సీతాదేవినినస్సునందు శ్రీరాముని రూపమే పరిపూర్ణమైయున్నది. కావున ధర్మాత్ములైన వారిరువురును జీవించియుండగలుగుచున్నారు. లేనిచో ఆయుభయులును క్షణకాలమైనను జీవించియుండజాలరు. (52)

మహాసాధ్వియైనసీతాదేవికి దూరమైకూడ శ్రీరామచంద్రుడు తనప్రాణములను నిలుపుకొని, దుష్కర కార్యమును చేయుచున్నాడు ఇట్టి దుఃస్థితిలో ఆయన ధైర్యస్థైర్యములను కల్గియుండుట ప్రశంసావహము. (53)

నిండుజవ్వనియైన ఈ సీతాదేవిని విడిచి క్షణకాలమైనను ఉండజాలని శ్రీరాముడు ఇంతవఱకును జీవించి యుండుట నిజముగా అశక్యమైన కార్యమే. (54)

ఈ విధముగా సీతనుజూచి మారుతి ఎంతయు సంతోషించెను. అప్పుడతడు శ్రీరామచంద్రుని స్మరించి, ఆ ప్రభువును మిక్కిలికొనియాడెను. (ఇంతటి ఉత్తమ సాధ్వియైనభార్యకొఱకై పరితపించుట శ్రీరామునకు ఉచితమే. ఇంతటి సౌశీల్యవతిని భార్యగా పొందుటకు ఆయనయే యోగ్యుడు.) (55)

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే సుందరకాండే పంచదశస్సర్గ: *(15)*

వాల్మీకిమహర్షివిరచితమై ఆదికావ్యమైన శ్రీమద్రామాయణమునందలి సుందరకాండమునందు ఇది పదునైదవ సర్గము.

-- * * * --

16. పదునాఱవ సర్గము

హనుమంతుడు సీతాదేవిశీలసౌందర్యములను ప్రశంసించుచు, కష్టదశలోనున్న యామెనుగాంచి ఆమెకై తానుగూడశోకించుట

ప్రశస్య తు ప్రశస్తవ్యాం సీతాం తాం హరిపుంగవః।
గుణాభిరామం రామం చ పునశ్చింతాపరోఽభవత్। 1

సుగుణాభిరాములు, లోకస్తుత్యులు ఐన సీతారాములను మనస్సులోనే ప్రశంసించి, ఆ వానరోత్తముడు మఱల అలోచనలలో మునింగెను. (1)

స ముహూర్తమివ ధ్యాత్వా బాష్పపర్యాకులేక్షణః।
సీతామాశ్రిత్య తేజస్వీ హనుమాన్ విలలాప హ। 2

గొప్పతేజశ్శాలియైన ఆహనుమంతుడు ఒక క్షణకాలముపాటుధ్యాననిమగ్నుడై సీతాదేవిస్థితినిజూచి, కన్నీరుమున్నీరుగా విలపింపసాగెను. (2)

మాన్యా గురువినీతస్య లక్ష్మణస్య గురుప్రియా।
యది సీతాఽపి దుఃఖార్తా కాలో హి దురతిక్రమః। 3

మిక్కిలి వినయవిధేయతలుగల లక్ష్మణస్వామికి పూజ్యురాలును, అతనికి అన్నయైన శ్రీరామునకు ధర్మపత్నియుఐన సీతామాత ఇడుములపాలైనది. విధివిధానము ఎవ్వరికైనను అనుల్లంఘనీయము గదా!(3)

రామస్య వ్యవసాయజ్ఞా లక్ష్మణస్య చ ధీమతః।
నాత్యర్థం క్షుభ్యతే దేవీ గంగేవ జలదాగమే। 4

శ్రీరామునిపరాక్రమమును, అభిప్రాయమును, అట్లే ధీశాలియైనలక్ష్మణునిశౌర్యమును (ఆయిరువురి ప్రయత్న ప్రభావములను) బాగుగా ఎఱిగినందువలన వర్షాకాలమున గంగానది క్షోభింపనట్లు సీతాదేవియు మిక్కిలిక్షోభకు గుఱికాలేదు. (4)

తుల్యశీలవయోవృత్తాం తుల్యాభిజనలక్షణామ్।
రాఘవోఽర్హతి వైదేహీం తం చేయమసితేక్షణా। 5

సీతారాములు పరస్పరము అనుగుణములైన స్వభావములు, వయస్సులు, ప్రవర్తనలుగలవారు. ఇద్దఱును సద్వంశసంజాతులు, సాముద్రికలక్షణాదులును అనురూపముగాగలవారు. కనుక సీతాదేవికి అనువైనవాడు రాముడు, అసితేక్షణయైన సీతాదేవియు శ్రీరామునకు తగినవదువు. (5)

తాం దృష్ట్వా నవహేమాభాం లోకకాంతామివ శ్రియమ్।
జగామ మనసా రామం వచనం చేదమబ్రవీత్। 6

మేలిమిబంగారమువలె శోభిల్లుచు, లక్ష్మీదేవివలె లోకమనోహరయైన ఆ సీతాదేవిని మారుతిచూచి, మనస్సున రాముని స్మరించుచు ఇట్లు వచించెను. (6)

అస్యా హేతోర్విశాలాక్ష్యా హతో వాలీ మహాబలః।
రావణప్రతిమో వీర్యే కబంధశ్చ నిపాతితః। 7

ఈ విశాలాక్షికారణముగనే మహాబలుడైన వాలి వధింపబడెను, పరాక్రమమున రావణునితో సమానుడైన కబంధుడుగూడ కడతేర్చబడెను. (7)

విరాధశ్చ హతస్సంఖ్యే రాక్షసో భీమవిక్రమః।
వనే రామేణ విక్రమ్య మహేంద్రేణేవ శంబరః। 8

దేవేంద్రుడు శంబరాసురునివధించినట్లు మహాపరాక్రమశాలియైన శ్రీరాముడు వనవాస సమయమున రణరంగమునందు భీమవిక్రముడైన విరాధుడను రాక్షసునిగూడ హతమార్చెను. (8)

చతుర్దశసహస్రాణి రక్షసాం భీమకర్మణామ్।
నిహతాని జనస్థానే శరైరగ్నిశిఖోపమైః। 9

భయంకరకృత్యములనొనర్చు పదునాలుగువేలమంది రాక్షసులును అగ్నిశిఖాతుల్యములైన శ్రీరాముని బాణపరంపరకు జనస్థానమున బలియైరి. (9)

ఖరశ్చ నిహతస్సంఖ్యే త్రిశిరాశ్చ నిపాతితః।
దూషణశ్చ మహాతేజా రామేణ విదితాత్మనా। 10

ఐశ్వర్యం వానరాణాం చ దుర్లభం వాలిపాలితమ్।
అస్యా నిమిత్తే సుగ్రీవః ప్రాప్తవాన్ లోకసత్కృతమ్। 11

సాగరశ్చ మయా క్రాంతః శ్రీమాన్ నదనదీపతిః।
అస్యా హేతోర్విశాలాక్ష్యాః పురీ చేయం నిరీక్షితా। 12

యది రామస్సముద్రాంతాం మేదినీం పరివర్తయేత్।
అస్యాః కృతే జగచ్చాపి యుక్తమిత్యేవ మే మతిః। 13

రాజ్యం వా త్రిషు లోకేషు సీతా వా జనకాత్మజా।
త్రైలోక్యరాజ్యం సకలం సీతాయా నాప్నుయాత్ కలామ్। 14

ఇయం సా ధర్మశీలస్య మైథిలస్య మహాత్మనః।
సుతా జనకరాజస్య సీతా భర్త్రుదృఢవ్రతా। 15

ఉత్తితా మేదినీం భిత్త్వా క్షేత్రే హలముఖక్షతే।
పద్మరేణునిభైః కీర్ణా శుభైః కేదారపాంసుభిః। 16

విక్రాంతస్యార్యశీలస్య సంయుగేష్వనివర్తినః।
స్నుషా దశరథస్యైషా జ్యేష్ఠా రాజ్ఞో యశస్వినీ। 17

ధర్మజ్ఞస్య కృతజ్ఞస్య రామస్య విదితాత్మనః।
ఇయం సా దయితా భార్యా రాక్షసీవశమాగతా। 18

సర్వాన్ భోగాన్ పరిత్యజ్య భర్తృస్నేహబలాత్ కృతా।
అచింతయిత్వా దుఃఖాని ప్రవిష్టా నిర్జనం వనమ్। 19

సంతుష్టా ఫలమూలేన భర్తృశుశ్రూషణే రతా।
యా పరాం భజతే ప్రీతిం వనేఽపి భవనే యథా। 20

జగద్విఖ్యాతుడైనశ్రీరామునిచే సమరరంగమున ఖరుడు, త్రిశిరుడు మట్టిగఱచిరి. యుద్ధవీరుడైన దూషణుడును నేలపాలాయెను. (10)

లోకప్రసిద్ధమైనదియు, వాలిచే పాలింపబడినదియు, దుర్లభమైనవానరరాజ్యము ఈమెకారణముననే గదా! సుగ్రీవునకు ప్రాప్తించినది. (11)

ఈ విశాలాక్షికొఱకే నదీనదములకు పతియు, రత్నాకరమునైన సాగరమునుదాటి, నేను ఇచటికివచ్చి, ఈ లంకానగరమును గాంచితిని. (12)

ఒకవేళ శ్రీరాముడుసంకల్పించినచో ఈమె (సీతాదేవి) కొఱకై సముద్రనలయితమైనఈభూమండలమునేగాదు, సకలలోకములనుసైతము తలక్రిందులుగావించును. అట్లు చేయుటయుయుక్తమే- అని నాఅభిప్రాయము. (13)

శ్రీరామునకు ముల్లోకములపై రాజ్యాధికారమును పొందుటముఖ్యమా? జనకాత్మజయైనసీతాదేవిని పొందుట ముఖ్యమా? అనిఆలోచించినచో త్రిలోకాధిపత్యమంతయును సీతాదేవియొక్క యౌన్నత్యమునుందు పదునాఱవ వంతునకును సరిపోదు. (14)

యజ్ఞనిమిత్తమై నాగలితో భూమిని దున్నుచుండగా పద్మపరాగములవలె శుభకరములైన పంటపొలాల ధూళిచే కప్పబడినదై ఈమె భూమినిచీల్చుకొనిఉదయించెను. ఉత్తమ ధార్మికుడును మహాత్ముడును, మిథిలాధిపతియునైన జనకమహారాజునకు సుతయు, మహాపతివ్రతయునైన **ఆ సీతాదేవియే ఈమె.** (15-16)

పరాక్రమశాలియు, శ్రేష్ఠస్వభావముగలవాడును, యుద్ధమున వెన్నుచూపనివాడునునైన దశరథమహారాజునకు పెద్దకోడలైన యశస్విని ఈమెయే గదా! (17)

ధర్మస్వరూపుడు, శరణాగతవత్సలుడు, ఆత్మజ్ఞానియు ఐన శ్రీరామునకు ప్రాణప్రియయు, భార్యయునైన ఆ సీతాదేవియే ఇచట ఈ స్థితిలో రాక్షసస్త్రీలవశములోనున్నది గదా! (18)

ఈమె తనభర్తపైగల అపరిమితమైన అనురాగ కారణమున సకలభోగభాగ్యములను, ఆత్మీయులను వీడి, వనవాసమునఎదురగు క్లేశములనుసైతము పరిగణింపక నిర్జనవనమున అడుగిడెను. (19)

పతిసేవాపరాయణయై ఫలమూలములనే ఆహారముగా గొని సంతుష్టిపడుచు, భవనములయందు వలెనే అరణ్యమునందును పరమప్రీతిని పొందిన **ఆ సీతయే ఈమె.** (20)

సేయం కనకవర్ణాంగీ నిత్యం సుస్మితభాషిణీ।
సహతే యాతనామేతామ్ అనర్హానామభాగినీ। 21

నిరంతరము చిఱునవ్వుతోభాషించు పుత్తడి బొమ్మయైన సీతమ్మ ఎట్టి చిన్నకష్టమునకైనను ఏమాత్రముతట్టుకొనలేనిది. ఆ సీతమ్మయే ఈనాడు ఇట్టి తీవ్రవేదనలను భరించుచున్నది (21)

ఇమాం తు శీలసంపన్నాం ద్రష్టుమర్హతి రాఘవః।
రావణేన ప్రమథితాం ప్రపామివ పిపాసితః। 22

దుష్టరావణుడు పెట్టుచున్న అన్నికష్టములకును తట్టుకొని, తనశీలసంపదను సంరక్షించుకొనుచున్న ఈ సీతాదేవినిజూచుటకై, దప్పిగొన్నవాడు చలివేంద్రమును చూచుటకు ఆరాటపడునట్లు, రాఘవుడు తహతహలాడు చున్నాడు. (22)

అస్యా నూనం పునర్లాభాత్ రాఘవః ప్రీతిమేష్యతి।
రాజా రాజ్యపరిభ్రష్టః పునః ప్రాప్యేవ మేదినీమ్। 23

శ్రీరాముడు ఈమెను మఱలపొందినచో, రాజ్యమును కోల్పోయినరాజు తిరిగి తనరాజ్యాధికారమును పొందినంతగా నిజముగామిక్కిలిఆనందించును. (23)

కామభోగైః పరిత్యక్తా హీనా బంధుజనేన చ।
ధారయత్యాత్మనో దేహం తత్సమాగమకాంక్షిణీ। 24

కామములను, భోగములను పరిత్యజించి, భర్తకు (బంధుజనులకు) దూరమైన సీతాదేవి తనస్వామిని జేరుకోరికతో ప్రాణములను చిక్కబట్టుకొనియున్నది (24)

నైషా పశ్యతి రాక్షస్యో నేమాన్ పుష్పఫలద్రుమాన్।
ఏకస్థహృదయా నూనం రామమేవానుపశ్యతి। 25

ఈమె తనయెదుటనున్న రాక్షసస్త్రీలను చూచుటలేదు. ఈ పుష్పఫలవృక్షములనుసైతము కాంచుటలేదు. శ్రీరాముని తనహృదయమందిరమున నింపుకొని, నిరంతరము అనన్యచిత్తముతో ఆయననే ధ్యానించు చున్నది. (25)

భర్తా నామ పరం నార్యా భూషణం భూషణాదపి।
ఏషా తు రహితా తేన భూషణార్హా న శోభతే। 26

భూషణములెన్నియున్నను నాతికి పతియే పరమ భూషణము. భూషణార్హయైన ఈమె పతియైన శ్రీరామునకు దూరమగుటచే శోభిల్లుటలేదు. (26)

దుష్కరం కురుతే రామో హీనో యదనయా ప్రభుః।
ధారయత్యాత్మనో దేహం న దుఃఖేనావసీదతి। 27

శ్రీరామచంద్రప్రభువు దుస్సహమైన ఈమె యెడబాటునకులోనైగూడా దుఃఖముతో క్రుంగిపోక ప్రాణములను నిలుపుకొనియేయున్నాడు. వాస్తవముగా ఆయనకు ఇది దుష్కరమైనకార్యము.[1] (27)

ఇమామసితకేశాంతాం శతపత్రనిభేక్షణామ్।
సుఖార్హాం దుఃఖితాం దృష్ట్వా మమాపి వ్యథితం మనః॥ 28

నల్లనికురులుగలదియు, కమలములవంటి కన్నులు గలదియు, శ్రీరామునికడ దివ్యసుఖములనుపొందుటకు అర్హురాలునుఅగు ఈమె ఈ రాక్షసస్త్రీలమధ్య దుఃఖార్తయగుటచూచి, నామనస్సుగూడ కలతచెందుచున్నది. ఇక పరమదయాళువైన శ్రీరామునివిషయమై చెప్పవలసినదేమి? (28)

క్షితిక్షమా పుష్కరసన్నిభాక్షీ
యా రక్షితా రాఘవలక్ష్మణాభ్యామ్।
సా రాక్షసీభి ర్వికృతేక్షణాభిః
సంరక్ష్యతే సంప్రతి వృక్షమూలే । 29

ఓర్పులో భూదేవివంటిదియు, పద్మనేత్రయుఐన ఈమె ఇంతవఱకును రామలక్ష్మణులచే రక్షింపబడినది. కాని ఇప్పుడు ఒకచెట్టుక్రింద కూర్చొని, ఈమె రాక్షసస్త్రీలయొక్క భయంకరములైన వికారపుచూపుల కాపలాలో దీనురాలై యున్నది. (29)

1) 15వ సర్గమునందలి 53వ శ్లోకమునందును, 16వ సర్గము నందలి 27వ శ్లోకమునను భావములు ఇంచుమించు ఒకేవిధముగానుండి 'పునరుక్తి'గా కన్పట్టును, కాని మిక్కిలిసంతోషమునగాని, దుఃఖాతిరేకమునగాని ప్రకటింపబడువానిని' పునరుక్తిగా'భావింపరాదు ఇది మారుతిదుఃఖాతిరేకవచనము.

హిమహతనళినీవ నష్టశోభా
వ్యసనపరంపరయా నిపీడ్యమానా ।
సహచరరహితేవ చక్రవాకీ
జనకసుతా కృపణాం దశాం ప్రపన్నా । 30

హిమపాతముచే దెబ్బతినిన పద్మలతవలె శోభారహితయు, ఆపదలపరంపరచేపీడింపబడు చున్నదియుఐన జనకసుత తోడులేనిఆడుచక్రవాకము వలె చెప్పలేనంతదీనదశకు లోనయ్యెను. (30)

అస్యా హి పుష్పావనతాగ్రశాఖాః
శోకం దృఢం వై జనయంత్యశోకాః ।
హిమవ్యపాయేన చ మందరశ్మిః
అభ్యుత్థితో నైకసహస్రరశ్మిః । 31

పూలభారముచేవంగినకొమ్మలుగల అశోకవృక్షములు ఈమెశోకమును అధికమొనర్చుచున్నవి. వసంతునితో గూడిన చంద్రుడు వేలకొలది చల్లనికిరణములతో ప్రకాశించుచు ఈమెవిరహతాపమును ఇనుమడింప జేయుచున్నాడు.[1] (31)

ఇత్యేవమర్థం కపిరన్వవేక్ష్య
సీతేయమిత్యేవ నివిష్టబుద్ధిః ।
సంశ్రిత్య తస్మిన్ నిషసాద వృక్షే
బలీ హరీణామ్ ఋషభస్తరస్వీ । 32

మిక్కిలి బలశాలియు, కపిశ్రేష్ఠుడును, మహావీరుడును ఐన హనుమంతుడు ఈ విధముగా విషయములను సమగ్రముగా పరిశీలించినపిమ్మట **ఈమె సీతాదేవియే** అని గట్టిగానిశ్చయించుకొని, ఆ వృక్షమునైననే ఉండిపోయెను. (32)

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే సుందరకాండే షోడశస్సర్గః *(16)*

వాల్మీకిమహర్షివిరచితమై ఆదికావ్యమైన శ్రీమద్రామాయణమునందలి సుందరకాండమునందు ఇది పదునాఱవసర్గము.

-- * * * --

17. పదునేడవ సర్గము

సీతనుగాంచి, హనుమంతుడు ప్రసన్నమనస్కుడగుట

తతః కుముదషండాభో నిర్మలో నిర్మలం స్వయమ్ ।
ప్రజగామ నభశ్చంద్రో హంసో నీలమివోదకమ్ । 1

ఇంతలో కలువలతోసమానమైనకాంతిగల నిర్మల చంద్రుడు, నీలముగానున్న జలములయందు హంస ప్రవేశించినట్లు స్వయముగా స్వచ్ఛమైన నినీలాకాశ పశ్చిమభాగమును జేరెను. (1)

సాచివ్యమివ కుర్వన్ స ప్రభయా నిర్మలప్రభః ।
చంద్రమా రశ్మిభిశ్శీతైః సిషేవే పవనాత్మజమ్ । 2

నిర్మలకాంతులతో విలసిల్లుచున్న చంద్రుడు తన ప్రభలతో సహాయపడుచున్నవానివలె చల్లని కిరణములతో ఆ మారుతినిసేవించెను. (2)

స దదర్శ తతస్సీతాం పూర్ణచంద్రనిభాననామ్ ।
శోకభారైరివ న్యస్తాం భారైర్నావమివాంభసి । 3

పిమ్మట హనుమంతుడు బరువుతో నీటిలో క్రుంగిపోవుచున్న నావవలె శోకభారముతోక్రుంగిపోవుచున్న పూర్ణచంద్రాననయగు సీతాదేవినిగాంచెను. (3)

దిదృక్షమాణో వైదేహీం హనుమాన్ మారుతాత్మజః ।
స దదర్శావిదూరస్థా రాక్షసీర్ఘోరదర్శనాః । 4

వాయుసుతుడైన హనుమంతుడు సీతాదేవిని స్పష్టముగా చూడగోరి, దృష్టిని అటుప్రసరింపజేసెను. అప్పుడాయనకు ఆ సమీపముననే భయంకరాకారములతో నున్న రాక్షసస్త్రీలు కనబడిరి. (4)

1. తమతమ నెలవులుదప్పిన తమమిత్రులె శత్రులగుటతథ్యము సుమతీ! ఆట్లే సీత శ్రీరామునికడఉన్నచో ఆమెకు ఆశోకము, చంద్రుడు సుఖ (ఆనంద)మునేగూర్చుట జరుగును-రామునకుదూరముగా నున్నందున ఇప్పుడు సీతాదేవికి అశోకము, చంద్రుడు ఇద్దఱును పరితాపమునేగూర్చుచున్నారు.

ఏకాక్షీమేకకర్ణాం చ కర్ణప్రావరణాం తథా।
అకర్ణాం శంకుకర్ణాం చ మస్తకోచ్ఛ్వాసనాసికామ్। 5

అతికాయోత్తమాంగీం చ తనుదీర్ఘశిరోధరామ్।
ధ్వస్తకేశీం తథాఽకేశీం కేశకంబళధారిణీమ్। 6

లంబకర్ణలలాటాం చ లంబోదరపయోధరామ్।
లంబోష్ఠీం చుబుకోష్ఠీం చ లంబాస్యాం లంబజానుకామ్। 7

హ్రస్వాం దీర్ఘాం తథా కుబ్జాం వికటాం వామనాం తథా।
కరాళాం భుగ్నవక్త్రాం చ పింగాక్షీం విక్రుతాననామ్। 8

విక్రుతాः పింగళాः కాళీः క్రోధనాः కలహప్రియాः।
కాలాయసమహాశూల కూటముద్గరధారిణీः। 9

వరాహమృగశార్దూలమహిషాజశివాముఖీः।
గజోష్ట్రహయపాదీశ్చ నిఖాతశిరసోఽపరాः। 10

ఏకహస్తైకపాదాశ్చ ఖరకర్ణ్యశ్వకర్ణికాः।
గోకర్ణీర్హస్తికర్ణీశ్చ హరికర్ణీస్తథాపరాः। 11

అనాసా అతినాసాశ్చ తిర్యఙ్నాసా వినాసికాः।
గజనస్నిభనాసాశ్చ లలాటోచ్ఛ్వాసనాసికాः। 12

హస్తిపాదా మహాపాదా గోపాదాः పాదచూళికాः।
అతిమాత్రశిరోగ్రీవా అతిమాత్రకుచోదరీः। 13

అతిమాత్రాస్యనేత్రాశ్చ దీర్ఘజిహ్వానఖా స్తథా।
అజాముఖీర్హస్తిముఖీः గోముఖీస్సూకరీముఖీः। 14

హయోష్ట్రఖరవక్త్రాశ్చ రాక్షసీర్ఘోరదర్శనాः।
శూలముద్గరహస్తాశ్చ క్రోధనాः కలహప్రియాः। 15

ఒక్కకన్నుమాత్రమేగలది, ఒకేచెవిగలది, తలచుట్టును వ్యాపించియున్న చెవులుగలది, చెవులులేనిది, శంకువువంటి కర్ణములుగలది, తలవఱకు వ్యాప్తమైయున్న ముక్కుగలది, శరీరమునకుమించిన తలగలది, సన్నని పొడవైన మెడగలది, చింపిరిజుట్టుగలది, జుట్టులేనిది, కేశములనే కంబళముగాధరించినట్టిది, వ్రేలాడుచున్న కర్ణములు, లలాటముకలది, వ్రేలాడుచున్నపొట్ట, స్తనములు గలది, వ్రేలాడుచున్నపెదవులుగలది, గడ్డము వఱకువ్యాప్తమైన పెదవులు గలది, వ్రేలాడుముఖము గలది, వ్రేలాడుచున్న మోకాళ్లుగలది, మఱుగుజ్జుది, పొడవైనది, గూనిది, వంకరగానున్నది, సొట్టిది, ఎత్తైన కోటలుగలది, వంకరమూతిగలది, పచ్చనికళ్లుగలది, వికారముగానున్న ముఖముగలది. ఇట్టి రాక్షసస్త్రీలను మారుతిగాంచెను.(5-8)

వికారముగానున్నవారు, పచ్చనిశరీరములుగలవారు, నల్లనివారు, కోపస్వభావులు, కలహప్రియులు, నల్లని పెద్దఇనుప శూలములను, కూటములను, గుదియలను ధరించినవారు, పందులు, లేళ్లు, పెద్దపులులు, గేదెలు, మేకలు, నక్కలు వీటి ముఖములవంటి ముఖములు గలవారు, ఏనుగులు, ఒంటెలు, గుఱ్ఱములు – వీటి పాదములవంటి పాదములు గలవారు, కుదించుకొని పోయినశిరస్సులుగలవారు, ఒంటిచేయిగలవారు, ఒంటిపాదముగలవారు, గాడిద చెవులవారు, గుఱ్ఱముల చెవులవారు, ఆవుచెవులవారు, ఏనుగుచెవులవారు, కోతిచెవులవారు, ముక్కులు లేనివారు, పెద్దముక్కులుగల వారు, అడ్డముక్కులుగలవారు, వంకర ముక్కులుగలవారు, ఏనుగుతొండమువంటిముక్కుగలవారు, నుదుటివఱకు ముక్కుగలవారు, ఏనుగుకాళ్లవారు, పెద్ద పాదములుగల వారు, ఆవుపాదములవారు, పాదములమీద కేశములు గలవారు, మించినశిరస్సు, మెడగలవారు, పెద్దకుచములు, బానకడుపుగలవారు, పెద్దముఖము, నేత్రములుగలవారు, పొడవైననాల్క, గోళ్లుగలవారు, మేకముఖములవారు, ఏనుగుముఖములవారు, గోముఖముల వారు, సూకర ముఖములవారు, గుఱ్ఱములు, ఒంటెలు, ఏనుగులు - వీటినోళ్లవంటి నోళ్లుగలవారు- ఈవిధముగా భయంకరరూపములుగల రాక్షసస్త్రీలను హనుమంతుడు గాంచెను. శూలములను, ఇనుపగుదియలను చేతబట్టి యున్నవారు, కోపముఖములవారు, కలహ ప్రియులు, కోఱలుగలవారు, పాగబాఱినజుట్టుగలవారు, వికారముగామున్న ముఖముల వారు ఐన రాక్షసీగణములను అతడు చూచెను.

కరాళా ధూమ్రకేశీశ్చ రాక్షసీర్వికృతాననాః।
పిబంతీస్సతతం పానం సదా మాంససురాప్రియాః। 16

మాంసశోణితదిగ్ధాంగీ: మాంసశోణితభోజనాః।
తా దదర్శ కపిశ్రేష్ఠో రోమహర్షణదర్శనాః। 17

స్కంధవంతముపాసీనాః పరివార్య వనస్పతిమ్।
తస్యాధస్తాచ్చ తాం దేవీం రాజపుత్రీ మనిందితామ్। 18

లక్షయామాస లక్ష్మీవాన్ హనుమాన్ జనకాత్మజామ్।
నిప్రభాం శోకసంతప్తాం మలసంకులమూర్ధజామ్। 19

క్షీణపుణ్యాం చ్యుతాం భూమౌ తారాం నిపతితామివ।
చారిత్రవ్యపదేశాఢ్యాం భర్తృదర్శనదుర్గతామ్। 20

భూషణైరుత్తమైర్హీనాం భర్తృవాత్సల్యభూషణామ్।
రాక్షసాధిపసంరుద్ధాం బంధుభిశ్చ వినాకృతామ్। 21

వియూథాం సింహసంరుద్ధాం బద్ధాం గజవధూమివ।
చంద్రరేఖాం పయోదాంతే శారదాభ్రై రివావృతామ్। 22

క్లిష్టరూపామసంస్పర్శాత్ అయుక్తామివ వల్లకీమ్।
సీతాం భర్తృవశే యుక్తామ్ అయుక్తాం రాక్షసీవశే। 23

అశోకవనికామధ్యే శోకసాగరమాప్లుతామ్।
తాభి: పరివృతాం తత్ర సగ్రహామివ రోహిణీమ్। 24

దదర్శ హనుమాన్ దేవీం లతామకుసుమామివ।
సా మలేన చ దిగ్ధాంగీ వపుషా చాప్యలంకృతా।
మృణాలీ పంకదిగ్ధేవ విభాతి న విభాతి చ। 25

మలినేన తు వస్త్రేణ పరిక్లిష్టేన భామినీమ్।
సంవృతాం మృగశాబాక్షీం దదర్శ హనుమాన్ కపిః। 26

ఆ స్త్రీలు నిరంతరము మద్యపానముచేయుచుండిరి. మాంసభక్షణముసైనను, సురాపానముల మీదను వారికి మక్కువ ఎక్కువ. వారు రక్తమాంసభక్షకులు. వారిశరీరములు మాంసరక్తములతో పూయబడినట్లుండెను. చూచెడివారికి గగుర్పాటు గలిగించు ఆ భయంకర రాక్షసస్త్రీలను కపివరుడు గాంచెను. (9-17)

ఆ రాక్షసస్త్రీలు పెద్దస్కంధముగల వృక్షముచుట్టును కూర్చొనియుండిరి. ఆ చెట్టుక్రిందనేయున్న పూజ్యురాలును, జనకరాజసుతయుఐన సీతాదేవిని హనుమంతుడు దర్శించెను. ఆ జానకిని దర్శించుటవలన అతడు మహానందభరితుడై, దివ్యతేజోనిలసితుడయ్యెను. శోకసంతప్తయగుటవలన ఆమె వన్నెతఱిగియుండెను. ఆమెకేశములన్నియు ధూళితో నిండియుండెను. పుణ్యముక్షీణించుటవలన భూమిపైరాలిన తారవలె ఆమె నిస్తేజయైయుండెను. పతివ్రతాధర్మములను పాటించుచు ఉత్తమశీలసంపన్నయేయైయున్నను భర్తృదర్శన భాగ్యము లేకపోవుటచే ఆమె దీనురాలైయుండెను.(18-20)

శ్రేష్ఠములైనఆభరణములను ధరింపకయున్నను ఆమెకు పతిప్రేమయే ఏకైకభూషణము. రావణునిచే అపహృతయై ఆత్మీయులకు (రామలక్ష్మణులకు) దూరమై ఒంటరిగానున్న సీతాదేవి, సింహముచేఆడ్డగింపబడి తోడిగజయూథములకు దూరమై ఏకాకిగా చిక్కులపాలైన ఆడుఏనుగువలె ఉండెను. ఆమె వర్షాకాలాంతమునందు శరత్కాలమేఘములచే కప్పబడిన చంద్రరేఖవలె ఒప్పు చుండెను. (21-22)

ఉద్వర్తనాది (నలుగుబెట్టుట..... మొదలగు) సంస్కారములు లేనందున ఆమెరూపము తీగలను సరిచేయని (శ్రుతిచేయని) వీణవలె శోభావిహీనమై యుండెను. ఆమె రాక్షసస్త్రీల మధ్యనున్నను, ఆమెమనస్సు శ్రీరామునియందే లగ్నమై యుండుటవలన వారిమాటలు ఆమెచెవికెక్కుటలేదు. అశోకవనమధ్యముననున్నను ఆమె శోకసాగరమున మునిగి యుండెను. అచ్చటరాక్షసస్త్రీలచే పరివృతయై గ్రహములచే చుట్టబడిన రోహిణివలెను, పుష్పములులేని లతవలెను నిస్తేజమైయున్న సీతాదేవిని ఆ మారుతి గాంచెను. ఆమె శరీరము మలినముతోకూడి శోభావిహీనమైయున్నను సహజ లావణ్యప్రభావమున బురదతో నిండిన తామర తూడువలె తేజరిల్లుచుండెను. నలిగిమలినమైన వస్త్రమును దాల్చినదై లేడిపిల్లవలె బిత్తర చూపులుగలఆ సీతాదేవిని ఆవానరోత్తముడు వీక్షించెను. (23-26)

తాం దేవీం దీనవదనామ్ అదీనాం భర్తృతేజసా।
రక్షితాం స్వేన శీలేన సీతామసితలోచనామ్। 27

తాం దృష్ట్వా హనుమాన్ సీతాం మృగశాబనిభేక్షణామ్।
మృగకన్యామివ త్రస్తాం వీక్షమాణాం సమంతతః। 28

దహంతీమివ నిశ్శ్వాసైః వృక్షాన్ పల్లవధారిణః।
సంఘాతమివ శోకానాం దుఃఖస్యోర్మిమివోత్థితామ్। 29

తాం క్షమాం సువిభక్తాంగీం వినాభరణశోభినీమ్।
ప్రహర్షమతులం లేభే మారుతిః ప్రేక్ష్య మైథిలీమ్। 30

హర్షజాని చ సోఽశ్రూణి తాం దృష్ట్వా మదిరేక్షణామ్।
ముమోచ హనుమాంస్తత్ర నమశ్చక్రే చ రాఘవమ్। 31

నమస్కృత్వా చ రామాయ లక్ష్మణాయ చ వీర్యవాన్।
సీతాదర్శనసంహృష్టో హనుమాన్ సంవృతోఽభవత్। 32

రాక్షసస్త్రీలమధ్య దీనవదనయైయున్నను ఆమె తనభర్తయైన శ్రీరామునిపరాక్రమమును బాగుగా ఎఱిగినదగుటవలన ధైర్యముతో ఎవ్వరికిని తలవంచనిదై యుండెను. చక్కని నేత్రసౌందర్యముగల సీతాదేవిని ఆమెశీలమే రక్షించు చుండెను. మనోహరములైన చూపులతో ఒప్పుచు, భయముతో అటు నిటు చూచు చున్నఆడులేడివలెఉన్న ఆ సీతాదేవిని హనుమంతుడు తిలకించెను. (27-28)

ఆమె తన వేడినిట్టూర్పులచే చిగుళ్లుదొడిగిన వృక్షములను కాల్చివేయుచున్నట్లుండెను. శోకము రాశివలెను, ఎగసిపడుచున్న దుఃఖతరంగములవలెను ఒప్పుచును ఆభరణములు లేకున్నను చక్కని అవయవ సౌష్ఠవముతో శోభిల్లుచున్న క్షమామూర్తియైన ఆ సీతా మాతను జూచి, మారుతి మిక్కిలి సంతసించెను.(29-30)

అందమైన కన్నులుగల ఆ సీతాదేవిని జూచుట తోడనే ఆ హనుమంతుని నేత్రములనుండి ఆనందాశ్రువులు స్రవించెను. పిమ్మట ఆంజనేయుడు రాముని స్మరించి, ఆయనకు అంజలిఘటించెను. సీతాదర్శనముతో ఆనందభరితుడై రామలక్ష్మణులకు నమస్కరించి, ఆ మహావీరుడు ఆకుల చాటున దాగికొనియుండెను.[1] (31-32)

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే సుందరకాండే సప్తదశస్సర్గః *(17)*

వాల్మీకిమహర్షివిరచితమై ఆదికావ్యమైన శ్రీమద్రామాయణమునందలి సుందరకాండమునందు ఇది పదునేడవసర్గము.

-- * * * --

18. పదునెనిమిదవ సర్గము

రావణుడు అశోకవాటికకు వచ్చుట, హనుమంతుడు అతనిని చూచుట

తథా విప్రేక్షమాణస్య వనం పుష్పితపాదపమ్।
వివిన్వతశ్చ వైదేహీం కించిచ్ఛేషా నిశాఽభవత్। 1

షడంగవేదవిదుషాం క్రతుప్రవరయాజినామ్।
శుశ్రావ బ్రహ్మఘోషాంశ్చ విరాత్రే బ్రహ్మరక్షసామ్। 2

అవిధముగా హనుమంతుడు పూలతోనిండిన వృక్షములుగల ఆవనమునందంతటను గాలించుచు సీతాదేవిని గుర్తించునంతలో వేకువజాము అయ్యెను. (1)

వేదవేదాంగములయందు నిష్ణాతులును, ప్రముఖ యజ్ఞములనుజేసినవారును ఐన బ్రహ్మరాక్షసులు ఆనేకువజామున కావించుచున్నవేదఘోషలను హనుమంతుడు వినెను. (2)

1) తరు పల్లవ మహఁ రహొ లుకాఈ। కరఇ బిచార కరౌఁ కా భాఈ॥
హనుమంతుడు చెట్లఆకుల, మాటున దాగుకొనికూర్చుండి "ఈమెయొక్క దుఃఖమునుతొలగించుటకునేనేమి చేయవలెను?" అని ఆలోచింపసాగెను. (శ్రీరామచరితమానసము 5/8/1)

అథ మంగళవాదిత్రైః శబ్దైశ్శ్రోత్రమనోహరైః।
ప్రాబుధ్యత మహాబాహుః దశగ్రీవో మహాబలః। 3

పిమ్మట వినసొంపైన మంగళకరములైన చతుర్వాద్య ధ్వనులచే దీర్ఘబాహువు, మహాబలము గలవాడును ఐన దశకంఠుని అతనిఅనుచరులు మేల్కొలిపిరి. (3)

విబుధ్య తు యథాకాలం రాక్షసేంద్రః ప్రతాపవాన్।
స్రస్తమాల్యాంబరధరో వైదేహీమన్వచింతయత్। 4

ప్రతాపశాలియైన రావణుడు సకాలమున మేల్కొనెను. చెదరినహారములను, జాఱిపోవుచున్నవస్త్రములను సర్దుకొనెను, ఎల్లప్పుడును సీతాదేవి అతని స్మృతిపథమున మెదలుచునే యుండెను. (4)

భృశం నియుక్త స్తస్యాం చ మదనేన మదోత్కటః।
వ వ తం రాక్షసః కామం శశాకాత్మని గూహితుమ్। 5

సీతాదేవిపై మరులుగొనియున్న అతనిలో ఇంకను కామవికారములు చెలరేగెను. మదోన్మత్తుడైన రావణుడు తనకామాతిరేకమును అణచుకొనలేకపోయెను. (5)

వ సర్వాభరణైర్యుక్తో బిభ్రత్ శ్రియమనుత్తమామ్।
తాం నగైర్బహుభిర్జుష్టాం సర్వపుష్పఫలోపగైః। 6

అతడుసర్వాభరణభూషితుడై నూతనశోభలతో తేజరిల్లు చుండెను. పిమ్మట వివిధములగు ఫలములతోడను, పూలతోను శోభిల్లుచున్న వృక్షములు గల ఆ అశోకవనమున ప్రవేశించెను. ఆ అశోకవనము సరస్సులతో నిండియుండెను. నానావిధపుష్పములచే శోభిల్లుచుండెను. అది నిరంతరము మత్తిల్లినపక్షుల కలకలారావములతో అద్భుతావహమై చిత్రవిచిత్రముగా నుండెను. చక్కనిచూపులుగల వివిధములగు క్రీడామృగములతో అలరారుచుండెను. అనేకవిధములగు మృగములగుంపులతో విలసిల్లుచుండెను. అందు ఆయావృక్షముల నుండి రాలినఫలములతో నేల యంతయు నిండియుండెను. అందలిచెట్లు దట్టముగానుండెను. మణిఖచితములైన బంగారు ముఖ ద్వారములుగల ఉద్యానవన వీధులనుగాంచుచు రావణుడు అందుప్రవేశించెను. (6-9)

వృతాం పుష్కరిణీభిశ్చ నానాపుష్పావశోభితామ్।
నదామదైశ్చ విహగైః విచిత్రాం పరమాద్భుతామ్। 7

సంహామృగైశ్చ వివిధైః జుష్టాం దృష్టిమనోహరైః।
వీథీస్సంప్రేక్షమాణశ్చ మణికాంచనతోరణాః। 8

నానామృగగణాకీర్ణాం ఫలైః ప్రపతితైర్వృతామ్।
అశోకవనికామేవ ప్రావిశత్ నంతతద్రుమామ్। 9

దేవకన్యలు, గంధర్వకాంతలు దేవేంద్రుని అనుసరించినట్లు పులస్త్యవంశజుడైన ఆరావణుని వందలకొలదిఅంగనలు అనుగమించిరి. అచట కొందఱు యువతులు బంగారు కరదీపికలను, మఱికొందఱు విసనకఱ్ఱలను, వింజామరలను చేబూని అతనిని సేవించుచుండిరి. కొందఱు బంగారు పూర్ణ కుంభములతో ముందునడచు చుండిరి. మఱికొందఱు ఖడ్గములను, ఆస్తరణములను (ఆసనములను) గ్రహించి, అతని వెనుకనడచుచుండిరి. (10-12)

అంగనాశతమాత్రం తు తం ప్రజంతమనువ్రజన్।
మహేంద్రమివ పౌలస్త్యం దేవగంధర్వయోషితః। 10

దీపికాః కాంచనీః కాశ్చిత్ జగ్రుహుస్తత్ర యోషితః।
వాలవ్యజనహస్తాశ్చ తాలవ్యంతాని చాపరాః। 11

కాంచనైరపి భృంగారైః జహ్రుస్సలిలమగ్రతః।
మండలాగ్రాన్ బృసీశ్చైవ గృహ్యాన్యాః పృష్ఠతో యయుః। 12

మఱొక నెఱజాణ మద్యముతో నిండిన రత్నఖచిత పాత్రను కుడిచేతబట్టుకొని రావణునిప్రక్కన నడచుచుండెను. (13)

కాచిద్రత్నమయీం స్థాలీం పూర్ణాం పానస్య భామినీ।
దక్షిణా దక్షిణేనైవ తదా జగ్రాహ పాణినా। 13

రాజహంసప్రతీకాశం ఛత్రం పూర్ణశశిప్రభమ్।
పౌవర్ణదండమపరా గృహీత్వా పృష్ఠతో యయౌ। 14

ఇంకొకతరుణి రాజహంసవలెస్వచ్ఛమై నిండు చంద్రుని వంటికాంతిగలిగిన బంగారు దండముగల గొడుగును పట్టుకొని అతనివెనుక నడచుచుండెను. (14)

నిద్రామదపరీతాక్ష్యో రావణస్యోత్తమాః స్త్రియః।
అనుజగ్ముః పతిం వీరం ఘనం విద్యుల్లతా ఇవ। 15

వ్యావిద్ధహారకేయూరాః సమామృదితవర్ణకాః।
సమాగళితకేశాంతాః సస్వేదవదనాస్తథా। 16

ఘూర్ణంత్యో మదశేషేణ నిద్రయా చ శుభాననాః।
స్వేదక్లిష్టాంగకుసుమాః సుమాల్యాకులమూర్ధజాః। 17

ప్రయాంతం వైశ్రవణపతిం నార్యో మదిరలోచనాః।
బహుమానాచ్చ కామాచ్చ ప్రియా భార్యాస్తమన్వయుః। 18

స చ కామపరాధీనః పతిస్తాసాం మహాబలః।
సీతాసక్తమనా మందో మదాంచితగతిర్బభౌ। 19

తతః కాంచీనినాదం చ నూపురాణాం చ నిస్స్వనమ్।
శుశ్రావ పరమస్త్రీణాం న కపిర్మారుతాత్మజః। 20

తం చాప్రతిమకర్మాణమ్ అచింత్యబలపౌరుషమ్।
ద్వారదేశమనుప్రాప్తం దదర్శ హనుమాన్ కపిః। 21

దీపికాభిరనేకాభిః సమంతాదవభాసితమ్।
గంధతైలావసిక్తాభిః ధ్రియమాణాభిరగ్రతః। 22

కామదర్పమదైర్యుక్తం జిహ్మతామ్రాయతేక్షణమ్।
సమక్షమివ కందర్పమ్ అపవిద్ధశరాసనమ్। 23

మథితామృతఫేనాభమ్ అరజోవస్త్రముత్తమమ్।
సలీలమనుకర్షంతం విముక్తం సక్తమంగదే। 24

తం పత్రవిటపే లీనః పత్రపుష్పఘనావృతః।
సమీపమివ సంక్రాంతం నిధ్యాతుముపచక్రమే। 25

రావణునిఅనుంగుసతులు నిద్రమత్తుతో మూతలు పడుచున్నకన్నులుగలవారై మెఱుపుతీగెలు మేఘమును వలె నీరుడైన తమపతిని అనుసరించుచుండిరి. (15)

రావణునిప్రియసతులు, మదిరలోచనలుఐన ఆ తరుణీమణులహారములు, కేయూరములు తమతమ స్థానములనుండి తొలగియుండెను. వారిమైపూతలు రాలిపోయియుండెను. కొప్పులుజాఱి చెదరియుండెను, ముఖములపై స్వేదబిందువులు కన్పట్టుచుండెను. ముఖములు ముద్దులొలుకుచుండెను. వారు నిద్రమత్తుతో తూలుచుండిరి. వారిశరీరములపై గలకుసుమములు స్వేదబిందువులచే తడిసియుండెను, శిరోజములు, పూలమాలలు కదలుచుండెను. ఆతని ప్రియభార్యలందఱును ఆదరాభిమానములతోను, కామముతోను రావణుని అనుసరించుచుండిరి. (16-18)

వారికిపతియైన మహాబలుడగు ఆరావణుడు కామవశుడగుటచే మందబుద్ధియై సీతాదేవిపైగల ఆసక్తితో మత్తిల్లిన నడకలతో తిన్నగా వచ్చెను. (19)

అప్పుడు ఆ ఉత్తమస్త్రీలయొక్క ఒడ్డాణపు సవ్వడులను, అందెలరవళులను వాయుసూనుడు వినెను. (20)

సాటిలేని దుస్సాహసకార్యములను చేయువాడును, అమితబలపరాక్రమశాలియు అశోకవనద్వారముకడకు చేరినవాడునుఅగు ఆ రావణుని వానరోత్తముడైన హనుమంతుడు చూచెను. (21)

సుగంధతైలములతోతడుపబడిన అనేక కరదీపికలను ధరించి, స్త్రీలు ముందునడచుచుండగా అంతటనువ్యాపించిన వాటివెలుగులలో అతడు తేజరిల్లుచుండెను. అతనిలో కాముము, గర్వము, మదము పెచ్చుపెఱిగియుండెను. అతని విశాలనేత్రములు కుటిలములై ఎఱ్ఱబాఱియుండెను. అతడు ధనుస్సును ధరింపక సమక్షమున నిలిచిన మన్మథునివలెనుండెను. మథింపబడిన అమృతపునురుగువలె స్వచ్ఛమై, నిర్మలమైన అతని ఉత్తరీయముజాఱి, కేయూరమునందు చిక్కుకొనెను. దానిని అతడు విలాసముగా లాగుచుండెను. అట్టి రావణుడు సమీపించుచుండగా హనుమంతుడు ఆకులలోనిండినకొమ్మనైఒదిగి, దట్టమైన పత్రపుష్పములచే కప్పబడినవాడై, అతనినిపరికించి చూడసాగెను. (22-25)

అవేక్షమాణస్తు తతో దదర్శ కపికుంజరః।
రూపయౌవనసంపన్నా రావణస్య వరస్త్రియః। 26

తాభిః పరివృతో రాజా సురూపాభిర్మహాయశాః।
తన్మృగద్విజసంఘుష్టం ప్రవిష్టః ప్రమదావనమ్। 27

క్ష్వేడో విచిత్రాభరణః శంకుకర్ణో మహాబలః।
తేన విశ్రవసః పుత్రః స దృష్టో రాక్షసాధిపః। 28

వృతః పరమనారీభిః తారాభిరివ చంద్రమాః।
తం దదర్శ మహాతేజాః తేజోవంతం మహాకపిః। 29

రావణోఽయం మహాబాహుః ఇతి సంచింత్య వానరః।
సోఽయమేవ పురా శేతే పురమధ్యే గృహోత్తమే।
అవప్లుతో మహాతేజా హనుమాన్ మారుతాత్మజః। 30

న తథాఽప్యుగ్రతేజాస్సన్ నిర్దూతస్తస్య తేజసా।
పత్యుహ్యాంతరే సక్తో హనుమాన్ సంవృతోఽభవత్। 31

స తామసితకేశాంతాం సుశ్రోణీం సంహతస్తనీమ్।
దివృక్షురసితాపాంగీమ్ ఉపావర్తత రావణః। 32

నలుదెసల పరికించిచూచుచున్న కపివరుడు రూపయౌవన సంపన్నులైన రావణుని ప్రియ(వర)పత్నులను గాంచెను.(26)

మిక్కిలి ప్రసిద్ధికెక్కిన రావణుడు ఆ సుందరీమణులచే పరివృతుడై, మృగములధ్వనులతో పక్షులకూజితములతో నిండిన ఆ ప్రమదావననమున ప్రవేశించెను. (27)

మదించియున్నవాడును, విచిత్రములైన ఆభరణములను ధరించియున్నవాడును, గర్వముతో చెవులనుజీక్కించి యున్నవాడును, మహాబలశాలియు, విశ్రవసునిపుత్రుడుమఐన రావణుని హనుమంతుడు చూచెను. (28)

అతడు తారలచే చంద్రునివలె నారీమణులచే పరివృతుడై యుండెను. అట్టితేజశ్శాలిని మహా పరాక్రమశాలియైన హనుమంతుడు గాంచెను. (29)

"మహాబాహువైన ఈరావణుడు లంకాపురమునందలి మహాప్రాసాదమున శయనించియుండగా ఇంతకుముందే చూచియుంటిని. అతడేఇతడు"- అని భావించి, దివ్య తేజోమూర్తియైన మారుతి కొంచెము క్రిందికి దిగెను. (30)

మహాతేజశ్శాలియైనను హనుమంతుడు ఆ రావణుని తేజస్సుముందు నిలువజాలనివానివలె అతని చేష్టలు గమనించుటకై (ఎవ్వరికినికనబడకుండ) ఆకులచాటున ఒదిగియుండెను. (31)

నల్లనికురులుగలదియు, చక్కని కటిప్రదేశము గలదియు, వక్షఃస్థలమును ఆనుపుగా సర్దుకొని కూర్చొనియున్నట్టిదియు, నేత్రసౌందర్యముగలదియు ఐన ఆ సీతాదేవిని చూడదలచినవాడై ఆ రావణుడు ఆమెను సమీపించెను. (32)

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే సుందరకాండే అష్టాదశస్సర్గః *(18)*

వాల్మీకిమహర్షివిరచితమై ఆదికావ్యమైన శ్రీమద్రామాయణమునందలి సుందరకాండమునందు ఇది పదునెనిమిదవ సర్గము.

-- * * * --

19. పందొమ్మిదవ సర్గము

రావణుడు సీతను చూచుట

తస్మిన్నేవ తతః కాలే రాజపుత్రీ త్వనిందితా।
రూపయౌవనసంపన్నం భూషణోత్తమభూషితమ్। 1

తతో దృష్ట్వైవ వైదేహీ రావణం రాక్షసాధిపమ్।
ప్రావేపత వరారోహా ప్రవాతే కదలీ యథా। 2

రూపయౌవనసంపన్నుడు, శ్రేష్ఠములైనఆభరణములను ధరించినవాడు, రాక్షసులకుప్రభువు ఐన రావణుడు వచ్చిన మఱుక్షణముననే సౌశీల్యవతియు, సౌందర్యరాశియు, జనకరాజసుతయునైన సీతాదేవి అతనినిచూచి పెనుగాలికి అరటిచెట్టువలె కంపించెను. (1-2)

ఆచ్ఛాద్యోదరమూరుభ్యాం బాహుభ్యాంచ పయోధరౌ।
ఉపవిష్టా విశాలాక్షీ రుదంతీ వరవర్ణినీ। 3

విశాలములైననేత్రములుగల సీతాసాధ్వి తొడలతో ఉదరమును, బాహువులతో వక్షఃస్థలమును కప్పుకొని (ముడుచుకొని) ఏడ్చుచుకూర్చొనెను. (3)

దశగ్రీవస్తు వైదేహీం రక్షితాం రాక్షసీగణైః।
దదర్శ దీనాం దుఃఖార్తాం నావం సన్నామివార్ణవే। 4

రాక్షసస్త్రీలచే రక్షింపబడుచు సముద్రము నడుమ కొట్టుమిట్టాడు నావవలె దీనస్థితిలోనున్న సీతాదేవిని రావణుడు చూచెను. (4)

అసంవృతాయామాసీనాం ధరణ్యాం సంశితవ్రతామ్।
ఛిన్నాం ప్రపతితాం భూమౌ శాఖామివ వనస్పతేః। 5

ఛేదింపబడినకొమ్మ చెట్టునుండి వేఱై భూమిపై బడియున్నట్లు కఠోరమైన వ్రతదీక్షలోనున్న సీతాదేవి కటికినేలపై కూర్చొనియుండెను. (5)

మలమండనచిత్రాంగీం మండనార్హామమండితామ్।
మృణాలీ పంకదిగ్ధేవ విభాతి న విభాతి చ। 6

శరీరము ధూళిధూసరితమైయున్నను ఆమె తన సహజకాంతితో ప్రకాశించుచునేయుండెను. అలంకారములను ధరించుటకు అర్హురాలైన ఆ సౌభాగ్యవతి (పతి యెడబాటు కారణముగా) భూషణములను ధరింపక యున్నను ఆమె తేజస్సు తఱగలేదు, బురదతో లిప్తమైయున్న తామరతూడు వలె తేజోహీనగా కన్పట్టుచున్నను, ఆమె సహజతేజస్సు బహిర్గతమగుచునే యుండెను. (6)

సమీపం రాజసింహస్య రామస్య విదితాత్మనః।
సంకల్పాయసంయుక్తైః యాంతీమివ మనోరథైః। 7

సీతాదేవి సంకల్పములనెడి గుఱ్ఱములనుబూన్చి తన మనోరథములనే రథములుగాజేసికొని, జగద్విఖ్యాతుడు, రాజశ్రేష్ఠుడు ఐన శ్రీరామచంద్రునికడకు వెళ్లుచున్నదా యనునట్లు కన్పట్టుచుండెను. (7)

శుష్యంతీం రుదతీమేకాం ధ్యానశోకపరాయణామ్।
దుఃఖస్యాంతమపశ్యంతీం రామాం రామమనువ్రతామ్। 8

ఆందచందములతో మనోజ్ఞయైన సీతాదేవి రాముని యందే చిత్తమునునిల్పి, అతనినే ధ్యానించుచు శోకాకులయయ్యెను. ఈ దుఃఖమునకు అంతమేలేదా? అని ఒంటరిగా పరితపించుచు, శుష్కించియుండెను. (8)

వేష్టమానాం తథాఽఽవిష్టాం పన్నగేంద్రవధూమివ।
ధూప్యమానాం గ్రహేణేవ రోహిణీం ధూమకేతునా। 9

ఆమె మణిమంత్రాదుల ప్రభావమునకులోనైన ఆడు సర్పమువలె రావణునిచే బంధింపబడియుండెను. మఱియు 'ధూమకేతువు' అనెడి గ్రహబాధకులోనైన రోహిణివలె ఆమె పరితపించుచుండెను. (9)

వృత్తశీలకులే జాతామ్ ఆచారవతి ధార్మికే।
పునస్సంస్కారమాపన్నాం జాతామివ చ దుష్కులే। 10

సీతాదేవి ధార్మికసంప్రదాయములకు కుదురైన ఉత్తమ శీలములుగల జనకరాజవంశమునందు పుట్టినది, వివాహ సంస్కారఫలముగా[1] ఆమె పవిత్రమైన ఇక్ష్వాకు వంశమున మెట్టినది. మలినవస్త్రధారణాది దుఃస్థితులలోనున్న ఈ జానకి ఇప్పుడు దుష్కులమున మెట్టినదాయనునట్లు ఒప్పుచుండెను.(10)

అభూతేనాపవాదేన కీర్తిం నిపతితామివ।
ఆమ్నాయానామయోగేన విద్యాం ప్రశిథిలామివ। 11

నిరాధారముగా వచ్చిపడిన అపవాదువలన దెబ్బతినిన కీర్తివలెను, పఠనపాఠనములు లేకపోవుటచే మిక్కిలిశిథిలమైన వేదాదివిద్యలవలెను ఆమె గోచరించుచుండెను. (11)

1. "నైవాహికో విధిః స్త్రీణాం ఔపనాయనికః స్మృతః" అనుస్మృతి వాక్యప్రమాణమును అనుసరించి, స్త్రీలకు వివాహము పునర్జన్మ. 'కుమారాణాం ఉపనయనమివ, కుమారీణాం వివాహో ద్వితీయం జన్మ'బాలురకు ఉపనయనము పునర్జన్మ. కన్యలకు వివాహము పునర్జన్మ.

నవ్నామివ మహాకీర్తిం శ్రద్ధామివ విమానితామ్।
పూజామివ పరిక్షీణామ్ ఆశాం ప్రతిహతామివ। 12

ఆయతీమివ విధ్వస్తామ్ ఆజ్ఞాం ప్రతిహతామివ।
దీప్తామివ దిశం కాలే పూజామపహృతామివ। 13

పద్మినీమివ విధ్వస్తాం హతశూరాం చమూమివ।
ప్రభామివ తమోధ్వస్తామ్ ఉపక్షీణామివాపగామ్। 14

వేదీమివ పరామృష్టాం శాంతామగ్నిశిఖామివ।
పౌర్ణమాసీమివ నిశాం రాహుగ్రస్తేందుమండలామ్। 15

ఉత్కృష్టపర్ణకమలాం విత్రాసిత విహంగమామ్।
హస్తిహస్తపరామృష్టామ్ ఆకులాం పద్మినీమివ। 16

పతిశోకాతురాం శుష్కాం నదీం విస్రావితామివ।
వరయా మృజయా హీనాం కృష్ణపక్షనిశామివ। 17

సుకుమారీం సుజాతాంగీం రత్నగర్భగృహోచితామ్।
తప్యమానామివోష్ణేన మృణాళీమచిరోద్ధృతామ్। 18

గృహీతామాలితాం స్తంభే యూథపేన వినాకృతామ్।
నిశ్శ్వసంతీం సుదుఃఖార్తాం గజరాజవధూమివ। 19

ఏకయా దీర్ఘయా వేణ్యా శోభమానామయత్నతః।
నీలయా నీరదాపాయే వనరాజ్యా మహీమివ। 20

ఉపవాసేన శోకేన ధ్యానేన చ భయేన చ।
పరిక్షీణాం కృశాం దీనామ్ అల్పాహారాం తపోధనామ్। 21

ఆయాచమానాం దుఃఖార్తాం ప్రాంజలిం దేవతామివ।
భావేన రఘుముఖ్యస్య దశగ్రీవపరాభవమ్। 22

సన్నగిల్లిన మహాకీర్తివలెను, అవమానములకు గుఱియైనప్పుడు తఱిగిపోయినశ్రద్ధవలెను, తగినంతగా పూజాద్రవ్యములులేని పూజవలెను, నిష్ఫలమైన ఆశవలెను ఆమె అతిదీనావస్థకు గుఱియైయుండెను. (12)

ఆమెస్థితి తరిగిపోయినఆదాయమువలెను, ఆచరణకు నోచుకొనని ఆజ్ఞవలెను, ఉత్పాతకాలమున మండుచున్న దిక్కువలెను, పూజాద్రవ్యములు అపహరింప బడినప్పుడు భంగమైన పూజవలెను ఉండెను. (13)

నలిగినతామరతూడువలెను, శూరులెల్లరును నేలగూలగా మిగిలియున్నసేనవలెను, చిమ్మచీకట్లచే మసకబాఱిన కాంతివలెను, దాదాపుగా ఎండిపోయిననదివలెను ఆమె దీనావస్థలోనుండెను. (14)

అపవిత్రులు అడుగిడిన యజ్ఞవేదికవలెను, చల్లారిన అగ్నిశిఖవలెను, రాహుగ్రస్తచంద్రగ్రహణమునాటి పున్నమిరాత్రి వలెను ఆమె నిస్తేజయైయుండెను. (15)

ఒక యేనుగు తనతొండముచే తామరాకులను, పద్మములను పెకలించివేయగా, అచటి జల పక్షులన్నియును భయపడిపాఱిపోగా శోభావిహీనమైయున్న పద్మసరస్సువలె సీతాదేవి వ్యాకులచిత్తయై యుండెను. (16)

అభ్యంగనాదిసంస్కారములులేక భర్తృశోకముచే పరితపించుచున్న సీతాదేవి, దఱులుపాఱై నీరంతయు వృథాకాగా ఎండిపోయిననదివలె, కృష్ణపక్షమునందలి చీకటి రాత్రివలె కళదప్పియుండెను. (17)

సుకుమారియు, సుందరాంగియు, రత్నఖచిత హర్మ్యములలో నివసింపదగినదియు ఐన సీతాదేవి అప్పుడే పెకలింపబడి, ఎండవేడికి కమలిపోయిన తామరతూడువలె నుండెను. (18)

వేటాడువారు పట్టుకొనిపోయి స్తంభమునకు బంధింపగా, గజరాజునకు దూరమగుటవలన మిక్కిలి దిగులుతో నిట్టూర్పులు విడుచుచున్న ఆడుఏనుగువలె ఆమె దుఃఖార్తయై యుండెను. (19)

పొడవైన ఒకేఒక్కజడతో సహజముగాశోభిల్లుచున్న సీతాదేవి వర్షాకాలాంతమున నల్లనివృక్షపంక్తితోఒప్పెడి భూమివలెనుండెను. (20)

ఆమె ఉపవాసములతో, శోకముతో, ఆలోచనలతో, భయముతో వాయుమాత్రాహారముతో తపోవ్రత నియమములను పాటించుచు, మిక్కిలి క్షీణించి, కృశించి దీనదశలో నుండెను. (21)

దుఃఖార్తయైనసీతాదేవి అంజలిమఱించి, శ్రీరామునివలన రావణునకు పరాభవము కలుగవలెనని నిండుమనస్సుతో కోరుకొనుచు కులదేవతను ప్రార్థించు చున్నట్లుండెను. (22)

సమీక్షమాణాం రుదతీమనిందితాం
సుపక్ష్మతామ్రాయతశుక్లలోచనామ్ ।
అనువ్రతాం రామమతీవ మైథిలీం
ప్రలోభయామాస వధాయ రావణః । 23

అందమైనతెప్పలతో కొనలయందెఱ్ఱగను, మధ్యన తెల్లగను ఉండి, విశాలమైన నేత్రములుగల సీతాదేవి తనను రక్షించు వారికొఱకై నలుదెసల పరికించుచు దుఃఖించు చుండెను. ఆమె శ్రీరామునే తనసర్వస్వముగా భావించి, పతివ్రతాధర్మములను నడుపుచుండెను. రావణుడు చావుమూడినవాడై సాధ్వియైన ఆ మైథిలిని ప్రలోభపెట్టసాగెను. (23)

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే సుందరకాండే ఏకోనవింశస్సర్గః *(19)*

వాల్మీకిమహర్షివిరచితమై ఆదికావ్యమైన శ్రీమద్రామాయణమునందలి సుందరకాండమునందు ఇది పందొమ్మిదవ సర్గము.

-- * * * --

20. ఇరువదియవసర్గము

రావణుడు సీతను ప్రలోభపెట్టజూచుట

స తాం పతివ్రతాం దీనాం నిరానందాం తపస్వినీమ్।
సాకారైర్మధురైర్వాక్యైః వ్యదర్శయత రావణః। 1

పతివ్రతయు, తపోనిష్ఠలోనున్నదియు, దుఃఖితయు దీనురాలునుఐయున్న ఆ సీతాదేవికి రావణుడు హస్తముఖాదిసంజ్ఞలతో మధురవచనములద్వారా తన మనోభావములను ప్రకటించెను. (1)

మాం దృష్ట్వా నాగనాసోరు గూహమానా స్తనోదరమ్।
అదర్శనమివాత్మానం భయాన్నేతుం త్వమిచ్ఛసి। 2

ఓ సుందరీ! సీతా! నన్నుజూచి, నీవక్షఃస్థలమును హస్తములతో కప్పుకొనుచున్నావు. నాకు భయపడి నీవు ముఖమును చాటుచేసికొనగోరుచున్నావా ఏమి? (2)

కామయే త్వాం విశాలాక్షి బహుమన్యస్వ మాం ప్రియే।
సర్వాంగగుణసంపన్నే సర్వలోకమనోహరే। 3

సర్వాంగసుందరీ! సద్గుణసంపన్నా! సకల లోకములను ఆహ్లాదపఱచు ఓ విశాలాక్షీ! నేను నిన్ను ప్రేమించు చున్నాను. ఓ ప్రియురాలా! నన్ను ఆదరింపుము. (3)

నేహ కేచిన్మనుష్యా వా రాక్షసాः కామరూపిణः।
వ్యపసర్పతు తే సీతే భయం మత్తస్సముత్థితమ్। 4

ఓ సీతా! మనుష్యులుగాని, కామరూపులైన రాక్షసులుగాని ఇక్కడ లేరు. నేను ఒక్కడనే యున్నాను. నావలన నీకు ఏమాత్రము భయమక్కఱలేదు. (4)

స్వధర్మో రక్షసాం భీరు సర్వథైవ న సంశయः।
గమనం వా పరస్త్రీణాం హరణం సంప్రమథ్య వా। 5

ఓ భయస్వభావురాలా! బలాత్కారముగా పరస్త్రీలను అపహరించుటయు, పొందుటయు రాక్షసులకు అన్ని విధములుగా స్వధర్మము. ఇందు సందేహమునకు తావేలేదు. (5)

ఏవం చైతదకామాం తు న త్వాం స్ప్రక్ష్యామి మైథిలి।
కామం కామశ్శరీరే మే యథాకామం ప్రవర్తతామ్। 6

ఓ మైథిలీ! అదిఅట్లుండనిమ్ము. సహజముగా నేను కామాతురుడను. మన్మథుడు నాలో కామవికారములను ఎంతగారెచ్చగొట్టినను కొట్టనిమ్ము. కాని నాపైప్రేమలేని నిన్ను తాకనేతాకను.[1] (6)

---

1. అకారः = విష్ణువు, అ+కామా = శ్రీ మహావిష్ణువుపై ప్రేమగలది. (అకామా = విష్ణుప్రియ) విష్ణుకామాం త్వాం నస్ప్రక్ష్యామి, అనగా నీవు రాముని మాత్రమే ఇష్టపడుచుంటివి. కావున నేను నిన్నుతాకను. (ఇది గర్భితభావము)

దేవి నేహ భయం కార్యం మయి విశ్వసిహి ప్రియే।
ప్రణయస్య చ తత్త్వేన మైవం భూశ్శోకలాలసా। 7

కనుక ఓ దేవీ! నీవు భయపడవలసినపనిలేదు. నన్ను నమ్ము. మనస్ఫూర్తిగాప్రేమింపుము. ఇట్లు శోకింపకుము.(7)

ఏకవేణీ ధరాశయ్యా ధ్యానం మలినమంబరమ్।
అస్థానేఽప్యుపవాసశ్చ నైతాన్యాపయికాని తే। 8

ఒంటిజడకలిగియుండుట, నేలపైపరుండుట, ఎల్లప్పుడును ఆలోచించుచుండుట, మలినవస్త్రములను దాల్చుట, నిష్కారణముగా ఉపవాసములుచేయుట- ఇవన్నియును నీకు ఏమాత్రము తగినవిగావు. (8)

విచిత్రాణి చ మాల్యాని చందనాన్యగరూణి చ।
వివిధాని చ వాసాంసి దివ్యాన్యాభరణాని చ। 9

మహార్హాణి చ పానాని శయనాన్యాసనాని చ।
గీతం నృత్తం చ వాద్యం చ లభ మాం ప్రాప్య మైథిలి। 10

ఓ మైథిలీ! నీవు నన్నుచేరి చిత్రవిచిత్రములైన మాలలు, చందనములు, అగరులు, అనేకవిధములైన మేలివస్త్రములు, దివ్యాభరణములు, శ్రేష్ఠములైన పానీయములు, తల్పములు, ఆసనములు నృత్తగీతవాద్యములు మొదలగువాటిని అన్నింటిని పొందుము. (9-10)

స్త్రీరత్నమసి మైవం భూ: కురు గాత్రేషు భూషణమ్।
మాం ప్రాప్య హి కథం ను స్యా: త్వమనర్హా సువిగ్రహే। 11

ఓ సుందరీ! నీవు స్త్రీలలోరత్నమువంటిదానవు. ఇట్లుండుట నీకుతగదు. తనువుపై సొమ్ములను ధరింపుము. నన్ను పొందియు నీవు సకలభోగభాగ్యములకు అనర్హురాలవు ఎట్లగుదువు? (11)

ఇదం తే చారు సంజాతం యౌవనం వ్యతివర్తతే।
యదతీతం పునర్నైతి స్రోతः శీఘ్రమపామివ। 12

మనోహరమైన నీయౌవనము వ్యర్థముగా గడచిపోవుచున్నది. ఆ తారుణ్యము తటిగిపోయినచో శీఘ్రముగా ప్రవహించు నదీజలమువలె తిరిగిరాదు. (12)

త్వాం కృత్స్నోపరతో మన్యే రూపకర్తా స విశ్వసృట్।
న హి రూపోపమా త్వన్యా తవాస్తి శుభదర్శనే। 13

ఓ దర్శనీయసుందరీ! రూపశిల్పియైనబ్రహ్మ నిన్ను సృజించినపిమ్మట తనసృష్టిరచనాకార్యమును చాలించెననుకొందును. ఏలనన ఈ లోకములో నీకు సాటికాగలసౌందర్యవతి మఱియొకతె లేదుగదా! (నీవు సౌందర్యమునకు పరాకాష్ఠవు). (13)

త్వాం సమాసాద్య వైదేహి రూపయౌవనశాలినీమ్।
కः పుమానతివర్తేత సాక్షాదపి పితామహः। 14

ఓ వైదేహీ! చక్కనిరూపము, నిండుయౌవనముగల నిన్ను పొందినవాడు సాక్షాత్తు సృష్టికర్తయైనపితామహుడు ఐననుసరే నిన్నువిడువడు. (14)

యద్యత్ పశ్యామి తే గాత్రం శీతాంశుసదృశాననే।
తస్మింస్తస్మిన్ పృథుశ్రోణి చక్షుర్మమ నిబధ్యతే। 15

ఓ చంద్రబింబాననా! నీ అవయవసౌందర్య సౌభాగ్యములను తనివిదీర చూచునప్పుడు ప్రతిఅవయవలాలిత్యదర్శనము నందును నాదృష్టి అచటనే ఆగిపోవుచున్నది. (15)

భవ మైథిలి భార్యా మే మోహమేనం విసర్జయ।
బహ్వీనాముత్తమస్త్రీణామ్ ఆహృతానామితస్తతः।
సర్వాసామేవ భద్రం తే మమాగ్రమహిషీ భవ। 16

ఓ మైథిలీ! నీవు నాదానవగుము. నేను నీకు శత్రువునను శంకనువీడుము. నేను ఆయాదిశలనుండి పెక్కుమంది యువతీమణులను తీసికొనివచ్చితిని. వారందఱిలో నీవే నాకుపట్టపురాణివి అగుదువు, నీకు మేలగును. (16)

లోకేభ్యో యాని రత్నాని సంప్రమథ్యాహృతాని వై।
తాని మే భీరు సర్వాణి రాజ్యం చైతదహం చ తే। 17

ఓ భయస్వభావురాలా! నేను సకలలోకములను జయించి, అచటిసంపదలనన్నింటిని తీసికొనివచ్చితిని, అవియన్నియునునీవే. నా రాజ్యమంతయునునీదే, ఇంతయేల? నేనును నీవాడనే. (17)

విజిత్య వృథివీం సర్వాం నానానగరమాలినీమ్।
జనకాయ ప్రదాస్యామి తవ హేతోర్విలాసిని। 18

ఓ విలాసినీ! ప్రసిద్ధములైనమహానగరములతోనిండిన ఈ సమస్తభూమండలమును నేనుజయించి, నీకొఱకై దానిని నీ తండ్రియైనజనకునకు ఇచ్చివేసెదను. (18)

నేహ పశ్యామి లోకేఽన్యం యో మే ప్రతిబలో భవేత్।
పశ్య మే సుమహద్వీర్యమ్ అప్రతిద్వంద్వమాహవే। 19

ఈ లోకములో ఎంతగాలించిచూచినను నన్నొదిరింపగల యోధుడు ఎవ్వడును లేడు. రణరంగమున సాటిలేని నా మహాపరాక్రమమునుగూర్చి నీవు తెలిసికొనుము. (19)

అసకృత్ సంయుగే భగ్నా మయా విమ్రదితధ్వజాః।
అశక్తాః ప్రత్యనీకేషు స్థాతుం మమ సురాసురాః। 20

యుద్ధభూమిలో పెక్కుపర్యాయములు నేను సురాసురులను మట్టిగఱపించితిని. వారిధ్వజములను భగ్నమొనర్చితిని. వారెవ్వరును శత్రువులుగా నాయెదుట నిలువజాలరు. (20)

ఇచ్ఛయా క్రియతామద్య ప్రతికర్మ తవోత్తమమ్।
సప్రభాణ్యవసజ్యంతాం తవాంగే భూషణాని చ। 21

ఇప్పుడు నీకు నచ్చినవిధముగా అలంకరించుకొనుము. కాంతులను విరజిమ్ముచున్న సొమ్ములను ధరింపుము. ఓ వరాననా! అలంకరింపబడిన నీ రూపమును కనులారగాంచెదను. నా మీది దయతో అలంకారములను దాల్చి, నాకనుకూలవతివికమ్ము. నీకు ఇష్టమైనరీతిగా భోగములనుఅనుభవింపుము, పానీయములను సేవింపుము. నాతోరమింపుము. నీయిష్టప్రకారము భూమిని, సంపదలను పంచిపెట్టుము. (21-23)

సాధు పశ్యామి తే రూపం సంయుక్తం ప్రతికర్మణా।
ప్రతికర్మాభిసంయుక్తా దాక్షిణ్యేన వరాననే। 22

భుఙ్క్ష్వ భోగాన్ యథాకామం పిబ ఖీరు రమస్వ చ।
యథేష్టం చ ప్రయచ్ఛ త్వం పృథివీం వా ధనాని చ। 23

నాయందు విశ్వాసముంచి ప్రీతినిగూర్చుము. నిస్సంకోచముగా నన్ను నీ సేవకునిగాభావించి, ఆజ్ఞాపింపుము. నన్ను అనుగ్రహించి నాతోగూడినీవు ఆనందించినచో నీతో పాటు నీ బంధువులును భోగములనుఅనుభవించెదరు. (24)

లలస్వ మయి విస్రబ్ధా ధృష్టమాజ్ఞాపయస్వ చ।
మత్ప్రసాదాల్లలంత్యాశ్చ లలంతాం బాంధవాస్తవ। 24

ఓ మంగళప్రదా! ఒక్కసారి ఇటుమఱలి నా ఐశ్వర్యమును, తేజస్సును, కీర్తిని బాగుగాపరికింపుము. ఓ సుందరీ! నారచీరలను ధరించియున్న రామునివలన నీకు ఒరుగునదియేమి? (25)

ఋద్ధిం మమానుపశ్య త్వం శ్రియం భద్రే యశశ్చ మే।
కిం కరిష్యసి రామేణ సుభగే చీరవాససా। 25

నిక్షిప్తవిజయో రామో గతశ్రీర్వనగోచరః।
వ్రతీ స్థండిలశాయీ చ శంకే జీవతి వా న వా। 26

రాముడు జయమును, సంపదలను కోల్పోయినవాడు, పైగా అడవులపాలైనవాడు, మునివ్రతమును పాటించుచు నేలపై శయనించుచున్నవాడు, ఇంతకును అతడు జీవించి యున్నాడో లేడో? (26)

న హి నైదేహి రామస్త్వాం ద్రష్టుం వాప్యుపలప్స్యతే।
పురో బలాకైరసితైః మేఘైర్జ్యోత్స్నామివావృతామ్। 27

ఓ వైదేహీ! వర్షసూచకముగా కొక్కిరలగుంపులు సంచరింపగా నల్లనిమేఘములుదట్టముగా ఆకాశమును ఆవరించును.(1) అందువలన రాత్రివేళ వెన్నెలలుకన్పింపవు. అట్లే నా చెంతచేరి వెన్నెలవలెనున్న నిన్ను రాముడుపొందలేడు సరిగదా! చూడనుగూడ చూడలేడు. (బలశాలియైన) హిరణ్య కశిపుడు ఇంద్రహస్తగతయైన తనభార్యను తిరిగి పొందగల్గెను. కాని నా చేత చిక్కిన నిన్ను రాఘవుడు మఱల పొందజాలడు. (27-28)

న చాపి మమ హస్తాత్ త్వాం ప్రాప్తుమర్హతి రాఘవః।
హిరణ్యకశిపుః కీర్తిమ్ ఇంద్రహస్తగతామివ। 28

---

* ఆకాశమున గుంపులుగుంపులుగా ఎగురుచున్న బలాకపక్షులు వర్షాగమనమును సూచించును. పిదప ఆకాశము దట్టమైన నల్లనిమేఘములచే ఆవృతమగును. అప్పుడు మేఘాచ్ఛాదితమైనఆకాశమున వెన్నెల గోచరముగాదు.

చారుస్మితే చారుదతి చారునేత్రే విలాసిని।
మనో హరసి మే భీరు సుపర్ణః పన్నగం యథా। 29

క్లిష్టకౌశేయవసనాం తన్వీమప్యనలంకృతామ్।
త్వాం దృష్ట్వా స్వేషు దారేషు రతిం నోపలభామ్యహమ్। 30

అంతఃపురనివాసిన్యః ప్రియస్సర్వగుణాన్వితాః।
యావత్యో మమ సర్వాసామైశ్వర్యం కురు జానకి। 31

మమ హ్యసితకేశాంతే త్రైలోక్యప్రవరాః ప్రియాః।
తాస్త్వాం పరిచరిష్యంతి శ్రియమప్సరసో యథా। 32

యాని వైశ్రవణే సుభ్రు రత్నాని చ ధనాని చ।
తాని లోకాంశ్చ సుశ్రోణి మాం చ భుఙ్క్ష్వ యథాసుఖమ్। 33

న రామస్తపసా దేవి న బలేన న విక్రమైః న।
ధనేన మయా తుల్యః తేజసా యశసాపి వా। 34

పిబ విహర రమస్వ భుఙ్క్ష్వ భోగాన్
ధననిచయం ప్రదిశామి మేదినీం చ ।
మయి లల లలనే యథాసుఖం త్వం
త్వయి చ సమేత్య లలంతు బాంధవాస్తే । 35

కుసుమితతరుజాలసంతతాని
భ్రమరయుతాని సముద్రతీరజాని ।
కనకవిమలహారభూషితాంగి
విహర మయాసహ భీరు కాననాని । 36

అందమైనచిఱునవ్వు, చక్కనిపలువరుస, విశాల నేత్రములు గల ఓ విలాసినీ! భయస్వభావురాలా! గరుత్మంతుడు సర్పమును హరించినట్లు నీవు నా మనస్సును హరించుచున్నావు. (29)

నీవు సుందరాంగివేయైనను నలిగిపోయిన పట్టువస్త్రమును ధరించియుంటివి. అలంకరించుకొనలేదు. ఐనను నిన్ను చూచినపిమ్మట నాసతులపై నాకు మనస్సే పోవుటలేదు. నా అంతఃపురమున సర్వసద్గుణసంపన్నలైన కాంతలు ఎందఱోగలరు. జానకీ! నన్ను జేపట్టినచో వారందఱిపై అధిపత్యము నీదేయగును. (30-31)

ఓ నల్లనికురులుగల సీతా! ముల్లోకములయందును సర్వశ్రేష్ఠలైన ఆ తరుణీమణులు, లక్ష్మీదేవిని అప్సరసలు సేవించునట్లు నీకు ఊడిగములు సలుపుదురు. (32)

ఓశుభాంగీ! కుబేరునిజయించి, నేను తీసికొనివచ్చిన రత్నములను, ధనరాసులను, ముల్లోకసంపదలను అనుభవించుచు నాతోగూడి హాయిగానుండుము. (33)

ఓ దేవీ! తపస్సు, బలపరాక్రమములు, సంపదలు తేజస్సు, కీర్తిప్రతిష్ఠలు మున్నగువాటిలో ఏ విషయమునను రాముడు నాతో సమానుడుకాడు, కాజాలడు. (34)

ఓలలనా! ధనరాసులను, రాజ్యమును నీకు అప్పగించెదను. యథేచ్ఛగాత్రాగుము, విహరింపుము, క్రీడింపుము, భోగములను అనుభవింపుము. నాపై ప్రేమజూపుము. అంతేగాదు నీవలె నీ వారుగూడ హాయిగా ఆనందింపవచ్చును. (35)

ఓ భయస్వభావురాలా! మేలిమిబంగారు ఆభరణములను ధరింపుము. సముద్రతీరమునందు బాగుగాపుష్పించి, తుమ్మెదలు వ్రాలియున్న వృక్ష పంక్తులుగలవనములలో నాతోజేరి విహరింపుము. (36)

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే సుందరకాండే వింశస్సర్గః *(20)*

వాల్మీకిమహర్షినిరచితమైన శ్రీమద్రామాయణమునందలి సుందరకాండమునందు ఇది ఇరువదియవ సర్గము.

-- * * * --

21. ఇరువదియొకటవసర్గము

సీత రావణునకు హితవు పల్కుట, అతనిని శ్రీరామునిముందు కొరగానివానినిగా చేసి మాటాడుట

తస్య తద్వచనం శ్రుత్వా సీతా రౌద్రస్య రక్షసః।
ఆర్తా దీనస్వరా దీనా ప్రత్యువాచ శనైర్వచః। 1

భయంకరముగానున్న ఆ రాక్షసుని (రావణుని) పలుకులనువిని, దీనురాలైన ఆ సీతాదేవి దీనస్వరముతో ఆర్తితో నెమ్మదిగా ఇట్లు ప్రత్యుత్తరమునిచ్చెను. (1)

దుఃఖార్తా రుదతీ సీతా వేపమానా తపస్వినీ।
చింతయంతీ వరారోహా పతిమేవ పతివ్రతా। 2

తృణమంతరతః కృత్వా ప్రత్యువాచ శుచిస్మితా।
నివర్తయ మనో మత్తః స్వజనే క్రియతాం మనః। 3

న మాం ప్రార్థయితుం యుక్తం సుసిద్ధిమివ పాపకృత్।
అకార్యం న మయా కార్యమ్ ఏకపత్న్యా విగర్హితమ్। 4

కులం సంప్రాప్తయా పుణ్యం కులే మహతి జాతయా।
ఏవముక్త్వా తు వైదేహీ రావణం తం యశస్వినీ। 5

రాక్షసం పృష్ఠతః కృత్వా భూయో వచనమబ్రవీత్।
నాహమౌపయికీ భార్యా పరభార్యా సతీ తవ। 6

సాధు ధర్మమవేక్షస్వ సాధు సాధువ్రతం చర।
యథా తవ తథాఽన్యేషాం దారా రక్ష్యా నిశాచర।
ఆత్మానముపమాం కృత్వా స్వేషు దారేషు రమ్యతామ్। 7

అతుష్టం స్వేషు దారేషు చపలం చలితేంద్రియమ్।
నయంతి నికృతిప్రజ్ఞం పరదారాః పరాభవమ్। 8

ఇహ సంతో న వా సంతి సతో వా నానువర్తసే।
తథాహి విపరీతా తే బుద్ధిరాచారవర్జితా। 9

వచో మిథ్యాప్రణీతాత్మా పథ్యముక్తం విచక్షణైః।
రాక్షసానామభావాయ త్వం వా న ప్రతిపద్యసే। 10

అకృతాత్మానమాసాద్య రాజానమనయే రతమ్।
సమృద్ధాని వినశ్యంతి రాష్ట్రాణి నగరాణి చ। 11

తథేయం త్వాం సమాసాద్య లంకా రత్నౌఘసంకులా।
అపరాధాత్ తవైకస్య న చిరాద్వినశిష్యతి। 12

స్వకృతైః హన్యమానస్య రావణాఽదీర్ఘదర్శినః।
అభినందంతి భూతాని వినాశే పాపకర్మణః। 13

సుందరాంగియైనసీతాదేవి దుఃఖార్తయై యేడ్చుచుండెను. వణకుచు జాలిగొల్పుస్థితిలో ఆసాధ్వి తృణమునే బ్రహ్మాస్త్రముగాజేసి, కాకాసురునిపై ప్రయోగించిన తన పతినే ధ్యానించుచు గడ్డిపరకను అడ్డుగానుంచుకొని ఆస్మేరముఖి- ఇట్లుపల్కెను "నీమనస్సును నామీదినుండి తొలగించి, నీకాంతలపైకి మఱల్చుము. పాపకర్ముడు సుసిద్ధిని ఆసించుటయుక్తము కానట్లు నీవు నన్ను ఆసించుటతగదు. నేను ఉత్తమమైనజనకుని వంశమున పుట్టినదానను, పవిత్రమైన రఘువంశమున మెట్టినదానను. ఏకపత్నీవ్రతుడైన శ్రీరామచంద్రుని భార్యను, పతివ్రతను. నీచమైన ఇట్టి అకృత్యము నావలన కానేకాదు" అనుచు ఉత్తమసాధ్విగా వాసికెక్కినవైదేహి రావణునియెడ నిర్లక్ష్యముతో అతనినిలెక్కచేయక ఇట్లువచింపసాగెను. "నేనుపతివ్రతను, శ్రీరామచంద్రుని భార్యను, నీకుభార్యనుకాజాలను. చక్కని ధర్మదృష్టిని కలిగియుండుము. సత్పురుషుల నియమజీవన విధానమును చక్కగాపాటింపుము. ఓ నిశాచరా! నీ భార్యలవలెనే ఇతరపతులుగూడ రక్షింపదగిన వారని గ్రహించుచు నీకునిన్నే ఉపమానముగాజేసికొని, నీ భార్యలతో రమింపుము. (2-7)

తనభార్యలయందు సంతృప్తిపడక, చపల స్వభావముతో ఇంద్రియచాంచల్యముగల నికృష్టుని పరవనితలు పరాభవముపాలు చేసెదరు. (8)

ఈ దేశములో సత్పురుషులే లేరా? ఉన్నచో నీవు వారిని అనుసరించుటలేదు గాబోలు. నీబుద్ధిపెడదారిపట్టుట వలననే నీవు సదాచారమునకుదూరమైతివి. నీవు వ్యర్థముగా ప్రణయప్రలాపములను కావించు చున్నావు. సత్పురుషులు సదుపదేశములను ఇచ్చినను, రాక్షసులకు పోగాలముదాపురించియున్నందున వక్రమార్గముపట్టిననీకు ఆ హితవచనములు చెవికెక్కుట లేదు. (9-10)

అవినీతిపరుడును, జితేంద్రియుడుకానివాడును ఏన రాజుపాలనలోని నగరములు, రాష్ట్రములు ఎంతగా సస్యసమృద్ధములైనను అవి పూర్తిగా నశించియే తీరును. అట్లే సకలైశ్వర్యసంపన్నమైన ఈ లంకకు నీవు రాజగుట వలన నీఒక్కని అపరాధకారణముగ అది త్వరలోనే తప్పక నశించితీరును. (11-12)

ఓ రావణ! దూరదృష్టిలేనిపాపకర్ముడు తానుచేసిన అపరాధములఫలితముగా చావుదెబ్బలకులోనగును అప్పుడు అతనినిజూచి యెల్లరును సంతోషింతురు. పాపివైననీవును

ఏవం త్వాం పాపకర్మాణం వక్ష్యంతి నికృతా జనాః।
దిష్ట్యైతద్వ్యసనం ప్రాప్తో రౌద్ర ఇత్యేవ హర్షితాః। 14

శక్యా లోభయితుం నాహమ్ ఐశ్వర్యేణ ధనేన వా।
అనన్యా రాఘవేణాహం భాస్కరేణ ప్రభా యథా। 15

ఉపధాయ భుజం తస్య లోకనాథస్య సత్కృతమ్।
కథం నామోపధాస్యామి భుజమన్యస్య కస్యచిత్। 16

అహమౌపయికీ భార్యా తస్యైవ వసుధాపతేః।
వ్రతస్నాతస్య విప్రస్య విద్యేవ విదితాత్మనః। 17

సాధురావణ! రామేణ మాం సమానయ దుఃఖితామ్।
వనే వాసితయా సార్ధం కరేణ్వేవ గజాధిపమ్। 18

మిత్రమౌపయికం కర్తుం రామః స్థానం పరీప్సతా।
వధం చానిచ్ఛతా ఘోరం త్వయాసౌ పురుషర్షభః। 19

విదితస్స హి ధర్మజ్ఞః శరణాగతవత్సలః।
తేన మైత్రీ భవతు తే యది జీవితుమిచ్ఛసి। 20

ప్రసాదయస్వ త్వం చైనం శరణాగతవత్సలమ్।
మాం చాస్మై ప్రయతో భూత్వా నిర్యాతయితుమర్హసి। 21

ఏవం హి తే భవేత్ స్వస్తి సంప్రదాయ రఘూత్తమే।
అన్యథా త్వం హి కుర్వాణో వధం ప్రాప్స్యసి రావణ। 22

వర్జయేద్వజ్రముత్సృష్టం వర్జయేదంతకశ్చిరమ్।
త్వద్విధం తు న సంక్రుద్ధో లోకనాథస్య రాఘవః। 23

నశించినప్పుడు నీవలన ఇడుములపాలైన వారు (హింసలకులోనైన దేవగంధర్వాదులు) "మంచియే జరిగినది ఈ దుష్టునకు ఇట్టి దురవస్థ పట్టవలసినదే" అని యనుకొనుచు మిక్కిలి సంబరపడుదురు. (13-14)

ఎట్టిధనాశలకుగాని, ఐశ్వర్యాదిప్రలోభములకుగాని, నేను లొంగెడిదాననుగాను. సూర్యునినుండి కాంతి వేఱుగానట్లు శ్రీరామునినుండి నేను వేఱుగాను. (15)

జగన్నాథుడైనశ్రీరామునిభుజము గౌరవాదరములకు పాత్రమైనది. అట్టిభుజమును తలగడగాజేసికొనినట్టి నేను ధన్యాత్మురాలను. ఇప్పుడు ఎవరోమఱియొకరి భుజమును ఏ విధముగాఆశ్రయింతును? (16)

వేదవ్రతస్నాతకోత్సవమును ముగించుకొనినవాడై (నియమములనుపాటించుచు వేదాధ్యయనమును ముగించుకొనినవాడై) ఆత్మజ్ఞానియైన బ్రాహ్మణునకు వేదవిద్యాసంపదవలె నేను అయోధ్యాపతిశ్రీరామునకు మాత్రమే భార్యగా తగినదానను. (17)

ఓ సాధు రావణా! [1] వనములో సంచరించు ఆడు ఏనుగును గజరాజుతో చేర్చినట్లు దుఃఖార్తనైన నన్ను శ్రీరామునితో జేర్చుము. (18)

ఓ రావణా! నీవు దుర్మరణముపాలుకాకుండ, నీ రాజ్యాధికారమును సుస్థిరముగా నిలుపుకొనగోరు కొనుచున్నచో మహా పురుషుడైన శ్రీరామునితో సఖ్యము సేయుటయే యుక్తము. శ్రీరామచంద్రుడు ధర్మజ్ఞుడుగా, శరణాగత వత్సలుడుగా మిక్కిలి వాసికెక్కినవాడు. నీవు బ్రతికియుండదలచినచో ఆయనతో మైత్రిని నెఱపుటయే క్షేమము. (19-20)

శరణుగోరిన వారిని అనుగ్రహించునట్టి ఆస్వామిని నీవు ప్రసన్నుని జేసికొనుము. నీవు జితేంద్రియుడవై, నిర్మల మనస్సుతో నన్ను ఆయనకు అప్పగింపుము. (21)

ఓ రావణా! నేనునుడివినరీతిగా నన్ను శ్రీరామచంద్ర ప్రభువునకుసమర్పించినచో నీకు మేలుకలుగును. లేనిచో నీకు మరణముతప్పదు. (22)

ఇంద్రుడుప్రయోగించిన వజ్రాయుధమైనను నిన్ను ఏమియు చేయజాలక వదిలిపెట్టవచ్చును, యముడు సైతము నిన్ను చాలాకాలమువఱకు విడిచిపెట్టవచ్చును. కాని జగత్ప్రభువైనశ్రీరాముడు ఆగ్రహించినచో నీవంటివానిని చంపుటతథ్యము. (23)

---

1) ఒక దుర్మార్గునికి సైతము హితవచనములను చెప్పునప్పుడు మంచిగా సంబోధించినచో అవి అతనిచెవికెక్కవచ్చును- అను బుద్ధితో 'ఓ సాధు రావణా!' అని సంబోధించి యుండవచ్చును. రావణుడు ఎంచవటి కడకు సాధువేషములో వచ్చెను- అందులకై అట్లు సంబోధించెనోయేమో?

రామస్య ధనుషశ్చబ్దం శ్రోష్యసి త్వం మహాస్వనమ్।
శతక్రతువిసృష్టస్య నిర్ఘోషమశనేరివ। 24

ఇహ శీఘ్రం సుపర్వాణో జ్వలితాస్యా ఇవోరగాః।
ఇషవో నిపతిష్యంతి రామలక్ష్మణలక్షణాః। 25

రక్షాంసి పరినిఘ్నంతః పుర్యామస్యాం సమంతతః।
అసంపాతం కరిష్యంతి పతంతః కంకవాససః। 26

రాక్షసేంద్రమహాసర్పాన్ స రామగరుడో మహాన్।
ఉద్ధరిష్యతి వేగేన వైనతేయ ఇవోరగాన్। 27

అపనేష్యతి మాం భర్తా త్వత్తశ్శీఘ్రమరిందమః।
అసురేభ్యః శ్రియం దీప్తాం విష్ణుస్త్రిభిరివ క్రమైః। 28

జనస్థానే హతస్థానే నిహతే రక్షసాం బలే।
అశక్తేన త్వయా రక్షః కృతమేతదసాధు వై। 29

ఆశ్రమం తు తయోశ్శూన్యం ప్రవిశ్య నరసింహయోః।
గోచరం గతయోర్భ్రాత్రోః అపనీతా త్వయాఽధమ। 30

న హి గంధముపాఘ్రాయ రామలక్ష్మణయోస్త్వయా।
శక్యం సందర్శనే స్థాతుం శునా శార్దూలయోరివ। 31

తస్య తే విగ్రహే తాభ్యాం యుగగ్రహణమస్థిరమ్।
వృత్రస్యేవేంద్రబాహుభ్యాం బాహోరేకస్య విగ్రహః। 32

క్షిప్రం తవ స నాథో మే రామస్సామిత్రిణా సహ।
తోయమల్పమివాదిత్యః ప్రాణానాదాస్యతే శరైః। 33

గిరిం కుబేరస్య గతోఽపధాయ వా
సభాం గతో వా వరుణస్య రాజ్ఞః ।
అసంశయం దాశరథేర్న మోక్ష్యసే
మహాద్రుమః కాలహతోఽశనేరివ । 34

ఇంద్రుడుప్రయోగించిన వజ్రాయుధముయొక్క భయంకర ధ్వనివలె, భూమ్యాకాశములను దద్దరిల్లజేయు శ్రీరాముని ధనుష్టంకారమును నీవు త్వరలోనే వినగలవు. (24)

మంచికణుపులుగలవియు, బుసలుకొట్టుచున్న మహాసర్పములవలె నిప్పులుగ్రక్కుచున్నవియు, రామలక్ష్మణ నామాంకితములైన దివ్యములైనబాణములు శీఘ్రముగా ఈ లంకానగరముపై పడగలవు. (25)

రామలక్ష్మణుల ఱెక్కలబాణములపరంపరలు ఈ నగరము నందంతటను పడుచు రాక్షసులను తునుమాడగలవు. రవ్వంతయు చోటులేకుండ అవి లంకను కప్పివేయగలవు. (26)

మహాపరాక్రమశాలియైన శ్రీరాముడనెడి గరుత్మంతుడు రాక్షసులనెడి సర్పములను వైనతేయుడు నాగులనువలె వేగముగా నిర్మూలింపగలడు. (27)

శ్రీ మహావిష్ణువు త్రివిక్రముడై మూడడుగులచేత అసురుల నుండి మహైశ్వర్యములను హరించివేసినట్లు శత్రుసంహారకుడైన నాభర్త నన్ను నీనుండి శీఘ్రముగా తీసికొనిపోగలడు.(28)

ఓ రావణా! ఖరదూషణాదిరాక్షసబలములు (పదునాల్గు వేలమంది) శ్రీరామునిచేతిలో దండకారణ్యమున మట్టిగఱచినవి. వారందఱును హతులగుటచే 'జనస్థానము'న నీఅధికారమును కోల్పోయితివి. అనగా నీ సేనాశిబిరములలో ఒకటి కూలిపోయినది. అంతేగాక రణరంగమున రాముని ఎదిరించి, యుద్ధము చేయుటకు చేతగాక నీవు ఈ దొంగపని చేసితివి. (29)

ఓ నీచుడా! సింహపరాక్రములైన రామలక్ష్మణులు బయటికివెళ్లుటచూచి, వారులేనప్పుడు ఆశ్రమములో ప్రవేశించి, నన్ను అపహరించుకొనివచ్చితివి. (30)

పెద్దపులులజూడలను పసిగట్టి కుక్క అచట నిలవజాలనట్లు రామలక్ష్మణులవాసన తగిలినను నీవు తట్టుకొనజాలవు. ఇక వారియెదుట ఎట్లునిలువగలవు? (31)

దేవేంద్రుని రెండుబాహువులను వృత్రాసురుని ఒంటి చేయి ఎదుర్కొనలేనట్లు రామలక్ష్మణులతో నీకు యుద్ధమే సంభవించినచో నీవువారిని జయించుట కల్ల. (32)

సూర్యభగవానుడు తనకిరణములచే చిన్నమడుగులోని జలములను శుష్కింపజేసినట్లు నాభర్తయైనశ్రీరాముడు సలక్ష్మణుడై తనబాణములతో నీప్రాణములను తీయగలడు. (33)

నీకు ఆయువుమూడినది. ఎంతటిమహావృక్షమైనను పిడుగుపాటు నుండి తప్పించుకొనజాలనట్లు, కైలాసగిరికి పరుగులుదీసినను, కుబేరుని అలకాపురికి చేరినను, వరుణదేవునిసభను ఆశ్రయించినను శ్రీరామునినుండి నీవు తప్పించుకొనలేవు. ఇది తథ్యము.(34)

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే సుందరకాండే ఏకవింశస్సర్గః *(21)*

వాల్మీకిమహర్షివిరచితమై ఆదికావ్యమైన శ్రీమద్రామాయణమునందలి సుందరకాండమునందు ఇది ఇరువదియొకటవసర్గము.

-- * * * --

22. ఇరువదిరెండవసర్గము

రావణుడు సీతకు రెండుమాసములగడువు నొసగుట, సీతాదేవి నిరాకరింపగా అతడు ఆమెను భయపెట్టి, రాక్షసస్త్రీలరక్షణయందు ఉంచి, తనస్త్రీలతోగూడి రాజభవనమునకు తరలిపోవుట

సీతాయా వచనం శ్రుత్వా పరుషం రాక్షసాధిపః।
ప్రత్యువాచ తతస్సీతాం విప్రియం ప్రియదర్శనామ్। 1

యథా యథా సాంత్వయితా వశ్యస్త్రీణాం తథా తథా।
యథా యథా ప్రియం వక్తా పరిభూత స్తథా తథా। 2

నన్నియచ్ఛతి మే క్రోధం త్వయి కామస్సముత్థితః।
ద్రవతోఽమార్గమాసాద్య హయానివ సుసారథిః। 3

వామః కామో మనుష్యాణాం యస్మిన్ కిల నిబధ్యతే।
జవే తస్మింస్తనుక్రోశ: స్నేహశ్చ కిల జాయతే। 4

ఏతస్మాత్ కారణాన్న త్వాం ఘాతయామి వరాననే।
వధార్హామవమానార్హాం మిథ్యా ప్రవ్రజితే రతామ్। 5

పరుషాణీహ వాక్యాని యాని యాని బ్రవీషి మామ్।
తేషు తేషు వధో యుక్తః తవ మైథిలి దారుణః। 6

ఏవముక్త్వా తు వైదేహీం రావణో రాక్షసాధిపః।
క్రోధసంరంభసంయుక్తః సీతాముత్తరమబ్రవీత్। 7

ద్వౌ మాసౌ రక్షితవ్యౌ మే యోఽవధిస్తే మయాకృతః।
తతశ్శయనమారోహ మమ త్వం వరవర్ణిని। 8

ఊర్ధ్వం ద్వాభ్యాం తు మాసాభ్యాం భర్తారం మామనిచ్ఛతీమ్।
మమ త్వాం ప్రాతరాశార్థమ్ ఆరభంతే మహానసే। 9

సీతాదేవిపలికిన పరుషవచనములను విని, రావణుడు రూపసౌభాగ్యములుగల ఆమెయొక్కపలుకులకు సమాధానముగా ఇట్లు కఠోరమైన మాటలను పలికెను. (1)

"స్త్రీలను బుజ్జగించుకొలదియు పురుషుడువారికి లోకువయగును. వారిని తనకుఅనుకూలముగా జేసికొనుటకై ప్రియవచనములనుబల్కినచో అతడు వారి తిరస్కారములకు గుఱియగును. (2)

అపమార్గమున పఱుగులుదీయుచున్న గుఱ్ఱములను సమర్థుడైనసారథి అదుపుచేయునట్లు, నీ కఠినవచనములకారణముగా నాకువచ్చిన పట్టరాని కోపమును నాకు నీపైగలవలపు నిగ్రహించుచున్నది. (3)

తమకు ఇష్టమైనవారియెడగల వ్యామోహము జనులను కట్టివేయుచుండును. పైగా వారు ప్రతికూలముగా ప్రవర్తింతురు. అప్పుడు జనులకు వారిపైకోపము రాదుసరిగదా! జాలి, ప్రేమ అధికమగుచునేయుండును. వారు (జనులు) కుంఠితులు (ఏమియుచేయలేనివారు) అగుదురు. (4)

ఓ సుముఖీ! అందువలననే, నీవు వధార్హవైనను, అవమానింపదగినదానవైనను, కపటవనవాసము చేయుచున్న రామునియందే ఆసక్తిగలదానవైనను నిన్ను చంపక జాలిపడుచు నీపై ప్రేమను జూపుచుంటిని. (5)

ఓ మైథిలీ! నీవు నాతోపలికినప్రతివాక్యమునకును నిన్ను దారుణముగా చంపవలసియున్నది." (6)

రాక్షసరాజైనరావణుడు వైదేహితో ఇట్లుపలికి, కోపోద్రేకములతో ఊగిపోవుచు మఱల ఆమెతో ఇట్లు వచించెను. (7)

ఓ వరవర్ణిని! నేను నీకు రెండుమాసముల గడువును[1] ఇచ్చియుంటిని. దానికి నేను కట్టుబడియుందును. తదనంతరము నీవు నా దానవగుము. (8)

ఈ రెండుమాసముల వ్యవధిలోపల నీవు నన్ను భర్తగా అంగీకరింపనిచో ఆ పిమ్మటవెంటనే నా ప్రాతఃకాల భోజనమునకై వంటశాలలో నిన్నుముక్కలు ముక్కలుగావింతురు. (9)

---

1. నీకు 12 మాసములగడువును ఇచ్చియుంటిని. అందు పదిమాసములు గడిచినవి ఇంక రెండుమాసములవ్యవధియే మిగిలియున్నది.

తాం తర్జ్యమానాం సంప్రేక్ష్య రాక్షసేంద్రేణ జానకీమ్।
దేవగంధర్వకన్యాస్తా విషేదుర్విక్రుతేక్షణాః। 10

ఓష్ఠప్రకారైరపరా వక్త్రనేత్రైస్తథాఽపరాః।
సీతామాశ్వాసయామాసుః తర్జితాం తేన రక్షసా। 11

తాభిరాశ్వాసితా సీతా రావణం రాక్షసాధిపమ్।
ఉవాచాత్మహితం వాక్యం వృత్తశౌండీర్యగర్వితమ్। 12

నూనం న తే జనః కశ్చిత్ అస్తి నిశ్శ్రేయసే స్థితః।
నివారయతి యో న త్వాం కర్మణోఽస్మాద్విగర్హితాత్। 13

మాం హి ధర్మాత్మనః పత్నీం శచీమివ శచీపతేః।
త్వదన్యస్త్రిషు లోకేషు ప్రార్థయేన్మనసాపి కః। 14

రాక్షసాధమ రామస్య భార్యామమితతేజసః।
ఉక్తవానసి యత్పాపం క్వ గతస్తస్య మోక్ష్యసే। 15

యథా దృప్తశ్చ మాతంగః శశశ్చ సహితో వనే।
తథా ద్విరదవద్రామః త్వం నీచ శశవత్ స్మృతః। 16

న త్వమిక్ష్వాకునాథం వై క్షిపన్నిహ న లజ్జసే।
చక్షుషోర్విషయం తస్య న తావదుపగచ్ఛసి। 17

ఇమే తే నయనే క్రూరే విరూపే కృష్ణపింగళే।
క్షితౌ న పతితే కస్మాత్ మామనార్య నిరీక్షతః। 18

తస్య ధర్మాత్మనః పత్నీం స్నుషాం దశరథస్య చ।
కథం వ్యాహరతో మాం తే న జిహ్వా పాప! శీర్యతే। 19

అనందేశాత్తు రామస్య తపనశ్చానుపాలనాత్।
న త్వాం కుర్మి దశగ్రీవ భస్మ భస్మార్హ తేజసా। 20

ఈవిధముగా రావణుడు జానకిని భయపెట్టుచుండగా జూచి, దేవగంధర్వకన్యలు బిత్తరబిత్తరచూపులతో బాధపడిరి.(10)

రావణునిచే భయపెట్టబడుచున్న సీతను పెదవుల కదలికలతో కొందఱు, ముఖసంజ్ఞలతో మఱికొందఱు, చూపులసైగలతో ఇంకనుకొందఱు ఊరడించిరి. (11)

వారిచే ఆ విధముగా ఓదార్చబడినసీత రాక్షసరాజైన రావణునితో తన పాతివ్రత్యబలమును, దర్పమును ప్రకటించుచు అతనికి హితకరమైనవచనములను నుడివెను. (12)

"నిజముగా నీమేలుగోరువాడుగాని, అన్నివిధములుగా అతినింద్యమైన ఈ దుష్కార్యమునుండి నిన్ను నివారింపగల వాడుగాని ఇక్కడ ఎవ్వడును లేనట్లున్నది. (13)

దేవేంద్రునకుశచీదేవివలె ధర్మాత్ముడైనశ్రీరామునకు నేనుధర్మపత్నిని. అట్టినన్ను ఈ ముల్లోకములలో ఎవ్వడును మనస్సునసైతము కాంక్షింపజాలడు. నీవుమాత్రమే ఈదుస్సాహసమునకు ఒడిగట్టితివి. (14)

ఓ రాక్షసాధమ! మిక్కిలితేజశ్శాలియైనశ్రీరాముని భార్యనైన నన్నుగూర్చి ఇట్టి కాఱుకూతలుకూసిన నీవు ఎచ్చటికివెళ్లినను చావునుండి తప్పించుకొనజాలవు. (15)

నీవు రామునితో యుద్ధమునకుసిద్ధమగుట అడవిలో కుందేలు మదపుటేనుగును ఎదిరించుటవంటిది. రాముడు మదపుటేనుగువంటివాడు. తుచ్ఛుడా! నీవు కుందేలువంటి వాడవు. ఆనాడు ఇక్ష్వాకుప్రభువైన శ్రీరాముని కంటబడుటకు జంకి, మాయామృగమునెపముతో ఆయనను దూరముగా పంపి, ఇట్లు నన్ను అపహరించితిని. ఆయన పరోక్షమున ఇప్పుడు ఇట్లు ప్రగల్భములు పలుకుటకు నీకుసిగ్గులేదా? నీవు శ్రీరాముని కంటబడినచో ఆయనశక్తిరుచి నీకు తెలియును. (16-17)

ఓ దుష్టుడా! కృష్ణపింగళవర్ణములుగలిగిన నీనేత్రములు క్రూరములై వికృతములైయున్నవి. నన్నుజూచుచున్న నీ ఈ పాపపుకనులు ఏల నేలరాలకున్నవి? (18)

ఓ పాపకర్ముడా! నేను ధర్మస్వరూపుడైన శ్రీరామునిభార్యను, దశరథునికోడలిని, అట్టి నన్నుగూర్చి ఈ విధముగా ప్రేలుచున్న నీ నాలుక ఏల చీలికలై పడిపోదు? (19)

ఓ దశకంఠా! నీవు భస్మముచేయదగినవాడవు. నా తపఃప్రభావమునను, పాతివ్రత్యమహిమచేతను నేను నిన్నట్లు చేయగలను. కాని అందులకు నాకు రామాజ్ఞ లేదు. కనుక నీవు బ్రతికిపోయితివి. (20)

నాపహర్తుమహం శక్యా త్వయా రామస్య ధీమతః।
విధిస్తవ వధార్థాయ విహితో నాత్ర సంశయః। 21

శూరేణ ధనదభ్రాత్రా బలైస్సముదితేన చ।
అపోహ్య రామం కస్మాద్ధి దారచౌర్యం త్వయా కృతమ్। 22

సీతాయా వచనం శ్రుత్వా రావణో రాక్షసాధిపః।
విపృత్య నయనేక్రూరే జానకీమన్వవైక్షత। 23

నీలజీమూతసంకాశో మహాభుజశిరోధరః।
సింహసత్త్వగతిశ్శ్రీమాన్ దీప్తజిహ్వాగ్రలోచనః। 24

చలాగ్రమకుటప్రాంతుః చిత్రమాల్యానులేపనః।
రక్తమాల్యాంబరధరః తప్తాంగదవిభూషణః। 25

శ్రోణీసూత్రేణ మహతా మేచకేన సుసంవృతః।
అమృతోత్పాదనద్దేన భుజంగేనేవ మందరః। 26

తాభ్యాం స పరిపూర్ణాభ్యాం భుజాభ్యాం రాక్షసేశ్వరః।
శుశుభేఽచలసంకాశః శృంగాభ్యామివ మందరః। 27

తరుణాదిత్యవర్ణాభ్యాం కుండలాభ్యాం విభూషితః।
రక్తపల్లవపుష్పాభ్యామ్ అశోకాభ్యామివాచలః। 28

స కల్పవృక్షప్రతిమో వసంత ఇవ మూర్తిమాన్।
శ్మశానచైత్యప్రతిమో భూషితోఽపి భయంకరః। 29

ఆవేక్షమాణో వైదేహీం కోపసంరక్తలోచనః।
ఉవాచ రావణస్సీతాం భుజంగ ఇవ నిశ్శ్వసన్। 30

అనయేనాభిసంపన్నమ్ అర్థహీనమనువ్రతే।
నాశయామ్యహమద్య త్వాం సూర్యస్సంధ్యామివౌజసా। 31

నేను ప్రజ్ఞాశాలియైనశ్రీరామునిపత్నిని, వాస్తవముగా నన్ను నీవు అపహరింపజాలవు. కాని నీకు చావు దగ్గరపడినందుననే విధి ఈ విధముగా సంకల్పించెను. ఇందుకు సందేహములేదు. (21)

"నేను వీరుడను, కుబేరునిసోదరుడను, అపారబలసంపన్నుడను" అని బీరములాడుచుంటివి. అట్టి నీవు శ్రీరాముని దూరముగా బంపి, దొంగవలె వరసతిని ఏల అపహరించితివి? (నిజముగా నీకు శక్తియున్నచో ఆయన యెదుటపడలేదేమి?) (22)

రాక్షసరాజైనరావణుడు సీతాదేవిమాటలకు ఉగ్రుడై, ఆమెవైపు గ్రుడ్లుఱిమిచూచెను. (23)

రావణుడు నల్లనిమేఘమువలెఉండెను. గొప్ప భుజములను, మెడను, కల్గియుండెను. అతడు సింహమువంటిబలము, గమనముగలవాడు, ఐశ్వర్యవంతుడు, అతని జిహ్వాగ్రము, కన్నులు ఎఱ్ఱబాఱి యుండెను. కోపముతో ఊగిపోవుచుండుటచే అతని దృఢకిరీటము చలించుచుండెను. రంగురంగుల మాలలను, మైపూతలను కలిగియుండెను. ఎఱ్ఱని దండలను, వస్త్రములను ధరించియుండెను. మేలిమిబంగారుభుజకీర్తులను, ఆభరణములను దాల్చియుండెను. (24-25)

అమృతముకొఱకై సముద్రమథనసమయమున వాసుకి (సర్పము)చే చుట్టబడిన మందరపర్వతమువలె ఆ రావణుడు నల్లనిగొప్పమొలత్రాడుచే ఒప్పుచుండెను. నిండుగా బలిష్ఠములైన భుజములతో ఆ రావణుడు పర్వతసదృశుడై రెండుశిఖరములతో విరాజిల్లుచున్న మందరగిరివలె శోభిల్లుచుండెను. (26-27)

తరుణభానునిశోభలతో ధగధగలాడు కుండలములను ధరించిన రావణుడు ఎఱ్ఱనిచిగుళ్లతో, పుష్పములతో ఒప్పుచున్న రెండుఅశోకవృక్షములను ఇరువైపులయందును కలిగియున్న పర్వతమువలె విలసిల్లుచుండెను. (28)

అతడు కల్పవృక్షసదృశుడై ఆకృతిదాల్చిన వసంతునివలె సర్వాలంకారభూషితుడై యుండెను. ఐనను అతడు శ్మశానమునందలి మంటపమువలె భయంకరుడై యుండెను. (29)

రావణుడు వైదేహిని గ్రుడ్లుటిమి వీక్షించుచు కోపముతో మండిపడుచున్నవాడై భుజంగమువలె బుసలుకొట్టుచు ఆమెతో ఇట్లుపలికెను. (30)

"ఓ సీతా! రాముడు నీతిదప్పినవాడు, ధనహీనుడు, అట్టి వానిని అనుసరించుచున్ననిన్ను సూర్యుడు తన కాంతితో ప్రాతస్సంధ్యాకాలమునందలి తమస్సునువలె ఇప్పుడే రూపుమాపెదను." (31)

ఇత్యుక్త్వా మైథిలీం రాజా రావణశ్శత్రురావణః।
సందిదేశ తతస్సర్వా రాక్షసీర్ఘోరదర్శనాః। 32

ఏకాక్షీమేకకర్ణాం చ కర్ణప్రావరణాం తథా।
గోకర్ణీం హస్తికర్ణీం చ లంబకర్ణీమకర్ణికామ్। 33

హస్తిపాద్యశ్వపాద్యాం చ గోపాదీం పాదచూళికామ్।
ఏకాక్షీమేకపాదీం చ పృథుపాదీమపాదికామ్। 34

అతిమాత్రశిరోగ్రీవామ్ అతిమాత్రకుచోదరీమ్।
అతిమాత్రాస్యనేత్రాం చ దీర్ఘజిహ్వామజిహ్వికామ్। 35

అనాసికాం సింహముఖీం గోముఖీం సూకరీముఖీమ్।
యథా మద్వశగా సీతా క్షిప్రం భవతి జానకీ। 36

తథా కురుత రాక్షస్యః సర్వాః క్షిప్రం సమేత్య చ।
ప్రతిలోమానులోమైశ్చ సామదానాదిభేదనైః।
ఆవర్జయత వైదేహీం దండస్యోద్యమనేన చ। 37

ఇతి ప్రతిసమాదిశ్య రాక్షసేంద్రః పునఃపునః।
కామమన్యుపరీతాత్మా జానకీం పర్యతర్జయత్। 38

ఉపగమ్య తతః క్షిప్రం రాక్షసీ ధాన్యమాలినీ।
పరిష్వజ్య దశగ్రీవమిదం వచనమబ్రవీత్। 39

మయా క్రీడ మహారాజ సీతయా కిం తవానయా।
వివర్ణయా కృపణయా మానుష్యా రాక్షసేశ్వర। 40

నానమస్యా మహారాజ న దివ్యాన్ భోగసత్తమాన్।
విదధాత్యమరశ్రేష్ఠః తవ బాహుబలార్జితాన్। 41

అకామాం కామయానస్య శరీరముపతప్యతే।
ఇచ్ఛంతీం కామయానస్య ప్రీతిర్భవతి శోభనా। 42

విముక్తస్తు రాక్షస్యా సముత్క్షిప్తస్తతో బలీ।
ప్రహసన్ మేఘసంకాశో రాక్షసః స న్యవర్తత। 43

ప్రస్థితః స దశగ్రీవః కంపయన్నివ మేదినీమ్।
జ్వలద్భాస్కరవర్ణాభం ప్రవివేశ నివేశనమ్। 44

దేవగంధర్వకన్యాశ్చ నాగకన్యాశ్చ సర్వతః।
పరివార్య దశగ్రీవం వివిశుస్తత్ గృహోత్తమమ్। 45

రాక్షసులకురాజు, శత్రువులనువేధించువాడుఐన రావణుడు సీతాదేవితో ఇట్లుపలికినపిమ్మట భయంకరాకారములతోనున్న అచటగల రాక్షసస్త్రీలనందటిని ఇట్లుఆదేశించెను. (32)

ఆ రాక్షసస్త్రీలలో ఒకేకన్ను ఒకేచెవిగలది, అట్లే తలచుట్టునువ్యాపించినచెవులుగలది. ఆవుచెవులుగలది, ఏనుగుచెవులుగలది, వ్రేలాడుచెవులుగలది, చెవులు లేనిది, ఏనుగుపాదములుగలది, గుఱ్ఱముల పాదములుగలది, ఆవుపాదములుగలది, పాదములపై వెంట్రుకలుగలది, ఒకేకన్ను, ఒకేపాదముగలది, పెద్దపాదములుగలది, పాదములేలేనిది, అసాధారణమైన తల, మెడగలది, పెద్దపెద్దకుచములు, పెద్ద ఉదరముగలది, అసహజమైన ముఖము, నేత్రములు గలది, పొడవైననాలుకగలది, నాలుకయేలేనిది, ముక్కు లేనిది, సింహముఖముగలది, గోముఖముగలది, పందిముఖముగలది- ఇట్టిరాక్షసస్త్రీలను అతడాదేశించెను. "మీరందఱును కలిసి అనుకూలవిధానమున గాని, ప్రతికూలవిధానమునగాని (మంచిమాటలతోగాని, భయవచనములతోగాని) సామదానభేదోపాయములచే గాని, కడకు దండోపాయముచేగాని వెంటనే సీత నాకు వశమగునట్లు చూడుడు." (33-37)

రావణుడు ఇట్లు వారిని పదేపదేఆదేశించుచు కామక్రోధములకు లోనైనవాడై సీతాదేవిని మిక్కిలి భయపెట్టుచు వెళ్లెను. అప్పుడు ధాన్యమాలిని అను రాక్షసస్త్రీ వెంటనే రావణునిసమీపించి, వానిని కౌగిలించుకొని, ఇట్లు వచించెను. 'ఓ మహారాజా! ఈ సీతాదేవి మనుష్యకాంత, శోభాహీన, దీనురాలు, కనుక ఈమెతో నీకేమిపని? నాతోరమింపుము. ఓ ప్రభూ! నీ బాహుబలార్జితములైన దివ్యభోగములను అనుభవించు యోగము సృష్టికర్తయైనబ్రహ్మ ఈమెనొసట వ్రాయలేదు. ఇదితథ్యము. తనపైప్రేమలేని స్త్రీని కోరుకొనుటవలన పురుషునకు తాపమేమిగులును. తనపై వలపుగలతరుణిని కోరుకొనినచో ఆనందముదక్కును." ధాన్యమాలిని ఆయనతో ఇట్లుపలికి, బలశాలియు, మేఘతుల్యుడు ఐన ఆ రాక్షసుని ప్రక్కకుతీసికొని పోయెను. అతడునవ్వుచు వెనుకకు మఱలెను. (38-43)

దశగ్రీవుడు భూమికంపించునట్లు బయలుదేఱి వెళ్లెను. పిమ్మట అతడు సూర్యకాంతులతోవిలసిల్లుచున్న తన ప్రాసాదమున ప్రవేశించెను. (44)

దేవగంధర్వకన్యలును, నాగకన్యలును అతని చుట్టునుజేరి ఆ మహాప్రాసాదమున ప్రవేశించిరి. (45)

స మైథిలీం ధర్మపరామవస్థితాం
ప్రవేపమానాం పరిభర్త్స్య రావణః ।
విహాయ సీతాం మదనేన మోహితః
స్వమేవ వేశ్మ ప్రవివేశ భాస్వరమ్ । 46

ఆ రావణుడు ధర్మపరాయణయై భయముతోవణకి పోవుచున్న ఆమైథిలిని మిక్కిలిభయపెట్టి, ఆమెను విడిచి వెళ్లెను. పిమ్మట అతడు కామవివశుడై వెలుగులను విరజిమ్ముచున్న తనభవనమునకు చేరెను. (46)

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే సుందరకాండే ద్వావింశస్సర్గః *(22)*

వాల్మీకిమహర్షివిరచితమై ఆదికావ్యమైన శ్రీమద్రామాయణమునందలి సుందరకాండమునందు ఇది ఇరువదిరెండవసర్గము.

-- * * * --

23. ఇరువదిమూడవసర్గము

రాక్షసస్త్రీలు సీతకు నచ్చజెప్పుటకు యత్నించుట

ఇత్యుక్త్వా మైథిలీం రాజా రావణశ్శత్రురావణః।
సందిశ్య చ తతస్సర్వా రాక్షసీర్నిర్జగామ హ। 1

నిష్క్రాంతే రాక్షసేంద్రే తు పునరంతఃపురం గతే।
రాక్షస్యో భీమరూపాస్తాః సీతాం సమభిదుద్రువుః। 2

తతస్సీతాముపాగమ్య రాక్షస్యః క్రోధమూర్ఛితాః।
పరం పరుషయా వాచా వైదేహీమిదమబ్రువన్। 3

పౌలస్త్యస్య వరిష్ఠస్య రావణస్య మహాత్మనః।
దశగ్రీవస్య భార్యాత్వం సీతే న బహుమన్యసే। 4

తతస్త్వేకజటా నామ రాక్షసీ వాక్యమబ్రవీత్।
అమంత్ర్య క్రోధతామ్రాక్షీ సీతాం కరతలోదరీమ్। 5

ప్రజాపతీనాం షణ్ణాం తు చతుర్థో యః ప్రజాపతిః।
మానసో బ్రహ్మణః పుత్రః పులస్త్య ఇతి విశ్రుతః। 6

పులస్త్యస్య తు తేజస్వీ మహర్షిర్మానసస్సుతః।
నామ్నా స విశ్రవా నామ ప్రజాపతిసమప్రభః। 7

తస్య పుత్రో విశాలాక్షి రావణశ్శత్రురావణః।
తస్య త్వం రాక్షసేంద్రస్య భార్యా భవితుమర్హసి।
మయోక్తం చారుసర్వాంగి! వాక్యం కిం నానుమన్యసే। 8

తతో హరిజటా నామ రాక్షసీ వాక్యమబ్రవీత్।
వివర్త్య నయనే కోపాత్ మార్జారసదృశేక్షణా। 9

శత్రువులనుపీడించునట్టి రావణుడు ఇట్లు మైథిలితో పలికి, రాక్షసస్త్రీలకు ఆజ్ఞలను ఇచ్చినపిమ్మట అచటినుండి వెడలిపోయెను. (1)

రావణుడు అక్కడినుండిబయలుదేటి, అంతఃపురమునకు జేరగనే భయంకరాకారలైన ఆ రాక్షస స్త్రీలు సీతాదేవికడకు పరుగులుదీసిరి. (2)

ఆ స్త్రీలు సీతాదేవిని సమీపించి, క్రోధపరవశలై పరుషముగా ఆమెతో ఇట్లు మాట్లాడదొడగిరి. (3)

ఓ సీతా! రావణుడు పులస్త్యునివంశమున పుట్టినవాడు, మిక్కిలిశ్రేష్ఠుడు, మహాత్ముడు, ఆ దశకంఠుని భార్యవగుటను నీవు గౌరవముగా ఎందుకు భావించుటలేదు. (4)

అనంతరము 'ఏకజట'అనుపేరుగల రాక్షసి కన్నులెఱ్ఱజేసినదై, సన్ననినడుముగలసీతతో ఇట్లు పలికెను. (5)

"షట్‌ప్రజాపతులుగా (మరీచి, అత్రి, అంగిరసుడు, పులస్త్యుడు, పులహుడు, క్రతువు అను పేర్లలో) ప్రసిద్ధికెక్కినఆఱుగురిలో పులస్త్యుడు నాల్గవవాడు. అతడు బ్రహ్మమానసపుత్రుడుగా సుప్రసిద్ధుడు. (6)

తేజస్వియైన 'విశ్రవసుడు' అనుమహర్షి ఆ పులస్త్యుని మానసపుత్రుడు. అతడు తేజస్సున బ్రహ్మయంతటి వాడు. ఓ విశాలాక్షీ! సుప్రసిద్ధుడైన ఆ విశ్రవసునికుమారుడే రావణుడు. అతడు అరివీరభయంకరుడు, ఆ రాక్షసప్రభువునకు భార్యవగుటకు నీవు తగినదానవు. ఓ సుందరాంగీ! నేను నుడువుచున్న హితవచనములను నీవు ఏల ఆలకింపవు?" (7-8)

పిదప పిల్లికనులుగల 'హరిజట'యను ఒక రాక్షసి కోపముతో కన్నులు ద్రిప్పుచు ఇట్లు పలికెను. "ముప్పదిముగ్గురు దేవతలును,

యేన దేవాస్త్రయస్త్రింశత్ దేవరాజశ్చ నిర్జితాః।
తస్య త్వం రాక్షసేంద్రస్య భార్యా భవితుమర్హసి। 10

వీర్యోత్సిక్తస్య శూరస్య సంగ్రామేష్వనివర్తినః।
బలినో వీర్యయుక్తస్య భార్యాత్వం కిం న లప్స్యసే। 11

తతస్తు ప్రఘసా నామ రాక్షసీ క్రోధమూర్ఛితా।
భర్త్సయంతీ తదా ఘోరమ్ ఇదం వచనమబ్రవీత్। 12

ప్రియాం బహుమతాం భార్యాం త్యక్త్వా రాజా మహాబలః।
సర్వాసాం చ మహాభాగాం త్వాముపైష్యతి రావణః। 13

సమృద్ధం స్త్రీసహస్రేణ నానారత్నోపశోభితమ్।
అంతఃపురం సముత్సృజ్య త్వాముపైష్యతి రావణః। 14

అన్యా తు వికటా నామ రాక్షసీ వాక్యమబ్రవీత్।
అనకృద్దేవతా యుద్ధే నాగగంధర్వదానవాః।
నిర్జితాస్సమరే యేన స తే పార్శ్వముపాగతః। 15

తస్య సర్వసమృద్ధస్య రావణస్య మహాత్మనః।
కిమద్య రాక్షసేంద్రస్య భార్యాత్వం నేచ్ఛసేఽధమే। 16

తతస్తు దుర్ముఖీ నామ రాక్షసీ వాక్యమబ్రవీత్।
యస్య సూర్యో న తపతి భీతో యస్య చ మారుతః।
న వాతిస్మాయతాపాంగే కిం త్వం తస్య న తిష్ఠసి। 17

పుష్పవృష్టిం చ తరవో ముముచుర్యస్య వై భయాత్।
శైలాశ్చ సుభ్రు పానీయం జలదాశ్చ యదేచ్ఛతి। 18

తస్య వైశ్రవణభ్రాతుర్ధనదస్య యవీయసః।
కిం త్వం న కురుషే బుద్ధిం భార్యార్థే రావణస్య హి। 19

సాధు తే తత్త్వతో దేవి కథితం సాధు భామిని।
గృహాణ సుస్మితే వాక్యమ్ అన్యథా న భవిష్యసి। 20

దేవేంద్రుడును రావణునిచేతిలో పరాజితులైరి. అట్టిరాక్షసేంద్రుని భార్యవగుటకు నీవు అర్హురాలవు. రావణుడు గర్వింపదగిన పరాక్రమముగలవాడు, మహావీరుడు, శూరుడు, రణరంగమున వెన్నుచూపనివాడు, మహాబలశాలి, మహాశక్తిసంపన్నుడు, అట్టివానికి భార్యవగుటకు ఏల సమ్మతింపవు? (9-11)

అనంతరము 'ప్రఘస'యనుపేరుగల రాక్షసి క్రోధనివశయై ఆమెనుబెదరించుచు కఠోరముగా ఇట్లు వచించెను. (12)

రావణుని భార్యలందఱిలోను మండోదరి సర్వసౌభాగ్యవతి. ఆమెయనిన ఆయనకు ఎనలేనిప్రేమ, గౌరవము, ఆమెను సైతము వీడి, మహాబలశాలియైన రావణుడు నిన్నుపొందగోరుచున్నాడు.(13)

అమూల్యములైనరత్నములతో శోభిల్లుచున్న రావణుని అంతఃపురమునందు వేలకొలది కాంతామణులు గలరు. అట్టి తరుణీమణులనుసైతము వీడి, రావణుడు నిన్ను చేరగోరుచున్నాడు. (14)

'వికట' యను పేరుగల మఱియొక రాక్షసి ఇట్లనెను. రావణుడు సంగ్రామరంగమున దేవతలను, నాగులను, గంధర్వులను, దానవులను పెక్కుపర్యాయములు ఓడించెను. అట్టివాడు నీ సరసనచేరుటకు ఉబలాటపడుచున్నాడు. అతడు రాక్షసులకుప్రభువు, ఓ అధమురాలా! అంతటి రావణునిభార్యవగుటకు నీవు ఏల ఇష్టపడకున్నావు?(15-16)

పిమ్మట 'దుర్ముఖి'యనురాక్షసి ఇట్లు పలికెను. ఓ సుందరీ! రావణునకు భయపడి సూర్యుడు తీక్ష్ణ కిరణములను ప్రసరింపజేయడు, వాయువు పెనుగాలులనువీచడు, ఓ విశాలాక్షీ! అట్టి మహా ప్రభువుసరసన నీవేలచేరవు? అతనికిభయపడి చెట్లు సైతము అతని కోరికమేరకే పుష్పములను రాల్చును. అట్లే పర్వతములు, మేఘములు మధురజలములను సమకూర్చుచుండును. ఓ భామినీ! అతడు రాక్షసరాజు, అంతేగాదు రాజులకే రాజు, అట్టి రావణునిపై ఏల మనసు పడవు? అతని భార్యవగుటకు ఏల సిద్ధపడవు? (17-19)

చిఱునవ్వుమోముగల ఓ తరుణీ! దేవీ! నీ మేలుగోరి నుడువుచుంటిని, నా మాటలనుగ్రహింపుము, లేనిచో నీవు బ్రతికియుండవు. (20)

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే సుందరకాండే త్రయోవింశస్సర్గః (23)

వాల్మీకిమహర్షివిరచితమై ఆదికావ్యమైన శ్రీమద్రామాయణమునందలి సుందరకాండమునందు ఇది ఇరువదిమూడవసర్గము.

-- * * * --

24. ఇరువదినాల్గవసర్గము

సీత రాక్షసస్త్రీల మాటలను నిరాకరించుట, వారామెను చంపివైచెదమని భయపెట్టుట

తతస్తీతాముపాగమ్య రాక్షస్యో వికృతాననాః।
పరుషం పరుషానర్హామ్ ఊచుస్తాం వాక్యమప్రియమ్। 1

కిం త్వమంతఃపురే సీతే సర్వభూతమనోహరే।
మహార్హశయనోపేతే న వానమనుమన్యసే। 2

మానుషీ మానుషస్యైవ భార్యాత్వం బహుమన్యసే।
ప్రత్యాహర మనో రామాత్ న త్వం జాతు భవిష్యసి। 3

త్రైలోక్యవనుభోక్తారం రావణం రాక్షసేశ్వరమ్।
భర్తారమువనంగమ్య విహారస్య యథానుఖమ్। 4

మానుషీ మానుషం తం తు రామమిచ్ఛసి శోభనే।
రాజ్యాద్భ్రష్టమసిద్ధార్థం విక్లబం త్వమనిందితే। 5

రాక్షసీనాం వచశ్శ్రుత్వా సీతా పద్మనిభేక్షణా।
నేత్రాభ్యామశ్రుపూర్ణాభ్యామ్ ఇదం వచనమబ్రవీత్। 6

యదిదం లోకవిద్విష్టమ్ ఉదాహారథ సంగతాః।
నైతన్మనసి వాక్యం మే కిల్బిషం ప్రతిభాతి వః। 7

న మానుషీ రాక్షసస్య భార్యా భవితుమర్హతి।
కామం ఖాదత మాం సర్వా న కరిష్యామి వో వచః। 8

దీనో వా రాజ్యహీనో వా యో మే భర్తా న మే గురుః।
తం నిత్యమనురక్తాస్మి యథా సూర్యం సువర్చలా। 9

యథా శచీ మహాభాగా శక్రం నమువతిష్ఠతి।
అరుంధతీ వసిష్ఠం చ రోహిణీ శశినం యథా। 10

లోపాముద్రా యథాఽగస్త్యం సుకన్యా చ్యవనం యథా।
సావిత్రీ సత్యవంతం చ కపిలం శ్రీమతీ యథా। 11

వికృతాననలైన ఆ రాక్షసస్త్రీలు సీతాదేవికి ఇంకను దగ్గరగాజేరి, పరుషవచనములకు తట్టుకొనలేని ఆసుకుమారిని గదుముచు అప్రియములైన మాటలను పలికిరి. (1)

"ఓ సీతా! రావణునిఅంతఃపురము అందఱికిని ఆహ్లాదకరమైనది. అత్యుత్తమములైన తల్పములతో విలసిల్లుచున్నది, అచట హాయిగానుండుటకు ఏలఇచ్చగింపవు? (2)

మానవకాంతవైననీవు మనుజునకు భార్యగా ఉండుటయే గొప్పగా తలంచుచున్నావు. నీవు ఎన్నడును, ఏ విధముగను రాముని చేరజాలవు. కనుక ఆయననుండి నీ మనస్సును మఱల్చుకొనుము. (3)

రాక్షసేంద్రుడైన రావణుడు ముల్లోకములయందలి సర్వసంపదలకును అధికారి. ఆయనకుభార్యవై హాయిగా విహరింపుము. (4)

ఓ మంగళస్వరూపిణీ! పూజ్యురాలా! నీవు మానవకాంతవగుటచే మానవుడైన ఆ రామునే కోరుకొనుచున్నావు. కాని అతడు రాజ్యభ్రష్టుడు, ఏకార్యమును సాధింపజాలనివాడు, సైగా శోకాకులుడు." (5)

పద్మనయనయైనసీతాదేవి రాక్షసస్త్రీలమాటలను వినినంతనే ఆమెకన్నులు అశ్రుపూర్ణములుకాగా వారితో ఇట్లనెను. (6)

"ఇచట చేరినమీరందఱును నాతోనుడువుచున్న విషయము లోకనింద్యము. మీరుపలికిన ఈ పాపవచనములు నా మనస్సునకు ఎక్కుటలేదు. (7)

మానవకాంత రాక్షసునకు భార్యయగుటతగదు. మీరందఱునుకలిసి, మీ యిష్టానుసారము నన్ను చంపి తినివేయుడు. ఐనను మీరుచెప్పినట్లుగా మాత్రము నేను చేయనే చేయను. (8)

నాభర్త దీనుడైనను, రాజ్యహీనుడైనను అతడే నాకు గురువు. సువర్చలాదేవి సూర్యునియందువలె సర్వదా నేను నా పతియందే అనురక్తురాలను. మహాసాధ్వియైన శచీదేవి దేవేంద్రుని అనుసరించినట్లును, అరుంధతి వసిష్ఠుని, రోహిణి చంద్రుని, లోపాముద్ర అగస్త్యుని, సుకన్య చ్యవనమహర్షిని, సావిత్రి సత్యవంతుని, శ్రీమతి

సాదానం మదయంతీవ కేశినీ నగరం యథా।
నైషధం దమయంతీవ భైమీ పతిమనువ్రతా।
తథాపామిక్ష్వాకువరం రామం పతిమనువ్రతా। 12

సీతాయాः వచనం శ్రుత్వా రాక్షస్యः క్రోధమూర్ఛితాः।
భర్త్సయంతి స్మ పరుషైः వాక్యైः రావణచోదితాः। 13

అవలీనస్తు నిర్వాక్యో హనుమాన్ శింశుపాద్రుమే।
సీతాం సంతర్జయంతీస్తా రాక్షసీరశృణోత్కపిः। 14

తామభిక్రమ్య సంక్రుద్ధా వేపమానాం నమంతతः।
భృశం సంలిలిహుర్దీప్తాన్ ప్రలంబాన్ దశనచ్ఛదాన్। 15

ఊచుశ్చ వరమక్రుద్ధాः ప్రగృహ్యాతు వరశ్వధాన్।
నేయమర్హతి భర్తారం రావణం రాక్షసాధిపమ్। 16

సంభర్త్స్యమానా భీమాభీ రాక్షసీభిర్వరాననా।
సా బాష్పమవమార్జంతీ శింశుపాం తాముపాగమత్। 17

తతస్తాం శింశుపాం సీతా రాక్షసీభిస్సమావృతా।
అభిగమ్య విశాలాక్షీ తస్థౌ శోకపరిప్లుతా। 18

తాం కృశాం దీనవదనాం మలినాంబరధారిణీమ్।
భర్త్సయాంచక్రిరే సీతాం రాక్షస్యస్తాం సమంతతः। 19

తతస్తు వినతా నామ రాక్షసీ భీమదర్శనా।
అబ్రవీత్ కుపితాకారా కరాళా నిర్ణతోదరీ। 20

సీతే పర్యాప్తమేతావత్ భర్తృస్నేహో నిదర్శితః।
సర్వత్రాతికృతం భద్రే వ్యసనాయోపకల్పతే। 21

పరితుష్టాస్మి భద్రం తే మానుషస్తే కృతో విధిः।
మమాపి తు వచः పథ్యం బ్రువంత్యాः కురు మైథిలి। 22

రావణం భజ భర్తారం భర్తారం సర్వరక్షసామ్।
విక్రాంతం రూపవంతం చ సురేశమివ వాసవమ్। 23

కపిలుని, మదయంతీదేవి సౌదాసుని, కేశినీదేవి సగరుని, దమయంతి నలుని అనుసరించినట్లు ఇక్ష్వాకువంశశ్రేష్ఠుడును, నాకు పతియునుఐన శ్రీరామచంద్రప్రభువునే నేను అనుసరించెదను." సీతాదేవి యొక్క ప్రతివచనములనువిని, రావణునిచే ప్రేరితలైన రాక్షసస్త్రీలు కోపోద్రిక్తలై పరుషవచనములతో ఆమెను భయపెట్టసాగిరి. (9-13)

అశోకవృక్షముపై మౌనముగా దాగియున్న ఆ హనుమంతుడు సీతాదేవిని భయపెట్టుచున్న ఆ రాకాసిమూకలమాటలను నిశ్చలముగా వినెను. (14)

క్రోధావేశపరులైనరాక్షసస్త్రీలు వణకిపోవుచున్న సీతాదేవిని చుట్టుముట్టి, వ్రేలాడుచున్న తమఎఱ్ఱని పెదవులను నాకుచు, చప్పరించుచు, ఆమెను తినివేయబోవుచున్నట్లు ప్రవర్తించిరి. (15)

వెంటనే వారుక్రోధముతో గండ్రగొడ్డళ్లను చేతబట్టి, "రాక్షసాధిపుడైన రావణుని భర్తగాపొందుటకు ఈమె అర్హురాలు కానేకాదు"- అనిపలికిరి. (16)

భయంకరరాక్షసస్త్రీలు మిక్కిలిబెదిరించుచుండగా వరాననయైన సీతాదేవి పారలివచ్చుచున్న కన్నీటిని తుడుచుకొనుచు (హనుమంతుడు కూర్చొనియున్న) అశోకవృక్షముయొక్క మూలమునకు జరిగెను. (17)

అట్లు శింశుపావృక్షసమీపమునకు జేరిన సీతాదేవిని రాక్షస స్త్రీలు చుట్టుముట్టిరి. అప్పుడావిశాలాక్షి శోకమగ్నయయ్యెను. (18)

ఆ రాకాసిమూకలు దీనవదనయు, మాసినవస్త్రములను ధరించినదియు, బక్కచిక్కినదియుఐన ఆ సీతాదేవి చుట్టును జేరి, హెచ్చరికలతో ఆమెను బెదిరింపసాగెను.(19)

చూచువారికి భయమును గొల్పునదియు, కోపదృష్టితో ఉన్నదియు, వంకరటింకరగానున్నదియు, ఎత్తైన పొట్టగలదియుఐన 'వినత'యను రక్కసి అప్పుడు ఇట్లు నుడివెను. ఓ సీతా! ఇంతవఱకును నీపతిపై నీవు చూపినప్రేమ ఇకచాలును. ఏ విషయముననైనను అతిగా ప్రవర్తించినచో అది కష్టములకుదారితీయును. (20-21)

ఓ సీతా! ఒక మానవకాంతధర్మమును నీవు బాగుగా ఆచరించితివి. చాలసంతోషము, నీకు మేలుకలుగుగాక. నీహితమునకే నేను నుడువుచున్న మాటనుగూడ పాటింపుము. (22)

రావణుడు గొప్పపరాక్రమశాలి, మిక్కిలిరూపసి, భోగానుభవమున దేవేంద్రునివంటివాడు, కడుసమర్థుడు,

దక్షిణం త్యాగశీలం చ సర్వస్య ప్రియదర్శనమ్।
మానుషం కృపణం రామం త్యక్త్వా రావణమాశ్రయ। 24

దివ్యాంగరాగా వైదేహి దివ్యాభరణభూషితా।
అద్యప్రభృతి నర్వేషాం లోకానామీశ్వరీ భవ। 25

అగ్నేస్స్వాహా యథా దేవీ శచీవేంద్రస్య శోభనే।
కిం తే రామేణ వైదేహి కృపణేన గతాయుషా। 26

ఏతదుక్తం చ మే వాక్యం యది త్వం న కరిష్యసి।
అస్మిన్ ముహూర్తే సర్వాస్త్వాం భక్షయిష్యామహే వయమ్। 27

అన్యా తు వికటా నామ లంబమానపయోధరా।
అబ్రవీత్ కుపితా సీతాం ముష్టిముద్యమ్య గర్జతీ। 28

బహూన్యప్రియరూపాణి వచనాని సుదుర్మతే।
అనుక్రోశాన్మదుత్వాచ్చ సోఢాని తవ మైథిలి। 29

న చ నః కురుషే వాక్యం హితం కాలపురస్కృతమ్।
ఆనీతాఽసి సముద్రస్య పారమన్యైర్దురాసదమ్। 30

రావణాంతఃపురం ఘోరం ప్రవిష్టా చాసి మైథిలి।
రావణస్య గృహే రుద్ధామ్ అస్మాభిస్తు సురక్షితామ్। 31

న త్వాం శక్తః పరిత్రాతుమ్ అపి సాక్షాత్ పురందరః।
కురుష్వ హితవాదిన్యా వచనం మమ మైథిలి। 32

అలమశ్రుప్రపాతేన త్యజ శోకమనర్థకమ్।
భజ ప్రీతిం చ హర్షం చ త్యజైతాం నిత్యదైన్యతామ్। 33

సీతే రాక్షసరాజేన సహ క్రీడ యథాసుఖమ్।
జానాసి హి యథా భీరు స్త్రీణాం యౌవనమధ్రువమ్। 34

యావన్న తే వ్యతిక్రామేత్ తావత్ సుఖమవాప్నుహి।
ఉద్యానాని చ రమ్యాణి పర్వతోపవనాని చ। 35

త్యాగశీలుడు, అందఱికిని ఆనందమునుగూర్చువాడు, అంతేగాదు అతడురాక్షసప్రభువు. అట్టి రావణుని నీవు భర్తగా సేవింపుము. మానవుడు, దీనుడుఅయిన రాముని త్యజించి, రావణుని ఆశ్రయింపుము. (23-24)

ఓ వైదేహి! నేటినుండి దివ్యములైన మైపూతలతో, అమూల్యములైన ఆభరణములతో వెలుగొందుచు, ఓ మంగళ స్వరూపిణీ! అగ్నిదేవునకు-స్వాహాదేవివలె, దేవేంద్రునకు శచీదేవివలె, నీవు రావణునకుభార్యవై సర్వలోకములకును రాణివగుము. దీనుడైనరాముడు ఆయువు తీరనున్నవాడు, అట్టివానితో నీకేమిపని? (25-26)

నేనుచెప్పిన ఈ మాటలను నీవు విననిచో మేమందఱము ఈ క్షణముననే నిన్నుభక్షించి వేయగలము. (27)

వ్రేలాడుచున్న స్తనములుగలిగిన 'వికట'యను మఱియొక రాక్షసి కుపితయై, పిడికిలిబిగించి, సీతను భయపెట్టుచు ఇట్లుపలికెను. (28)

ఓ సీతా! నీవు బుద్ధిహీనురాలవు. ఇంతవఱకును మాకు అప్రియమైన మాటలను ఎన్నోపలికితివి. ఐనను నీ మీదజాలిపడి మంచితనముతో వాటినన్నింటిని సహించితిమి. (29)

ఓ మైథిలీ! కాలానుగుణముగ నీకుహితకరమైన మాటలనే మేము పలుకుచుంటిమి. వాటిని నీవు వినుట లేదు. సముద్రముయొక్క ఈవలితీరమునకు నీవు తీసికొనిరాబడితివి. ఇతరులెవ్వరును ఇచటికిచేరజాలరు. (30)

ఓ మైథిలీ! శత్రుభయంకరమైన రావణాంతఃపురమున నీవు ఉంచబడితివి. రావణగృహమునందు బంధింపబడిన నిన్ను మేము కాపలాకాయుచుంటిమి. (31)

సాక్షాత్తు ఆ దేవేంద్రుడుసైతము నిన్ను రక్షింపజాలడు. కావున ఓ మైథిలీ! నీ హితముగోరి చెప్పుచున్న నా మాటలను పాటింపుము. ఓ సీతాదేవీ! ఏడుపును చాలింపుము. అనర్థదాయకమైన నీ శోకమును వీడుము. అనుక్షణము దైన్యముతోనుండుట మానుము. సంతోషముతో ప్రియముగా మెలగుము. (32-33)

భయస్వభావముగల ఓ సీతా! స్త్రీలయౌవనము స్థిరముగా నిలిచియుండదు. దానిశోభలు క్రమముగా క్షీణించును. ఈ విషయమును నీవును ఎఱుగుదువు. కనుక నీవు రావణునితో హాయిగారమింపుము. (34)

నీయౌవనము జాఱిపోకముందే సర్వసుఖములను అనుభవింపుము. ఓ సుందరీ! ఈత్రికూటపర్వతము నందలి

సహ రాక్షసరాజేన చర త్వం మదిరేక్షణే।
స్త్రీసహస్రాణి తే దేవి వశే స్థాస్యంతి సుందరి। 36

రావణం భజ భర్తారం భర్తారం సర్వరక్షసామ్।
ఉత్పాట్య వా తే హృదయం భక్షయిష్యామి మైథిలి।
యది మే వ్యాహృతం వాక్యం న యథావత్ కరిష్యసి। 37

తతశ్చండోదరీ నామ రాక్షసీ క్రోధమూర్ఛితా।
భ్రామయంతీ మహచ్ఛూలమ్ ఇదం వచనమబ్రవీత్। 38

ఇమాం హరిణలోలాక్షీం త్రాసోత్కంపిపయోధరామ్।
రావణేన హృతాం దృష్ట్వా దోహృదో మే మహానభూత్। 39

యకృత్ ప్లీహమథోత్పీడం హృదయం చ సబంధనమ్।
అంత్రాణ్యపి తథా శీర్షం ఖాదేయమితి మే మతిః। 40

తతస్తు ప్రఘసా నామ రాక్షసీ వాక్యమబ్రవీత్। 41

కంతమస్యా నృశంసాయాః పీడయామః కిమాన్యతే।
నివేద్యతాం తతో రాజ్ఞే మానుషీ సా మృతేతి హ। 42

వాత్ర కశ్చన సందేహః ఖాదతేతి న వక్ష్యతి।
తతస్త్వజాముఖీ నామ రాక్షసీ వాక్యమబ్రవీత్। 43

విశస్యేమాం తతః సర్వాన్ సమాన్ కురుత పీలుకాన్।
విభజామ తతస్సర్వా వివాదో మే న రోచతే।
పేయమానీయతాం క్షిప్రం లేహ్యముచ్చావచం బహు। 44

తతశ్శూర్పణఖా నామ రాక్షసీ వాక్యమబ్రవీత్। 45

అజాముఖ్యా యదుక్తం హి తదేవ మమ రోచతే।
సురా చానీయతాం క్షిప్రం సర్వశోకవినాశినీ।
మానుషం మాంసమాస్వాద్య వృత్యామోఽథ నికుంభిలామ్। 46

ఉపవనములలో రమ్యమైన ఉద్యానములలో రావణునితోగూడి నీవు విహరింపుము. అప్పుడు వేలకొలదిగాగల మేమందఱము నీకు పరిచారికలమై నీ అధీనములోనుందుము. (35-36)

సకలరాక్షసులకును ప్రభువైన రావణునకు నీవు భార్యవై ఆయనను భజింపుము. నేనునుడివిన ఈ మాటలను నీవు పెడచెవినబెట్టినచో నీ గుండెనుచీల్చి, దానిని తినివేయుదుము. (37)

అనంతరము 'చండోదరి'యనురాక్షసి క్రోధవివశయై ఒక మహాశూలమును త్రిప్పుచు ఇట్లువచించెను. (38)

"భయముచేకంపించుచున్న వక్షఃస్థలముగలదియు, లేడివలె బెదురుచూపులతోనున్నదియు, రావణునిచే అపహరింపబడినదియుఐన ఈమెను జూచి (గర్భవతులకువలె) నాకొక తీరనికోరిక కలిగినది. (39)

ఈమె యకృత్తును, (గుండెకు కుడివైపుననుండు మాంసము) ప్లీహమును (గుండెకు ఎడమవైపుననుండెడి మాంసము) ఉత్పీడమును (గుండెకుపైనుండుమాంసము) గుండెను, ప్రేగులను, శిరస్సును, తినివేయవలెనని నాకు ఇచ్ఛకలిగినది." (40)

అనంతరము 'ప్రఘస'యనురాక్షసి ఇట్లు వచించెను.(41)

"ఇట్లు వ్యర్థముగా ఊరకకూర్చొనుటఎందులకు? ఈ మూర్ఖురాలికంఠమును నులిపివేయుదము. పిమ్మట ఈ మానవకాంత మరణించినదని రాజుగారికి నివేదింతము. 'అయినచోతినివేయుడు' అని అతడు మనకు ఆజ్ఞను ఇచ్చును- ఇందుకు సందేహమేలేదు"- పిమ్మట 'అజాముఖి' యనురాక్షసి ఇట్లుపలికెను. (42-43)

"మనమందరము ఈమెను ముక్కలు ముక్కలుగాజేసి, మాంసఖండములను సమానముగా పంచుకొందము. ఈ విషయమున అంతగావివాదపడుట నాకు రుచింపదు. త్వరగా మద్యములను, అనేకవిధములైన లేహ్యములను సమృద్ధిగా తీసికొనిరండు. మనము విందుచేసికొందము" (44)

పిదప 'శూర్పణఖ'యనురాక్షసి ఈ విధముగా నుడివెను.(45)

"అజాముఖి చెప్పినవిషయము నాకునుసమ్మతమే. శీఘ్రముగా మద్యమును కొనిరండు. అది అన్నివిధములైన మనబాధలను దూరముచేయును. నరమాంసమును భక్షించి, నికుంభిలాదేవి (లంకయొక్క పశ్చిమ ద్వారమునందలి భద్రకాళి) తృప్తికై నృత్యములు చేయుదము. (46)

ఏవం సంభర్త్స్యమానా సా సీతా సురసుతోపమా।
రాక్షసీభిస్సుఘోరాభిః ధైర్యముత్సృజ్య రోదితి। 47

ఇట్లు ఘోరరాక్షసస్త్రీలు భయపెట్టుచుండగా దేవతవంటి ఆ సీత ధైర్యమును కోల్పోయి, వికలయై ఏడువసాగెను. (47)

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే సుందరకాండే చతుర్వింశస్సర్గః (24)

వాల్మీకిమహర్షివిరచితమై ఆదికావ్యమైన శ్రీమద్రామాయణమునందలి సుందరకాండమునందు ఇది ఇరువదినాల్గవసర్గము.

-- * * * --

25. ఇరువదియైదవసర్గము

సీత రాక్షసస్త్రీలమాటలను నిరాకరించి, శోకసంతప్తయై విలపించుట

తథా తాసాం వదంతీనాం పరుషం దారుణం బహు।
రాక్షసీనామసామ్యానాం రురోద జనకాత్మజా। 1

క్రూరస్వభావముగల ఆ రాక్షసస్త్రీలు మిక్కిలిభీతిని గొలుపుచు పరుషములైన వచనములను పలుకుచుండగా వారిమాటలను విని, జానకి విలపింపసాగెను. (1)

ఏవముక్తా తు వైదేహీ రాక్షసీభిర్మనస్వినీ।
ఉవాచ పరమత్రస్తా బాష్పగద్గదయా గిరా। 2

ఆ రాక్షసస్త్రీలమాటలకు మిక్కిలి భయపడినదై, సాధ్వియైన సీతాదేవి కన్నీరుగార్చుచు గద్గదస్వరముతో మాటలు తడబడుచుండగా ఇట్లు పలికెను-

న మానుషీ రాక్షసస్య భార్యా భవితుమర్హతి।
కామం ఖాదత మాం సర్వా న కరిష్యామి వో వచః। 3

ఒక మానవకాంత రాక్షసునకు ఎన్నటికిని భార్యకాజాలదు. నన్ను మీరు మీ ఇష్టానుసారము తినివేసిననుసరే! మీ మాటలను నేను ఏ మాత్రము పాటింపను. (2-3)

సా రాక్షసీమధ్యగతా సీతా సురసుతోపమా।
న శర్మ లేభే దుఃఖార్తా రావణేన చ తర్జితా। 4

రావణునిచే భయపెట్టబడినదై, దేవకన్యవంటి ఆ సీతాదేవి రాక్షసస్త్రీలమధ్య బిక్కుబిక్కుమనుచు దుఃఖార్తయై శాంతికి నోచుకొనకుండెను. (4)

వేపతేస్మాధికం సీతా విశంతీవాంగమాత్మనః।
వనే యూథపరిభ్రష్టా మృగీ కోకైరివార్దితా। 5

వనమునందు తనగుంపునకుదూరమై తోడేళ్లచే పీడింపబడిన లేడివలె సీతాదేవి తనశరీరమును దగ్గరకు ముడుచుకొనుచు గడగడ వణకసాగెను. (5)

సా త్వశోకస్య విపులాం శాఖామాలంబ్య పుష్పితామ్।
చింతయామాస శోకేన భర్తారం భగ్నమానసా। 6

శోకముచే మనస్సునకలతచెందిన ఆ సీతాదేవి బాగుగా పుష్పించిన ఆశోకవృక్షముయొక్క ఒక పెద్ద కొమ్మను ఆలంబనముగా జేసికొని, భర్తను తలచుకొనుచు చింతింపసాగెను. (6)

సా స్నాపయంతీ విపులా స్తనౌ వేత్రజలప్రభైః।
చింతయంతీ న శోకస్య తదాంతమధిగచ్ఛతి। 7

సీతాదేవి తనభర్తను స్మరించుచు కన్నీరుమున్నీరుగా విలపించుచుండెను. సంతతధారగా ప్రవహించు అశ్రువులచే ఆమెవక్షఃస్థలము తడిసిపోవుచుండెను. ఆమెశోకమునకు అంతమే లేకుండెను. (7)

సా వేపమానా పతితా ప్రవాతే కదలీ యథా।
రాక్షసీనాం భయత్రస్తా వివర్ణవదనాఽభవత్। 8

పెనుగాలికివంగి నేలనుతాకుచున్న అరటిచెట్టువలె ఆ సీతాదేవి రాక్షసస్త్రీలభయమునకు వణకుచు వెలవెల బోవుచుండెను. (8)

తస్యాస్సా దీర్ఘవిపులా వేపంత్యా సీతయా తదా।
దదృశే కంపినీ వేణీ వ్యాళీవ పరిసర్పతీ। 9

సా నిశ్శ్వసంతీ దుఃఖార్తా శోకోపహతచేతనా।
ఆర్తా వ్యసృజదశ్రూణి మైథిలీ విలలాప హ। 10

హా రామేతి చ దుఃఖార్తా హా పునర్లక్ష్మణేతి చ।
హా శ్వశ్రు మమ కౌసల్యే హా సుమిత్రేతి భామినీ। 11

లోకప్రవాదస్సత్యోఽయం పండితైస్సముదాహృతః।
అకాలే దుర్లభో మృత్యుః స్త్రియా వా పురుషస్య వా। 12

యత్రాహమేవం క్రూరాభీ రాక్షసీభిరిహార్దితా।
జీవామి హీనా రామేణ ముహూర్త మపి దుఃఖితా। 13

ఏషాఽల్పపుణ్యా కృపణా వినశిష్యామ్యనాథవత్।
సముద్రమధ్యే నౌః పూర్ణా వాయువేగైరివాహతా। 14

భర్తారం తమపశ్యంతీ రాక్షసీవశమాగతా।
సీదామి ఖలు శోకేన కూలం తోయహతం యథా। 15

తం పద్మదళపత్రాక్షం సింహవిక్రాంతగామినమ్।
ధన్యాః పశ్యంతి మే నాథం కృతజ్ఞం ప్రియవాదినమ్। 16

సర్వథా తేన హీనాయా రామేణ విదితాత్మనా।
తీక్ష్ణం విషమివాస్వాద్య దుర్లభం మమ జీవితమ్। 17

కీదృశం తు మయా పాపం పురా జన్మాంతరే కృతమ్।
యేనేదం ప్రాప్యతే దుఃఖం మయా ఘోరం సుదారుణమ్। 18

జీవితం త్యక్తుమిచ్ఛామి శోకేన మహతా వృతా।
రాక్షసీభిశ్చ రక్షంత్యా రామో నాసాద్యతే మయా। 19

భయకంపితయై, వణకుచున్న ఆసీతయొక్క పొడవైన దట్టమైనజడ ఆటునిటుకదలుచు ప్రాకుచున్న ఆడుపామువలె గోచరించుచుండెను. (9)

సీతాదేవి తన భర్తయెడబాటునకు మిక్కిలి పరితపించు చుండెను. పైగా రాక్షసస్త్రీలమాటలు శూలములై ఆమెను బాధించుచుండెను. అప్పుడామె నిట్టూర్పులు విడుచుచు, కన్నీరుగార్చుచు, ఎంతయు విలపింపసాగెను. (10)

దుఃఖముతో కుమిలిపోవుచున్న సీత హా! రామా! హా! లక్ష్మణా! అయ్యో! అత్తయైన కౌసల్యా! అయ్యో! సుమిత్రా దేవీ! అని వాపోయెను. (11)

"స్త్రీ పురుషులలో ఎవ్వరికైనను తాము కోరుకొన్నప్పుడే మరణము సంభవింపదు"- అను ప్రాజ్ఞులమాట సత్యము. రామునియెడబాటునకు లోనై, ఈవిధముగా రాక్షసస్త్రీలచే బాధింపబడుచు, క్షణకాలమైనను నేను జీవించి యుండరాదు. కాని ఇంకను నేను జీవించి యుండుటనుబట్టి పండితులమాట నిశ్చయమని తోచుచున్నది- (12-13)

సముద్రమధ్యమున ఒక నిండునౌక పెనుతుపానుకు లోనై ఏకాకికలైనట్లు దీనావస్థకుగురియై, శోకభారముతో నేను అంతరించిపోవుదును. నిజముగా నేను దురదృష్టవంతురాలను. (14)

రాక్షసస్త్రీలకు అధీనురాలనై, నా పతిదర్శనమునకు నోచుకొనక, జలప్రవాహముధాటికి శిథిలమైనగట్టువలె నేను శోకముతో క్రుంగిపోవుచున్నాను. (15)

నా పతియైనరాముడు పద్మదళాయతనేత్రుడు, సింహమువలె పరాక్రమముతో గంభీరముగా నడచువాడు, కృతజ్ఞుడు ప్రియముగా మాట్లాడువాడు, అట్టి నా నాథునిదర్శనము అబ్బినవారు ఎంతయు ధన్యాత్ములు.(16)

సద్గుణసంపన్నుడుగా జగద్విఖ్యాతుడైన శ్రీరాముని యెడబాసిన నేను తీక్ష్ణమైనవిషమును మ్రింగిన దానివలె జీవించియుండుట దుర్లభము. (17)

నేను పూర్వజన్మలో ఎట్టిపాపమును చేసికొని యుంటినో ఏమో? ఇప్పుడు నాకు భయంకరమైన, మిక్కిలి దారుణమైన ఇట్టి దుఃఖము దాపురించినది. (18)

రాక్షసస్త్రీల అధీనములోనున్న నేను రాముని చేరజాలను. కనుక అంతులేనిశోకములో మునిగిన నేను జీవితమును చాలించుటయే యుక్తము. (19)

ధిగస్తు ఖలు మానుష్యం ధిగస్తు పరవశ్యతామ్।
న శక్యం యత్పరిత్యక్తుమ్ ఆత్మచ్ఛందేన జీవితమ్। 20

నాజీవితము నాపతియైనశ్రీరాముని అధీనములోనిది. కనుక నాఇష్టానుసారము దీనినిత్యజించుటకు నాకు అధికారములేదు. మనుష్యత్వము పుణ్యపాపవిచక్షణ చేయునట్టి వివేకముగలది. అందువలన ఈ జీవితమును త్యజించుటకు నాకు అవకాశములేదు.(1) (20)

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే సుందరకాండే పంచవింశస్సర్గః (25)

వాల్మీకి మహర్షి విరచితమై ఆదికావ్యమైన శ్రీమద్రామాయణమునందలి సుందరకాండమునందు ఇది ఇరువదిరైదవసర్గము.

-- * * * --

26. ఇరువదిఆఱవసర్గము

సీత దైన్యముతో విలపించుట-ప్రాణములను విడుచుటకు నిశ్చయించు కొనుట.

ప్రసక్తాశ్రుముఖీత్యేవం బ్రువంతీ జనకాత్మజా।
అధోముఖముఖీ బాలా విలప్తుముపచక్రమే। 1

ఉన్మత్తేవ ప్రమత్తేవ భ్రాంతచిత్తేవ శోచతీ।
ఉపావృత్తా కిశోరీవ వివేష్టంతీ మహీతలే। 2

రాఘవస్య ప్రమత్తస్య రక్షసా కామరూపిణా।
రావణేన ప్రమథ్యాహమ్ ఆనీతా క్రోశతీ బలాత్। 3

రాక్షసీవశమాపన్నా భర్త్స్యమానా సుదారుణమ్।
చింతయంతీ సుదుఃఖార్తా నాహం జీవితుముత్సహే। 4

న హి మే జీవితేనార్థో నైవార్థైర్న చ భూషణైః।
వసంత్యా రాక్షసీమధ్యే వినా రామం మహారథమ్। 5

అశ్మసారమిదం మానమ్ అథవాప్యజరామరమ్।
హృదయం మమ యేనేదం న దుఃఖేనావశీర్యతే। 6

ధిక్! మామనార్యామసతీం యాహం తేన వినాకృతా।
ముహూర్తమపి రక్షామి జీవితం పాపజీవితా। 7

సరళస్వభావయైన జానకి ఇట్లు వలుకుచు అధోముఖియై నిరంతరము కన్నీరుగార్చుచు విలపింపసాగెను. ఉన్మత్తురాలివలె, మత్తెక్కినదానివలె, చిత్తభ్రమకు లోనైనదానివలె శోకించుచు, ఆడుగుజ్జుపు పిల్లవలె నేలపైబడి దొర్లసాగెను- (1-2)

అయ్యో! శ్రీరాముడు బంగారులేడికొఱకై వెళ్లినప్పుడు, కామరూపియైన రాక్షసుడగు రావణుడు బలవంతముగా అపహరించి, ఏడ్చుచున్న నన్ను తీసికొనివచ్చెను. (3)

రాక్షసస్త్రీలు నన్ను తమఅదుపులోనుంచుకొని, మిక్కిలి దారుణముగా బెదరించుచున్నారు. దుఃఖములలో మునిగియున్న నాకు చింతాక్రాంతమైన ఈ జీవితముపై ఏమాత్రము ఆశలేదు. (4)

మహాయోధుడైన నా ప్రాణనాథునకు దూరముగా ఈ రాకాసిమూకలమధ్య చిక్కుపడియున్న నాకు సంపదలెందుకు? భూషణములెందుకు? కడకు ఈ స్థితిలో నేను జీవించుట ఎందులకు? (5)

నాగుండె నిజముగా ఒకఖనుపముద్ద. దీనికి జరామరణములులేవు. అట్లుగానిచో ఇంతటి దుఃఖమునకు గుఱియైగూడ ఇదియేల బ్రద్దలుగాకున్నది? (6)

శ్రీరామునకు దూరమైన ఈ జీవితము నిజముగా నికృష్టమైనది. దానిని క్షణమైనను కొనసాగించుట యుక్తముగాదు. ఐనను దీనిని రక్షించుకొనుచున్నాననగా ఛీ! నేను ఎంతటి అనార్యను? దుష్టురాలను? (7)

1) ఈ మానవజన్మనుఇచ్చినవాడు భగవంతుడు. కనుక ఇది భగవదధీనమైనది- అనగా పరాధీనమైనది. (పరుడు=సర్వశ్రేష్ఠుడు, పరాధీనము= భగవంతునిఅధీనమైనది) కావున దీనినిత్యజించు అధికారము మానవులకు ఎవ్వరికినిలేదు. అందువలన ఎవ్వరును ఆత్మహత్యకుపాల్పడరాదు. అట్లుచేయుట మహాపాపము. భగవదపచారము.

సముద్రములే ఎల్లలుగాగల ఈ వసుధకు ప్రభువు నాభర్త, అతడు ప్రియభాషి. అట్టి ప్రాణప్రియునకు దూరమైననాకు సుఖములపైగాని జీవితముపైగాని ఆసక్తి ఎందులకు? (8)

ఈ రాక్షసస్త్రీలు నాశరీరమును ముక్కలుముక్కలు గానించినను, తినివేసినను నాకు సమ్మతమే, దీనిని త్యజించుటకు నేను సిద్ధముగాఉన్నాను. ప్రియునకు దూరముగా అంతులేని ఈ దుఃఖములను ఇంక ఎంత మాత్రమూ సహింపజాలను. (9)

నికృష్టుడైన ఆ నిశాచరుని నేను ఎడమకాలితోనైనను తాకను. ఇంక ఆ రావణుని కోరుకొనుటగూడనా? (10)

కపటస్వభావముతో నాకొఱకై ప్రాధేయపడుచున్న ఆ రావణుడు తానేమిటో? తన వంశమెట్టిదోగూడ ఎఱుగకున్నాడు, నేను వానిని తిరస్కరించుచున్నాననియు తెలియలేకున్నాడు. ఓ రక్కసులారా! మీరు నన్ను నిలువునాచీల్చినను, కొట్టిచంపినను, ఏకీలుకాకీలు వేఱుగావించినను, మంటలలో కాల్చివేసినను, నేనుమాత్రము ఆరావణుని దటిజేరను, మీరు ఇట్లు అహర్నిశలు ప్రేలుచుండుట వ్యర్థము. (11-12)

శ్రీరాముడు శత్రువులచేతను ప్రశంసింపబడువాడు, ఇతరుల దోషములనుగూడ గుణములుగా భావించువాడు, ఆశ్రితులొనర్చిన స్వల్పకార్యమునైనను గొప్పగా తలంచువాడు, తనను నమ్మికొనినవారికి చిన్నకష్టము కలిగినను దానిని తొలగించుటకే ఆరాటపడుచుండువాడు, అనుక్షణము తన భక్తుల యోగక్షేమములను వహించు చుండువాడు. ఐనను నాపై జాలిచూపుటలేదు. ఇది నా దురదృష్టము. (13)

రాముడు తానొక్కడే దండకారణ్యమునందు పదునాలుగు వేలమంది రాక్షసులను తుదముట్టించెను. అట్టి మహానుభావుడు నన్ను ఎందుకు ఆదుకొనుటలేదు? (14)

అల్పవీరుడైన రాక్షసుడగు రావణునిచే నేను బంధింపబడితిని. రణరంగమున ఈ తుచ్ఛరావణుని హతమార్చుటకు నా భర్త ఎంతయు సమర్థుడుగదా!(15)

శ్రీరాముడు దండకారణ్యమున 'విరాధు'డను ప్రముఖ రాక్షసుని యుద్ధమున రూపుమాపెను. అట్టి మహావీరుడు నన్నేల రక్షింపరాడు? (16)

అపారమైన సముద్రమధ్యమునగల ఈ లంకలో ప్రవేశించుట ఎట్టివారికిని అసాధ్యము. అది నిజమే కావచ్చును, ఐనను రాఘవునిబాణములగమనమును ఆపుటకు ఎవ్వరికిని శక్యముకాదుగదా! (17)

కా చ మే జీవితే శ్రద్ధా సుఖే వా తం ప్రియం వినా।
భర్తారం సాగరాంతాయా వసుధాయాः ప్రియంవదమ్। 8

భిద్యతాం భక్ష్యతాం వాపి శరీరం విసృజామ్యహమ్।
న చాప్యహం చిరం దుःఖం సహేయం ప్రియవర్జితా। 9

చరణేనాపి సవ్యేన న స్పృశేయం నిశాచరమ్।
రావణం కిం పునరహం కామయేయం విగర్హితమ్। 10

ప్రత్యాఖ్యాతం న జానాతి నాత్మానం నాత్మనః కులమ్।
యో నృశంసస్వభావేన మాం ప్రార్థయితుమిచ్ఛతి। 11

ఛిన్నా భిన్నా విభక్తా వా దీప్తే వాగ్నౌ ప్రదీపితా।
రావణం నోపతిష్ఠేయం కిం ప్రలాపేన వశ్చిరమ్। 12

ఖ్యాతః ప్రాజ్ఞः కృతజ్ఞశ్చ సానుక్రోశశ్చ రాఘవः।
సద్భర్తా నిరనుక్రోశः శంకే మద్భాగ్యసంక్షయాత్। 13

రాక్షసానాం సహస్రాణి జనస్థానే చతుర్దశ।
యేనైకేన నిరస్తాని స మాం కిం నాభిపద్యతే। 14

నిరుద్ధా రావణేనాహమ్ అల్పవీర్యేణ రక్షసా।
సమర్థः ఖలు మే భర్తా రావణం హంతుమాహవే। 15

విరాధో దండకారణ్యే యేన రాక్షసపుంగవः।
రణే రామేణ నిహతः స మాం కిం నాభిపద్యతే। 16

కామం మధ్యే సముద్రస్య లంకేయం దుష్ప్రధర్షణా।
న తు రాఘవబాణానాం గతిరోధీహ విద్యతే। 17

కిన్ను తత్కారణం యేన రామో దృఢపరాక్రమః।
రక్షసాపహృతాం భార్యామ్ ఇష్టాం నాభ్యవపద్యతే। 18

ఇహస్థాం మాం న జానీతే శంకే లక్ష్మణపూర్వజః।
జానన్నపి హి తేజస్వీ ధర్షణం మర్షయిష్యతి। 19

హృతేతి యోఽధిగత్వా మాం రాఘవాయ నివేదయేత్।
గృధ్రరాజోఽపి స రణే రావణేన నిపాతితః। 20

కృతం కర్మమహత్ తేన మాం తథాఽభ్యవపద్యతా।
తిష్ఠతా రావణద్వంద్వే వృద్ధేనాపి జటాయుషా। 21

యది మామిహ జానీయాత్ వర్తమానాం స రాఘవః।
అద్య బాణైరభిక్రుద్ధః కుర్యాల్లోకమరాక్షసమ్। 22

విధమేచ్చ పురీం లంకాం శోషయేచ్చ మహోదధిమ్।
రావణస్య చ నీచస్య కీర్తిం నామ చ నాశయేత్। 23

తతో నిహతనాథానాం రాక్షసీనాం గృహే గృహే।
యథాహమేవం రుదతీ తథా భూయో న సంశయః। 24

అన్విష్య రక్షసాం లంకాం కుర్యాద్రామస్సలక్ష్మణః।
న హి తాభ్యాం రిపుర్జీవ్యో ముహూర్తమపి జీవతి। 25

చితాధూమాకులపథా గృధ్రమండలసంకులా।
అచిరేణ తు లంకేయం శ్మశానసదృశీ భవేత్। 26

అచిరేణైవ కాలేన ప్రాప్స్యామ్యేవ మనోరథమ్।
దుష్ప్రస్థానోఽయమాఖ్యాతి సర్వేషాం వో విపర్యయమ్। 27

యాదృశానీహ దృశ్యంతే లంకాయామశుభాని వై।
అచిరేణ తు కాలేన భవిష్యతి హతప్రభా। 28

నూనం లంకా హతే పాపే రావణే రాక్షసాధమే।
శోషం యాస్యతి దుర్ధర్షా ప్రమదా విధవా యథా। 29

తిరుగులేని పరాక్రమశాలియైన శ్రీరామునకు నేను భార్యను, ప్రాణప్రియను. అట్టి నన్ను రాక్షసుడు అపహరింపగా రక్షింపరాకుండుటకుగల కారణమేమో? (18)

నేను ఇచ్చట ఉన్నవిషయము లక్ష్మణాగ్రజునకు (రామునకు) తెలియదేమో? అనితలంతును. తెలిసియున్నచో ఈ అవమానమును తేజోమూర్తియైన ఆ స్వామి సహించునా? (ఎట్టిపరిస్థితిలోను సహింపడు) (19)

శ్రీరామునికడకునెళ్లి 'సీతాదేవి రావణునిచే అపహరింపబడినది' అను వార్తను తెలుపుటకు అవకాశమున్నవాడు గృధ్రరాజైన జటాయువుమాత్రమే. కాని అతడు కూడ రావణునిచే యుద్ధమున నిహతుడయ్యెను. (20)

జటాయువు వృద్ధుడైనను నన్ను రక్షించుటకై ద్వంద్వయుద్ధమున రావణుని ఎదుర్కొనెను. అతడు చేసినది ఒక మహత్కార్యము, అది శ్లాఘనీయము. (21)

నేనీలంకలో ఉన్నవిషయమును శ్రీరాముడు ఎఱిగియే యున్నచో ఆ ప్రభువు మిక్కిలిక్రుద్ధుడై తనబాణములచే ఈ లోకమున ఒక్కరాక్షసుడుగూడ మిగిలియుండకుండ చేయును. అంతేగాదు ఈ లంకను ఊదివేయును, ఈ మహాసముద్రమును ఇంకింపజేయును, ఈ నీచరావణుని నామరూపములు సైతము లేకుండా చేయును. (22-23)

ఇప్పుడు నేను ఏడ్చుచున్నట్లే త్వరలో లంకలో ప్రతిగృహమునందును అనాథలైన రాక్షసస్త్రీలు కుమిలి కుమిలి ఏడ్చుటతథ్యము. ఇందుకు సందేహము లేదు. (24)

రామలక్ష్మణులిరువును (ఇచటికివచ్చి) రాక్షసుల లంకను గాలించి, శత్రువులను వధింతురు. వారి కంటబడిన శత్రువు ఎవ్వడైనను క్షణకాలముగూడ ప్రాణములతో మిగులడు. (25)

త్వరలో ఈ లంకలోని వీధులయందంతటను చితుల (మంటల) పొగలు క్రమ్ముకొనును, గ్రద్దలు గుంపులు గుంపులుగా తిరుగాడును. ఇది (లంక) వల్లకాడుగా మాఱును- కొలదికాలములోనే నామనోరథము ఈడేరితీరును. మీ ఈ దుర్మార్గదోరణి మీ అందఱికిని కలుగబోవు కీడును సూచించుచున్నది. ఈలంకలో కనబడుచున్న అపశకునములనుబట్టి ధగధగలాడుచున్న ఈ లంక త్వరలోనే పాడుబడిపోవుట తథ్యమనిపించుచున్నది. మహాపాపియు, రాక్షసాధముడునైన రావణుడు మరణించిన వెంటనే ఇప్పటివఱకు దుర్భేద్యముగానున్న లంక, భర్తనుకోల్పోయిన స్త్రీవలె కళాహీనయగును. ఇది తథ్యము. (26-29)

పుణ్యోత్సవసముత్థా చ నష్టభర్తృ సరాక్షసీ।
భవిష్యతి పురీ లంకా నష్టభర్తృ యథాఽంగనా। 30

మానం రాక్షసకన్యానాం రుదంతీనాం గృహే గృహే।
శ్రోష్యామి నచిరాదేవ దుఃభార్తానామిహా ధ్వనిమ్। 31

సాంధకారా హతద్యోతా హతరాక్షసపుంగవా।
భవిష్యతి పురీ లంకా నిర్దగ్ధా రామసాయకైఃి। 32

యది నామ స శూరో మాం రామో రక్తాంతలోచనఃి।
జానీయాద్వర్తమానాం హి రావణస్య నివేశనే। 33

అనేన తు నృశంసేన రావణేనాధమేన మే।
సమయో యస్తు నిర్దిష్టఃి తస్య కాలోఽయమాగతఃి। 34

స చ మే విహితో మృత్యుఃి అస్మిన్ దుష్టేన వర్తతే।
అకార్యం యే న జానంతి నైర్ఋతాఃి పాపకారిణఃి। 35

అధర్మాత్తు మహోత్పాతో భవిష్యతి హి సాంప్రతమ్।
నైతే ధర్మం విజానంతి రాక్షసాఃి పిశితాశనాఃి। 36

ధ్రువం మాం ప్రాతరాశార్థే రాక్షసఃి కల్పయిష్యతి।
సాఽహం కథం కరిష్యామి తం వినా ప్రియదర్శనమ్।
రామం రక్తాంతనయనమ్ అపశ్యంతీ సుదుఃఖితా। 37

యది కశ్చిత్ ప్రదాతా మే విషస్యాద్య భవేదిహ।
క్షిప్రం నైవస్వతం దేవం పశ్యేయం పతినా వినా। 38

నాఽజానాజ్జీవతీం రామఃి స మాం లక్ష్మణపూర్వజఃి।
జానంతౌ తౌ న కుర్యాతాం నోర్వ్యాం హి మమ మార్గణమ్। 39

నూనం మమైవ శోకేన స వీరో లక్ష్మణాగ్రజఃి।
దేవలోకమితో యాతఃి త్యక్త్వా దేహం మహీతలే। 40

ధన్యా దేవాస్సగంధర్వాఃి సిద్ధాశ్చ పరమర్షయఃి।
మమ పశ్యంతి యే నాథం రామం రాజీవలోచనమ్। 41

అథవా కిన్ను తస్యార్థే ధర్మకామస్య ధీమతఃి।
మయా రామస్య రాజర్షేఃి భార్యయా పరమాత్మనఃి। 42

ఇచటి రాక్షసులలోగూడ ప్రభువైన రావణుడు మృతిచెందగా ఈ లంకలో రాక్షసస్త్రీలు మాత్రమే మిగులుదురు. అప్పుడు లంక వైధవ్యమును పొందిన స్త్రీవలె శుభకార్యములకు నోచుకొనదు. (30)

త్వరలోనే ఈ లంకలో ఇంటింటను దుఃభార్తలైన రాక్షసకన్యల రోదనధ్వనులను వినగలను. (31)

కోపముచే ఎఱ్ఱబాటిన కనులుగలవాడును, శూరుడును ఐన శ్రీరామునకు నేను ఈ రావణునిలంకలో ఉన్నవిషయము తెలిసినచో ఈ లంకలోని రాక్షసవీరులందఱును ఆ రాముని బాణములచే హతులగుదురు, లంకానగరము పూర్తిగా దగ్ధమైపోవును, ఇందంతటను చిమ్మచీకట్లు క్రమ్ముకొనును. ఇందు నామమాత్రముగా నైనను వెలుగులుండవు.(32-33)

క్రూరుడును, అధముడునైన ఈ రావణుడు నాకు నిర్దేశించిన మృత్యుకాలము అతనికే ఆసన్నమైనది. ఆ దుష్టుడు నాకు విధించిన మృత్యువు అతనికే వర్తించును. పాపకర్ములైన రాక్షసులు చేయగూడనివానిని ఎఱుగరు-పచ్చిమాంసములను తినువారైన ఈ రక్కసులు ధర్మమును ఎఱుగరు. వీరు చేయు అధర్మకార్యములవలన మహోపద్రవము అతిశీఘ్రముగా జరుగబోవుచున్నది. (34-36)

ఆ రాక్షసుడు ప్రాతఃకాలభోజనమునకై నన్ను నండించి తీరును. ప్రియదర్శనుడైన నా రాముడు చెంతలేనప్పుడు నేనేమి చేయగలను? అందమైనకనులుగలశ్రీరాముని దర్శనభాగ్యము లేనందున దుఃఖార్తనై పతియెడబాటునకు లోనైతిని. నాకు ఇప్పుడు ఎవరైనను విషమునిచ్చెడి ఒక మహాదాత లభించిన బాగుండును. అప్పుడు వెంటనే నేను యముని దర్శించి యుండెడిదానను. (37-38)

లక్ష్మణాగ్రజుడైన శ్రీరామునకు నేనింకను జీవించియున్నట్లు బహుశ తెలిసియుండదు. వారికి తెలిసియేయున్నచో ఈ పృథివియందు నాకొఱకై వెదకకుండ ఉండరుగదా! తప్పక వెదకియే తీరుదురు. (39)

లక్ష్మణుని అన్నయైన వీరుడగు ఆ రాముడు నా విరహ బాధతోనే తనతనువును ఈ భూలోకమునందే వీడి, దేవలోకమునకు తప్పక చేరియుండవచ్చును. (40)

(ఇప్పుడు) దేవలోకముననున్న దేవతలు, గంధర్వులు, సిద్ధులు, మహర్షులు మున్నగు వారందఱును రాజీవలోచనుడైన నా రామచంద్రప్రభువును దర్శించి, ధన్యులయ్యెదరు. (41)

ఆ రామచంద్రప్రభువు ధర్మైకదృష్టిగలవాడు, జ్ఞాననిధి, అంతేగాదు అతడు రాజర్షి, వస్తుతఃి పరమాత్ముడు. అట్టి మహానుభావునకు భార్యనైననాతో పనియేమి? (42)

దృశ్యమానే భవేత్ ప్రీతిः సౌహృదం నాస్యపశ్యతः।
నాశయంతి కృతఘ్నాస్తు న రామో నాశయిష్యతి। 43

కిం ను మే న గుణాः కేచిత్ కిం వా భాగ్యక్షయో మమ।
యాఽహం సీదామి రామేణ హీనా ముఖ్యేన భామినీ। 44

శ్రేయో మే జీవితాన్మర్తుం విహీనాయా మహాత్మనः।
రామాదక్లిష్టచారిత్రాత్ శూరాచ్ఛత్రునిబర్హణాత్। 45

అథవా వ్యస్తశస్త్రౌ తౌ వనే మూలఫలాశినౌ।
భ్రాతరౌ హి నరశ్రేష్ఠౌ సంవృత్తౌ వనగోచరౌ। 46

అథవా రాక్షసేంద్రేణ రావణేన దురాత్మనా।
ఛద్మనా హృతితౌ శూరౌ భ్రాతరౌ రామలక్ష్మణౌ। 47

సాఽహమేవం గతే కాలే మర్తుమిచ్ఛామి సర్వథా।
న చ మే విహితో మృత్యుः అస్మిన్ దుःఖేఽపి వర్తతే। 48

ధన్యాः ఖలు మహాత్మానో మునయస్త్యక్తకిల్బిషాः।
జితాత్మానో మహాభాగా యేషాం న స్తుः ప్రియాప్రియే। 49

ప్రియాన్న సంభవేద్దుःఖమ్ అప్రియాదధికం భయమ్।
తాభ్యాం హి యే వియుజ్యంతే నమస్తేషాం మహాత్మనామ్। 50

సాహం త్యక్తా ప్రియార్హేణ రామేణ విదితాత్మనా।
ప్రాణాం స్త్యక్ష్యామి పాపస్య రావణస్య గతా వశమ్। 51

సాధారణముగా లోకములో జనులకు ఎదుటనున్న వారియెడనే ప్రేమ, సౌహార్దము నిలిచి యుండును. కనబడని వారిపై ప్రేమ సన్నగిల్లును. ఇది కృతఘ్నుల లక్షణము, కాని శ్రీరాముడు కృతజ్ఞుడు, కనుక ఆ స్వామి నన్ను మఱచుట కల్ల. (43)

జగన్నాథుడైన శ్రీరామునకు పత్నినైయుండియు నేను ఈ దురవస్థలపాలగుటకు కారణమేమి? నాలో సద్గుణములు ఏమియునులేవా? లేక నా అదృష్టమే అడుగంటినదా? (44)

నారాముడు ఉదాత్తచరిత్రుడు, శత్రువులను నిర్మూలించుటలో ఏకైకవీరుడు, అతడు మహాత్ముడు, అట్టినాప్రభువునకు దూరముగానుండి జీవించియుండుట కంటెను ఈ తనువును త్యజించుటయే మేలు. (45)

అథవా మహాపురుషులైన ఆ సోదరులిరువురును అస్త్రశస్త్రములను ప్రక్కనబెట్టి, వనములయందు కందమూలములను భక్షించుచు మునివృత్తి నవలింబించి యున్నారాయేమి? (46)

శూరులును, సోదరులును ఐన ఆ రామలక్ష్మణులను దుర్మార్గుడైన రాక్షసరాజగు రావణుడు కపటోపాయముచే చంపించెనాయేమి? ("అతిప్రేమఃపాపశంకీ"- అనిగదా) (47)

ఇట్టి కష్టకాలమున ఏ విధముగ ఆలోచించినను నాకు మరణమే శరణ్యమని తోచుచున్నది. కాని ఇట్టి దుఃఖములలోగూడ నాకు మృత్యువు రాకున్నది. (48)

మునీశ్వరులు పుణ్యపురుషులు. వారు జితేంద్రియులు, మహానుభావులు, అట్టి మహాత్ములు యథార్థముగా ధన్యులు. వారికి "ఇది ప్రియము, ఇది అప్రియము" అను ధ్యాసయే యుండదు. (49)

ప్రియము ప్రాప్తించినప్పుడు దుఃఖము కలుగదు. అనగా సుఖమేకలుగును. అప్రియము ఎదురైనప్పుడు మిక్కిలి భయము కలుగును. ఇది సామాన్యుల లక్షణము- ఈద్వంద్వములకు అతీతులైనవారు మహాత్ములు. అట్టి వారికి నా నమస్కారము.[1] (50)

ఆత్మజ్ఞానియు, నా ప్రేమస్వరూపుడును ఐన శ్రీరామునకు దూరమైతిని. పాపియైన రావణునివశములో ఉంటిని. ఇట్టిపరిస్థితిలో నేను ఆసువులను వీడెదను. (51)

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే సుందరకాండే షడ్వింశస్సర్గः *(26)*

వాల్మీకిమహర్షి విరచితమై ఆదికావ్యమైన శ్రీమద్రామాయణమునందలి సుందరకాండమునందు ఇది ఇరువదిఆఱవసర్గము.

-- * * * --

1) శ్లో॥ న ప్రహృష్యేత్ ప్రియం ప్రాప్య, నోద్విజేత్ ప్రాప్య చాప్రియమ్ । స్థిరబుద్ధిరసమ్మూఢో బ్రహ్మవిద్బ్రహ్మణిస్థితः ॥ భగవద్గీత 5/20
ప్రియలాభములకు పొంగిపోనివాడును, అప్రియములు ఎదురైనప్పుడు క్రుంగిపోనివాడును, స్థిరమైన బుద్ధిగలవాడును, మోహావివశుడు కానివాడును, ఐన బ్రహ్మవేత్త పరమాత్మయందు ఏకీభావస్థితుడైయుండును.

27. ఇరువదిఏడవసర్గము

త్రిజటాస్వప్న వృత్తాంతము

ఇత్యుక్తా స్సీతయా ఘోరా రాక్షస్యః క్రోధమూర్ఛితాః।
కాశ్చిజ్జగ్ముస్తదాఖ్యాతుం రావణస్య తరస్వినః। 1

తతస్సీతాముపాగమ్య రాక్షస్యో ఘోరదర్శనాః।
పునః పరుషమేకార్థమ్ అనర్థార్థమథాబ్రువన్। 2

అద్యేదానీం తవానార్యే సీతే పాపవినిశ్చయే।
రాక్షస్యో భక్షయిష్యంతి మాంసమేతద్యథాసుఖమ్। 3

సీతాం తాభిరనార్యాభిః దృష్ట్వా సంతర్జితాం తదా।
రాక్షసీ త్రిజటా వృద్ధా శయానా వాక్యమబ్రవీత్। 4

ఆత్మానం ఖాదతానార్యా న సీతాం భక్షయిష్యథ।
జనకస్య సుతామిష్టాం స్నుషాం దశరథస్య చ। 5

స్వప్నో హ్యద్య మయా దృష్టో దారుణో రోమహర్షణః।
రాక్షసానామభావాయ భర్తురస్యా జయాయ చ। 6

ఏవముక్తాస్త్రిజటయా రాక్షస్యః క్రోధమూర్ఛితాః।
సర్వా ఏవాబ్రువన్ భీతాః త్రిజటాం తామిదం వచః। 7

కథయస్వ త్వయా దృష్టః స్వప్నోఽయం కీదృశో నిశి।
తాసాం శ్రుత్వా తు వచనం రాక్షసీనాం ముఖాచ్చ్యుతమ్। 8

ఉవాచ వచనం కాలే త్రిజటా స్వప్నసంశ్రితమ్।
గజదంతమయీం దివ్యాం శిబికామంతరిక్షగామ్। 9

యుక్తాం హంససహస్రేణ స్వయమాస్థాయ రాఘవః।
శుక్లమాల్యాంబరధరో లక్ష్మణేన సహాగతః। 10

స్వప్నే చాద్య మయా దృష్టా సీతా శుక్లాంబరావృతా।
సాగరేణ పరిక్షిప్తం శ్వేతం పర్వతమాస్థితా।
రామేణ సంగతా సీతా భాస్కరేణ ప్రభా యథా। 11

సీతాదేవిపలికిన (ప్రాణత్యాగమునకు సంబంధించిన) మాటలనువిని, భీకరరాక్షసస్త్రీలు కోపముతో ఉడికిపోయిరి. వారిలో కొందఱు బలశాలియైన రావణునకు ఈ సంగతులను నివేదించుటకై వెళ్లిరి. (1)

అనంతరము భయంకరాకారలైనరాక్షసస్త్రీలు సీతాదేవిని సమీపించి, రావణానుకూలముగా అనర్థకరములైన మాటలనే పరుషముగా మఱల నుడువసాగిరి. (2)

దుర్మార్గురాలవైన ఓ సీతా! నీ నిర్ణయము (రావణుని తిరస్కరించుట) అనుచితమైనది. రాక్షసస్త్రీలము అందరము కలిసి, నేడే, ఇప్పుడే నీ శరీరమాంసమును తృప్తిగా భక్షింపగలము. (3)

అప్పుడు క్రూరలైన రాక్షసస్త్రీలు ఈ విధముగా సీతాదేవిని భయపెట్టుటచూచి, ఇంతవఱకు నిదురించియున్న జ్ఞానవృద్ధురాలు, విభీషణుని కూతురు ఐన 'త్రిజట' యనురాక్షసి మేల్కొని, ఇట్లనవించెను. (4)

"ఓ దుష్టస్త్రీలారా! మిమ్ములనుమీరే తినివేయుడు. ఈమె జనకునిగారాలబిడ్డ, దశరథునికోడలు. మీరు సీతను భక్షింపజాలరు. (5)

నాకొక కల వచ్చినది. అది మిక్కిలిభయంకరమైనది, గగుర్పాటును కలిగించునది. రాక్షసులందఱివినాశమును... సీతాపతియగు శ్రీరామునిజయమును సూచించునది. (6)

కోపోద్రేకములోనున్న ఆ రాక్షసస్త్రీలు త్రిజటమాటలకు మిక్కిలి భీతిల్లిరి. పిమ్మట వారందఱును ఆమెతో ఇట్లనిరి. (7)

"ఓ త్రిజటా! ఈ రాత్రి నీకువచ్చిన 'కల'యెట్టిదో వివరింపుము." ఆ రాక్షసస్త్రీల మాటలనువిని, త్రిజట ఆ ఉషఃకాలమున తనకువచ్చిన స్వప్నవిశేషములనుగూర్చి ఇట్లు వివరింపసాగెను. "ఏనుగుదంతములతో నిర్మింపబడి, వేయిహంసలనుపూన్చిన ఒక దివ్యమైనపల్లకి ఆకాశమున ఇటు వచ్చుచుండుట నేను కలలో చూచితిని. అందు లక్ష్మణునితో గూడిన శ్రీరాముడు శ్వేత మాల్యాంబరధారియై, ఆసీనుడై యుండెను. (8-10)

నేను స్వప్నమున సీతనుగూడ చూచితిని. ఆమె సముద్ర మధ్యమునగల ఒకతెల్లనిపర్వతముపై ఆసీనురాలై యుండెను. ఆమెయు శుభ్రవస్త్రములను ధరించి యుండెను. సూర్యునికిని సూర్యకాంతికిని భేదము లేనట్లు శ్రీరామునకును సీతాదేవికినిగల సాంగత్యము విడదీయరానిది (11)

రాఘవశ్చ మయా దృష్టః చతుర్దంతం మహాగజమ్। 12
ఆరూఢః శైలసంకాశం చచార సహలక్ష్మణః।
తతస్తౌ నరశార్దూలౌ దీప్యమానౌ స్వతేజసా। 13
శుక్లమాల్యాంబరధరౌ జానకీం పర్యుపస్థితౌ।
తతస్తస్య నగస్యాగ్రే హ్యాకాశస్థస్య దంతినః। 14
భర్తా పరిగృహీతస్య జానకీ స్కంధమాశ్రితా।
భర్తురంకాత్ సముత్పత్య తతః కమలలోచనా। 15
చంద్రసూర్యౌ మయా దృష్టౌ పాణినా పరిమార్జతీ।
తతస్తాభ్యాం కుమారాభ్యామ్ ఆస్థితస్య గజోత్తమః।
సీతయా చ విశాలాక్ష్యా లంకాయా ఉపరి స్థితః। 16
పాండురర్షభయుక్తేన రథేనాష్టయుజా స్వయమ్।
ఇహోపయాతః కాకుత్స్థః సీతయా సహ భార్యయా। 17
శుక్లమాల్యాంబరధరో లక్ష్మణేన సహాగతః।
తతోఽన్యత్ర మయా దృష్టో రామస్సత్యపరాక్రమః। 18
లక్ష్మణేన సహ భ్రాత్రా సీతయా సహ వీర్యవాన్।
ఆరుహ్య పుష్పకం దివ్యం విమానం సూర్యసన్నిభమ్। 19
ఉత్తరాం దిశమాలోక్య జగామ పురుషోత్తమః।
ఏవం స్వప్నే మయా దృష్టో రామో విష్ణుపరాక్రమః।
లక్ష్మణేన సహ భ్రాత్రా సీతయా సహ భార్యయా। 20
న హి రామో మహాతేజాః శక్యో జేతుం సురాసురైః।
రాక్షసైర్వాపి చాన్యైర్వా స్వర్గః పాపజనైరివ। 21
రావణశ్చ మయా దృష్టః క్షితౌ శైలసముక్షితః। 22
రక్తవాసాః పిబన్ మత్తః కరవీరకృతస్రజః।
విమానాత్ పుష్పకాదద్య రావణః పతితో భువి। 23
కృష్యమాణః స్త్రియా దృష్టో ముండః కృష్ణాంబరః పునః।
రథేన ఖరయుక్తేన రక్తమాల్యానులేపనః। 24
పిబంస్తైలం హసన్ నృత్యన్ భ్రాంతచిత్తాకులేంద్రియః।
గర్దభేన యయౌ శీఘ్రం దక్షిణాం దిశమాస్థితః। 25

తరువాత శ్రీరాముడు పర్వతసదృశమై నాలుగు దంతములుగల ఒకమహాగజముపై ఆరూఢుడై లక్ష్మణునితోగూడి వచ్చుచుండుట నేను తిలకించితిని. తమతేజస్సులతో వెలుగొందుచు తెల్లనిపూలమాలలను, వస్త్రములనుధరించియున్న ఆ నరశ్రేష్ఠులు జానకిని సమీపించిరి. ఆకాశమునందు శ్రీరామచంద్రుడు తాను అధిష్ఠించియున్న ఏనుగును స్థిరముగా నిలిపెను. పిమ్మట పర్వతాగ్రముపైనున్న జానకి ఆ ఏనుగుయొక్క మూపుపై ఎక్కి శ్రీరాముని ఒడిలోనికి చేరెను. రామచంద్రప్రభువు జానకిని చేరదీసెను. పిదప ఆ కమలలోచన తనపతి యొడినుండిలేచి, సూర్యచంద్రులను స్పృశించు చుండుటను నేనుజూచితిని.[1][2] అనంతరము ఆ రామలక్ష్మణులు, సీతయు అధిరోహించిన మదపుటేనుగు లంకపైభాగమున నిలిచెను. (12-16)

పిదప తెల్లని ఎనిమిదివృషభములను పూన్చిన రథముపై చేరిన రాముడు శుక్లమాల్యాంబరధరుడై, భార్యయైనసీతతో, లక్ష్మణునితోగూడి ఇచ్చటికి విచ్చేసెను. మఱియు సాటిలేని పరాక్రమశాలియు, మహావీరుడును, పురుషోత్తముడును ఐన శ్రీరాముడు పత్నియైనసీతతో, తమ్ముడైనలక్ష్మణునితో గూడి సూర్యకాంతులను విరజిమ్ముచున్న దివ్యమైన పుష్పకవిమానమును అధిరోహించి, ఉత్తరదిశకు వెళ్లెను. సీతాలక్ష్మణసమేతుడై విష్ణుపరాక్రముడైనశ్రీరాముని ఈ విధముగా స్వప్నములో నేనుదర్శించితిని. (17-20)

పాపులు స్వర్గమునుచేరజాలనట్లు, సురాసురులుగాని, రాక్షసులుగాని తదితరులుగాని మహాతేజశ్శాలియైన శ్రీరాముని జయింప సమర్థులు గారు. (21)

నూనెపూయబడిన దేహముతో నేలపైబడియున్న రావణునిగూడ నేనుచూచితిని. ఆ రావణుడు ఎఱ్ఱనివస్త్రములను ధరించియుండెను. త్రాగుచు మత్తిల్లియుండెను. గన్నేరుదండలను దాల్చి యుండెను,[3] పుష్పకవిమానమునుండి యతడు ఇప్పుడే నేలపై పడిపోయెను. అతడు శిరోముండనము గావించుకొని, నల్లని వస్త్రములను ధరించినవాడై, ఒకస్త్రీచే లాగబడు చుండెను. ఎఱ్ఱనిమాలలను, మైపూతలనుగలిగి, గాడిదలనుకట్టిన రథముపై చేరియుండెను. అతడు కలతచెందినమనస్సుతో, పిచ్చివానివలె (చాంచల్యముతో) నూనెను త్రాగుచు, నవ్వుచు, నృత్యము చేయుచు

1. ఆదిత్యమండలం వాతు చంద్రమండలమేవ వా! స్వప్నే గృహ్ణాతి హస్తాభ్యాం రాజ్యం సంప్రాప్నుయాన్నరాల్ ॥
స్వప్నమున సూర్యమండలమును గాని, చంద్రమండలమునుగాని తనచేతులలో స్పృశించినవానికి మహారాజ్యము ప్రాప్తించును. -
2. ఆరోహణం గోవృషకుంజరాణాం, ప్రాసాదశైలాగ్రవనస్పతీనామ్। - ధ్రువమర్థలాభమ్ - గజారోహణము, శైలాగ్రమునకుజేరుట - మున్నగువానివలన నిశ్చయముగా సంపదలు లభించును.- గోవిందరాజీయ వ్యాఖ్య.
3. బలిపశువు మెడలో గన్నేరు దండలను అలంకరించుట ఆచారము.

పునరేవ మయా దృష్టో రావణో రాక్షసేశ్వరః।
పతితోఽవాక్శిరా భూమౌ గర్దభాధ్యయమోహితః। 26

సహసోత్థాయ సంభ్రాంతో భయార్తో మదవిహ్వలః।
ఉన్మత్త ఇవ దిగ్వాసా దుర్వాక్యం ప్రలపన్ బహు। 27

దుర్గంధం దుస్సహం ఘోరం తిమిరం నరకోపమమ్।
మలపంకం ప్రవిశ్యాశు మగ్నస్తత్ర స రావణః। 28

ప్రస్థితో దక్షిణామాశాం ప్రవిష్టో కర్దమం హ్రదమ్।
కంఠే బద్ధ్వా దశగ్రీవం ప్రమదా రక్తవాసినీ। 29

కాలీ కర్దమలిప్తాంగీ దిశం యామ్యాం ప్రకర్షతి।
ఏవం తత్ర మయా దృష్టః కుంభకర్ణో నిశాచరః। 30

రావణస్య సుతాస్సర్వే దృష్టాస్తైలసముక్షితాః।
వరాహేణ దశగ్రీవః శింశుమారేణ చేంద్రజిత్।
ఉష్ట్రేణ కుంభకర్ణశ్చ ప్రయాతో దక్షిణాం దిశమ్। 31

ఏకస్తత్ర మయా దృష్టః శ్వేతచ్ఛత్రో విభీషణః। 32

శుక్లమాల్యాంబరధరః శుక్లగంధానులేపనః।
శంఖదుందుభినిర్ఘోషైః నృత్తగీతైరలంకృతః। 33

ఆరుహ్య శైలసంకాశం మేఘస్తనితనిస్స్వనమ్।
చతుర్దంతం గజం దివ్యమ్ ఆస్తే తత్ర విభీషణః। 34

చతుర్భిస్సచివైస్సార్ధం వైహాయసముపస్థితః। 35

సమాజశ్చ మయా దృష్టో గీతవాదిత్రనిస్స్వనః।
పిబతాం రక్తమాల్యానాం రక్షసాం రక్తవాససామ్। 36

లంకా చేయం పురీ రమ్యా సవాజిరథకుంజరా।
సాగరే పతితా దృష్టా భగ్నగోపురతోరణా। 37

లంకా దృష్టా మయా స్వప్నే రావణేనాభిరక్షితా।
దగ్ధా రామస్య దూతేన వానరేణ తరస్వినా। 38

పీత్వా తైలం ప్రనృత్తాశ్చ ప్రహసంత్యో మహాస్వనాః।
లంకాయాం భస్మరూక్షాయాం ప్రవిష్టా రాక్షసస్త్రియః। 39

కుంభకర్ణాదయశ్చేమే సర్వే రాక్షసపుంగవాః।
రక్తం నివసనం గృహ్య ప్రవిష్టా గోమయహ్రదే। 40

గాడిదలరథముపై దక్షిణదిక్కునకు త్వరత్వరగా వెళ్లెను. పిమ్మట రాక్షసరాజైనరావణుడు భయవ్యాకులుడై, గాడిదపైనుండి తలక్రిందులుగా భూమిపై పడిపోవుచుండుటను చూచితిని. ఆ రావణుడు త్వరత్వరగా తొట్రుపడుచులేచి, భయపీడితుడై మత్తుచేస్పృహలేనివాడై, దిగంబరుడై, పిచ్చివానివలె నోటికివచ్చినట్లుగా పెక్కువిధములు ప్రేలుచుండెను. అతడు దుస్సహమై, దుర్గంధభూయిష్ఠమై, భయంకరమై అంధకారమయమైన నరకమువంటి మలకూపమునబడి వెంటనే అందు మునిగిపోయెను. (22-28)

అతడు దక్షిణదిశకు బయలుదేఱినవాడై బురదమడుగులో ప్రవేశించెను. ఒకనల్లనిస్త్రీ శరీరమంతయును బురదపూసికొని, ఎఱ్ఱనివస్త్రములను ధరించి, రావణునిమెడకు త్రాడుగట్టి, దక్షిణదిక్కునకు ఈడ్చుకొని పోవుచుండెను. కలలో నేనీ దృశ్యమును గాంచితిని. రాక్షసుడైన కుంభకర్ణునిగూడ నేను అట్లే చూచితిని. (29-30)

రావణునిసుతులందఱును నూనెలోమునిగిన దేహములతో గనబడిరి. వరాహముపై రావణుడు, మొసలిమీద ఇంద్రజిత్తు ఒంటెపైకుంభకర్ణుడు దక్షిణదిశగా సాగిపోయిరి. (31)

వారిలో ఒక్క విభీషణుడు మాత్రము తెల్లనిగొడుగుతో కనబడెను. ఆతడు తెల్లనిమాలలను, వస్త్రములను ధరించి యుండెను. స్వచ్ఛమైనగంధముతో, మైపూతలతో ఒప్పుచుండెను. శంఖదుందుభిధ్వనులతో, నృత్త గీతములతో ఆనందించుచుండెను. ఆ విభీషణుడు శైల సదృశమై, మేఘగర్జనలవంటి ఘీంకారములు సలుపుచున్న నాలుగు దంతములుగల దివ్యగజమును ఆరోహించి, నలుగురు మంత్రులతోగూడి ఆకాశముననుండెను.(32-35)

గీతములనుపాడుచు, వాద్యత్రయమును మ్రోగించుచున్న రాక్షససమూహమునుగూడ గాంచితిని. వారు మద్యములను సేవించుచుండిరి. ఎఱ్ఱని పూలదండలను, వస్త్రములను ధరించియుండిరి. (36)

రమ్యమైన ఈ లంకాపురియందలి గోపురములు, తోరణములు ఛిన్నాభిన్నములాయెను, హయ, రథ, గజ బలములతోగూడ అది సాగరమున పడిపోవుటను జూచితిని. (37)

ఇంతవఱకును రావణునిచే రక్షింపబడిన ఈ లంక రామునిదూతయైన మహాబలశాలియైన ఒక వానరప్రముఖునిచే దగ్ధమైపోవుచున్నట్లు స్వప్నమున గాంచితిని. (38)

రాక్షసస్త్రీలందఱును తైలములనుద్రాగుచు, హ్హాహ్హాహ్హా అని వెకిలిగా నవ్వుచు, బిగ్గరగాఅరచుచుబుగ్గియై భయంకరముగానున్న లంకలో గంతులువేయుచుండిరి. (39)

కుంభకర్ణుడు మొదలగు ఈ రాక్షసయోధులందఱును మాసినవస్త్రములను ధరించి, ఆవుపేడమడుగులో ప్రవేశించిరి." ఇంకను త్రిజట ఆ రాక్షసస్త్రీలతో ఇట్లు పలుకదొడగెను. (40)

అవగచ్ఛత నశ్యధ్వం సీతామాప స రాఘవః।
ఘాతయేత్ పరమామర్షీ సర్వైస్సార్ధం హి రాక్షసైః। 41

ప్రియాం బహుమతాం భార్యాం వనవాసమనువ్రతామ్।
భర్త్సితాం తర్జితాం వాపి నామమంస్యతి రాఘవః। 42

తదలం క్రూరవాక్యైర్వ: సాంత్వమేవాభిధీయతామ్।
అభియాచామ వైదేహీమ్ ఏతద్ధి మమ రోచతే। 43

యస్యామేవంవిధస్స్వప్నో దుఃఖితాయాం ప్రదృశ్యతే।
సా దుఃఖైర్వివిధైర్ముక్తా ప్రియం ప్రాప్నోత్యనుత్తమమ్। 44

భర్త్సితామపి యాచధ్వం రాక్షస్యః కిం వివక్షయా।
రాఘవాద్ధి భయం ఘోరం రాక్షసానాముపస్థితమ్। 45

ప్రణిపాతప్రసన్నా హి మైథిలీ జనకాత్మజా।
అలమేషా పరిత్రాతుం రాక్షస్యో మహతో భయాత్। 46

అపి చాస్యా విశాలాక్ష్యా న కించిదుపలక్షయే।
విరూపమపి చాంగేషు సుసూక్ష్మమపి లక్షణమ్। 47

ఛాయావైగుణ్యమాత్రం తు శంకే దుఃఖముపస్థితమ్।
అదుఃఖార్హామిమాం దేవీం వైదేహీమనుపస్థితామ్। 48

అర్థసిద్ధిం తు వైదేహ్యాః పశ్యామ్యహముపస్థితామ్।
రాక్షసేంద్రవినాశం చ విజయం రాఘవస్య చ। 49

నిమిత్తభూతమేతత్తు శ్రోతుమస్యా మహత్ప్రియమ్।
దృశ్యతే చ స్ఫురచ్చక్షుః పద్మపత్రమివాయతమ్। 50

"ఇక్కడినుండి దూరముగా కనబడకుండ తొలగి పొండు. శ్రీరాముడుసీతాదేవినిపొందితీరును. క్రుద్ధుడైన ఆ రాముడు రావణాదిరాక్షసులతోపాటు మిమ్ముగూడ హతమార్చినేయును. శ్రీరామునకు సీతాదేవి బహిఃప్రాణము. ఆమె వననాసమున ఆపత్కాలమునందు ఆయనకుతోడుగా దీక్షను కొనసాగించుచున్న సాధ్వి, ప్రేమకు ప్రతిరూపమైన తనభార్యను ఎవరైనా తిట్టినను, భయపెట్టినను అతడు ఏ మాత్రము సహింపడు.(41-42)

మీ క్రూరవచనములను ఇక చాలింపుడు, ఆమెతో మృదువుగా మాట్లాడుడు, సీతాదేవిని శరణువేడుదము. ఇదియే నాకు యుక్తముగాతోచుచున్నది. (43)

ఏస్త్రీయైనను దుఃఖమునకు లోనైయుండగా ఈ విధమైన కలవచ్చినచో ఆమె దుఃఖములనుండి విముక్తురాలై సర్వోత్కృష్టుడైన తనప్రియుని పొందగలదు. (44)

ఓ రాక్షసస్త్రీలారా! 'ఇంతవఱకును ఈమెను ఎంతగానో భయపెట్టుచు బాధించితిరి. ఇప్పుడు ఈమె మనలను క్షమించునా?, అనుశంకను మానుడు. ఇంక క్షమాపణకోరుచు ఈమెను బ్రతిమాలుకొనుడు, ఏలనన శ్రీరామునివలన రాక్షసులకు ఘోరమైన ఆపదవచ్చిపడినది. (45)

ఓ రక్కసులారా! జనకసుతయైన ఈ సీతాదేవికి నమస్కరించినంత మాత్రముననే ఆమె ప్రసన్నురాలగును. ఈ గొప్పఆపదనుండి మనలను రక్షించుటకు దయామయురాలైన ఈమెయే సమర్థురాలు. (46)

విశాలాక్షియైన ఈ సీతాదేవిఅవయవములయందు దుఃఖములనుసూచించు అవలక్షణములెవ్వియును ఏమాత్రమూ కనబడుటలేదు. (47)

ఈమె శ్రీరామునితోగూడి విమానమును అధిష్ఠించియున్నట్లు నేనుస్వప్నమునగాంచితిని. ఇది ఈమెకు శుభసూచకము. ఇట్టి శుభలక్షణములనుబట్టి ఈ సీతాదేవి దివ్యసుఖములకే అర్హురాలు. ఇప్పుడు కనబడుచున్న ఈ దుఃఖములు కేవలము ఛాయామాత్రములే. యథార్థములు ఏమాత్రమునుగావు. (ఇవి తాత్కాలికములే) ఈ మబ్బులు వీడగానే ఈమెకు రాజ్యలాభము తథ్యము. (48)

నా స్వప్నమున విమానదర్శనము అగుటనుబట్టి అతిత్వరలో సీతాదేవికి మనోరథసిద్ధియు, రావణునికి వినాశనమూ, శ్రీరామునికి విజయమూ, తప్పక కల్గితీరునని నాకు తోచుచున్నది. (49)

పద్మపత్రమునలె విశాలమైన ఈమెఎడమకన్ను అదురుట ఒక శుభశకునము. దీనినిబట్టి త్వరలోనే 'ఈమె ఒక శుభవార్త వినబోవుచున్నదని ఇది సూచించుచున్నది. (50)

ఈషచ్చ హ్యాషితో వాస్యా దక్షిణాయా హ్యదక్షిణః।
అకస్మాదేవ వైదేహ్యా బాహురేకః ప్రకంపతే। 51

కరేణుహస్తప్రతిమః సవ్యశ్చోరురనుత్తమః।
వేపమానస్సూచయతి రాఘవం పురతః స్థితమ్। 52

పక్షీ చ శాఖా నిలయం ప్రవిష్టః
పునః పునశ్చోత్తమ సాంత్వవాదీ।
సుస్వాగతాం వాచముదీరయానః
పునః పునశ్చోదయతీవ హృష్టః । 53

తతస్సా హ్రీమతీ బాలా భర్తుర్విజయహర్షితా।
అవోచద్యది తత్తథ్యం భవేయం శరణం హి వః। 54

మృదుస్వభావముగల ఈ సీతాదేవియొక్క ఎడమభుజము గగుర్పాటుతో స్వల్పముగా అదురుచున్నది. ఈమెకు ఇదియును ఒక శుభసూచకము. (51)

ఏనుగుతొండమువంటి శ్రేష్ఠమైన ఈమెఎడమతొడ కంపించుచున్నది. దీనినిబట్టి శ్రీరాముడు ఈమె యెదుట నిలిచియున్నట్లే అని తెలియనగును. (52)

ఒకపక్షి చెట్టుకొమ్మపైనున్నగూటిలో ప్రవేశించి, మాటి మాటికి మధురముగా కూయుచున్నది. ఆ కూజితము 'సీతా! నీవుభయపడకుము" శ్రీరాముడునీయెదుటనే యున్నాడు. ఆయనకు "సుస్వాగతం" అని స్వాగతవచనములను పలుకుము అని ఊరడించుచు సంతోషముతో సీతాదేనికి ఉత్సాహమును కలిగించుచున్నట్లున్నది." (53)

పిమ్మట సీతాదేవి తనభర్తకు విజయము సిద్ధించునని ఎఱింగి, సంతసించి, స్త్రీకి సహజాలంకారమైన బిడియముతో ఇట్లనెను. త్రిజట చెప్పిన స్వప్నవిశేషములు నిజమైనచో మీ అందఱికిని శరణమును (అభయమును) ఒసగెదను.(54)

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే సుందరకాండే సప్తవింశస్సర్గః *(27)*

వాల్మీకిమహర్షివిరచితమై ఆదికావ్యమైన శ్రీమద్రామాయణమునందలి సుందరకాండమునందు ఇది ఇరువదిఏడవసర్గము.

-- * * * --

28. ఇరువదిఎనిమిదవసర్గము

సీత విలపించుచు ప్రాణపరిత్యాగమునకు సిద్ధపడుట

సా రాక్షసేంద్రస్య వచో నిశమ్య
తద్రావణస్యాప్రియమప్రియార్హా।
సీతా వితత్రాస యథా వనాంతే
సింహాభిపన్నా గజరాజకన్యా । 1

సా రాక్షసీమధ్యగతా చ భీరుః
వాగ్భిర్భృశం రావణతర్జితా చ ।
కాంతారమధ్యే విజనే విసృష్టా
బాలేవ కన్యా విలలాప సీతా । 2

సత్యం బతేదం ప్రవదంతి లోకే
నాకాలమృత్యుర్భవతీతి సంతః ।
యత్రాహమేవం పరిభర్త్స్యమానా
జీవామి కించిత్క్షణమప్యపుణ్యా । 3

ఆ సీతాదేవి రాక్షసరాజైనరావణుని కఠోరవచనములను విని దుఃఖించినదై, తనభర్త తనకడ లేనందున ఆర్తురాలై, దట్టమైన అడవినడుమ సింహముచేతజిక్కిన గున్నఏనుగువలె మిక్కిలి భీతిల్లెను. (1)

భయస్వభావయైన సీతాదేవి రాక్షసస్త్రీలమధ్య దిక్కుతోచనిదై విలవిలలాడుచుండెను. సైగా ఆమెను రావణుడు కర్ణ కఠోరములైన తనమాటలతో మిక్కిలి బెదరించెను. అట్టిస్థితిలో ఆమె అడవిమధ్యలో ఒంటరిగా విడిచిపెట్టబడి, బిక్కుబిక్కు మనుచున్న అమాయిక బాలికవలె విలపించెను. (2)

"లోకమునందు ఎవ్వరికైనను వారుకోరిన సమయమున మృత్యువు సంభవింపదు"- అని ప్రాజ్ఞులుపల్కుదురు. ఇది ముమ్మాటికి సత్యమేగదా! రావణుడును, ఈరక్కసి మూకలును నన్ను ఇంతగా భయపెట్టుచున్నప్పుడు ఒక్కక్షణముగూడ నేను జీవించియుండరాదు. ఐనను దురదృష్టవంతురాలనైన నేను జీవించియుంటిని. ఇదియే అందులకు ప్రబల నిదర్శనము. (3)

సుఖాద్విహీనం బహుదుఃఖపూర్ణమ్
ఇదం తు నూనం హృదయం స్థిరం మే ।
విశీర్యతే యన్న సహస్రధాఽద్య
వజ్రాహతం శృంగమివాఽచలస్య । 4
నైవాస్తి దోషం మమ నూనమత్ర
వధ్యాహమస్యాఽప్రియదర్శనస్య ।
భావం న చాస్యాహమనుప్రదాతుమ్
అలం ద్విజో మంత్రమివాద్విజాయ । 5
నూనం మమాంగాన్యచిరాదనార్యః
శస్త్రైశ్శితైశ్ఛేత్స్యతి రాక్షసేంద్రః ।
తస్మిన్ననాగచ్ఛతి లోకనాథే
గర్భస్థజంతోరివ శల్యకృంతః । 6
దుఃఖం బతేదం మమ దుఃఖితాయా
మాసౌ చిరాయాధిగమిష్యతో ద్వౌ ।
బద్ధస్య వధ్యస్య తథా నిశాంతే
రాజాపరాధాదివ తస్కరస్య । 7
హా రామ హా లక్ష్మణ హా సుమిత్రే
హా రామమాతస్సహ మే జనన్యా ।
ఏషా విపద్యామ్యహమల్పభాగ్యా
మహార్ణవే నౌరివ మూఢవాతా । 8
తరస్వినౌ ధారయతా మృగస్య
సత్త్వేన రూపం మనుజేంద్రపుత్రౌ ।
నూనం విశస్తౌ మమ కారణాత్తౌ
సింహర్షభౌ ద్వావివ వైద్యుతేన । 9
నూనం స కాలో మృగరూపధారీ
మామల్పభాగ్యాం లులుభే తదానీమ్ ।
యత్రార్యపుత్రం విససర్జ మూఢా
రామానుజం లక్ష్మణపూర్వజం చ । 10
హా రామ సత్యవ్రత దీర్ఘబాహో
హా పూర్ణచంద్రప్రతిమానవక్త్ర ।
హా జీవలోకస్య హితః ప్రియశ్చ
వధ్యాం న మాం వేత్సి హి రాక్షసానామ్ । 11
అనన్యదైవత్వమియం క్షమా చ
భూమౌ చ శయ్యా నియమశ్చ ధర్మే ।
పతివ్రతాత్వం విఫలం మమేదం
కృతం కృతఘ్నేష్వివ మానుషాణామ్ । 12

సుఖమనుమాటకే నోచుకొనక, అనేకములైన దుఃఖములలో మునిగిన నాగుండె వజ్రాయుధముచే కొట్టబడిన పర్వత శిఖరమువలె తుత్తునియలు కావలసి యున్నది. ఐనను అట్లు కాలేదనగా అది ఒక ఱాతివలె కఠినమైనది. (4)

ఈ భయంకరుడైన రావణుడు ఎట్టైనను నన్ను వధించి తీరును. కనుక ఇట్టి స్థితిలో నేనుఆత్మహత్యను చేసికొనుటలో దోషమేమాత్రమునులేదు-ఇది యథార్థము, ద్విజుడు ఒక అద్విజునకు మంత్రమును ఉపదేశింపలేనట్లు నేను ఈ రాక్షసునకు నా మనస్సును ఇయ్యజాలను. (5)

జగన్నాథుడైన శ్రీరాముడు(రెండునెలల) గడువులోపల ఇచటికి రానిచో దుర్మార్గుడైన ఈ రావణుడు, శస్త్రచికిత్సకుడు గర్భస్థప్రాణిని ఛేదించినట్లు, నా అవయవములను తన పదునైనశస్త్రములతో నిజముగనే ముక్కలు ముక్కలు గావింపగలడు. (6)

అయ్యో! చిరకాలమునుండి దుఃఖములోమునిగిన నాకు రావణుడు ఇచ్చిన రెండుమాసములగడువు త్వరలోనే ముగియనున్నది. రాజాపరాధమువలన బద్ధుడై ఉరిశిక్షపడి, వేకువజామునే వధింపబడనున్న దొంగస్థితివలెనే ఇప్పుడు నా స్థితియునున్నది.(7)

అయ్యో! రామా! లక్ష్మణా! సుమిత్రాదేవీ! కౌసల్య అత్త గారూ! ఓ నాతల్లీ! (సునయనా!) అందఱును నాదుఃస్థితిని గూర్చి వినుడు. దురదృష్టవంతురాలనైన నేను మహాసముద్రమున పెనుగాలికి గుఱియైన నావవలె తీవ్రమైన ఆపదలలో కొట్టుమిట్టాడుచున్నాను. (8)

బలశాలురు, రాజకుమారులు ఐన ఆ రామలక్ష్మణులు మృగరూపమునుధరించిన ఒక ప్రాణిచేత (మారీచుని చేత) పిడుగుపాటుచే రెండుసింహములవలె, నిజముగా నాకారణముగా ఆపదలపాలైరి. (9)

వాస్తవముగా ఆ కాలపురుషుడే మృగరూపమునుదాల్చి అల్పభాగ్యనైననన్ను అప్పుడు ప్రలోభపెట్టెను. అందువలన మూర్ఖురాలనైననేను ఆమృగమును తీసికొనిరమ్మని, ముందుగా పూజ్యుడైనశ్రీరాముని, పిమ్మట లక్ష్మణుని పంపితిని. (10)

ఓ రామా! నీవు సత్యవ్రతుడవు, దీర్ఘబాహుడవు, నిండుచంద్రునిబోలు ముఖవర్చస్సుగలవాడవు. నీవు సకల ప్రాణులకును హితైషివి, ప్రియతముడవు. నీ భార్యనైననన్ను రాక్షసులు వధింపబోవుచున్నారు. నీవెఱుగవా? (11)

నిన్నే పరమదైవముగా అనన్యభక్తితో సేవించుచుంటిని. నీదర్శనభాగ్యము కల్గునను ఆశతో రాక్షసులు పెట్టు నానాబాధలను ఓర్పుతో సహించుచుంటిని. కటికినేలపై శయనించుచుంటిని. నియమపూర్వకముగా ధర్మమును ఆచరించుచుంటిని. పాతివ్రత్యముతో మనుగడ సాగించు చుంటిని-ఇవి అన్నియును కృతఘ్నులగు మానవుల కొనర్చిన ఉపకారమువలె నిష్ఫలమగుచున్నవి. (12)

మోహో హి ధర్మశ్చరితో మయాఽయం
తథైకపత్నీత్వమిదం నిరర్థమ్ ।
యా త్వాం న పశ్యామి కృశా వివర్ణా
హీనా త్వయా సంగమనే నిరాశా । 13

పితుర్నిదేశం నియమేన కృత్వా
వనాన్నివృత్తశ్చరితవ్రతశ్చ ।
స్త్రీభిస్తు మన్యే విపులేక్షణాభిః
త్వం రంస్యసే వీతభయః కృతార్థః । 14

అహం తు రామ త్వయి జాతకామా
చిరం వినాశాయ నిబద్ధభావా ।
మోఘం చరిత్వాఽథ తపోవ్రతం చ
త్యక్ష్యామి ధిక్! జీవితమల్పభాగ్యా । 15

సా జీవితం క్షిప్రమహం త్యజేయం
విషేణ శస్త్రేణ శితేన వాపి ।
విషస్య దాతా నహి మేఽస్తి కశ్చిత్
శస్త్రస్య వా వేశ్మని రాక్షసస్య । 16

ఇతీవ దేవీ బహుధా విలప్య
సర్వాత్మనా రామమనుస్మరంతీ ।
ప్రవేపమానా పరిశుష్కవక్త్రా
నగోత్తమం పుష్పితమాససాద । 17

శోకాభితప్తా బహుధా విచింత్య
సీతాఽథ వేణ్యుద్ధథనం గృహీత్వా ।
ఉద్బధ్య వేణ్యుద్ధథనేన శీఘ్రమ్
అహం గమిష్యామి యమస్య మూలమ్ । 18

ఉపస్థితా సా మృదుసర్వగాత్రీ
శాఖాం గృహీత్వాఽథ నగస్య తస్య ।
తస్యాస్తు రామం ప్రవిచింతయంత్యా
రామానుజం స్వం చ కులం శుభాంగ్యాః । 19

శోకానిమిత్తాని తథా బహూని
ధైర్యార్జితాని ప్రవరాణి లోకే ।
ప్రాదుర్నిమిత్తాని తదా బభూవుః
పురాపి సిద్ధాన్యుపలక్షితాని । 20

అయ్యో! రామా! నా ధర్మాచరణము, పాతివ్రత్య పాలనము వ్యర్థములేయైనవి. నీ దర్శన భాగ్యమే కరవైనది. నీకై కృశించి వివర్ణనైతిని. నిన్ను మఱల కలిసికొనగలనను ఆశయు నాలో సన్నగిల్లినది. (13)

ఓ రామా! నీవు పిత్రాజ్ఞను నియమపూర్వకముగా పాలించి, వనవాసవ్రతమును పూర్తిచేసి, గడువు ముగియగానే వనములనుండి అయోధ్యకు చేరెదవని భావింతును. లబ్ధమనోరథుడనై అచట నిర్భయముగ సుందరీమణులతో విహరించెదవని నేను తలంతును. (14)

ఓ రామా! నేనైతే నీయందే అనురక్తురాలను. చిరకాలము నీయందే బద్ధానురాగనగుటవలన ఈ రాక్షసులచే మడియుటకుగూడ లెక్కచేయలేదు. నిన్ను చేరజాలని నాధర్మాచరణము నాతపస్సు, (నిరశనవ్రతము) పాతివ్రత్య జీవనము అన్నియు వ్యర్థములైనవి. నా జీవితమునే త్యజింతును. ఛీ! నేను దురదృష్టవంతురాలను. (15)

నేను విషభక్షణముచేగాని, వాడియైనశస్త్రముచేగాని నా జీవితమును వెంటనే చాలించెదను. కాని ఈ రాక్షస నివాసమున నాకు విషమునిచ్చువారుగాని, శస్త్రమునిచ్చెడి వారుగాని కనబడుట లేదు. (16)

ఇట్లు సీతాదేవి పలురీతులవిలపించుచు సర్వాత్మభావముతో శ్రీరాముని స్మరించుచుండెను. ఆమె భయముతో వణకుచు నోరుఎండిపోయినదై, బాగుగా పుష్పించిన అశోకవృక్షమును సమీపించెను. (17)

శోకాకులయైన సీతాదేవి పరిపరివిధముల ఆలోచించినదై, తనజడనే ఉచ్చుగా చేసికొనెను. పిమ్మట "నేను ఈ జడతో ఉరివేసికొని శీఘ్రముగా యమసదనమునకు చేరెదను." (తనువును చాలించెదను) అని ఆమె నిర్ణయించుకొనెను.(18)

సుకుమారియైన ఆ సీతాదేవి ఆ చెట్టుకొమ్మను బట్టుకొని నిలబడెను. అనంతరము ఆమె శ్రీరాముని, లక్ష్మణుని, తనవంశమును స్మరింపసాగెను. ఇంతలో శుభాంగియైన ఆమెకు శోకమును తొలగించి, ధైర్యమును గూర్చునవి, సత్ఫలదాయకములుగా లోకప్రసిద్ధములైనవి- శ్రీరాముని ఆగమనమును సూచించుచు లోగడకనపడిన పెక్కు శుభశకునములు మఱల గోచరించెను. (19-20)

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే సుందరకాండే అష్టావింశస్సర్గః *(28)*

వాల్మీకిమహర్షివిరచితమై ఆదికావ్యమైన శ్రీమద్రామాయణమునందలి సుందరకాండమునందు ఇది ఇరువదిఎనిమిదవసర్గము.

-- * * * --

29. ఇరువదితొమ్మిదవసర్గము

సీతకు గోచరించిన శుభశకునములు

తథాగతాం తాం వ్యథితామనిందితాం
వ్యపేత హర్షాం పరిదీనమానసామ్ ।
శుభాం నిమిత్తాని శుభాని భేజిరే
నరం శ్రియా జుష్టమివోపజీవినః ।1

తస్యాశ్శుభం వామమరాళపక్ష్మ-
రాజీవృతం కృష్ణవిశాలశుక్లమ్ ।
ప్రాస్పందతైకం నయనం సుకేశ్యా
మీనాహతం పద్మమివాభితామ్రమ్ ।2

భుజశ్చ చార్వంచితపీనవృత్తః
పరార్ధ్యకాలాగరుచందనార్హః ।
అనుత్తమేనాధ్యుషితః ప్రియేణ
చిరేణ వామస్సమవేపతాశు ।3

గజేంద్రహస్తప్రతిమశ్చ పీనః
తయోర్వ్యయోస్సంహతయోస్సుజాతః ।
ప్రస్పందమానః పునరూరురస్యా
రామం పురస్తాత్ స్థితమాచచక్షే ।4

శుభం పునర్హేమసమానవర్ణమ్
ఈషద్రజోధ్వస్తమివామలాక్ష్యాః ।
వాసఃస్థితాయాశ్శిఖరాగ్రదత్యాః
కించిత్ పరిస్రంసత చారుగాత్ర్యాః ।5

ఏతైర్నిమిత్తైరపరైశ్చ సుభ్రూః
సంబోధితా ప్రాగపి సాధుసిద్ధైః ।
వాతాతపక్లాంతమివ ప్రణష్టం
వర్షేణ బీజం ప్రతిసంజహర్ష ।6

తస్యాః పునర్బింబఫలాధరోష్ఠం
స్వక్షిభ్రుకేశాంతమరాళపక్ష్మ ।
వక్త్రం బభాసే సితశుక్లదంష్ట్రం
రాహోర్ముఖాచ్చంద్ర ఇవ ప్రముక్తః ।7

ఆ విధముగా ప్రాణత్యాగమునకుసిద్ధమై వ్యథచెందుచున్నట్టిదియు, దోషరహితయు, సంతోషములేనిదై దైన్యముతోనున్నట్టిదియుఐన ఆ శుభాంగిని, భాగ్యశాలి కడకు ఆశ్రితులుచేరినట్లు శుభశకునములు చేరెను. (1)

కేశసౌందర్యముతోఒప్పుచున్న ఆ సీతాదేవినేత్రములు వంకరదిరిగిన తెప్పలవెంట్రుకలతో మనోహరముగా ఉండెను. అవి శుభకరములై, విశాలములై తెలుపు నలుపు కంటిపాపలతో విలసిల్లుచుండెను. వాటిలో వామనేత్రము చేపతాకిడికి కెందామరవలె అదిరెను. (2)

సీతాదేవిఎడమభుజము మిక్కిలిఅందమైనది. అది గుండ్రముగా పరిపుష్టమైయున్నది. శ్రేష్ఠమైన అగరు, చందనములను పూసికొనుటకు అర్హమైనది, సర్వశ్రేష్ఠుడైన శ్రీరామునకు చాలాకాలము తలగడగాఉన్నట్టిది, అట్టి వామభుజముగూడ అదిరెను. (3)

పొందికగా చక్కగా చేరియున్న ఆమె రెండు ఊరువులలో ఎడమతొడ చలించెను. అది ఏనుగు తొండముతోసమానమై, పరిపుష్టమై సుందరముగా ఒప్పుచుండెను. ఆ ఊరువుయొక్క స్పందన రాముడు ఎదురుగా ఉన్నట్లు సూచించుచున్నది.(4)

సుందరగాత్రియైన ఆసీతాదేవి నయనములు నిర్మలముగా నుండెను. ఆమెపలువరుస దానిమ్మగింజల వలె మనోహరముగా ఉండెను. ఆమె నిలబడి యుండగా మంగళప్రదమైనదియు, బంగారువన్నెగలదియు, పరాగముచే కొంచెము మలినమైనదియు, ఐన వస్త్రము కొద్దిగా జారెను. (ఇది భర్తసమాగమ సూచకము) (5)

సీతాదేవికి పొడసూపిన ఈ శకునములు ఇదివరలో సత్ఫలసూచకములుగా ప్రసిద్ధికెక్కినవే. కనుక తనకు శుభములు కలుగబోవుచున్నవని భావించుచు చక్కని కనుబొమలుగలసీతాదేవి ఎండకుఎండి, గాలికి ఎగిరిపోయిన విత్తనము వర్షముపడగానే మొలకెత్తినట్లు మిక్కిలి సంతోషించెను. (6)

సీతాదేవిముఖము దొండపండువంటి ఎఱ్ఱని అధరోష్ఠములోను, అందమైననేత్రములతోను, కనుబొమలతోను, ముంగురులతోను, వంకరదిరిగిన కనుఱెప్పల వెంట్రుకలతోను, నిగనిగలాడుచు అందముగా నున్న పలువరుసతోను మనోజ్ఞముగానుండెను. అట్టి ముఖము రాహుముఖము నుండివిముక్తుడైన చంద్రునివలె ప్రకాశించెను. (7)

సా వీతశోకా వ్యపనీతతంద్రీ
శాంతజ్వరా హర్షవివృద్ధసత్త్వా ।
అశోభతార్యా వదనేన శుక్లే
శీతాంశునా రాత్రిరివోదితేన ।। 8

పూజ్యురాలైన ఆ సీతాదేవికి శోకము దూరమాయెను, ఆందోళన తొలగిపోయెను, మనస్తాపము శాంతించెను. మనస్సు సంతుష్టమై వికసించెను. అట్టి సీతాదేవిముఖము చంద్రోదయముతో (పండువెన్నెలలో) ప్రకాశించు శుక్లపక్షరాత్రివలె శోభిల్లెను. (8)

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే సుందరకాండే ఏకోనత్రింశస్సర్గః *(29)*

వాల్మీకిమహర్షివిరచితమై ఆదికావ్యమైన శ్రీమద్రామాయణమునందలి సుందరకాండమునందు ఇది ఇరువదితొమ్మిదవసర్గము.

-- * * * --

30. ముప్పదియవసర్గము

సీతాదేవితో సంభాషించు విషయమున హనుమంతుని ఆలోచన

హనుమానపి విశ్రాంతః సర్వం శుశ్రావ తత్త్వతః।
సీతాయాస్త్రిజటాయాశ్చ రాక్షసీనాం చ తర్జనమ్। 1

అవేక్షమాణస్తాం దేవీం దేవతామివ నందనే।
తతో బహువిధాం చింతాం చింతయామాస వానరః। 2

అశోకవృక్షముపైచేరి అన్నింటిని ప్రశాంతముగా సావధానముగా గమనించుచున్న హనుమంతుడు సీతాదేవి పల్కిన మాటలను, త్రిజట చెప్పిన స్వప్నవృత్తాంతమును, రాక్షసస్త్రీలు సీతను భయపెట్టుచు పల్కినవచనములను పూర్తిగా వినెను. పిమ్మట హనుమంతుడు నందనవనమునందలి దివ్యకాంతవలెనున్న సీతాదేవినిచూచుచు ఇట్లనేకవిధముల ఆలోచింపసాగెను. (1-2)

యాం కపీనాం సహస్రాణి సుబహూన్యయుతాని చ।
దిక్షు సర్వాసు మార్గంతే సేయమాసాదితా మయా। 3

"ఈ సీతాదేవిజాడను తెలిసికొనుటకొఱకే లక్షలకొలది వానరులు అన్నిదిశలకునువెళ్లి, వెదకుచుండిరి. కాని ఈమె దర్శనభాగ్యము నాకే దక్కినది. (3)

చారేణ తు సుయుక్తేన శత్రోశ్శక్తిమవేక్షతా।
గూఢేన చరతా తావత్ అవేక్షితమిదం మయా। 4

యుక్తిశాలియైనసేవకుడు (గూఢచారి) శత్రుబల స్థాయిని మెలకువతో సమగ్రముగా తెలిసికొనుట అవశ్యకము. ఆ పనిపైవచ్చిన నేను ఎవరూ ఎఱుంగని రీతిగా సంచరించుచు అన్నివిషయములను పూర్తిగా చూచితిని(గ్రహించితిని). (4)

రాక్షసానాం విశేషశ్చ పురీ చేయమవేక్షితా।
రాక్షసాధిపతేరస్య ప్రభావో రావణస్య చ। 5

రాక్షసులయొక్క విశేషములను గమనించితిని, ఈ లంకాపురిని పూర్తిగా చూచితిని, రాక్షసరాజైనరావణుని ప్రభావమును, ఆతని ధోరణిని తెలిసికొంటిని. (5)

యుక్తం తస్యాప్రమేయస్య సర్వసత్త్వదయావతః।
సమాశ్వాసయితుం భార్యాం పతిదర్శనకాంక్షిణీమ్। 6

సమస్త ప్రాణులపై దయజూపువాడును, అపరిమితము లైన బలపరాక్రమములు గలవాడును ఐన ఆ శ్రీరామునకు భార్యయగు సీతాదేవి తన పతిదర్శనముకై ఆరాట పడుచున్నది. ఇప్పుడు ఈమెను ఓదార్చుట యుక్తమగును. (6)

అహమాశ్వాసయామ్యేనాం పూర్ణచంద్రనిభాననామ్।
అదృష్టదుఃఖాం దుఃఖార్తాం దుఃఖస్యాంతమగచ్ఛతీమ్। 7

నిండుచందురునిబోలు ముఖకాంతిగల సీతాదేవి లోగడఎన్నడును ఏ విధమైనదుఃఖములను ఎఱుగదు. కాని ఇప్పుడు దుఃఖములతో క్రుంగిపోవుచున్నది. ఈమె దుఃఖములకు అంతమేలేనట్లున్నది. ఈమెను నేను ఓదార్చెదను. (7)

యద్యప్యహమిమాం దేవీం శోకోపహతచేతనామ్।
అనాశ్వాస్య గమిష్యామి దోషవద్గమనం భవేత్। 8

తీవ్రమైన శోకములధాటికి ఈమెమనస్సు వ్యాకులమై యున్నది. ఇట్టి పరిస్థితిలోనైతము నేను ఈమెను ఓదార్చకుండవెళ్లినచో నాప్రయాణమునకర్థమే యుండదు. (8)

గతే హి మయి తత్రేయం రాజపుత్త్రీ యశస్వినీ।
పరిత్రాణమవిందంతీ జానకీ జీవితం త్యజేత్। 9

నేను ఈమెతో మాట్లాడకుండ తిరిగివెళ్లిపోయినచో మిక్కిలి వాసికెక్కిన రాజపుత్రికయగు ఈ జానకీదేవి ఎట్టి రక్షణోపాయమును గానక తనప్రాణములనే త్యజించును. (9)

మయా చ న మహాబాహుః పూర్ణచంద్రనిభాననః।
సమాశ్వాసయితుం న్యాయ్యః సీతాదర్శనలాలసః। 10

ఆజానుబాహువు, చంద్రునివలె ఆహ్లాదకరమైన ముఖము గలవాడు, సీతాదేవినిగాంచుటకై తహతహపడుచున్నవాడు అగు ఆ శ్రీరామునిగూడ నేను ఓదార్చుట న్యాయము, సముచితము. (10)

నిశాచరీణాం ప్రత్యక్షమ్ అనర్హం చాపి భాషణమ్।
కథం ను ఖలు కర్తవ్యమ్ ఇదం కృచ్ఛ్రగతో హ్యహమ్। 11

ఈ రక్కసిమూకలయెదుట ఈమెతో మాట్లాడుటకు పీలుగాదు. ఇప్పుడు నేనేమిచేయవలెను? గొప్పక్లిష్ట పరిస్థితిలో చిక్కుపడితిని. (11)

అనేన రాత్రిశేషేణ యది నాశ్వాస్యతే మయా।
సర్వథా నాస్తి సందేహః పరిత్యక్ష్యతి జీవితమ్। 12

కొద్దిగా మిగిలియున్న ఈ రాత్రి సమయములోనే నేను ఈమెను ఓదార్చకున్నచో ఈమె తనజీవితమును చాలించుట తథ్యము. ఇందులకు ఏ మాత్రమూ సందేహము లేదు. (12)

రామశ్చ యది పృచ్ఛేన్మాం కిం మాం సీతాఽబ్రవీద్వచః।
కిమహం తం ప్రతిబ్రూయామ్ అసంభాష్య సుమధ్యమామ్। 13

'సీత నన్నుగూర్చి ఏమని పలికినది?' అని శ్రీరాముడు నన్నడిగినచో, సీతాదేవితో సంభాషింపకయే ఆ స్వామికి నేనేమని సమాధానము చెప్పగలను? (13)

సీతాసందేశరహితం మామితస్త్వరయా గతమ్।
నిర్దహేదపి కాకుత్స్థః క్రుద్ధస్తీవ్రేణ చక్షుషా। 14

సీతాసందేశమును పొందకుండగనే నేను తొందరపడి వెళ్లినచో శ్రీరాముడు క్రుద్ధుడై తనవాడిచూపులతో నన్ను దహించివేయును. (14)

యదిచేద్యోజయిష్యామి భర్తారం రామకారణాత్।
వ్యర్థమాగమనం తస్య ససైన్యస్య భవిష్యతి। 15

రామకార్యార్థము ఇచటికివచ్చుటకై సుగ్రీవుని నేను ప్రోత్సహించినచో (ఇంతలో సీతాదేవి తనువును చాలించిన యెడల) సైన్యసహితముగా ఆతనిరాక వ్యర్థముకాగలదు. (15)

అంతరం త్వహమాసాద్య రాక్షసీనామిహ స్థితః।
శనైరాశ్వాసయిష్యామి సంతాపబహులామిమామ్। 16

నేను ఇక్కడనేఉండి, రాక్షసస్త్రీలు ఆమె దగ్గరలేనప్పుడు గాని, లేక వారు ఏమరుపాటున ఉన్నప్పుడుగాని, మిక్కిలి శోకసంతప్తయైయున్న సీతాదేవిని మెల్లగా ఓదార్చెదను.(16)

అహం త్వతితనుశ్చైవ వానరశ్చ విశేషతః।
వాచం చోదాహరిష్యామి మానుషీమిహ సంస్కృతామ్। 17

నేను ప్రస్తుతము సూక్ష్మరూపుడనైయుంటిని, మీదు మిక్కిలి వానరుడను. సామాన్య మానవులరీతిలో నేను ఆమెతో సరళమైన భాషలోవినయముతో మాట్లాడగలను. (17)

యది వాచం ప్రదాస్యామి ద్విజాతిరివ సంస్కృతామ్।
రావణం మన్యమానా మాం సీతా భీతా భవిష్యతి।
వానరస్య విశేషేణ కథం స్యాదభిభాషణమ్। 18

నేను ద్విజునివలె సంస్కృతమునందు మాట్లాడినచో సీతాదేవి నన్ను రావణునిగా తలంచి భయపడును. "ఒక వానరుడు ఇట్టి చక్కనిసంస్కృతములో మాట్లాడుట ఎట్లు సంభవము?" అని సీతాదేవి సందేహపడవచ్చును. (18)

అవశ్యమేవ వక్తవ్యం మానుషం వాక్యమర్థవత్।
మయా సాంత్వయితుం శక్యా నాన్యథేయమనిందితా। 19

నేను సరియైనరీతిలో సామాన్య మనుష్యభాషలో అర్థవంతముగా మాట్లాడుటయే యుక్తము. అట్లుకానిచో 'అన్నెం పున్నెం' ఎఱుగని ఈమెను అనునయించుట ఎట్లు?(19)

సేయమాలోక్య మే రూపం జానకీ భాషితం తథా।
రక్షోభిస్త్రాసితా పూర్వం భూయస్త్రాసం గమిష్యతి। 20

ఇంతకుముందే రాక్షసులవలన ఈమె భయకంపితయై యున్నది. ఇప్పుడు నా వానరరూపమునుజూచి, నా మానవభాషనుబట్టి ఈమె ఇంకను భీతిల్లగలదు. (20)

తతో జాతపరిత్రాసా శబ్దం కుర్యాన్మనస్వినీ।
జానానా మాం విశాలాక్షీ రావణం కామరూపిణమ్। 21

బుద్ధిమంతురాలును, విశాలాక్షియుఐన సీతాదేవి నన్ను కామరూపుడైనరావణునిగా భావించి, మిక్కిలి భయపడి బిగ్గరగాకేకలుపెట్టును. (21)

సీతయా చ కృతే శబ్దే సహసా రాక్షసీగణాः।
నానాప్రహరణో ఘోరాः సమేయాదంతకోపమాः। 22

సీతాదేవికేకలనువిని యమకింకరులవలె ఘోరముగానున్న రాకాసిమూకలు వెంటనే వివిధములైన ఆయుధములను దీసికొని గుమిగూడును. (22)

తతో మాం సంపరిక్షిప్య సర్వతో వికృతాననాాः।
వధే చ గ్రహణే చైవ కుర్యుర్యత్నం యథాబలమ్। 23

అటుపిమ్మట వికృతములైనరూపములుగల ఆ రాక్షసస్త్రీలు అన్నివైపులనుండియు చుట్టుముట్టి, నన్ను పట్టుకొనిచంపుటకు శక్తి కొలది ప్రయత్నింతురు. (23)

గృహ్య శాఖాः ప్రశాఖాశ్చ స్కంధాశ్చోత్తమశాఖినామ్।
దృష్ట్వా విపరిధావంతం భవేయుర్భయశంకితాాः। 24

వారికిఅందకుండ నేను మహావృక్షముల స్కంధములపైకి ఎగబ్రాకి, శాఖోపశాఖలపై గంతులు వేయుచు పరుగిడుచుండుటను చూచి, ఆ రాక్షసస్త్రీలు భయసందేహములకు లోనయ్యెదరు. (24)

మమ రూపం చ సంప్రేక్ష్య వనే విచరతో మహత్।
రాక్షస్యో భయవిత్రస్తా భవేయుర్విక్లృతాననాాः। 25

ఈ వనమున అటునిటు సంచరించుచున్న నా మహద్రూపమును పరికించిచూచి, వికృతాకారలైన ఆ రాక్షసస్త్రీలు గజగజ వణకిపోవుదురు. (25)

పిదప ఈ రాక్షసస్త్రీలు రావణునిభవనమునకువెళ్లి, ఆయన పరివారములోని రాక్షసులతో మొఱపెట్టుకొందురు. (26)

తతాः కుర్యుస్సమాహ్వానం రాక్షస్యో రక్షసామపి।
రాక్షసేంద్రనియుక్తానాం రాక్షసేంద్రనివేశనే। 26

అప్పుడు ఆరాక్షసులు శూలములు, బల్లెములు, ఖడ్గములు మొదలగు వివిధాయుధములనుధరించి, పోరాడుటకు శీఘ్రముగా ఇచటికివచ్చి వాలుదురు. (27)

తే శూలశక్తినిస్త్రింశవివిధాయుధపాణయాः।
ఆపతేయుర్విమర్దేఽస్మిన్ వేగేనోద్వేగకారిణాः। 27

వారందఱును అట్లునన్ను చుట్టుముట్టినప్పుడు ఆ రాక్షససేనలను పరిమార్చుచు నేను ఈ మహాసముద్రము యొక్క ఆవలితీరమును చేరలేకపోవచ్చును. (28)

సంరుద్ధస్తైస్తు పరితో విధమన్ రక్షసాం బలమ్।
శక్నుయాం న తు సంప్రాప్తుం పరం పారం మహోదధేాः। 28

చురుకైనకొంతమందిరాక్షసులు నామీదబడి నన్ను పట్టుకొని బంధించెదరు. ఆ స్థితిలో నేను శ్రీరాముని సందేశమును సీతాదేవికి అందింపజాలను. నేను వచ్చిన పని నెఱవేఱదు. (29)

మాం వా గృహ్ణీయురాప్లుత్య బహవశ్శీఘ్రకారిణాः।
స్యాదియం చాగృహీతార్థా మమ చ గ్రహణం భవేత్। 29

లేదా హింసాప్రవృత్తిగలరాక్షసులు ఈ జానకీదేవిని చిత్రహింసలపాలు చేయవచ్చును. అందువలన రామసుగ్రీవులు నాకు అప్పగించిన సీతాన్వేషణకార్యము భంగమగును. (30)

హింసాభిరుచయో హింస్యుాः ఇమాం వా జనకాత్మజామ్।
విపన్నం స్యాత్ తతాः కార్యం రామసుగ్రీవయోరిదమ్। 30

జానకీదేవి ఉంచబడినస్థలము ఎవ్వరికిని తెలియని రహస్యప్రదేశము, ఇచ్చటికి చేరుటకు మార్గములు లేవు, దీనిచుట్టును సముద్రము గలదు. పైగా పెక్కుమంది రాక్షసులు నిరంతరము ఈమెను కాపలాకాయుచున్నారు. (31)

ఉద్దేశే నష్టమార్గేఽస్మిన్ రాక్షసైాः పరివారితే।
సాగరేణ పరిక్షిప్తే గుప్తే వసతి జానకీ। 31

నేను యుద్ధమున రాక్షసులకు పట్టుబడినను, వారిచే చంపబడినను, రామకార్యసాధన విషయమున సహాయపడ గలవారు ఎవరునూ ఉండరు. (32)

విశస్తే వా గృహీతే వా రక్షోభిర్మయి సంయుగే।
నాన్యం పశ్యామి రామస్య సాహాయ్యం కార్యసాధనే। 32

విమృశంశ్చ న పశ్యామి యో హతే మయి వానరః।
శతయోజనవిస్తీర్ణం లంఘయేత మహోదధిమ్। 33

ఒకవేళ ఈ రాక్షసులు నన్ను చంపివేసినచో ఎంతగా ఆలోచించినను నూరు యోజనములవఱకు వ్యాపించియున్న ఈ సముద్రమును దాటి ఇచటికిరాగలవానరుడు ఎవ్వడును, నాకు కనబడుటలేదు. (33)

కామం హంతుం సమర్థోఽస్మి సహ్రాణ్యపి రక్షసామ్।
న తు శక్ష్యామి సంప్రాప్తుం పరం పారం మహోదధేః। 34

వేలకొలది రాక్షసులనుసైతము యుద్ధమున నేను పూర్తిగా హతమార్చగలను. కాని ఈ సమరమున నినుగ్గుడనైన నేను మహాసముద్రముయొక్క ఆవలి తీరమును సకాలములో గడువులోపల చేరజాలను. (34)

అనర్థ్యాని చ యుద్ధాని సంశయో మే న రోచతే।
కశ్చ నిస్సంశయం కార్యం కుర్యాత్ ప్రాజ్ఞస్సంశయమ్। 35

యుద్ధరంగమున జయాపజయములు అనిశ్చితములు, సంశయాత్మకమైన కార్యమునుజేయుట నాకు రుచింపదు. ప్రాజ్ఞుడైనవాడెవ్వడును సంశయాత్మకకార్యమును లోతుగా ఆలోచింపక తొందరపడి చేయనేచేయడు. (35)

ప్రాణత్యాగశ్చ వైదేహ్యా భవేదనభిభాషణే।
ఏష దోషో మహాన్ హి స్యాత్ మమ సీతాభిభాషణే। 36

సీతాదేవితో మాట్లాడకుండగనే నేను నఱలి పోయినచో ఆమె ప్రాణత్యాగము చేసికొనుటయు జరుగ వచ్చును. ఆమెతో సంభాషించినచో రాక్షసులవలననాకు ఈ మహావిపత్తు (యుద్ధము) సంభవింపవచ్చును. (36)

తప్పక సఫలమగుకార్యములు సైతము అవివేకియైన దూత చేతిలోపడి, దేశకాలములకు ప్రతికూలముగా ఆచరింపబడి, సూర్యోదయ సమయమున చీకట్లు నశించురీతి ఆవి పూర్తిగా నిష్ఫలములగును. (37)

భూతాశ్చార్థా వినశ్యంతి దేశకాలవిరోధితాః।
విక్లబం దూతమాసాద్య తమస్సూర్యోదయే యథా। 37

లాభనష్టములనుగూర్చి ప్రభువు తన సచివులతో చర్చించి, నిశ్చయించినకార్యము అవివేకియైన దూతచేతిలో పడినచో అది సఫలముగాదు. ఏలనన అసమర్థులైనను తాము సమర్థులమనుకొనుదూతలు కార్యములను చెడగొట్టుదురుగదా! (38)

అర్థానర్థాంతరే బుద్ధిః నిశ్చితాపి న శోభతే।
ఘాతయంతి హి కార్యాణి దూతాః పండితమానినః। 38

రామకార్యము నిష్ఫలముకాకుండుట ఎట్లు? ఈ రాక్షసుల యెదుట నేను తెలివిలేనివాడను కాకుండుట ఎట్లు? నా సముద్రలంఘనము వృథా కాకుండుట ఎట్లు? (39)

న వినశ్యేత్ కథం కార్యం వైక్లబ్యం న కథం భవేత్।
లంఘనం చ సముద్రస్య కథం ను న వృథా భవేత్। 39

"సీతాదేవి భయసందేహములకు లోనుకాకుండు నట్లుగా ఈమెకు నా మాటలను ఎట్లు విన్పింపవలెను?" అని ఆలోచించి, ప్రజ్ఞాశాలియైన హనుమంతుడు ఒక నిశ్చయమునకు వచ్చెను. (40)

కథం మ ఇలు వాక్యం మే శృణుయాన్నోద్విజేత వా।
ఇతి సంచింత్య హనుమాన్ చకార మతిమాన్ మతిమ్। 40

శ్రీరాముడు ఎట్టి క్లిష్టకార్యమునైనను అవలీలగా నెఱవేర్చువాడు, ఆయన నాకుస్వామి. ఇప్పుడు ఈమె మనస్సు శ్రీరామునియందే లగ్నమైయున్నది. కావున ఆయనను కీర్తించుచు ఈమె భయసందేహములకు లోనుకాకుండ చూచెదను. (నేను ఈమెకంటబడినచో ఈమె ఉద్వేగమునకులోను కావచ్చును. కనుక ఈమె యెదుటబడకుండగనే శ్రీరామగుణకీర్తనము గావించుచు ఈమెను ప్రసన్నురాలినిగాజేసికొనెదను.) (41)

రామమక్లిష్టకర్మాణం స్వబంధుమనుకీర్తయన్।
నైనాముద్వేజయిష్యామి తద్బంధుగతమానసామ్। 41

ఇక్ష్వాకువంశజులలో సర్వశ్రేష్ఠుడును, పరమాత్మ స్వరూపుడునుఐన శ్రీరామునకు సంబంధించిన శుభకరములు,

ఇక్ష్వాకూణాం వరిష్ఠస్య రామస్య విదితాత్మనః।
శుభాని ధర్మయుక్తాని వచనాని సమర్పయన్। 42

శ్రావయిష్యామి సర్వాణి మధురాం ప్రబ్రువన్ గిరమ్।
శ్రద్ధాస్యతి యథా హీయం తథా సర్వం సమాదధే। 43

ధర్మయుక్తములుఅగు సమస్త విషయములను వివరించుచు, మృదుమధుర వచనములను వినిపించెదను. ఆ విధముగా ఈమెకు పూర్తిగా విశ్వాసము, శ్రద్ధాసక్తులు, మనశ్శాంతి కలుగునట్లు చేసెదను. (42-43)

ఇతి స బహువిధం మహానుభావో
జగతిపతేః ప్రమదామవేక్షమాణః ।
మధురమవితథం జగాద వాక్యం
ద్రుమవిటపాంతరమాస్థితో హనూమాన్। 44

చెట్టుపై కొమ్మలమధ్యనున్న మహానుభావుడగు హనుమంతుడు జగన్నాథుడైనశ్రీరాముని భార్యయగు సీతాదేవిని జూచుచు బహువిధములగు యథార్థ మధురవచనములను ఇట్లు పలుకసాగెను. (44)

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే సుందరకాండే త్రింశస్సర్గః *(30)*

వాల్మీకిమహర్షివిరచితమై ఆదికావ్యమైన శ్రీమద్రామాయణమునందలి సుందరకాండమునందు ఇది ముప్పదియవ సర్గము.

-- * * * --

31. ముప్పదియొకటవసర్గము

సీతాదేవికి వినపడునట్లు హనుమంతుడు రామకథను వర్ణించుట

ఏవం బహువిధాం చింతాం చింతయిత్వా మహామతిః।
సంశ్రవే మధురం వాక్యం వైదేహ్యా వ్యాజహార హ। 1

ప్రతిభాశాలియైన హనుమంతుడు ఇట్లు పలు విధములుగా ఆలోచించి, కర్తవ్యమును నిర్ణయించుకొని, సీతాదేనిమాత్రమే శ్రద్ధగా ఆలకించునట్లుగా మధుర వచనములను పలికెను. (1)

రాజా దశరథో నామ రథకుంజరవాజిమాన్।
పుణ్యశీలో మహాకీర్తిః ఇక్ష్వాకూణాంమహాయశాః। 2

"ఇక్ష్వాకువంశజులలో 'దశరథుడు' అనుపేరుగల మహారాజ గలడు. అతడు పవిత్రస్వభావముగలవాడు, గొప్ప కీర్తిశాలి, దివ్యములైన రథములు, ఏనుగులు, శ్యామకర్ణాశ్వములు, మొదలగు బలములు గలవాడు. అతడు దానధర్మాదులచే వాసికెక్కినవాడు, సరళస్వభావుడు, శౌర్యపరాక్రమముల యందు ప్రసిద్ధిగన్నవాడు. (2)

రాజర్షీణాం గుణశ్రేష్ఠః తపసా చర్షిభిస్సమః।
చక్రవర్తికులే జాతః పురందరసమో బలే। 3

అతడు రాజర్షులలో సద్గుణసంపన్నుడు, ఋషులవలె తపోధనుడు, చక్రవర్తులవంశమున జన్మించినవాడు, బలసంపదలో దేవేంద్రునివంటివాడు. (3)

అహింసారతిరక్షుద్రో ఘృణీ సత్యపరాక్రమః।
ముఖ్యశ్చేక్ష్వాకువంశస్య లక్ష్మీవాన్ లక్ష్మివర్ధనః। 4

అహింసానియమములను పాటించువాడు, ఉదార స్వభావముగలవాడు, దయాళువు, సత్యసంధుడు ఐశ్వర్యవంతుడు, సంపదలను పరిరక్షించుటలోదక్షుడు అతడు ఇక్ష్వాకువంశమునకు తలమానికము. (4)

పార్థివవ్యంజనైర్యుక్తః పృథుశ్రీః పార్థివర్షభః।
పృథివ్యాం చతురంతాయాం విశ్రుతస్సుఖదస్సుఖీ। 5

అతడు మహారాజలక్షణశోభితుడు, శుభలక్షణ సంపన్నుడు, రాజశిరోమణి, నేలనాలుగు చెఱగుల ఖ్యాతికెక్కినవాడు, తాను సుఖములను అనుభవించుచు, ప్రజలకు సుఖసంతోషములను గూర్చుచు రాజ్యమును పాలించువాడు. (5)

తస్య పుత్రః ప్రియో జ్యేష్ఠః తారాధిపనిభాననః।
రామో నామ విశేషజ్ఞః శ్రేష్ఠస్సర్వధనుష్మతామ్। 6

ఆ దశరథునకు ప్రియమైనవాడు, ఆయన పుత్రులలో జ్యేష్ఠుడు శ్రీరాముడు. అతడు చంద్రునివలె ప్రసన్నమైన ముఖముగలవాడు, జ్ఞాన స్వరూపుడు, ధనుర్ధారులలో అగ్రేసరుడు. (6)

రక్షితా స్వస్య ధర్మస్య స్వజనస్య చ రక్షితా।
రక్షితా జీవలోకస్య ధర్మస్య చ పరంతపః। 7

అతడు స్వధర్మమును పాటించువాడు, ఆశ్రితులకు కల్పవృక్షము, సకలప్రాణులకును, సమస్తధర్మములకును సంరక్షకుడు, అంతేగాదు అరిసీరభయంకరుడు. (7)

తస్య సత్యాభిసంధస్య వృద్ధస్య వచనాత్ పితుః।
సభార్యస్సహ చ భ్రాత్రా వీరః ప్రవ్రాజితో వనమ్। 8

సత్యసంధుడు, వృద్ధుడుఐన తండ్రి (దశరథుని) ఆజ్ఞను అనుసరించి, వీరుడైన శ్రీరాముడు తన భార్యయైన సీతాదేవితో, సోదరుడైన లక్ష్మణునితో వనవాసమునకు వెళ్లెను. (8)

తేన తత్ర మహారణ్యే మృగయాం పరిధావతా।
రాక్షసా నిహతాశ్శూరా బహవః కామరూపిణః। 9

ఆమహారణ్యమునందు దుష్టశిక్షణకై వెళ్లినప్పుడు శ్రీరాముడు కామరూపులైన పెక్కుమందిరాక్షస యోధులను అవలీలగా హతమార్చెను. (9)

జనస్థానవధం శ్రుత్వా హతౌ చ ఖరదూషణౌ।
తతస్స్మమర్షాపహృతా జానకీ రావణేన తు।
వంచయిత్వా వనే రామం మృగరూపేణ మాయయా। 10

శ్రీరామునిచేతిలో దండకారణ్యమున ఖర దూషణులును, ఇతర రాక్షసయోధులును హతులైరి. ఆ వార్తలనువినిన రావణుడుక్రుద్ధుడై, మాయలేడి రూపమునుధరించిన మారీచుని సహాయముతో వనమున శ్రీరాముని మోసగించి, జానకీదేవిని అపహరించెను. (10)

న మార్గమాణస్తాం దేవీం రామస్సీతామనిందితామ్।
ఆససాద వనే మిత్రం సుగ్రీవం నామ వానరమ్। 11

రాముడు సాధ్వియైన ఆ సీతాదేవిని వెదకుచు వనమునందు 'సుగ్రీవుడు' అనుపేరుగల వానరుని మిత్రునిగాపొందెను. (11)

తతస్స వాలినం హత్వా రామః పరపురంజయః।
ప్రాయచ్ఛత్ కపిరాజ్యం తత్ సుగ్రీవాయ మహాబలః। 12

అనంతరము శత్రువిజేతయు, మహాబలశాలియు ఐన ఆ శ్రీరాముడు వాలినిచంపి, ఆ వానరరాజ్యమునకు సుగ్రీవుని రాజుగాజేసెను. (12)

సుగ్రీవేణాపి సందిష్టా హరయః కామరూపిణః।
దిక్షు సర్వాసు తాం దేవీం విచిన్వంతి సహస్రశః। 13

సుగ్రీవునిఆదేశానుసారము కామరూపులైన వేలకొలది వానరులు అన్నిదిక్కులయందు ఆ దేవిని వెదకుచున్నారు.(13)

అహం సంపాతివచనాత్ శతయోజనమాయతమ్।
అస్యా హేతోర్విశాలాక్ష్యాః సాగరం వేగవాన్ ప్లుతః। 14

'సంపాతి' సూచనమేరకు నేను విశాలాక్షియగు ఆ సీతాదేవినిమిత్తమై, నూఱుయోజనములపొడవుగల మహాసముద్రమును వేగముగా లంఘించితిని. (14)

యథారూపాం యథాపర్ణాం యథాలక్ష్మీం చ నిశ్చితామ్।
అశ్రౌషం రాఘవస్యాహం సేయమాసాదితా మయా। 15

సీతాదేవియొక్కఆకారమును, రూపసౌభాగ్యమును, తేజోవిశేషములను, చిహ్నములను నేను రామునివలన విని, ఆరూపమును నామనస్సులో ముద్రించుకొంటిని. నేనువిన్నరీతిగా అట్టిశుభలక్షణములతోనున్న సీతాదేవినే ఇచట నేను చూచితిని." కపివరుడైన హనుమంతుడు ఇట్లుపలికి తనమాటలను చాలించెను. జానకీదేవియు ఆ కపివరునివచనములనువిని, ఆశ్చర్యపడెను. (15-16)

విరరామైవముక్త్వాసౌ వాచం వానరపుంగవః।
జానకీ చాపి తచ్ఛ్రుత్వా పరం విస్మయమాగతా। 16

తతస్సా వక్రకేశాంతా సుకేశీ కేశసంవృతమ్।
ఉన్నమ్య వదనం భీరుః శింశుపావృక్షమైక్షత। 17

ఆమె నొక్కులుదీఱియున్న చక్కని కేశసంపద కలిగియుండెను. సిమ్మట భయస్వభావురాలైన ఆ సీతాదేవి కేశములచేకప్పబడియున్న తనముఖమును పైకెత్తి శింశుపావృక్షమును జూచెను. (17)

నిశమ్య సీతా వచనం కపేశ్చ
దిశశ్చ సర్వాః ప్రదిశశ్చ వీక్ష్య ।
స్వయం ప్రహర్షం పరమం జగామ
సర్వాత్మనా రామమనుస్మరంతీ । 18

సీతాదేవి కపీశ్వరుని పలుకులనువిని, అన్నిదిక్కులను పరికించిచూచెను. త్రికరణశుద్ధిగా శ్రీరాముని స్మరించుచు ఆమె పరమానందభరితురాలయ్యెను. (18)

సా తిర్యగూర్ధ్వం చ తథాప్యధస్తాత్
నిరీక్షమాణా తమచింత్యబుద్ధిమ్ ।
దదర్శ పింగాధిపతేరమాత్యం
వాతాత్మజం సూర్యమివోదయస్థమ్ । 19

ఆమె నలుప్రక్కలను, పై భాగములను అట్లే క్రిందను పరిశీలించిచూచెను. అప్పుడు ఆమె మహాబుద్ధిశాలియు, సుగ్రీవునిసచివుడును, ఉదయాద్రిపై బాలభానునివలె శోభిల్లుచున్నవాడునుఅగు మారుతిని గాంచెను. (19)

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే సుందరకాండే ఏకత్రింశస్సర్గః *(31)*

వాల్మీకిమహర్షివిరచితమై ఆదికావ్యమైన శ్రీమద్రామాయణమునందలి సుందరకాండమునందు ఇది ముప్పదియొకటవసర్గము.

-- * * * --

32. ముప్పదిరెండవసర్గము

సీతాదేవియొక్క ఆలోచనాపరంపరలు

తతశ్శాఖాంతరే లీనం దృష్ట్వా చలితమానసా।
పేష్టితార్జునవస్త్రం తం విద్యుత్సంఘాతపింగళమ్। 1

సా దదర్శ కపిం తత్ర ప్రశ్రితం ప్రియవాదినమ్।
ఫుల్లాశోకోత్కరాభాసం తప్తచామీకరేక్షణమ్। 2

సాథ దృష్ట్వా హరిశ్రేష్ఠం వినీతవదవస్థితమ్।
మైథిలీ చింతయామాస విస్మయం పరమం గతా। 3

అహో భీమమిదం రూపం వానరస్య దురాసదమ్।
దుర్నిరీక్షమితి జ్ఞాత్వా పునరేవ ముమోహ సా। 4

విలలాప భృశం సీతా కరుణం భయమోహితా।
రామరామేతి దుఃఖార్తా లక్ష్మణేతి చ భామినీ। 5

రురోద బహుధా సీతా మందం మందస్వరా సతీ।
సా తం దృష్ట్వా హరిశ్రేష్ఠం వినీతవదుపస్థితమ్।
మైథిలీ చింతయామాస స్వప్నోఽయమితి భామినీ। 6

సా వీక్షమాణా పృథుభుగ్నవక్త్రం
శాఖామృగేంద్రస్య యథోక్తకారమ్ ।
దదర్శ పింగాధిపతేరమాత్యం
వాతాత్మజం బుద్ధిమతాం వరిష్ఠమ్ । 7

సా తం సమీక్ష్యైవ భృశం విసంజ్ఞా
గతాసుకల్పేవ బభూవ సీతా ।
చిరేణ సంజ్ఞాం ప్రతిలభ్య భూయో
విచింతయామాస విశాలనేత్రా । 8

కొమ్మలమధ్యకలిసిపోయియున్న వాడును, మెఱుపుతీగల రాశివలెఒప్పుచు వచ్చనివర్ణము కలిగియున్నవాడును, తెల్లనివస్త్రమును ధరించియున్న వాడును, బాగుగావికసించిన అశోకపుష్పములవలె శోభిల్లుచున్నవాడును, పుటముపెట్టిన బంగారువన్నెకనులుగలవాడును, వినయశోభితుడునుఐ మధుర వచనములను పలుకుచున్న ఆకపివరునిజూచి, సీతాదేవి ఉలిక్కిపడి, కుతూహలముతో పరికించి చూడసాగెను.(1-2)

పిమ్మట చెట్టుపై వినయముతో ఒదిగియున్న కపివరునిజూచి, మైథిలి మిక్కిలి ఆశ్చర్యపడినదై ఆలోచింపసాగెను. 'అహో! ఈ వానరునిరూపము ఎంత ఆశ్చర్యమును గొలుపుచున్నది! ఇది భయంకరము, దటిజేరరానిది, చూడశక్యముగానిది,' అనితలంచుచు వెంటనే ఆమె స్పృహను కోల్పోయెను. తేజోరాశియగు సీతాదేవి భయభ్రాంతయై, దుఃఖితయై రామా! రామా! లక్ష్మణా! అని మిక్కిలి దీనముగా విలపించెను. (3-5)

సాధ్వియైనసీత సన్ననిస్వరముతో (రాక్షసులకు వినబడకుండ) తిన్నగా పలువిధముల రోదించెను. ఇంకను ఆ మైథిలి వినమ్రమూర్తియైయున్న ఆకపివరునిగాంచి, 'ఇది స్వప్నముగావచ్చును.' అని తలపోయసాగెను. (6)

ఆమె ఇటునటుగమనించుచు వెడల్పైన వక్రముఖము గలవాడును, వానరోత్తముడైన సుగ్రీవునకు ఆజ్ఞానువర్తియు, అమాత్యుడును, ప్రజ్ఞావంతులలో శ్రేష్ఠుడునుఐన మారుతిని వీక్షించెను. విశాలనేత్రయైన ఆ సీతాదేవి ఆ హనుమంతుని చూడగానే చేష్టలుడిగినదై, స్పృహను కోల్పోయెను. కొంతసేపటికి ఆమె స్పృహను పొంది, మఱల ఆలోచింపసాగెను. (7-8)

స్వప్నే మయాఽయం వికృతోఽద్య దృష్టః
శాఖామృగశ్శాస్త్రగణైర్నిషిద్ధః ।
స్వస్త్యస్తు రామాయ సలక్ష్మణాయ
తథా పితుర్మే జనకస్య రాజ్ఞ : । 9

స్వప్నోఽపి నాయం న హి మేఽస్తి నిద్రా
శోకేన దుఃఖేన చ పీడితాయాఃఽ ।
సుఖం హి మే నాస్తి యతోఽస్మి హీనా
తేనేందుపూర్ణప్రతిమాననేన । 10

రామేతి రామేతి సదైవ బుద్ధ్యా
విచింత్య వాచా బ్రువతీ తమేవ ।
తస్యానురూపాం చ కథాం తమర్థమ్
ఏవం ప్రపశ్యామి తథా శృణోమి । 11

అహం హి తస్యాద్య మనోభవేన
సంపీడితా తద్గతసర్వభావా ।
విచింతయంతీ సతతం తమేవ
తమేవ పశ్యామి తథా శృణోమి । 12

మనోరథస్యాదితి చింతయామి
తథాపి బుద్ధ్యా చ వితర్కయామి ।
కిం కారణం తస్య హి నాస్తి రూపం
సువ్యక్తరూపశ్చ వదత్యయం మామ్ । 13

నమోఽస్తు వాచస్పతయే సవజ్రిణే
స్వయంభువే చైవ హుతాశనాయ చ ।
అనేన చోక్తం యదిదం మమాగ్రతో
వనౌకసా తచ్చ తథాస్తు నాన్యథా । 14

నేడు కలలో వికృతాకారముగల ఒకవానరమును గాంచితిని. 'స్వప్నమున వానరమును జూచుట మంచిదికాదు, అని శాస్త్రములు తెలుపుచున్నవి. (ఎవరికి ఏ ఆపదరానున్నదో? తెలియదు) శ్రీరామునకును, లక్ష్మణునకును, మాతండ్రియైన జనకమహారాజునకును శుభములు కలుగుగాక. (ఈ దుస్స్వప్న ప్రభావము వారిపై పడకుండుగాక) (9)

పూర్ణచంద్రునివలె ఆహ్లాదకరమైన ముఖముగల శ్రీరామునకు దూరముగానున్ననాకు సుఖమేలేదు. శోక దుఃఖపీడితురాలనైన నాకు నిద్రయే పట్టుటలేదుగదా! ఇక స్వప్నము ఎట్లునవచ్చును? కనుక ఇది కల ఏమాత్రమూగాదు- (10)

నేను నిరంతరము మనస్సులో శ్రీరామునే స్మరించుచు రామా! రామా! అనిపల్కుచుంటిని. ఆ కారణమున తదనురూపముగా నేను ఆయనకథలనేవినుచున్నాను, ఆయనరూపమునే చూచుచున్నాను. (11)

నేను ఇప్పుడు శ్రీరామవిరహముతో బాధపడుచుంటిని. నామనస్సునందంతటను రాముడేనిండియుండెను. అనవరతము ఆయనను గూర్చియే ఆలోచించుచుంటిని, కనుక ఎల్లప్పుడును భ్రమరకీటన్యాయమున నేను ఆయన రూపమునే చూచుచున్నాను, ఆయన కథలనే వినుచున్నాను. బహుశా ఇది నామనోరథమే ఐయుండవచ్చును. బాగుగా తర్కించి చూచినచో ఇది మనోరథము కాజాలదు. ఏలనన మనోరథమునకు రూపము ఉండదుగదా! ఈ వానరుడు స్పష్టమైనరూపముగలవాడై నాతో ప్రత్యక్షముగా మాట్లాడుచున్నాడు. (12-13)

బృహస్పతికి నమస్కారములు, మహేంద్రునకు ప్రణతులు, బ్రహ్మదేవునకు ప్రణామములు, అగ్నిదేవునకు వందనములు. ఈ వానరుడు నా యెదుటపలికిన వచనములు తథ్యములగుగాక. అన్యథాకాకుండుగాక. (శ్రీరాముని గుణములను కీర్తించియున్నందున ఇతడు రామునిపక్షమువాడే ఐయుండును- ఇతర పక్షములకు చెందినవాడుకాడు.) (14)

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే సుందరకాండే ద్వాత్రింశస్సర్గః *(32)*

వాల్మీకిమహర్షివిరచితమై ఆదికావ్యమైన శ్రీమద్రామాయణమునందలి సుందరకాండమునందు ఇది ముప్పదిరెండవసర్గము.

-- * * * --

33.ముప్పదిమూడవసర్గము

సీతాదేవి హనుమంతునకు తన వృత్తాంతమును తెలియజెప్పుట

సోఽవతీర్య ద్రుమాత్ తస్మాత్ విద్రుమ ప్రతిమాననః।
వినీతవేషః కృపణః ప్రణిపత్యోపసృత్య చ। 1

పగడమువలె ఎఱ్ఱనిముఖముగలవాడును, సముచితమైన వేషము గలవాడును, సీతాదేవిదుఃస్థితిని జూచి దీనుడైయున్నవాడునుఅగు ఆ హనుమంతుడు ఆ శింశుపావృక్షమునుండిదిగి,[1] ఆమెను సమీపించి నమస్కరించెను. (1)

1) త్రిజటా స్వప్నవృత్తాంతమును విని, రాక్షసస్త్రీలు అందఱును భీతిల్లిరి. అందువలనవారికి సీతాదేవిపై ఆదరభావము ఏర్పడెను. ఏమ్మట వారు ఆమెను శరణుజొచ్చిరి. పిదప ఎక్కడివారక్కడనే నిద్రలోమునిగిరి. ఈ అవకాశమును జూచుకొని హనుమంతుడు చెట్టునుండి క్రిందికిదిగెను.

తామబ్రవీన్మహాతేజా హనూమాన్ మారుతాత్మజః।
శిరస్యంజలిమాధాయ సీతాం మధురయా గిరా। 2

కా ను పద్మపలాశాక్షి క్లిష్టకౌశేయవాసిని।
ద్రుమస్య శాఖామాలంబ్య తిష్ఠసి త్వమనిందితే। 3

కిమర్థం తవ నేత్రాభ్యాం వారి స్రవతి శోకజమ్।
పుండరీకపలాశాభ్యాం విప్రకీర్ణమివోదకమ్। 4

సురాణామసురాణాం వా నాగగంధర్వరక్షసామ్।
యక్షాణాం కిన్నరాణాం వా కా త్వం భవసి శోభనే। 5

కా త్వం భవసి రుద్రాణాం మరుతాం వా వరాననే।
వసూనాం వా వరారోహే దేవతా ప్రతిభాసి మే। 6

కిం ను చంద్రమసా హీనా పతితా విబుధాలయాత్।
రోహిణీ జ్యోతిషాం శ్రేష్ఠా శ్రేష్ఠాసర్వగుణాన్వితా। 7

కా త్వం భవసి కల్యాణి త్వమనిందితలోచనే।
కోపాద్వా యది వా మోహాత్ భర్తారమసితేక్షణే।
వసిష్ఠం కోపయిత్వా త్వం నాసి కల్యాణ్యరుంధతీ। 8

కో ను పుత్రః పితా భ్రాతా భర్తా వా తే సుమధ్యమే।
అస్మిల్లోకాదముం లోకం గతం త్వమనుశోచసి। 9

రోదనాదతినిశ్వాసాత్ భూమిసంస్పర్శనాదపి।
న త్వాం దేవీమహం మన్యే రాజ్ఞస్సంజ్ఞావధారణాత్। 10

వ్యంజనాని చ తే యాని లక్షణాని చ లక్షయే।
మహిషీ భూమిపాలస్య రాజకన్యాసి మే మతా। 11

రావణేన జనస్థానాత్ బలాదపహృతా యది।
సీతా త్వమసి భద్రం తే తన్మమాచక్ష్వ పృచ్ఛతః। 12

యథా హి తవ వై దైన్యం రూపం చాప్యతిమానుషమ్।
తపసా చాన్వితో వేషః త్వం రామమహిషీ ధ్రువమ్। 13

సా తస్య వచనం శ్రుత్వా రామకీర్తనహర్షితా।
ఉవాచ వాక్యం వైదేహీ హనూమంతం ద్రుమాశ్రితమ్। 14

మహాతేజస్శాలియు, వాయుసుతుడునుఐన హనుమంతుడు అంజలిఘటించి, శిరసా నమస్కరించినవాడై, ఆ సీతాదేవితో మధురవచనములను పలికెను. (2)

"తామరరేకులవంటికన్నులుగల ఓ దేవీ! నల్లిన పట్టువస్త్రమును ధరించిన ఓ సాధ్వీ! చెట్టుకొమ్మను ఆశ్రయించియున్న నీవెవరు?(3)

పద్మపత్రములనుండి సంతతధారగా ఉదకము స్రవించునట్లు నీనేత్రములనుండి దుఃఖాశ్రువులు పెల్లుబుకుచుండుటకుగల కారణమేమి? (4)

ఓమంగళప్రదురాలా! నీవు దివ్యభామినివా? అసుర కాంతవా? నాగకన్యవా? గంధర్వయోషితవా? రాక్షసస్త్రీవా? యక్షతరుణివా? కిన్నరనారివా? నీవెవరు? (5)

ఓ వరాననా! ఓ సుందరీ! రుద్రగణములకుగాని, మరుద్గణములకుగాని, వసుగణములకుగాని చెందిన దానవా? నాకొక దేవతవలె కన్పించుచున్నావు. ఇంతకును నీవెవరు? (6)

తారలలోశ్రేష్ఠురాలును, సర్వోత్తమగుణ సంపన్నయునై, చంద్రునకుదూరమై దివినుండి భువికి చేరిన రోహిణివా?(7)

చక్కని కనుతీరుగల ఓ కల్యాణీ! ఓ అసితేక్షణా! ఎవరమ్మా నీవు? రుసరుసలవలనగాని, పొరపాటువలన గాని భర్తయైన వసిష్ఠునికోపమునకు గుటియై, ఇక్కడికి వచ్చిన అరుంధతివి కావుగదా! (8)

ఓ సుమధ్యమా! నీపుత్రుడెవరు? తండ్రిఎవరు? సోదరుడెవరు? నీ భర్తఎవరు? పరలోకమునకు చేరిన ఎవరినైననుగూర్చి నీవు దుఃఖించుచున్నావా? (9)

నీరోదనధోరణినిబట్టియు, నిట్టూర్పులరీతిననుసరించియు, నీవు భూతలమును తాకియుండుటవలనను, ఇంకను నీయందలి రాజచిహ్నములకారణముననను నీవు దేవతాస్త్రీవి కావని నాకు తోచుచున్నది. (10)

నీ అనయవచిహ్నములనుబట్టియు, నీ సాముద్రికలక్షణములను అనుసరించియు నీవొక రాజకన్యవనియు, చక్రవర్తికి పట్టపురాణివనియు నేను తలంతును. (11)

రావణునిచే దండకారణ్యమునుండి బలవంతముగా అపహరింపబడి, తీసికొనిరాబడిన సీతాదేవివి నీవేయైనచో నీకు శుభమగుగాక. ఆ విషయములను దయతో నాకు తెలుపుము. (12)

నీ లోకోత్తరరూపమును, దైన్యస్థితిని, తాపసవేషమును బట్టి చూచినచో నీవు నిజముగా శ్రీరామునిపట్టమహిషివే - అని నా విశ్వాసము." (13)

సీతాదేవి హనుమంతుని మాటలనువిని, అతడొనర్చిన రామసంకీర్తనమునకు హర్షితయయ్యెను. పిమ్మట ఆమె చెట్టుక్రిందికిచేరిన హనుమంతునితో ఇట్లనెను. (14)

పృథివ్యాం రాజసింహానాం ముఖ్యస్య విదితాత్మనః।
స్నుషా దశరథస్యాహం శత్రుసైన్యప్రతాపినః। 15

"భూమండలమునగల మహారాజులలో దశరథుడు ప్రముఖుడు, అతడు ప్రజ్ఞాశాలి, శత్రుసైన్యములను పరితపింపజేయువాడు. అట్టి దశరథుని కోడలిని నేను.(15)

దుహితా జనకస్యాహం వైదేహస్య మహాత్మనః।
సీతేతి నామ నామ్నాఽహం భార్యా రామస్య ధీమతః। 16

మహానుభావుడు, విదేహప్రభువుఐన జనకరాజుయొక్క పుత్రికను. నన్ను 'సీత' అనియందురు. నేను ధీమంతుడైన శ్రీరామునకు భార్యను. (16)

సమా ద్వాదశ తత్రాహం రాఘవస్య నివేశనే।
భుంజానా మానుషాన్ భోగాన్ సర్వకామసమృద్ధినీ। 17

నేను అయోధ్యలో శ్రీరాముని అంతఃపురమున ఏలోటూ లేనిదాననై, సమస్త మానవభోగములను అనుభవించుచు పన్నెండుసంవత్సరములు గడిపితిని. (17)

తతస్త్రయోదశే వర్షే రాజ్యేనేక్ష్వాకునందనమ్।
అభిషేచయితుం రాజా సోపాధ్యాయః ప్రచక్రమే। 18

పిమ్మట పదమూడవ సంవత్సరమున ఇక్ష్వాకు వంశవర్ధనుడైన శ్రీరామునకు యువరాజపట్టాభిషేకమును జరిపించుటకై మహారాజు పురోహితులతోగూడి సర్వసన్నద్ధుడాయెను. (18)

తస్మిన్ సంక్రియమాణే తు రాఘవస్యాభిషేచనే।
కైకేయీ నామ భర్తారం దేవీ వచనమబ్రవీత్। 19

శ్రీరాముని పట్టాభిషేకనిమిత్తము సకలసన్నాహములు జరుగుచుండగా కైకేయి అనురాణి దశరథమహారాజుతో ఇట్లు పలికెను. (19)

న పిబేయం న భాదేయం ప్రత్యహం మమ భోజనమ్।
ఏష మే జీవితస్యాంతో రామో యద్యభిషిచ్యతే। 20

"శ్రీరాముని యువరాజుగాజేసినచో ఈ క్షణమునుండి నాజీవితాంతమువఱకును అన్నపానాదులను ముట్టనేముట్టను.(20)

యత్తదుక్తం త్వయా వాక్యం ప్రీత్యా నృపతిసత్తమ।
తచ్చేన్న వితథం కార్యం వనం గచ్ఛతు రాఘవః। 21

ఓ మహారాజా! నాపీదిప్రేమతోలోగడ నాకు వాగ్దానము చేసియుంటివి. ఆ మాటను నిలబెట్టుకొనుటకై రాముని వనములకు పంపుము." (21)

స రాజా సత్యవాగ్దేవ్యా వరదానమనుస్మరన్।
ముమోహ వచనం శ్రుత్వా కైకేయ్యాః క్రూరమప్రియమ్। 22

సత్యవాక్పరిపాలకుడైన ఆ మహారాజు కైకేయీదేనికి ఇచ్చిన వరములనే స్మరించుచు, కర్ణకఠోరమైన, అప్రియమైన ఆమె పలుకులనువిని మూర్ఛిల్లెను. (22)

తతస్తు స్థవిరో రాజా సత్యే ధర్మే వ్యవస్థితః।
జ్యేష్ఠం యశస్వినం పుత్రం రుదన్ రాజ్యమయాచత। 23

అనంతరము, వృద్ధుడైన ఆ రాజు సత్యమునకును ధర్మమునకును కట్టుబడినవాడై, ఏడ్చుచు, తండ్రి మాటను జవదాటనివాడగు జ్యేష్ఠపుత్రుడైన శ్రీరాముని భరతునికై రాజ్యమును యాచించెను. (23)

స పితుర్వచనం శ్రీమాన్ అభిషేకార్థరం ప్రియమ్।
మనసా పూర్వమాసాద్య వాచా ప్రతిగృహీతవాన్। 24

సకలసద్గుణరాశియైన ఆ శ్రీరాముడు తండ్రిఆజ్ఞను పట్టాభిషేకముకంటెను గొప్పదిగా భావించి, మనస్ఫూర్తిగా సంతోషముతో దానికంగీకరించి, అందులకు తన ఆమోద(వచన)మును దెల్పెను. (24)

దద్యాన్న ప్రతిగృహ్ణీయాత్ న బ్రూయాత్ కించిదప్రియమ్।
అపి జీవితహేతోర్వా రామస్సత్యపరాక్రమః। 25

శ్రీరాముడు సత్యపరాక్రముడు. ఎట్టి క్లిష్టపరిస్థితులలోగూడ ఆడినమాట తప్పడు. ఆయన ఇతరులకు దానముచేయునే గాని ఇతరులనుండి ఏమియు ప్రతిగ్రహింపడు. ఎవ్వరితోడను ఏమాత్రమైనను అప్రియముగా మాట్లాడడు. (25)

స విహాయోత్తరీయాణి మహార్హాణి మహాయశాః।
విసృజ్య మనసా రాజ్యం జనన్యై మాం సమాదిశత్। 26

మిక్కిలివాసిగాంచిన శ్రీరాముడు అమూల్యములైన పట్టువస్త్రములను ఆభరణములను విసర్జించి, వల్కలములను ధరించి, మనస్ఫూర్తిగా రాజ్యమును త్యజించి, తన తల్లియైన కౌసల్యాదేవికడ ఉండుమని నన్నాదేశించెను. (26)

సాహం తస్యాగ్రతస్తూర్ణం ప్రస్థితా వనచారిణీ।
నహి మే తేన హీనాయా వాసస్స్వర్గేఽపి రోచతే। 27

శ్రీరాముని సాహచర్యములేని స్వర్గవాసముగూడ నాకు రుచింపదు. అందువలన వెంటనే వనవాసమునకు సన్నద్ధనై ఆయనకంటెను ముందుగానే బయలుదేఱితిని. (27)

ప్రాగేవ తు మహాభాగ: సౌమిత్రిర్మిత్రనందన:।
పూర్వజస్యానుయాత్రార్థే ద్రుమచీరైరలంకృత:। 28

నిర్మలమైనమనస్సుగలవాడును, మిత్రులచే ప్రశంసింప బడువాడును. (మిత్రులను ఆనందింప జేయువాడును) సుమిత్రాదేవి కుమారుడును అగు లక్ష్మణుడు నాకంటె ముందుగనే నారచీరలు ధరించి, అన్నగారిసేవలకై ఆయనను అనుసరించుటకు సన్నద్ధుడయ్యెను. (28)

తే వయం భర్తురాదేశం బహుమాన్య దృఢవ్రతా:।
ప్రవిష్టా: స్మ పురాఽదృష్టం వనం గంభీరదర్శనమ్। 29

మేము రాజుగారిఆదేశమును తలదాల్చి, దృఢమైన దీక్షతో కనివిని యెఱుగని దట్టమైన వనమున అడుగిడితిమి.(29)

వసతో దండకారణ్యే తస్యాహమమితౌజస:।
రక్షసాఽపహృతా భార్యా రావణేన దురాత్మనా। 30

మేము దండకారణ్యమున నివసించునప్పుడు అమిత పరాక్రమశాలియగు శ్రీరామునియొక్క భార్యనైన నన్ను దుష్టరాక్షసుడైన రావణుడు అపహరించి, ఇచటికి తీసికొని వచ్చెను. (30)

ద్వౌ మాసౌ తేన మే కాలో జీవితానుగ్రహ: కృత:।
ఊర్ధ్వం ద్వాభ్యాం తు మాసాభ్యాం తతస్త్యక్ష్యామి జీవితమ్। 31

రావణుడు నాకు రెండుమాసముల గడువుపెట్టినాడు. అట్టి గడువుముగియగనే నేను ప్రాణత్యాగమును చేసెదను.(31)

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే సుందరకాండే త్రయస్త్రింశస్సర్గ: *(33)*

వాల్మీకిమహర్షివిరచితమై ఆదికావ్యమైన శ్రీమద్రామాయణమునందలి సుందరకాండమునందు ఇది ముప్పదిమూడవసర్గము.

-- * * * --

34. ముప్పదినాలుగవసర్గము

హనుమంతుని యెడల సీత సందేహము, అతడు శ్రీరాముని గుణములను కీర్తించుట

తస్యాస్తద్వచనం శ్రుత్వా హనుమాన్ హరియూథప:।
దు:ఖాద్దు:ఖాభిభూతాయా: సాంత్వముత్తరమబ్రవీత్। 1

వానరశ్రేష్ఠుడైన హనుమంతుడు దుఃఖపరంపరతో క్రుంగిపోవుచున్న ఆ సీతాదేవివచనములను విని, ఆమెను ఓదార్చుచు ఇట్లుపలికెను. (1)

అహం రామస్య సందేశాత్ దేవి దూతస్త్వాగత:।
వైదేహి కుశలీ రామ: త్వాం చ కౌశలమబ్రవీత్। 2

"ఓ జానకీదేవీ! నేను శ్రీరామునిదూతను. ఆ స్వామి సందేశముతో నీ కడకు వచ్చితిని, శ్రీరాముడు క్షేమముగా ఉన్నాడు, నీకుశలమును అడిగినాడు. (2)

యో బ్రాహ్మమస్త్రం వేదాంశ్చ వేద వేదవిదాం వర:।
స త్వాం దాశరథీ రామో దేవి కౌశలమబ్రవీత్। 3

ఓ దేవీ! దశరథునికుమారుడైన శ్రీరాముడు వేదములను బాగుగాఎఱిగినవాడు, అంతేగాదు, వేదవేత్తలలోశ్రేష్ఠుడు, బ్రహ్మాస్త్రము మొదలగు వివిధ అస్త్రములయందును పారంగతుడు. అతడు నీ క్షేమసమాచారములను తెలిసికొనగోరుచున్నాడు. (3)

లక్ష్మణశ్చ మహాతేజా భర్తుస్తేఽనుచర: ప్రియ:।
కృతవాన్ శోకసంతప్త: శిరసా తేఽభివాదనమ్। 4

నీ భర్తయైన శ్రీరామునకు ఇష్టుడు, అనుచరుడుఐన లక్ష్మణుడు మహాతేజశ్శాలి, అతడు శోకసంతప్తుడై వినయముతో శిరస్సునంచి నీకు ప్రణతులర్పించినాడు. (4)

సా తయో: కుశలం దేవీ నిశమ్య నరసింహయో:।
ప్రీతిసంహృష్టసర్వాంగీ హనూమంతమథాబ్రవీత్। 5

నరశ్రేష్ఠులైన ఆ ఇరువురుసోదరుల కుశలవార్తనువిని సీతాదేవి మిక్కిలిఆనందముతో పొంగిపోయెను. పిమ్మట హనుమంతునితో ఇట్లు పలికెను. (5)

కల్యాణీ బత గాథేయం లౌకికీ ప్రతిభాతి మా।
ఏతి జీవంతమానందో నరం వర్షశతాదపి। 6

తయా సమాగతే తస్మిన్ ప్రీతిరుత్పాదితాఽద్భుతా।
పరస్పరేణ చాలాపం విశ్వస్తౌ తౌ ప్రచక్రతుః। 7

తస్యాస్తద్వచనం శ్రుత్వా హనూమాన్ హరియూథపః।
సీతాయాశ్శోకదీనాయాః సమీపమువచక్రమే। 8

యథా యథా సమీపం స హనూమానుపసర్పతి।
తథా తథా రావణం సా తం సీతా పరిశంకతే। 9

అహో ధిక్! దుష్కృతమిదం కథితం హి యదస్య మే।
రూపాంతరముపాగమ్య స ఏవాయం హి రావణః। 10

తామశోకస్య శాఖాం సా విముక్త్వా శోకకర్శితా।
తస్యామేవానవద్యాంగీ ధరణ్యాం సముపావిశత్। 11

హనుమానపి దుఃఖార్తాం తాం దృష్ట్వా భయమోహితామ్।
అవందత మహాబాహుః తతస్తాం జనకాత్మజామ్।
సా చైనం భయవిత్రస్తా భూయో నైవాభ్యవైక్షత। 12

తం దృష్ట్వా వందమానం తు సీతా శశినిభాననా।
అబ్రవీద్దీర్ఘముచ్ఛ్వస్య వానరం మధురస్వరా। 13

మాయాం ప్రవిష్టో మాయావీ యది త్వం రావణస్త్వయమ్।
ఉత్పాదయసి మే భూయః సంతాపం తన్న శోభనమ్। 14

స్వం పరిత్యజ్య రూపం యః పరివ్రాజకరూపధృత్।
జనస్థానే మయా దృష్టః త్వం స ఏవాసి రావణః। 15

ఉపవాసకృశాం దీనాం కామరూప నిశాచర।
సంతాపయసి మాం భూయః సంతప్తాం తన్న శోభనమ్। 16

అథవా నైతదేవం హి యన్మయా పరిశంకితమ్।
మనసో హి మమ ప్రీతిః ఉత్పన్నా తవ దర్శనాత్। 17

యది రామస్య దూతస్త్వమ్ ఆగతో భద్రమస్తు తే।
పృచ్ఛామి త్వాం హరిశ్రేష్ఠ ప్రియా రామకథా హి మే। 18

గుణాన్ రామస్య కథయ ప్రియస్య మమ వానర।
చిత్తం హరసి మే సౌమ్య నదీకూలం యథా రయః। 19

"మానవుడు బ్రతికియున్నచో నంద సంవత్సరములకైనను (ఎప్పటికైనను) ఆనందమును (సుఖమును) పొందగలడు." అను లోకోక్తి శుభప్రదమైనది, యథార్థమైనది- అని నాకు తోచుచున్నది. (6)

శ్రీరామునిదూతగావచ్చిన హనుమంతునిపై సీతాదేనికి పూర్తిగానమ్మకముఏర్పడెను. వారిద్దఱును పరమ విశ్వాసముతో పరస్పరము సంభాషింపసాగిరి. (7)

సీతాదేవి పలికిన ఆ మాటలనువిని, కపివరుడైన హనుమంతుడు దీననదనయైన ఆమెకు చేరువగా రాసాగెను. (8)

హనుమంతుడు తనసమీపమునకు వచ్చుకొలదియు అతడు రావణుడేమోయని ఆమె శంకింపసాగెను. (9)

'అయ్యయ్యో! ఈతనిని పూర్తిగానమ్మి, నా కథనంతయు వివరించి, ఎంతయో పొరపాటు చేసితిని. ఈ వానర రూపమునవచ్చినవాడు నిజముగా ఆ రావణుడే,' దివ్యశరీర శోభితయు, శోకార్తయుఐన సీతాదేవి అశోక వృక్షముయొక్క కొమ్మనువీడి, నేలపై కూర్చుండెను. (10-11)

మహానుభావుడైనహనుమంతుడు దుఃఖార్తయై భయవిహ్వలయైయున్న ఆమెనుజూచి, ఏమియుతోచక వెంటనే ఆ జానకికి ప్రణమిల్లెను. అయితే భయాకులయైన సీతాదేవి మాత్రము మఱల ఆయనవైపు తిరిగి చూడలేదు. (12)

చంద్రునివలె ఆహ్లాదకరమైన ముఖముగల సీతాదేవి తనకు నమస్కరించుచున్న కపివరునిజూచి, దీర్ఘముగా నిట్టూర్చినదై, సున్నితముగా ఇట్లనెను. (13)

నీవు వానరరూపములోవచ్చిన మాయావివైన రావణుడవేయైనచో మఱల నీవు నాకు సంతాపకారకుడవే అగుదువు. ఇది నీకు మంచిదిగాదు. (14)

లోగడ నిజరూపమును త్యజించి, సన్న్యాసివేషముతో దండకారణ్యమున నాకు కనబడిన రావణుడవే నీవు.(15)

కామరూపుడవైన ఓ నిశాచరా! నేను ఉపవాసములచే కృశించి, శోకసంతప్తనైయున్నదానను. దీనురాలనైయున్న నన్ను పదేపదే సంతాపమునకు గుఱిచేయుట నీకు భావ్యముకాదు.(16)

లేక నేను శంకించినరీతిగా నీవు నిజముగా రావణుడవు కాకపోవచ్చును. ఏలనన నీదర్శనము నాకు ప్రీతినిగూర్చినది. (17)

ఓ కపివరా! నీవు నిజముగనే రామునిదూతవై ఇచటికి వచ్చినచో నీకు శుభమగుగాక. నాకు ప్రియమైన రామకథను వినిపింపుము. (18)

ఓ వానరా! నాకు ప్రియమైన రామునిగుణములను గూర్చి తెల్పుము. ప్రవాహవేగము నదీతటములను హరించివేయునట్లు దానివలన నా మనస్తాపమును హరించివేయుదువు. (19)

అహో! స్వప్నస్య సుభతా యాహమేవం చిరాహ్వతా।
ప్రేషితం వామ పశ్యామి రాఘవేణ వనౌకసమ్। 20

స్వప్నేఽపి యద్యహం వీరం రాఘవం సహలక్ష్మణమ్।
పశ్యేయం నావసీదేయం స్వప్నోఽపి మమ మత్సరీ। 21

నాహం స్వప్నమిమం మన్యే స్వప్నే దృష్ట్వా హి వానరమ్।
న శక్యోఽభ్యుదయః ప్రాప్తుం ప్రాప్తశ్చాఽభ్యుదయో మమ। 22

కిం ను స్యాచ్చిత్తమోహోఽయం భవేద్వాతగతిస్థియమ్।
ఉన్మాదజో వికారో వా స్యాదియం మృగతృష్ణికా। 23

అథవా నాయమున్మాదో మోహోఽప్యున్మాదలక్షణః।
సంబుధ్యే చాహమాత్మానమ్ ఇమం చాపి వనౌకసమ్। 24

ఇత్యేవం బహుధా సీతా సంప్రధార్య బలాబలమ్।
రక్షసాం కామరూపత్వాత్ మేనే తం రాక్షసాధిపమ్। 25

ఏతాం బుద్ధిం తదా కృత్వా సీతా సా తనుమధ్యమా।
వ ప్రతివ్యాజహారాథ వానరం జనకాత్మజా। 26

సీతాయాశ్చింతితం బుద్ధ్వా హనుమాన్ మారుతాత్మజః।
శ్రోత్రానుకూలైర్వచనైః తదా తాం సంప్రహర్షయత్। 27

ఆదిత్య ఇవ తేజస్వీ లోకకాంతశ్శశీ యథా।
రాజా సర్వస్య లోకస్య దేవో వైశ్రవణో యథా। 28

విక్రమేణోపపన్నశ్చ యథా విష్ణుర్మహాయశాః।
సత్యవాదీ మధురవాక్ దేవో వాచస్పతిర్యథా। 29

రూపవాన్ సుభగశ్శ్రీమాన్ కందర్ప ఇవ మూర్తిమాన్।
స్థానక్రోధః ప్రహర్తా చ శ్రేష్ఠో లోకే మహారథః।
బాహుచ్ఛాయామవష్టబ్ధో యస్య లోకో మహాత్మనః। 30

అపకృష్యాశ్రమపదాత్ మృగరూపేణ రాఘవమ్। 31

అహో! ఈ స్వప్నము ఎంత సుఖావహమైనది! నేను అపహరింపబడి చాలాకాలమైనది. ఇంతకాలమునకు శ్రీరాముడు దూతగాపంపిన వానరుని నేను ప్రత్యక్షముగా చూచుచున్నాను. (20)

కలలోనైనను లక్ష్మణునితోగూడి వీరుడైన శ్రీరాముడు నాకు కనబడియున్నచో నా పరితాపమంతయును తొలగిపోయి యుండెడిది. (కాని స్వప్నమునందైనను ఆ స్వామిదర్శనము కలుగలేదు) నాయెడ స్వప్నమునకుగూడా అసూయయే. (21)

స్వప్నమున వానరుడు కనబడినచో శుభములు కలుగుటకు అవకాశము ఉండదు. కాని నాకు శుభమే కలిగినది. కనుక దీనిని నేను స్వప్నముగా భావింపను. (22)

ఇది నాకు కలిగిన చిత్తభ్రమయా? వాతప్రకోపమా? ఉన్మాదమువలన కలిగిన వికారమా? లేక ఎండమావులేనా? (23)

నేను పూర్తిగా స్పృహకలిగియేయున్నాను. ఈ వానరునిగూడా గుర్తింపగల్గుచున్నాను. కనుక ఇది ఉన్మాదమేమాత్రమునుగాదు. ఉన్మాదలక్షణమైన మోహమూగాదు." (24)

అని[1] ఈ విధముగా సీతాదేవి పరిపరివిధముల బలాబలములనుగూర్చి తర్కించుకొని, రాక్షసులు కామరూపులగుట వలన ఇతడు రావణుడేయని అనుకొనెను. (25)

సౌందర్యవతియైన ఆ సీతాదేవి ఈ విధముగా నిర్ణయించుకొనెను. పిమ్మట ఆమె హనుమంతునితో ఏమియు మాట్లాడక మిన్నకుండెను. (26)

వాయుసుతుడైన హనుమంతుడు ఆమె మనోభావములను ఎఱింగి, చెవులకింపగు మధురవచనములతో ఆమెకు మిక్కిలిసంతోషమును కలిగించెను- "శ్రీరామచంద్రుడు తేజస్సునందుసూర్యుడు, లోకమునకు ఆహ్లాదమునుగూర్చుటలో చంద్రుడు, సకల లోకాధిపత్యమున కుబేరుడు. పరాక్రమ వైభవమున అతడు సర్వలోకవిఖ్యాతుడైన మహావిష్ణువు. సత్యముగా మధురముగా మాట్లాడుటలో సాక్షాత్తుగా బృహస్పతియే. అతడు రమణీయరూపసౌభాగ్యములుగలవాడు, మహా తేజశ్శాలి, మధురాకృతిలోమన్మథుడు, దండింపదగిన వారియెడ అనువైన సమయమున కోపమును చూపువాడు, దండించువాడు. సర్వలోక శ్రేష్ఠుడు, మహారథుడు, మహాత్ముడైన శ్రీరామునిబాహుచ్ఛాయను ఆశ్రయించి, లోకము మనుగడ సాగించును. (27-30)

అట్టి శ్రీరాముని మాయామృగరూపమున ఆకర్షింపజేసి రావణుడు ఆయనను ఆశ్రమమునకు దూరము గావించెను. పంచవటియందు ఒంటరిగానున్న నిన్ను అతడు అపహరించెను.

1) "రాక్షసులు మహాబలసంపన్నులు. వారితో పోల్చినప్పుడు వానరులబలము అత్యల్పము. మహాసముద్రమును లంఘించుటగాని, ఈ రాక్షసులను తప్పించుకొని ఇక్కడికి చేరుటగాని ఒక వానరమాత్రునకు అసాధ్యము"-

శూన్యే యేనాపనీతాసి తస్య ద్రక్ష్యసి యత్పలమ్।
నచిరాద్రావణం సంఖ్యే యో వధిష్యతి వీర్యవాన్। 32

రోషప్రముక్తైరిషుభిః జ్వలద్భిరివ పావకైః।
తేనాహం ప్రేషితో దూతః త్వత్సకాశమిహాగతః। 33

త్వద్వియోగేన దుఃఖార్తః స త్వాం కౌశలమబ్రవీత్।
లక్ష్మణశ్చ మహాతేజాః సుమిత్రానందవర్ధనః। 34

అభివాద్య మహాబాహుః స త్వాం కౌశలమబ్రవీత్।
రామస్య చ సఖా దేవి సుగ్రీవో నామ వానరః। 35

రాజా వానరముఖ్యానాం స త్వాం కౌశలమబ్రవీత్।
నిత్యం స్మరతి రామస్త్వాం ససుగ్రీవస్సలక్ష్మణః। 36

దిష్ట్యా జీవసి వైదేహి రాక్షసీవశమాగతా।
నచిరాత్ ద్రక్ష్యసే రామం లక్ష్మణం చ మహాబలమ్। 37

మధ్యే వానరకోటీనాం సుగ్రీవం చామితౌజసమ్।
అహం సుగ్రీవసచివో హనుమాన్నామ వానరః। 38

ప్రవిష్టో నగరీం లంకాం లంఘయిత్వా మహోదధిమ్।
కృత్వా మూర్ధ్ని పదన్యాసం రావణస్య దురాత్మనః। 39

త్వాం ద్రష్టుముపయాతోఽహం సమాశ్రిత్య పరాక్రమమ్।
నాహమస్మి తథా దేవి యథా మామవగచ్ఛసి।
విశంకా త్యజ్యతామేషా శ్రద్ధత్స్వ వదతో మమ। 40

దానిఫలమును అతడు పొందగలడు. త్వరలో మహావీరుడైన శ్రీరాముడు యుద్ధమున అగ్నిజ్వాలలవలె మంటలనుగ్రక్కునట్టి బాణములను రోషావేశముతో ప్రయోగించి, ఆ రావణుని వధించివేయును. ఆ స్వామి పంపగా నేను దూతగా నీ కడకు వచ్చితిని. (31-33)

నీ యెడబాటుకారణమున శ్రీరాముడు దుఃఖార్తుడై యున్నాడు, అతడు నీ కుశలమునడిగెను. సుమిత్రానందవర్ధనుడు, మహాతేజశ్శాలి, మహాబాహువు ఐన లక్ష్మణుడు అభివాదన మొనర్చి, నిక్షేమ సమాచారములను అడిగెను. ఓ దేవీ! సుగ్రీవుడను వానరుడు శ్రీరామునిమిత్రుడు, వానరులకు ప్రభువైన అతడును నీ క్షేమములనరసెను. ఆ రామచంద్రప్రభువు, లక్ష్మణస్వామి, సుగ్రీవుడు అందఱును అనుక్షణము నిన్ను స్మరించుచున్నారు. (34-36)

ఓ వైదేహీ! నీవు ఈ రక్కసిమూకలమధ్య ఈదుఃస్థితికి లోనైనమా జీవించియుండుట నిజముగా గొప్పఅదృష్టమే. మహాబలశాలురైన రామలక్ష్మణులను, అసంఖ్యాకమైన వానరసైన్యముతోగూడిన మహాతేజశ్శాలియగుసుగ్రీవుని త్వరలోనే నీవుచూడగలవు. నేను ఆ సుగ్రీవునకు మంత్రిని, వానరుడను, నాపేరుహనుమంతుడు. (37-38)

నేను ఆ మహాసముద్రమునుదాటి, ఈలంకానగరమున ప్రవేశించితిని. నా పరాక్రమమునుచూపుచు, దుర్మార్గుడైన రావణుని శిరస్సుపై పాదముమోపి, అతని కీర్తిప్రతిష్ఠలను మంటగలిపి, తిరుగులేని వాని యొక్క పరాక్రమమును మొన్మొనర్చి, నీ దర్శనమునకై ఇచటికి ఏతెంచితిని. నీవు అనుకొనుచున్నట్లు నేను కామరూపుడైన రావణుడను కాను, ఈ నీ సందేహమును వీడుము, నా మాటలను విశ్వసింపుము. (39-40)

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే సుందరకాండే చతుస్త్రింశస్సర్గః *(34)*

వాల్మీకిమహర్షినిరచితమై ఆదికావ్యమైన శ్రీమద్రామాయణమునందలి సుందరకాండమునందు ఇది ముప్పదినాలుగవసర్గము.

-- * * * --

35. ముప్పదిఐదవసర్గము

సీత కోరికపై హనుమంతుడు శ్రీరాముని శరీర చిహ్నములను, గుణములను వివరించుట, సరవానరుల మైత్రి విషయమును దెలిపి, యామెకు విశ్వాసమును గలిగించుట.

తాం తు రామకథాం శ్రుత్వా వైదేహీ వానరర్షభాత్।
ఉవాచ వచనం సాంత్వమ్ ఇదం మధురయా గిరా। 1

సీతాదేవి వానరశ్రేష్ఠుడైన హనుమంతునిద్వారా శ్రీరామగాథనువిని, ఆతనిపై కనికరముచూపుచు మధుర వచనములను ఇట్లు పలికెను. (1)

క్వ తే రామేణ సంసర్గః కథం జానాసి లక్ష్మణమ్।
వానరాణాం నరాణాం చ కథమాసీత్ సమాగమః। 2

యాని రామస్య లింగాని లక్ష్మణస్య చ వానర।
తాని భూయస్సమాచక్ష్వ న మాం శోకస్సమావిశేత్। 3

కీదృశం తస్య సంస్థానం రూపం రామస్య కీదృశమ్।
కథమూరూ కథం బాహూ లక్ష్మణస్య చ శంస మే। 4

ఏవముక్తస్తు వైదేహ్యా హనుమాన్ మారుతాత్మజః।
తతో రామం యథాతత్త్వమ్ అభ్యాతుముపచక్రమే। 5

జానంతీ బత దిష్ట్యా మాం వైదేహి పరిపృచ్ఛసి।
భర్తుః కమలపత్రాక్షి సంస్థానం లక్ష్మణస్య చ। 6

యాని రామస్య చిహ్నాని లక్ష్మణస్య చ యాని వై।
లక్షితాని విశాలాక్షి వదతశ్శృణు తాని మే। 7

రామః కమలపత్రాక్షః సర్వసత్త్వమనోహరః।
రూపదాక్షిణ్యసంపన్నః ప్రసూతో జనకాత్మజే। 8

తేజసాఽఽదిత్యసంకాశః క్షమయా పృథివీసమః।
బృహస్పతిసమో బుద్ధ్యా యశసా వాసవోపమః। 9

రక్షితా జీవలోకస్య స్వజనస్యాభిరక్షితా।
రక్షితా స్వస్య వృత్తస్య ధర్మస్య చ పరంతపః। 10

రామో భామిని లోకస్య చాతుర్వర్ణ్యస్య రక్షితా।
మర్యాదానాం చ లోకస్య కర్తా కారయితా చ సః। 11

అర్చిష్మానర్చితోఽత్యర్థం బ్రహ్మచర్యవ్రతే స్థితః।
సాధూనాముపకారజ్ఞః ప్రచారజ్ఞశ్చ కర్మణామ్। 12

సీకు శ్రీరామునితో పరిచయము ఎట్లు ఏర్పడినది? లక్ష్మణుని ఏ విధముగా ఎఱుగుదువు? నరవానరుల సమాగమము జరిగినతీరేమి? (2)

ఓ వానరోత్తమా! రామలక్ష్మణులచిహ్నములు ఎట్టివి? వాటిని పూర్తిగావివరింపుము. వాటిని వినుటవలన నాశోకము తొలగును. (3)

రామలక్ష్మణుల అవయవములపొందిక ఎట్టిది? వారి ఆకారములెట్టివి, ఊరువులు, బాహువులు ఎట్టివి? నాకు వివరింపుము. (4)

సీతాదేవి ఇట్లడుగగా వాయుసుతుడైన హనుమంతుడు శ్రీరాముని రూపరేఖాలావణ్యములను యథాతథముగా వివరించుటకు ఉపక్రమించెను. (5)

కమలపత్రములవంటి కన్నులుగల ఓ సీతాదేవీ! నీ భర్తయైన రామునియొక్క, మఱదియైన లక్ష్మణునియొక్క అవయవ సౌభాగ్యములను నీవు ఎఱుగుదువు. ఐనను నీవు నన్నడుగుట నా అదృష్టము, చాలాసంతోషము. (6)

ఓ విశాలాక్షీ! శ్రీరామునిచిహ్నములను, లక్ష్మణునిలక్షణములను నాకు తెలిసినంతవఱకు వివరించెదను వినుము. (7)

ఓ జానకీ! శ్రీరాముడు కమలపత్రములవంటి కన్నులు గలవాడు, తన నిరుపమానకాంతిచే సమస్త ప్రాణులకును ఆనందమును గూర్చువాడు, పుట్టుకతోనే అతడు చక్కనిదేహసౌందర్యము, గుణసంపదయు గలవాడు. (8)

అతడు తేజస్సున సూర్యునివంటివాడు, సహనమునందు భూదేవితోతుల్యుడు, బుద్ధియందు బృహస్పతి, యశస్సుచే దేవేంద్రుడు. (9)

సర్వప్రాణులకును సంరక్షకుడు, విశేషముగా తనను ఆశ్రయించిన (శరణుజొచ్చిన) వారిని పరిరక్షించువాడు, లోకమునకు ఆదర్శప్రాయమైన తనప్రవర్తన విషయమున జాగృతిగలవాడు, ధర్మరక్షకుడు, శత్రువులను రూపుమాపువాడు. (10)

ఓ సీతాదేవీ! అతడు నాలుగువర్ణములవారినీ రక్షించువాడు, లోకమర్యాదలను తాను పాటించుచు ఇతరులచే పాటింపజేయువాడు. (11)

కాంతిమంతుడు, సర్వలోకములకును అత్యంత పూజ్యుడు, బ్రహ్మచర్యవ్రతమును పాటించువాడు, సత్పురుషులొనర్చు ఉపకారములనుమఱవని వ్యవహార జ్ఞానసంపన్నుడు, లోకకల్యాణమునకై కర్మలను ఆచరించువాడు. ఇతరులచే ఆచరింపజేయువాడు.[1] (12)

1) *యద్యదాచరతి శ్రేష్ఠః తత్తదేవేతరో జనః। స యత్ప్రమాణం కురుతే లోకస్తదనువర్తతే* (భగవద్గీత 3/21)
శ్రేష్ఠుడైన పురుషుని ఆచరణమునే (ప్రవర్తననే) ఇతరులును అనుసరింతురు. అతడు నిల్పిన (ప్రతిష్ఠించిన) ప్రమాణములనే లోకులందఱును పాటించెదరు.

రాజవిద్యావినీతశ్చ బ్రాహ్మణానాముపాసితా।
శ్రుతవాన్ శీలసంపన్నో వినీతశ్చ పరంతపః। 13

రాజవిద్యాకుశలుడు, బ్రాహ్మణులను ఆదరించువాడు, సర్వవిద్యాపారంగతుడు, సదాచారసంపన్నుడు, వినయశోభితుడు. శత్రుభయంకరుడు.(1) (13)

యజుర్వేదవినీతశ్చ వేదవిద్భిస్సుపూజితః।
ధనుర్వేదే చ వేదేషు వేదాంగేషు చ నిష్ఠితః। 14

రాముడు యజుర్వేదమునందు పారంగతుడు, ధనుర్వేదమునందును, ఋక్సామాథర్వవేదముల యందును, శిక్షాది వేదాంగములయందును నిష్ణాతుడు, వేదపండితులచే పూజింపబడుచుండువాడు. (14)

విపులాంసో మహాబాహుః కంబుగ్రీవః శుభాననః।
గూఢజత్రుస్సుతామ్రాక్షో రామో దేవి జనైః శ్రుతః। 15

ఓ సీతాదేవీ! రాముడు విశాలములైనభుజములు, దీర్ఘములైన బాహువులు, శంఖమువంటి కంఠముగలవాడు, శుభప్రదమైన ముఖముగలవాడు, కండరములతో మూసికొనిపోయిన సంధియెముకలుగలవాడు, మనోహరములైన ఎఱ్ఱనికన్నులుగలవాడు, లోకవిఖ్యాతుడు. (15)

దుందుభిస్వననిర్ఘోషః స్నిగ్ధవర్ణః ప్రతాపవాన్।
సమస్సమవిభక్తాంగో వర్ణం శ్యామం సమాశ్రితః। 16

అతడు దుందుభిధ్వనివలె గంభీరమైనకంఠస్వరము గలవాడు, నిగనిగలాడు శరీరచ్ఛాయగలవాడు, ప్రతాపశాలి, ఎక్కువతక్కువలులేకుండా పరిపుష్టములైన చక్కని అవయవములుగలవాడు, మేఘశ్యామవర్ణ శోభితుడు. (16)

త్రిస్థిరస్త్రిప్రలంబశ్చ త్రిసమస్త్రిషు చోన్నతః।
త్రితామ్రస్త్రిషు చ స్నిగ్ధో గంభీరస్త్రిషు నిత్యశః। 17

వక్షఃస్థలము, మణికట్టు, పిడికిలి-ఈ మూడు స్థానములును దృఢముగా(1) గలవాడు. (ఇవి రాజలక్షణములు), దీర్ఘములైన కనుబొమలు, బాహువులు, ముష్కములు గలవాడు(2) (ఇవి సంపన్నుల లక్షణములు) తలవెండ్రుకలు, ముష్కములు, మోకాళ్లు- ఈ మూడును సమప్రమాణమునగలవాడు.(3) (ఇవి రాజలక్షణములు) ఉన్నతమైననాభి, పొట్ట(కుక్షి), వక్షఃస్థలముగలవాడు,(4) (ఇనియు రాజలక్షణములు) ఎఱ్ఱని నేత్రాంతములు, నఖములు, అఱచేతులు, అఱికాళ్లు గలవాడు,(5) (ఇవి సుఖపురుషునిలక్షణములు) నునుపైన పాదరేఖలు, కేశములు, లింగమణియుగలవాడు.(6) (ఇవి భాగ్యవంతుని లక్షణములు) ఆయన కంఠస్వరము, నడక, నాభి గంభీరములైనవి.(7) (ఇవి ప్రశంసాపాత్రుని లక్షణములు) (17)

---

1) ఆన్వీక్షకీత్రయీ వార్తాదండనీతిశ్చ శాశ్వతీ। ఏతావిద్యాः చతస్రస్తు లోకసంస్థితి హేతవः ॥
ఆన్వీక్షకీ, త్రయి, వార్త, దండనీతి, ఈ నాల్గు లక్షణములను కల్గియుండు రాజే లోకకల్యాణమును గూర్చగలడు.

1. ఉరశ్చ మణి బంధశ్చ ముష్టిశ్చ నృపతేः స్థిరాः। 2. దీర్ఘ భ్రూబాహు ముష్కస్తు చిరంజీవీ ధనీ నరः।
3. కేశాగ్రం, వృషణం, జాను సమా యస్య స భూపతిः। 4. నాభ్యంతఃకుక్షివక్షోధిరున్నతः క్షితిపో భవేత్।
5. నేత్రాంతనఖ పాణ్యంఘ్రితలై స్తైర్యైः త్రిభిःసుఖీ।
6. స్నిగ్ధాభవంతివై యేషాం పాదరేఖాः శిరోరుహాः। తథాలింగమణిస్తేషాం, మహాభాగ్యం వినిర్దిశేత్ ॥
7. న్యగే గతౌచ నాభౌచ గంభీరः త్రిషు శస్యతే।

త్రివలీవాంస్త్రివనతః చతుర్వ్యంగస్త్రిశీర్షవాన్।
చతుష్కలశ్చతుర్లేఖః చతుష్కిష్కుశ్చతుస్సమః। 18

చతుర్దశనమద్వంద్వః చతుర్దంష్ట్రశ్చతుర్గతిః।
మహోష్ఠహనునాసశ్చ పంచస్నిగ్ధోఽష్టవంశవాన్। 19

శ్రీరాముని ఉదరముపై లేక కంఠమునందు త్రిరేఖలు గలవు. (మూడు ముడుతలుగలవాడు) స్తనములు, స్తనాగ్రములు, పాదరేఖలు నిమ్నముగా నుండును.(1) ఆయన కంఠము, లింగము, వీపు, పిక్కలు హ్రస్వములుగా నుండును.(1అ) (ఇవి పూజ్యుని లక్షణములు) శిరస్సుపై మూడుసుడులు గలవాడు,(2) (ఇవి మహారాజలక్షణములు) నాలుగువేదములను సూచించు రేఖలుగలవాడు, అనగా బొటనవ్రేలి మొదటను, నొసటిపైనను, అఱచేతులలోను, అఱికాళ్లలోను నాలుగేసి రేఖలుగలవు.(3) (ఇవి వేదపారంగతుని లక్షణములు) లలాట, పాద, పాణి తలములయందు నాలుగురేఖలు గలవాడు.(4) (ఇవి ఆయుర్దాయమును, మహారాజలక్షణములను సూచించును) అతడు తొంబదియాఱు అంగుళముల (4 మూరల) ఎత్తైనవాడు.(5) దేవతాసమానుడు. (ఇవి దివ్యపురుషుని లక్షణములు). ఆయన బాహువులు, మోకాళ్లు, ఊరువులు, పిక్కలు అనునని (నాల్గును) హెచ్చు తగ్గులులేకుండా సమానముగా నుండువాడు.(6) (18)

పదునాలుగుజతలు అనగా కనుబొమ్మలు, నాసికా పుటములు, నేత్రములు, చెవులు, పెదవులు, స్తనాగ్రములు, మోచేతులు, మణికట్టులు, మోకాళ్లు, ముష్కములు, పిఱుదులు, చేతులు, పాదములు, పిఱుదులపై ఎత్తైన కండరములు సమప్రమాణములోగలవాడు,(7) (ఇవి రాజ లక్షణములు) అతడు నాలుగుదంష్ట్రలు. (సూదివలె మొనదేలిన దంతములు) కలవాడు(8) (రెండు పలువరుసలలో మధ్యగల నాలుగుదంతములకును ప్రక్కనడున్న నాలుగుపండ్లకును 'దంష్ట్రలు' అనుపేరు ప్రసిద్ధము) నాలుగు మృగముల

---

1. **పీనోపచితైః నిమ్నైః క్షితిపతయశ్చాంచుకైఃస్తనైః । సుఖినఃస్నిగ్ధా నిమ్నా రేఖా ధనినాం తద్వ్యత్యయేన నిస్వానాం॥**
స్తనములుపుష్టములై నిమ్నముగానుండుట రాజలక్షణము. స్తనాగ్రములు, పాదరేఖలు లోతుగానుండుట ధనికలక్షణము, తద్విన్నముగానుండుట దరిద్రలక్షణము.

1అ. **గ్రీవాప్రజననం పృష్ఠం హ్రస్వం జంఘూచ పూజ్యతే । 2. ఆవర్తత్రయంరుచిరం యస్యశిరః సక్షితి భృతాం నేతా ।**

3. **మూలేఽంగుష్ఠస్య వేదానాం, చతస్రస్తిస్ర ఏవవా । ఏకా, ద్వేవా యథాయోగం, రేఖా జ్ఞేయాద్విజన్మనామ్ ॥**
అంగుష్ఠము మొదట ఎన్నిరేఖలుండునో అన్నివేదములలో ప్రావీణ్యముండును.

4.1) **లలాటేయస్యదృశ్యన్తే చతస్రో ద్వ్యంగరేఖికాః । శతద్వయం, శతం, షష్టిః, తస్యాయుర్వింశతిస్తథా ॥**
లలాటముపై వాలుగురేఖలున్నచో 200 సం॥లు ఆపైన, మూడురేఖలున్నచో 100 సం॥లు, రెండు రేఖలున్నచో 60 సం॥లు, ఒకరేఖయున్నచో 20 ॥ సం॥ అంతకు లోపల ఆయుర్దాయము ఉండును.

2) **యస్య పాదతలేవజ్రధ్వజశంఖాంకుశోపమాః । రేఖాః సమ్యక్ ప్రకాశన్తే మనుజేంద్రం తమాదిశేత్ ॥**
అఱికాలిలో వజ్ర, ధ్వజ, శంఖ - అంకుశ - ఆకారములలో రేఖలున్నవాడు చక్రవర్తియగును.

3) **పాణౌ చతస్రో రేఖాశ్చ యస్యతిష్ఠంత్యభంగురాః** - కరతలమునందును భంగము కాకుండ నాలుగురేఖలున్నవాడు చక్రవర్తియగును.

5. **షణ్ణవత్యంగులోత్సేధో యః పుమాన్ స దివౌకసః ।**

6. **బాహుజానూరు జంఘాశ్చ చత్వార్యధనమానిచ ।**

7. **భ్రువౌనాసాపుటే నేత్రే, కర్ణావోష్ఠౌ చ చూచుకే ।**
కూర్పరౌమణిబంధౌ చ, జానునీ వృషణౌ కటీ । కరౌ పాదౌస్ఫిజౌ యస్య సమాజ్ఞేయ స్సభూపతిః ॥

8. **స్నిగ్ధా ఘనాశ్చ దశనాః సుతీక్ష్ణదంష్ట్రా స్సమాశ్చ శుభాః** - కాంతిగలవి, నునుపైనవి, పెద్దవి, మొనదేలినవి, సములు ఐన దంష్ట్రములు మంగళకరములు.

(సింహము, పెద్దపులి, ఏనుగు, వృషభము) నడకవంటి నడకగలవాడు.(1) అందమైన పెదవులు, చుబుకము, నాసికగలవాడు.(1అ) (ఇవి రాజలక్షణములు) ఓ దేవీ! ఆ రాముడు నిగనిగలాడు నేత్రములు, పలువరుస, చర్మము, పాదములు, కేశములుగలవాడు.(2) (ఇవి సుఖ పురుషలక్షణములు,) జానకీ! ఆయన శరీరము, చేతివ్రేళ్లు, కాలివ్రేళ్లు, కరములు, నాసిక, నయనములు, కర్ణములు, ప్రజనము అను అష్టవంశములు తగినప్రమాణములో గలవాడు.(3) (19)

శ్రీరాముడు పద్మములవంటిముఖము,నేత్రములు, నోరు, నాలుక, పెదవులు, దవడలు, స్తనములు, గోళ్లు, హస్తములు, పాదములుగలవాడు.(4) అతడు శ్రేష్ఠమైన శిరస్సు, లలాటము, చెవులు, కంఠము, వక్షము, హృదయము, నోరు, చేతులు, కాళ్లు, వీపు అను పదిఅవయములు గలవాడు.(5) ఆ శ్రీరాముని తేజస్సు, యశస్సు, సంపదలు సర్వలోక ప్రసిద్ధములు.(6) పవిత్రములైన మాతృ పితృ వంశములు గలవాడు. మఱియు స్వచ్ఛములైన దంతములు, నేత్రములు గలవాడు.(7) చంకలు, ఉదరము, వక్షఃస్థలము, నాసిక, భుజములు, లలాటము అను ఉన్నతములైన ఆఱు అంగములు గలవాడు.(8) సూక్ష్మములైన వ్రేళ్లకణుపులు, వెంట్రుకలు, రోమములు, గోళ్లు చర్మము, లింగము, మీసము, దృష్టి, బుద్ధి-గలవాడు.(9) పూర్వాహ్ణము, మధ్యాహ్నము, అపరాహ్ణము అను త్రికాలముల యందును ధర్మార్థకామములను ఆచరించుచుండువాడు.(10) (20)

దశపద్మో దశబృహత్ త్రిభిర్వ్యాప్తో ద్విశుక్లవాన్।
షడున్నతో నవతనుః త్రిభిర్వ్యాప్నోతి రాఘవః। 20

---

1. గజసింహగతీ వీరౌ శార్దూల వృషభోపమౌ ।
1అ. బంధుజీవకసుమోపమోఽధరో, మాంసలోరుచిరబింబరూపవృత్ ।
పూర్ణమాంసలహనుస్తుభూమిషః తుంగతుండరుచిరాకృతిస్తథా ॥ మంకెనపూవువలెను, దొండపండువలెను ఎఱ్ఱని వన్నెగలిగి బలిష్ఠమై మనోహరమైన అధరము, పరిపూర్ణమైన గడ్డము, ఉన్నతమైన నాసిక, - అనునవి రాజలక్షణములు.
2. కేశనేత్రదంతత్వక్ పాదతలాని -పంచస్నిగ్ధాః
చక్షుస్స్నేహేన సౌభాగ్యం, దంత స్నేహేన భోజనమ్ ।
త్వచస్నేహేన శయనం, పాదస్నేహేన వాహనమ్ ।
స్నిగ్ధనీల మృదుకుంచితాస్తథా, మూర్ధజాస్సుఖ కరాస్సమంశిరః ॥
మనోహరమైననేత్రములు సౌభాగ్యమును, దంతములు భోజనసౌఖ్యమును, చర్మము-శయనసౌఖ్యమును, పాదములు వాహనసౌఖ్యమును, కేశములు సుఖములను కలిగించును.
3. అష్టవంశశ్శరీరంచ హస్తపాదాంగుళీకరౌ । నాసికాచక్షుషీ కర్ణౌ ప్రజనోయస్యచాహతాః ॥
4. ముఖనేత్రాస్య జిహ్వోష్ఠతాలుస్తననఖాః కరౌ । పాదౌచ దశపద్మాని వద్మాకారాణి యస్య చ ॥
5. శిరోలలాటే శ్రవణే గ్రీవా వక్షశ్చ హృత్తథా । ఉదరం పాణి పాదౌ చ పృష్ఠం దశ బృహంతి చ ॥
6. త్రిభిర్వ్యాప్తిశ్చయస్యస్యాత్ । తేజసా, యశసా, శ్రియా ॥
7. ద్వౌశుక్లౌతుభుజౌతుద్వౌ । వంశౌ మాతుః పితుస్తథా ॥ ద్వేదంతనేత్రే శుక్లే యస్యసః ద్విశుక్లవాన్ ॥
8. కక్షఃసక్థీచ వక్షశ్చ ఘ్రాణః స్కంధోలలాటికా । నవ్యభూతేమ నిర్దిష్టా ఉన్నతాంగాశ్శుభప్రదాః ॥
9. కేశశ్మశ్రునఖలోమత్వగంగులిపర్వశేఫోబుద్ధి దర్భనాని- నవ తనవః
10. ధర్మార్థకామః కాలేమ త్రిషుయస్యస్వనుష్ఠితాః ।

సత్యధర్మపరశ్శ్రీమాన్ సంగ్రహానుగ్రహే రతః।
దేశకాలవిభాగజ్ఞః సర్వలోక ప్రియంవదః। 21

భ్రాతా చ తస్య ద్వైమాత్రః సౌమిత్రిరపరాజితః।
అనురాగేణ రూపేణ గుణైశ్చైవ తథావిధః। 22

స సువర్ణచ్ఛవిః శ్రీమాన్ రామశ్శ్యామో మహాయశాః।
తావుభౌ నరశార్దూలౌ త్వద్దర్శనముత్సుకౌ। 23

విచిన్వంతౌ మహీం కృత్స్నామ్ అస్మాభిరభిసంగతౌ।
త్వామేవ మార్గమాణౌ తౌ విచరంతౌ వసుంధరామ్। 24

దదర్శతుః మృగపతిం పూర్వజేనావరోపితమ్।
ఋశ్యమూకస్య పృష్ఠే తు బహుపాదపసంకులే।
భ్రాతుర్భయార్తమాసీనం సుగ్రీవం ప్రియదర్శనమ్। 25

వయం తు హరిరాజం తం సుగ్రీవం సత్యసంగరమ్।
పరిచర్యామహే రాజ్యాత్ పూర్వజేనావరోపితమ్। 26

తతస్తౌ చీరవసనౌ ధనుఃప్రవరపాణినౌ। 27

ఋశ్యమూకస్య శైలస్య రమ్యం దేశముపాగతౌ।
స తౌ దృష్ట్వా నరవ్యాఘ్రౌ ధన్వినౌ వానరర్షభః। 28

అవప్లుతో గిరేస్తస్య శిఖరం భయమోహితః।
తతస్స శిఖరే తస్మిన్ వానరేంద్రో వ్యవస్థితః।
తయోస్సమీపం మామేవ ప్రేషయామాస సత్వరమ్। 29

తావహం పురుషవ్యాఘ్రౌ సుగ్రీవవచనాత్ ప్రభూ। 30

రూపలక్షణసంపన్నౌ కృతాంజలిరుపస్థితః।
తౌ పరిజ్ఞాతతత్త్వార్థౌ మయా ప్రీతిసమన్వితౌ। 31

పృష్ఠమారోప్య తం దేశం ప్రాపితౌ పురుషర్షభౌ।
నివేదితౌ చ తత్త్వేన సుగ్రీవాయ మహాత్మనే। 32

తయోరన్యోన్యసల్లాపాత్ భృశం ప్రీతిరజాయత।
తతస్తౌ ప్రీతిసంపన్నౌ హరీశ్వరనరేశ్వరౌ।
పరస్పరకృతాశ్వాసౌ కథయా పూర్వవృత్తయా। 33

ఆ శ్రీరాముడు సకలైశ్వర్యసంపన్నుడు, సత్యభాషణమునందును, ధర్మాచరణమునందును నిరతుడు, ధర్మమార్గమున ధనమునార్జించి, పాత్రులకు దానము చేయువాడు, దేశకాలములకు అనువుగా ప్రవర్తించువాడు, అందఱితోడను ప్రియముగా మాట్లాడెడివాడు. (21)

శ్రీరామునిసోదరుడైన లక్ష్మణుడు. ఇద్దఱు తల్లుల (కౌసల్యాసుమిత్రల) ముద్దులకొడుకు. అతడు అనురాగముచేతను, రూపగుణములచేతను పూర్తిగా రామునినంటివాడే. అతడు సాటిలేనివీరుడు, వాసికెక్కిన శ్రీరాముడు మేఘశ్యాముడు, లక్ష్మణుడేమో బంగారు వన్నెవాడు. ఆ పురుషశ్రేష్ఠులిద్దఱును నిన్ను చూడవలెనని కుతూహలపడుచున్నారు. (22-23)

ఆ సోదరులిద్దఱును నిన్నేవెదకుచు, భూతలమునందు అంతటను గాలించుచు, నేల నాలుగు చెఱగుల యందును తిరుగుచు మా సమీపమునకు వచ్చిరి. (24)

వానరరాజైన సుగ్రీవుడు తన అన్నయైనవాలిచే రాజ్యబహిష్కృతుడై అతనికి భయపడి దట్టమైనచెట్లుగల ఋశ్యమూకపర్వతముపై నివసించుచుండెను. ప్రియదర్శనుడైన ఆ సుగ్రీవుని రామ లక్ష్మణులు అచట చూచిరి. (25)

అగ్రజుడైనవాలిచే రాజ్యభ్రష్టుడైనను, సత్యప్రతిజ్ఞుడై వానరప్రభువైన సుగ్రీవుని మేము సేవించుచున్నాము. (26)

అనంతరము నారచీరలనుధరించినవారును, ధనుర్బాణములను చేతబట్టివారును, నరశ్రేష్ఠులును అగు రామలక్ష్మణులు రమ్యమైన ఆ ఋశ్యమూకపర్వత ప్రాంతమునకు చేరిరి. ధనుర్ధారులైన ఆ నరవరులను ఆ కపీంద్రుడు చూచెను. (27-28)

వారినిజూచి సుగ్రీవుడు భయకంపితుడై ఒక్క గంతులో పర్వతశిఖరమునుజేరి, అచటనే నిలబడెను. పిమ్మట వెంటనే వారికడకు నన్నే పంపెను. (29)

సుగ్రీవాజ్ఞననుసరించి నేను సర్వసమర్థులును, చక్కని రూపరేఖలుగలవారును, సద్గుణసంపన్నులును అగు ఆ నరవరులను సమీపించి, అంజలిఘటించి నిలిచితిని. వారు నావలన సుగ్రీవుని యథార్థవృత్తాంతమును దెలిసికొని, సంతోషపడిరి. పిమ్మట వారిని నేను నా బుజములపై ఎక్కించుకొని, ఆ పర్వతప్రదేశమునకు చేర్చితిని. వారి వాస్తవవిశేషములను మహాత్ముడైన సుగ్రీవునకు నివేదించితిని. (30-32)

ఆ రామసుగ్రీవులిరువును అలుమరికలులేకుండా మాట్లాడుకొనుటవలన వారిమధ్య దృఢస్నేహము ఏర్పడెను. పిదప ఆనరవానరప్రముఖులు దృఢమైన ప్రేమాదరములతో తమతమ పూర్వవృత్తాంతములను తెలుపుకొని పరస్పరము ఊరటనుపొందిరి. (33)

తతస్స సాంత్వయామాస సుగ్రీవం లక్ష్మణాగ్రజః।
స్త్రీహేతోర్వాలినా భ్రాత్రా నిరస్తమురుతేజసా। 34

తతస్తన్నాశజం శోకం రామస్యాక్లిష్టకర్మణః।
లక్ష్మణో వానరేంద్రాయ సుగ్రీవాయ న్యవేదయత్। 35

స తత్ర వానరేంద్రస్తు లక్ష్మణేనేరితం వచః।
తదాసీన్నిష్ప్రభోఽత్యర్థం గ్రహగ్రస్త ఇవాంశుమాన్। 36

తతస్తద్భ్రాతృశోభీని రక్షసా హ్రియమాణయా।
యాన్యాభరణజాలాని పాతితాని మహీతలే। 37

తాని సర్వాణి రామాయ ఆనీయ హరియూథపాః।
సంహృష్టా దర్శయామాసుః గతిం తు న విదుస్తవ। 38

తాని రామాయ దత్తాని మయైవోపహృతాని చ। 39

స్నవవంత్యవకీర్ణాని తస్మిన్ విగతచేతసి।
తాన్యంకే దర్శనీయాని కృత్వా బహువిధం తవ। 40

తేన దేవప్రకాశేన దేవేన పరిదేవితమ్।
పశ్యతస్తాని రుదతః తామ్యతశ్చ పునఃపునః। 41

ప్రాదీపయన్ దాశరథేః తాని శోకహుతాశనమ్। 42

శయితం చ చిరం తేన దుఃఖార్తేన మహాత్మనా।
మయాపి వివిధైర్వాక్యైః కృచ్ఛ్రాదుత్థాపితః పునః। 43

తాని దృష్ట్వా మహాబాహుః దర్శయిత్వా మహర్మహుః।
రాఘవస్సహ సౌమిత్రిః సుగ్రీవే సన్న్యవేదయత్। 44

న తవాదర్శనాదార్యే రాఘవః పరితప్యతే।
మహతా జ్వలతా నిత్యమ్ అగ్నినేవాగ్నిపర్వతః। 45

త్వత్కృతే తమనిద్రా చ శోకశ్చింతా చ రాఘవమ్।
తాపయంతి మహాత్మానమ్ అగ్న్యాగారమివాగ్నయః। 46

తవాదర్శనశోకేన రాఘవః ప్రవిచాల్యతే।
మహతా భూమికంపేన మహానివ శిలోచ్చయః। 47

అనంతరము మిక్కిలి తేజశ్శాలియైన అన్నయగు వాలిచే స్త్రీనిమిత్తముగా వెళ్లగొట్టబడినసుగ్రీవుని శ్రీరాముడు ఓదార్చెను. (34)

తదుపరి ఎట్టిదుష్కరములైన కార్యములనైనను అవలీలగా సాధించు రామునకు నీయెడబాటువలన కలిగిన శోకమును గూర్చి లక్ష్మణుడు సుగ్రీవునకు పూర్తిగా వివరించెను. (35)

లక్ష్మణుడు తెలిపిన విషయములను ఎఱింగినవాడై, ఆ సుగ్రీవుడు గ్రహగ్రస్తుడైనసూర్యునివలె మిక్కిలి కాంతిహీనుడయ్యెను. (36)

రావణుడు నిన్ను అపహరించుకొని పోవునప్పుడు నీవు నీ శరీరముపై శోభిల్లుచున్న ఆభరణములను భూమిపై పడవేసితివి. వాటిని అన్నింటిని వానరవీరులు తీసికొని వచ్చి, సంతోషముతో శ్రీరామునకు చూపిరి. కాని రావణుడు నిన్నుకొనిపోయినమార్గమును మాత్రము తెలుపలేకపోయిరి. (37-38)

లోగడ ఆ ఆభరణములు ధ్వనిచేయుచు క్రిందబడినప్పుడు వాటిని నేనే సేకరించి సుగ్రీవునకు అప్పగించితిని. ఆ నగలను సుగ్రీవుడు శ్రీరామునకు సమర్పించెను. వాటిని చూచిన వెంటనే శ్రీరాముడు స్పృహను కోల్పోయెను. సుందరములైన నీ ఆభరణములను దివ్యస్వరూపుడైన శ్రీరాముడు తన యొడిలోనుంచుకొని, పరిపరివిధముల పరితపింపసాగెను. రాముడు వాటిని పదేపదే చూచుచు, రోదించుచుండెను. ఈ విధముగ అవి ఆయన శోకాగ్నిని ప్రజ్వలింపజేయుచుండెను. (39-42)

ఆ మహాత్ముడు మిక్కిలిదుఃఖముతో చాలాసేపు నేలపై స్పృహలేక పడియుండెను. అప్పుడు నేను పెక్కు సాంత్వన వచనములతో అతికష్టముమీద ఆయనను లేవదీసి కూర్చుండబెట్టితిని. (43)

మహాబాహువైన శ్రీరాముడు లక్ష్మణసహితుడై ఆ నగలనుచూచి, పదే పదే ప్రక్కనఉన్నవారికి చూపించుచు, సుగ్రీవుని చేతులలో పెట్టెను. (44)

ఓ పూజ్యురాలా! నీవు కనబడకపోవుటచే ఆ శ్రీరాముడు నిత్యము ప్రజ్వలించుచున్నమహాగ్నిచేత అగ్నిపర్వతమువలె తపించుచున్నాడు. (45)

నీయెడబాటు కారణముగా నిద్రలేమి, శోకము, చింత మహాత్ముడైన ఆ రాముని అగ్నిగృహమును (అగ్ని కార్యములు నిర్వహింపబడుగృహమును) అగ్నులవలె (దక్షిణాగ్ని, గార్హపత్యాగ్ని, ఆహవనీయాగ్నుల వలె) తపింప జేయుచున్నవి. (46)

నీవు కనబడనికారణమున శోకమునకులోనైన రాఘవుడు మిక్కిలి భయంకరమైన భూకంపముచే ఒక మహాపర్వతమువలె ఎంతయో చలించి పోవుచున్నాడు. (47)

కాననాని సురమ్యాణి నదీ: ప్రస్రవణాని చ।
చరన్ న రతిమాప్నోతి త్వామపశ్యన్ నృపాత్మజే। 48

ఓ రాకుమారీ! అందమైన వనములయందును, నదీతీరములయందును, సెలయేళ్లప్రక్కన సంచరించుచున్నను శ్రీరాముడు నీ సాహచర్యము కటనైనందున ఆనందింపలేకపోవుచున్నాడు. (48)

స త్వాం మనుజశార్దూల: క్షిప్రం ప్రాప్స్యతి రాఘవ:।
సమిత్రబాంధవం హత్వా రావణం జనకాత్మజే। 49

ఓ జానకీ! ఆ నరశ్రేష్ఠుడు రావణుని బంధుమిత్ర పరివారసహితముగా సంహరించి, శీఘ్రముగా నిన్ను పొందును. (నిన్ను గొనిపోవును) (49)

సహితా రామసుగ్రీవౌ ఉభావకురుతాం తదా।
సమయం వాలినం హంతుం తవ చాన్వేషణం తథా। 50

రాముడు వాలిని చంపుటకును, సుగ్రీవుడు వానరులను పంపి నిన్ను వెదకించుటకును ఆయుభయులు అప్పుడు ప్రతిజ్ఞాపూర్వకముగా ఒక 'ఒప్పందము' చేసికొనిరి. (50)

తతస్తాభ్యాం కుమారాభ్యాం వీరాభ్యాం స హరీశ్వర:।
కిష్కింధాం సముపాగమ్య వాలీ యుద్ధే నిపాతిత:। 51

కపీశ్వరుడైన సుగ్రీవుడు వీరులైన ఆ రాకుమారులతో గూడి కిష్కింధను సమీపించెను. యుద్ధమున వాలి నిహతుడయ్యెను. (51)

తతో నిహత్య తరసా రామో వాలినమాహవే।
సర్వర్క్షహరిసంఘానాం సుగ్రీవమకరోత్ పతిమ్। 52

శ్రీరాముడు తనపరాక్రమముతో వాలిని రణరంగమున హతమార్చినపిమ్మట భల్లూకవానరసమూహములకు సుగ్రీవుని రాజుగాచేసెను. (52)

రామసుగ్రీవయోరైక్యం దేవ్యేవం సమజాయత।
హనూమంతం చ మాం విద్ధి తయోర్దూతమిహాగతమ్। 53

ఓ సీతాదేవీ! ఈ విధముగా రామసుగ్రీవులమైత్రి బలపడెను. నాపేరు హనుమంతుడు. నేను వారిదూతగా ఇచ్చటికి వచ్చితిని. (53)

స్వరాజ్యం ప్రాప్య సుగ్రీవ: సమానీయ హరీశ్వరాన్।
త్వదర్థం ప్రేషయామాస దిశో దశ మహాబలాన్। 54

ఓ దేవీ! సుగ్రీవుడు కిష్కింధారాజ్యమునకు ప్రభువై, మహావీరులైన వానరయోధులను రప్పించి, నిన్ను అన్వేషించుటకై వారిని అన్నిదిక్కులకును పంపెను. (54)

ఆదిష్టా వానరేంద్రేణ సుగ్రీవేణ మహౌజసా।
అద్రిరాజప్రతీకాశా: సర్వత: ప్రస్థితా మహీమ్। 55

మహాతేజశ్శాలియగు వానరప్రభువగు సుగ్రీవునియొక్క ఆదేశముమేరకు మహాపర్వతసదృశులైన వానరవీరులు అందఱును భూమి నలుదిక్కులకును (నిన్ను వెదకుటకై) బయలుదేఱిరి. (55)

తలస్థే మార్గమాణా వై సుగ్రీవవచనాతురా:।
చరంతి వసుధాం కృత్స్నాం వయమన్యే చ వానరా:। 56

ఆ వానరులు సుగ్రీవుడు ఆదేశించినపనిని నెఱవేర్చుటకై త్వరపడుచు నిన్ను అన్వేషించుచున్నవారై, భూమియందంతటను సంచరించుచున్నారు. మేము కూడా ఆ పనిమీదనే ఇటు (దక్షిణదిశకు) వచ్చితిమి. (56)

అంగదో నామ లక్ష్మీవాన్ వాలిసూనుర్మహాబల:।
ప్రస్థిత: కపిశార్దూల: త్రిభాగబలసంవృత:। 57

వాలిసుతుడైన అంగదుడు శ్రీమంతుడు, మహాబలశాలి. ఆ కపీశ్వరుడును వానరసేనలో మూడవవంతుబలములను వెంటనిడుకొని బయలుదేఱెను. (57)

తేషాం నో విప్రణష్టానాం వింధ్యే పర్వతసత్తమే।
భృశం శోకపరీతానామ్ అహోరాత్రగణా గతా:। 58

శ్రేష్ఠమైనవింధ్యాద్రియందు సంచరించుచుండగా మేమందఱము దారితప్పి, శోకాతురులమైతిమి. మేము ఆస్థితిలోనుండగా పెక్కుదినములు గడచిపోయినవి. (58)

తే వయం కార్యనైరాశ్యాత్ కాలస్యాతిక్రమేణ చ।
భయాచ్చ కపిరాజస్య ప్రాణాంస్త్యక్తుం వ్యవస్థితా:। 59

కార్యము సఫలముగాకుండుటవలనను, గడువుమీఱుట వలనను సుగ్రీవునివలనిభయముచేతను మేము అందఱము ప్రాణత్యాగమునకు సిద్ధపడితిమి. (59)

విచిత్య వనదుర్గాణి గిరిప్రస్రవణాని చ।
అవాపాద్య పదం దేవ్యాః ప్రాణాంస్త్యక్తుం సముద్యతాః। 60

తతస్తస్య గిరేర్మూర్ధ్ని వయం ప్రాయముపాస్మహే।
దృష్ట్వా ప్రాయోపవిష్టాంశ్చ సర్వాన్ వానరపుంగవాన్। 61

భృశం శోకార్ణవే మగ్నః పర్యదేవయదంగదః।
తవ నాశం చ వైదేహి వాలినశ్చ వధం తథా।
ప్రాయోపవేశమస్మాకం మరణం చ జటాయుషః। 62

తేషాం నః స్వామిసందేశాత్ నిరాశానాం ముమూర్షతామ్।
కార్యహేతోరిహాయాతః శకునిర్వీర్యవాన్ మహాన్। 63

గృధ్రరాజస్య సోదర్యః సంపాతిర్నామ గృధ్రరాట్।
శ్రుత్వా భ్రాతృవధం కోపాత్ ఇదం వచనమబ్రవీత్। 64

యవీయాన్ కేన మే భ్రాతా హతః క్వ చ నిపాతితః।
ఏతదాఖ్యాతుమిచ్ఛామి భవద్భిర్వానరోత్తమాః। 65

అంగదోఽకథయత్తస్య జనస్థానే మహద్వధమ్।
రక్షసా భీమరూపేణ త్వాముద్దిశ్య యథాతథమ్। 66

జటాయుషో వధం శ్రుత్వా దుఃఖితః సోఽరుణాత్మజః।
త్వాం శశంస వరారోహే వసంతీం రావణాలయే। 67

తస్య తద్వచనం శ్రుత్వా సంపాతేః ప్రీతివర్ధనమ్।
అంగదప్రముఖాస్తూర్ణం తతస్సంప్రస్థితా వయమ్। 68

వింధ్యాదుత్థాయ సంప్రాప్తాః సాగరస్యాంతముత్తరమ్।
త్వద్దర్శనకృతోత్సాహా హృష్టాస్తుష్టాః ప్లవంగమాః। 69

అంగదప్రముఖాస్సర్వే వేలోపాంతముపస్థితాః। 70

చింతాం జగ్ముః పునర్భీతాః త్వద్దర్శనసముత్సుకాః।
అథాహం హరిసైన్యస్య సాగరం ప్రేక్ష్య సీదతః। 71

వ్యవధూయ భయం తీవ్రం యోజనానాం శతం ప్లుతః।
లంకా చాపి మయా రాత్రౌ ప్రవిష్టా రాక్షసాకులా। 72

రావణశ్చ మయా దృష్టః త్వం చ శోకపరిప్లుతా।
ఏతత్తే సర్వమాఖ్యాతం యథావృత్తమనిందితే। 73

అభిభాషస్వ మాం దేవి దూతో దాశరథేరహమ్।
తం మాం రామకృతోద్యోగం త్వన్నిమిత్తమిహాగతమ్। 74

మేము దుర్గమారణ్యములను, గిరులను, సెలయేళ్ల తీరములను గాలించితిమి. కాని దేవీ! మీ జాడగానక నిస్సహాతో అసువులను వీడుటకు సూనుకొంటిమి. (60)

పిమ్మట ఆగిరిశిఖరముపై మేము ప్రాయోపవేశమునకు ఉపక్రమించితిమి. నిరాహారదీక్షకుదిగిన వానరపుంగవులను అందఱినిజూచి, అంగదుడు మిక్కిలి శోకమగ్నుడయ్యెను. అంతట అతడు నీ అపహరణమును, వాలిమృతిని, జటాయు మరణమును, మా ప్రాయోపవేశవిషయమును తలచుకొనుచు ఎంతయు విలపించెను. (61-62)

సుగ్రీవాజ్ఞను సకాలములో నెఱవేర్చజాలక మేము నిరాశోపహతులమై మరణింపదలచితిమి. అప్పుడు మా కార్యసాఫల్యమునకాయన్నట్లు మహాపరాక్రమశాలియైన 'సంపాతి' అనుపేరుగల గృధ్రరాజు అచటికి వచ్చెను. జటాయువు సోదరుడగు ఆ సంపాతి తనసోదరుని మరణవార్తను విని, క్రుద్ధుడై ఇట్లు పలికెను. (63-64)

"ఓ వానర వీరులారా! నా తమ్ముడైన జటాయువును ఎవరు ఎక్కడ చంపివేసిరి.? మీవలన వినగోరుచున్నాను తెల్పుడు. (65)

రావణునిచే జటాయువు చంపబడుటను (పరోపకారమునకై జరిగిన జటాయువుయొక్క శ్లాఘ్యమృతిని) గూర్చి అంగదుడు అతనికి పూసగ్రుచ్చినట్లు వివరించెను. (66)

ఓ సీతాదేవీ! జటాయువుమృతినిగూర్చి విని, దుఃఖితుడైన ఆ సంపాతి నీవు రావణాలయమునందు (లంకలో) ఉన్న విషయమును దెల్పెను. (67)

పిదప ఆ సంపాతిపలికిన సంతోషకరములైన మాటలను విని, అంగదసహితులమై మేమందఱము వెంటనే బయలు దేటితిమి. (68)

వానరులందఱును సంతోషముతో పొంగిపోయి, నిన్ను చూడవలెనను కుతూహలముతో వింధ్యనుండి బయలుదేఱి, సముద్రముయొక్క ఉత్తరతీరమునకు చేరిరి. (69-70)

నీ దర్శనకాంక్షతో సాగరతటమునకు జేరిన అంగదాది ప్రముఖులెల్లరును భయముతో మఱల చింతాగ్రస్తులైరి. పిమ్మట అపారసముద్రమునుజూచి భీతిల్లుచున్న కపిసైన్యము యొక్క తీవ్రమైన భయాందోళనములను పోగొట్టి, నేను వందయోజనముల విస్తీర్ణముగలజలధిని లంఘించితిని. ఆ రాత్రియందే రాక్షసులతోనిండిన లంకలో ప్రవేశించితిని. (71-72)

ఓ పూజ్యులారా! నేను రావణుని చూచితిని, శోకాకులవైన నిన్నును దర్శించితిని. ఈ వృత్తాంతమును పూర్తిగా యథాతథముగ నీకు విన్నవించితిని. (73)

ఓ దేవీ ! నేను శ్రీరామునిదూతను. నన్ను విశ్వసింపుము. అస్వామిప్రోత్సాహముతో నిన్ను అన్వేషించుచు ఇచ్చటికి వచ్చితిని, దయచూపి నాతో మాట్లాడుము. (74)

సుగ్రీవసచివం దేవి బుద్ధ్యస్వ పవనాత్మజమ్।
కుశలీ తవ కాకుత్స్థ: సర్వశస్త్రభృతాం వర:। 75

గురోరారాధనే యుక్తో లక్ష్మణశ్చ సులక్షణ:।
తస్య వీర్యవతో దేవి భర్తుస్తవ హితే రత:। 76

అహమేకస్తు సంప్రాప్త: సుగ్రీవవచనాదిహ।
మయేయమనహాయేన చరతా కామరూపిణా।
దక్షిణాదిగనుక్రాంతా త్వన్మార్గవిచయైషిణా। 77

దిష్ట్యాహం హరిసైన్యానాం త్వన్నాశమనుశోచతామ్। 78

అపనేష్యామి సంతాపం తవాభిగమశంసనాత్।
దిష్ట్యా హి మమ న వ్యర్థం దేవి సాగరలంఘనమ్। 79

ప్రాప్స్యామ్యహమిదం దిష్ట్యా త్వద్దర్శనకృతం యశ:।
రాఘవశ్చ మహావీర్య: క్షిప్రం త్వామభిపత్స్యతే।
సపుత్రబాంధవం హత్వా రావణం రాక్షసాధిపమ్। 80

మాల్యవాన్నామ వైదేహి గిరీణాముత్తమో గిరి:।
తతో గచ్ఛతి గోకర్ణం పర్వతం కేసరీ హరి:। 81

న చ దేవర్షిభిర్దిష్ట: పితా మమ మహాకపి:।
తీర్థే నదీపతే: పుణ్యే శంబసాదనముద్ధరత్। 82

తస్యాహం హరిణ: క్షేత్రే జాతో వాతేన మైథిలి।
హనుమానితి విఖ్యాతో లోకే స్వేనైవ కర్మణా। 83

విశ్వాసార్థం తు వైదేహి భర్తురుక్తా మయా గుణా:।
అచిరాద్రాఘవో దేవి త్వామితో నయితాఽనఘే। 84

ఏవం విశ్వాసితా సీతా హేతుభిశ్శోకకర్శితా।
ఉపపన్నైరభిజ్ఞాన్యై: దూతం తమవగచ్ఛతి। 85

అతులం చ గతా హర్షం ప్రహర్షేణ చ జానకీ।
నేత్రాభ్యాం వక్త్రపక్ష్మాభ్యాం ముమోచానందజం జలమ్। 86

అమ్మా! నేను వాయుసుతుడను, సుగ్రీవునిమంత్రిని, నన్ను నమ్ముము, శస్త్రధారులందఱిలో మేటియైన నీ నాథుడు కుశలమే. (75)

సర్వశుభలక్షణములు కలిగినవాడును, అగ్రజునిసేవలయందే నిమగ్నుడునుఅగు లక్ష్మణుడును కుశలియే. అతడు పరాక్రమశాలియైన నీ భర్త (రాముని) యొక్క హితమునందే నిరతుడై యుండును. (76)

సుగ్రీవుని ఆదేశమును అనుసరించి, నేనొక్కడను మాత్రము ఈ లంకకు రాగలిగితిని. కామరూపుడనైన నేను నీ జాడను తెలిసికొనగోరి ఒంటరిగా సంచరించుచు ఈ అశోకవనమునకు (దక్షిణదిశకు) చేరితిని. (77)

అమ్మా! నీజాడ తెలియక వానరవీరులు అందఱును శోకాకులులై, మిక్కిలి పరితపించుచున్నారు. నిన్ను దర్శించిన వార్తను తెలిపి, నేను వారిసంతాపమును తొలగింపగలను. నేను అదృష్టవంతుడను. ఓ దేవీ! భాగ్యవశమున నా సాగర లంఘనము వ్యర్థము కాలేదు.(78-79)

ఎన్ని ఆటంకములెదురైనను అందఱికంటెను ముందుగా నిన్ను దర్శించినకీర్తి నాకే దక్కినది. ఇది నాకు ప్రాప్తించిన మహద్భాగ్యము. మహావీరుడైన రాఘవుడు రాక్షసాధిపుడైన రావణుని, అతనిబంధుమిత్ర పరివారములను హతమార్చి, అతిశీఘ్రముగా నిన్ను పొందగలడు. (80)

ఓ వైదేహీ! 'మాల్యవంతము' అను పేరుగల ఒకమహాపర్వతము గలదు. అచటనివసించుచున్న 'కేసరి' అను వానరుడు 'గోకర్ణ' పర్వతమునకు వెళ్లెను. 'శంబసాదనుడు' అను ఒక రాక్షసుడు సముద్ర తీరమునగల అచటి పుణ్యక్షేత్రమునందు ఉపద్రవములను కల్గించుచుండెను. దేవతలు, ఋషులు ప్రార్థింపగా నా తండ్రియైనకేసరి ఆ రాక్షసుని హతమార్చెను. ఆ కపీశ్వరుని భార్యయగు అంజనాదేవి యందు వాయుదేవుని అనుగ్రహమున పుత్రుడనై జన్మించితిని. నా చర్యలనుబట్టి లోకమున నాకు 'హనుమంతుడు'అనుఖ్యాతి ఏర్పడినది. (81-83)

పవిత్రురాలవైన ఓవైదేహీ! నీవు విశ్వసించుటకై నీభర్తయైన శ్రీరాముని గుణములను తెల్పితిని. ఓ దేవీ! త్వరలోనే శ్రీరాముడు నిన్ను ఇచటినుండి తీసికొని పోగలడు."(84)

శోకముచే కృశించిన సీతాదేవి హనుమంతుడు పేర్కొనిన కారణములచే అతనిని విశ్వసించెను. తగిన నిదర్శనములచే అతనిని రామునిదూతగా ఎఱింగెను. (85)

అప్పుడు జానకీదేవి అంతులేనిసంతోషమును పొందెను. ఆ మహాసంతోషములో అందమైన ఆమెకనులనుండి ఆనందాశ్రువులు స్రవించెను. (86)

చారు తద్వదనం తస్యాः తామ్రశుక్లాయతేక్షణమ్।
అశోభత విశాలాక్ష్యా రాహుముక్త ఇవోడురాట్। 87

హనూమంతం కపిం వ్యక్తం మన్యతే నాన్యథేతి సా।
ఆథోవాచ హనూమాంస్తామ్ ఉత్తరం ప్రియదర్శనామ్। 88

ఏతత్తే సర్వమాఖ్యాతం సమాశ్వసిహి మైథిలి।
కిం కరోమి కథం వా తే రోచతే ప్రతియామ్యహమ్। 89

హతేఽనురే సంయతి శంబసాదనే
కపిప్రవీరేణ మహర్షిచోదనాత్ ।
తతోఽస్మి వాయుప్రభవో హి మైథిలి
ప్రభావతస్తత్ప్రతిమశ్చ వానరः। 90

ఎఱ్ఱని రేఖలతో విశాలమైన తెల్లని నేత్రములుగల ఆ సీతాదేవియొక్క మనోహరమైనవదనము రాహువునుండి విముక్తుడైన చంద్రునివలె బాసిల్లెను. (87)

'కపీశ్వరుడైన హనుమంతుడు నిజముగా రామ దూతయే అని ఆమె భావించెను. పిమ్మట హనుమంతుడు దర్శనీయురాలైన ఆమెకు ఇట్లు ప్రత్యుత్తరమును ఇచ్చెను. (88)

ఓ మైథిలీ! నీకు విషయములను అన్నింటినీ తెల్పితిని, ఊరడిల్లుము. ఇప్పుడు నేనేమిచేసినచో నీకు సంతోషము కల్గునో తెల్పుము, తిరిగి వెళ్లెదను. (89)

ఓ మైథిలీ! మహర్షుల ప్రేరేపణలవలన కపివరుడైన కేసరి రాక్షసుడైన శంబసాదనుని యుద్ధమున చంపివేసెను. పిమ్మట నేను వాయుదేవుని వరమువలన కేసరి భార్యయైన అంజనాదేవియందు జన్మించితిని. బలసంపదలో నేను ఆ వాయుదేవుని యంతటివాడను, వానరుడను. (90)

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే సుందరకాండే పంచత్రింశస్సర్గः *(35)*

వాల్మీకిమహర్షినిరచితమై ఆదికావ్యమైన శ్రీమద్రామాయణమునందలి సుందరకాండమునందు ఇది ముప్పదిఐదవసర్గము.

-- * * * --

36. ముప్పదిఆఱవసర్గము

హనుమంతుడు సీతాదేవికి రామముద్రికను సమర్పించుట, ఆమెపై శ్రీరామునకుగల ప్రేమను వివరించి ఆమెను ఊరడించుట

భూయ ఏవ మహాతేజా హనుమాన్ మారుతాత్మజः।
అబ్రవీత్ ప్రశ్రితం వాక్యం సీతాప్రత్యయకారణాత్। 1

వానరోఽహం మహాభాగే దూతో రామస్య ధీమతः।
రామనామాంకితం చేదం పశ్య దేవ్యంగులీయకమ్। 2

ప్రత్యయార్థం తవానీతం తేన దత్తం మహాత్మనా।
సమాశ్వసిహి భద్రం తే క్షీణదుःఖఫలా హ్యసి। 3

(ఇత్యుక్త్వా ప్రదదౌ తస్యై సీతాయై వానరోత్తమः)।
గృహీత్వా ప్రేక్షమాణా సా భర్తుः కరవిభూషణమ్।
భర్తారమివ సంప్రాప్తా జానకీ ముదితాఽభవత్। 4

మహాతేజశ్శాలియు, వాయుసుతుడును ఐన హనుమంతుడు సీతాదేవికి తనపై ఇంకను విశ్వాసము దృఢపడుటకై వినయముతో మఱల ఇట్లు పలికెను. (1)

"ఓ మహాభాగ్యశాలినీ! దేవీ! నేను వానరుడను, ప్రజ్ఞాశాలియైన శ్రీరామునిదూతను, శ్రీరామనామాంకితమైన ఈ ఉంగరమును చూడుము. (2)

నాపైనీకు విశ్వాసము కుదురుకొనుటకై మహాత్ముడైన శ్రీరాముడు దీనిని ఇయ్యగా నేను తీసికొని వచ్చితిని. ఊరడిల్లుము, దుःఖములన్నియు తొలగి, నీకు శుభములు కలుగును." (3)

ఆ కపివరుడు ఇట్లుపలికి, సీతాదేవికి ఆ అంగుళీయకమును సమర్పించెను. జానకీదేవి తన భర్త కరస్పర్శకు నోచుకొనిన ఆ అంగుళ్యాభరణమును గ్రహించి, దానిని పరికించిచూచుచు భర్తనుపొందిన దానివలె మహానందభరితురాలయ్యెను. (4)

చారు తద్వదనం తస్యాః తామ్రశుక్లాయతేక్షణమ్।
అశోభత విశాలాక్ష్యా రాహుముక్త ఇవోడురాట్। 5

తతస్సా హ్రీమతీ బాలా భర్తృసందేశహర్షితా।
పరితుష్టా ప్రియం కృత్వా ప్రశశంస మహాకపిమ్। 6

విక్రాంతస్త్వం సమర్థస్త్వం ప్రాజ్ఞస్త్వం వానరోత్తమ।
యేనేదం రాక్షసపదం త్వయైకేన ప్రధర్షితమ్। 7

శతయోజనవిస్తీర్ణః సాగరో మకరాలయః।
విక్రమశ్లాఘనీయేన క్రమతా గోష్పదీకృతః। 8

న హి త్వాం ప్రాకృతం మన్యే వానరం వానరర్షభ।
యస్య తే నాస్తి సంత్రాసో రావణాన్నాపి సంభ్రమః। 9

అర్హసే చ కపిశ్రేష్ఠ మయా సమభిభాషితుమ్।
యద్యపి ప్రేషితస్తేన రామేణ విదితాత్మనా। 10

ప్రేషయిష్యతి దుర్ధర్షో రామో న హ్యపరీక్షితమ్।
పరాక్రమమవిజ్ఞాయ మత్సకాశం విశేషతః। 11

దిష్ట్యా స కుశలీ రామో ధర్మాత్మా సత్యసంగరః।
లక్ష్మణశ్చ మహాతేజాః సుమిత్రానందవర్ధనః। 12

కుశలీ యది కాకుత్స్థః కిం న సాగరమేఖలామ్।
మహీం దహతి కోపేన యుగాంతాగ్నిరివోత్థితః। 13

అథవా శక్తిమంతౌ తౌ సురాణామపి నిగ్రహే।
మమైవ తు న దుఃఖానామ్ అస్తి మన్యే విపర్యయః। 14

కచ్చిన్న వ్యథితో రామః కచ్చిన్న పరితప్యతే।
ఉత్తరాణి చ కార్యాణి కురుతే పురుషోత్తమః। 15

కచ్చిన్న దీనస్సంభ్రాంతః కార్యేషు చ న ముహ్యతి।
కచ్చిత్ పురుషకార్యాణి కురుతే నృపతేస్సుతః। 16

ద్వివిధం త్రివిధోపాయమ్ ఉపాయమపి సేవతే।
విజిగీషుస్సహాయేషు కచ్చిత్ మిత్రేషు చ పరంతపః। 17

కనులపండువుగావించుచు వెలుగులతోనిండిన ఆమె ముఖము రాహువునుండి విముక్తుడైనచంద్రునివలె ఒక్కసారిగా ప్రసన్నమయ్యెను. (5)

నిర్మల హృదయయైన ఆ సీతాదేవి తనపతి సందేశప్రాప్తిచే సంతోషముతో పొంగిపోయినదై, సిగ్గుదొంతరలలో మునిగిపోయెను, ప్రియవచనములతో సమ్మానించుచు ఆమె ఆకపివరుని కొనియాడెను. (6)

"ఓ వానరోత్తమా! నిజముగా నీవు ఎంతయో పరాక్రమశాలివి, మిక్కిలి సమర్థుడవు, పరమప్రాజ్ఞుడవు, అందువలననే నీవు రాక్షసులకు ఆయువుపట్టైన ఈ లంకలో ఒంటరిగా ప్రవేశింపగల్గితివి. (7)

శతయోజనముల విస్తీర్ణముగలదై, భయంకర మకరములకు ఆలవాలమైన ఈ మహాసాగరమును గోష్పాదమంతగా భావించి '(ఒక పిల్లకాల్వనువలె) అవలీలగా లంఘించితివి' యథార్థముగా నీ పరాక్రమము ఎంతేని శ్లాఘనీయము. ఓ వానరశ్రేష్ఠా! రావణుడనిన నీకు భయముగాని, తత్తరపాటుగాని ఏమాత్రమూలేవు. కనుక నిజముగా నీవు సామాన్య వానరుడవుగావు. ఓ కపివరా! మహాత్ముడైన శ్రీరామచంద్రప్రభువు నిన్ను పంపెను. కనుక నాతో సంభాషించుటకు నీవు యోగ్యుడవు. సాటిలేని పరాక్రమముగల శ్రీరాముడు ఎవ్వరినైనను బాగుగా పరీక్షింపక, పరాక్రమమును తెలిసికొనక దూతగా ఎక్కడికిని పంపడు, విశేషించి నాయొద్దకు అసలే పంపడు. (8-11)

సత్యపరాక్రముడు, ధర్మాత్ముడు ఐన శ్రీరాముడును, సుమిత్రానందవర్ధనుడు, మహాతేజశ్శాలియైన లక్ష్మణుడును క్షేమముగానుండుట నా అదృష్టవశమే. (12)

శ్రీరాముడు క్రుద్ధుడైనచో పైకెగసిన ప్రళయాగ్ని జ్వాలలవలె సాగరమే హద్దుగాగల ఈ సమస్త భూమండలమును దహించి వేయగల సమర్థుడు. ఐనను అట్లెందుకు చేయుటలేదు? (13)

ఆ రామలక్ష్మణులు దేవతలను సైతము నిగ్రహింపగల సమర్థులే, కాని నాదుఃఖములకే అంతములేదని నేను భావింతును. (14)

శ్రీరాముడు వ్యధకు గుఱియగుటలేదు గదా? పరితపించుట లేదుగదా? ఆ పురుషోత్తముడు నన్నుపొందుటకై చేయవలసిన కార్యములకు సన్నద్ధుడగు చున్నాడా? (15)

రాజకుమారుడైన శ్రీరాముడు నిఃస్పృహకు, భ్రాంతికి లోనై అన్యమనస్కుడై, పనులలో పొరపడుటలేదుగదా! ఆయన ప్రయత్నశీలుడై కార్యములను ఆచరించు చున్నాడా? (16)

శత్రుభయంకరుడైన శ్రీరాముడు మిత్రుల విషయమున సౌహార్దముతో సామదాన - ఉపాయములను, శత్రువుల విషయమున జయేచ్ఛతో దాన, భేద, దండోపాయములను అవలంబించుచున్నాడా? (17)

కచ్చిన్మిత్రాణి లభతే మిత్రైశ్చాప్యభిగమ్యతే।
కచ్చిత్ కల్యాణమిత్రశ్చ మిత్రైశ్చాపి పురస్కృతః। 18

అతడు మిత్రులను సమకూర్చుకొనుచున్నాడా? మిత్రులు గూడ ప్రత్యుపకారముచేయుటకై ఆయనను చేరుచున్నారా? ఆయన మిత్రులందఱును మంచివారేనా? వారు ఆయనను గౌరవించువారేనా? (18)

కచ్చిదాశాస్తి దేవానాం ప్రసాదం పార్థివాత్మజః।
కచ్చిత్ పురుషకారం చ దైవం చ ప్రతిపద్యతే। 19

రాజకుమారుడైన శ్రీరాముడు దేవతల అనుగ్రహమునకై వారిని ప్రార్థించుచున్నాడా? తనవంతు (పురుష) ప్రయత్నమును చేయుచున్నాడా? దైవముయొక్క అనుకూల్యమును సంపాదించుచున్నాడా? (కార్యసిద్ధికి పురుషప్రయత్నము, దైవానుగ్రహము ఆవశ్యకములే.) ఓ వానరా? నాయెడబాటువలన ఆయనకు నాపై ప్రేమ తొలగిపోలేదు గదా? ఆయన నాకు ఈ ఆపదలనుండి విముక్తిని కల్గించును గదా? శ్రీరాముడు ఎల్లప్పుడును సుఖములలో తేలియాడిన వాడు, ఆయన కష్టమనుమాటనే యెఱుగడు, అట్టి ప్రభువు ఇప్పుడు అంతులేని దుఃఖములపాలై క్రుంగిపోవుట లేదుగదా! (19-21)

కచ్చిన్న విగతస్నేహః ప్రవాసాన్మయి రాఘవః।
కచ్చిన్మాం వ్యసనాదస్మాత్ మోక్షయిష్యతి వానర। 20

సుఖానాముచితో నిత్యమ్ అసుఖానామనౌచితః।
దుఃఖముత్తరమాసాద్య కచ్చిద్రామో న సీదతి। 21

కౌసల్యాయాస్తథా కచ్చిత్ సుమిత్రాయాస్తథైవ చ।
అభీక్ష్ణం శ్రూయతే కచ్చిత్ కుశలం భరతస్య చ। 22

కౌసల్యాసుమిత్రాభరతుల క్షేమసమాచారములు అప్పుడప్పుడు తెలియుచున్నవిగదా! (22)

మన్నిమిత్తేన మానార్హః కచ్చిచ్ఛోకేన రాఘవః।
కచ్చిన్నాన్యమనా రామః కచ్చిన్మాం తారయిష్యతి। 23

సర్వలోకపూజ్యుడైన శ్రీరాముడు నాకారణముగా పరితపించుటలేదుగదా! కార్యాంతరమగ్నుడై ప్రభువు నాకు విముక్తిని ప్రసాదించునా? (23)

కచ్చిదక్షౌహిణీం భీమాం భరతో భ్రాతృవత్సలః।
ధ్వజినీం మంత్రిభిర్గుప్తాం ప్రేషయిష్యతి మత్కృతే। 24

భరతుడు అన్నయైన శ్రీరామునియెడ అనన్యభక్తి పరిపూర్ణుడు. అతడు మంత్రులపర్యవేక్షణలో సురక్షితమై అజేయమైన అక్షౌహిణీసేనను, ఈ రాక్షసుల బారినుండి నన్ను కాపాడుటకై ఇచటికి పంపునా? (24)

వానరాధిపతిశ్శ్రీమాన్ సుగ్రీవః కచ్చిదేష్యతి।
మత్కృతే హరిభిర్వీరైః వృతో దంతనఖాయుధైః। 25

శ్రీమంతుడు, వానరాధిపతియైన సుగ్రీవుడు దంతములు, నఖములు ఆయుధములుగాగల వానరవీరులను వెంట నిడుకొని నా కొఱకై ఇటకు వచ్చునా? (25)

కచ్చిచ్చ లక్ష్మణశ్శూరః సుమిత్రానందవర్ధనః।
అస్త్రవిచ్ఛరజాలేన రాక్షసాన్ విధమిష్యతి। 26

సుమిత్రానందనుడును, అస్త్రవిద్యాలయందు ఆరితేఱిన వాడును, మహాశూరుడును ఐన లక్ష్మణ కుమారుడు తన శరపరంపరలతో ఈ రాక్షసహంతకులను చీల్చి చెండాడునుగదా! (26)

రౌద్రేణ కచ్చిదస్త్రేణ జ్వలతా నిహతం రణే।
ద్రక్ష్యామ్యల్పేన కాలేన రావణం ససుహృజ్జనమ్। 27

భయంకరముగా నిప్పులుగ్రక్కు(రాముని)శరజాలముతో బంధుమిత్ర పరివారసహితముగా రణరంగమున రావణుడు, నిహతుడగుటను అతిత్వరలో నేను చూడగలనా? (27)

కచ్చిన్న తద్దేమసమానవర్ణం
తప్తాననం పద్మసమానగంధి ।
మయా వినా శుష్యతి శోకదీనం
జలక్షయే పద్మమివాలపేన । 28

బంగారువన్నెతో పద్మపరిమళములతో ఆహ్లాదకరమైన ఆ శ్రీరాముని ఆననము నాయెడబాటు కారణముగా నీరు ఇంకిపోయిన పిమ్మట ఎండతీవ్రతకు కమలిపోయిన పద్మమువలె శోకదీనమై వాడిపోలేదుగదా! (28)

ధర్మాపదేశాత్ త్యజతశ్చ రాజ్యం
మాం చాప్యరణ్యం నయతః పదాతిమ్ ।
నాసీద్వ్యథా యస్య న భీర్న శోకః
కచ్చిత్ స ధైర్యం హృదయే కరోతి । 29

'సత్యవాక్యపరిపాలన' అను ధర్మమును పాటించుటకై శ్రీరాముడు రాజ్యమును సైతము త్యజించునప్పుడుగాని, తనతోపాటు నన్నును నడిపించుచు అడవులకుతీసికొని వచ్చునప్పుడుగాని, ఆయన వ్యథచెందలేదు, భయపడ లేదు, శోకమునకు గుఱికాలేదు. ఐతే నేను దూరమై నందున ఇప్పుడాయన ధైర్యము సడలలేదుగదా? (29)

న చాస్య మాతా న పితా న చాన్యః
స్నేహాద్విశిష్టోఽస్తి మయా సమో వా ।
తావత్ప్రహం దూత జిజీవిషేయం
యావత్ ప్రవృత్తిం శృణుయాం ప్రియస్య । 30

ఇతీవ దేవీ వచనం మహార్థం
తం వానరేంద్రం మధురార్థముక్త్వా ।
శ్రోతుం పునస్తస్య వచోఽభిరామం
రామార్థయుక్తం విరరామ రామా । 31

సీతాయా వచనం శ్రుత్వా మారుతిర్భీమవిక్రమః।
శిరస్యంజలిమాధాయ వాక్యముత్తరమబ్రవీత్। 32

న త్వామిహస్థాం జానీతే రామః కమలలోచనే।
తేన త్వాం నానయత్యాశు శచీమివ పురందరః। 33

శ్రుత్వైవ తు వచో మహ్యం క్షిప్రమేష్యతి రాఘవః।
చమూం ప్రకర్షన్ మహతీం హర్యృక్షగణసంకులామ్। 34

విష్టంభయిత్వా బాణౌఘైః అక్షోభ్యం వరుణాలయమ్।
కరిష్యతి పురీం లంకాం కాకుత్స్థః శాంతరాక్షసామ్। 35

తత్ర యద్యంతరా మృత్యుః యది దేవాస్సహాసురాః।
స్థాస్యంతి పథి రామస్య న తానపి వధిష్యతి। 36

తవాదర్శనజేనార్యే శోకేన పరిపూరితః।
న శర్మ లభతే రామః సింహార్దిత ఇవ ద్విపః। 37

మలయేన చ వింధ్యేన మేరుణా మందరేణ చ।
దర్దురేణ చ తే దేవి శపే మూలఫలేన చ। 38

యథా సునయనం వల్గు బింబోష్ఠం చారుకుండలమ్।
ముఖం ద్రక్ష్యసి రామస్య పూర్ణచంద్రమివోదితమ్। 39

క్షిప్రం ద్రక్ష్యసి వైదేహి రామం ప్రస్రవణే గిరౌ।
శతక్రతుమివాసీనం నాగరాజస్య మూర్ధని। 40

మా దంపతుల అన్యోన్యానురాగములు అనన్యములు. ఈ విషయమున ఆయనకు తల్లిదండ్రులు, బంధువులు, మఱియెవ్వరును నాతో సమానులుగాని, అధికులుగాని కారు. నాకు ప్రాణప్రియుడైన అట్టి శ్రీరాముని వృత్తాంతమును వినునంతవఱకే నేను జీవించి యుండగోరుదును." (30)

సీతాదేవి ఆ హనుమంతునితో ఈ విధముగా సహేతుకమైన మధురవచనములను పలికిన పిమ్మట, శ్రీరామునకు సంబంధించిన మనోహరవిషయములను మారుతినుండి మఱల వినగోరినదై మిన్నకుండెను. (31)

జానకీదేవి పలికిన మృదుమధుర వచనములను విని, మహాపరాక్రమశాలియైన మారుతి వినమ్రుడై, అంజలి ఘటించి, ఆమెతోఇట్లనుడువసాగెను. (32)

"ఓ కమలలోచనా! నీవు ఈ లంకలో ఉన్నసంగతి శ్రీరామునకు ఏమాత్రము తెలియదు. అందువలన ఇంద్రుడు శచీదేవిని తీసికొనివచ్చినట్లుగా రాముడు నిన్ను గొనిపోలేదు.[1] (33)

నా వచనములను విన్నంతనే రాఘవుడు శీఘ్రముగా వానరభల్లూక గణములతోగూడిన మహాసైన్యమును వెంటనిడుకొని రాగలడు. శ్రీరాముడు అక్షోభ్యమైన (క్షోభింపజేయుటకు అలవికాని) మహాసముద్రమును తన బాణపరంపరతో స్తంభింపజేసి, లంకానగరమునందలి రాక్షసులనందఱిని భస్మమొనర్చును. (34-35)

ఆ సమయమున సురాసురులెవ్వరైనను, కడకు యముడైనను తనమార్గమునకు అడ్డుదగిలినచో శ్రీరాముడు వారినిగూడ చంపివేయును. (36)

పూజ్యురాలా! నీవు కనబడకపోవుటచే శోకాకులుడైన శ్రీరాముడు సింహముచే పీడింపబడిన ఏనుగువలె మనశ్శాంతిని పొందుటలేదు. (37)

ఓ దేవీ! వైదేహీ! శ్రీరాముడు చక్కని నయనశోభలుగలవాడు, మిక్కిలిసుందరుడు, దొండపండువంటి ఎఱ్ఱనిపెదవులుగలవాడు, అందమైన కుండలములను ధరించెడివాడు. పూర్ణచంద్రునిబోలు ఆ రాముని ముఖమును నీవు అతిత్వరలోనే దర్శింపగలవు. ఇది ముమ్మాటికి నిజము. మలయపర్వతముమీద, మేరుగిరిపైన, వింధ్యాచలము మీద, మందరాద్రిపైన, దర్దురశైలముమీద, కడకు మాప్రాణములను నిల్పునట్టి ఫలమూలములపైన ఒట్టుపెట్టుకొని చెప్పుచున్నాను.(38-39)

ఓ వైదేహీ! ఐరావతముపై ఆసీనుడైయున్న ఇంద్రునివలె ప్రస్రవణపర్వతముపై విరాజిల్లుచున్న శ్రీరాముని అతిశీఘ్రముగా చూడగలవు. (40)

1. అనుహ్లాదుడనువాడు శచీదేవిని అపహరించుకొనిపోయెను. ఆమె ఎక్కడున్నదియు తెలియక ఇంద్రుడు ఆమెను శీఘ్రముగా తీసికొనిరాలేకపోయెను. కొంతకాలమునకు తెలిసిన వెంటనే అతడు ఆమెను 'అమరావతి'కి తీసికొనివచ్చెను.

న మాంసం రాఘవో భుంక్తే న చాఽపి మధు సేవతే।
వన్యం సువిహితం నిత్యం భక్తమశ్నాతి పంచమమ్। 41

నైవ దంశాన్ న మశకాన్ న కీటాన్ న సరీసృపాన్।
రాఘవోఽపనయేద్గాత్రాత్ త్వద్గతేనాంతరాత్మనా। 42

నిత్యం ధ్యానపరో రామో నిత్యం శోకపరాయణః।
నాన్యచ్చింతయతే కించిత్ పతు కామవశం గతః। 43

అనిద్రస్సతతం రామః సుప్తోఽపి చ నరోత్తమః।
సీతేతి మధురాం వాణీం వ్యాహరన్ ప్రతిబుధ్యతే। 44

దృష్ట్వా ఫలం వా పుష్పం వా యద్యాఽన్యత్ సుమనోహరమ్।
బహుశో హా ప్రియేత్యేవం శ్వసంస్త్వామభిభాషతే। 45

స దేవి నిత్యం పరితప్యమానః
త్వామేవ సీతేత్యభిభాషమాణః।
ధృతవ్రతో రాజసుతో మహాత్మా
తవైవ లాభాయ కృతప్రయత్నః। 46

సా రామసంకీర్తనవీతశోకా
రామస్య శోకేన సమానశోకా।
శరన్ముఖే సాంబుదశేషచంద్రా
నిశేవ వైదేహసుతా బభూవ। 47

రాఘవుడు ఎన్నడును, మద్యమాంసములను ముట్టడు, వనవాసులైన వానప్రస్థులకు విహితములైన సాత్వికములైన వన్యఫలములను, కందమూలములను ఐదు భాగములుగా జేసి, వాటిలో ఐదవభాగమును ప్రతిదినము శరీరధారణ నిమిత్తము తగినంతమాత్రమే భుజించును.[1] (41)

నీ మీదనే మనస్సును లగ్నమొనర్చి, తదన్యమును మఱచిన శ్రీరాముడు తనశరీరముపై వ్రాలెడి అడవి ఈగలను, దోమలను, తిరుగాడెడి పురుగులను, పాములనుసైతము ఏమాత్రము పట్టించుకొనడు. (42)

నరోత్తముడైన శ్రీరాముడు ఎల్లప్పుడును నీ ధ్యాసలోనే మునిగి, శోకాకులుడై యుండును, నిన్ను జేరుకోరికతో ఇక దేనిని గూర్చియు ఏ మాత్రము ఆలోచింపడు. (43)

శ్రీరాముడు నిద్రనే ఎఱుగడు, ఎప్పుడైనను ఒకకునుకు వచ్చినచో "సీతా! సీతా!" అను మధురవచనముల పలవరింతలతో ఉలికిపడి లేచును. (44)

ఏదైననొకఫలమునుగాని, పుష్పమునుగాని, మనోహరమైన మఱియొకవస్తువునుగాని చూచినప్పుడు "ప్రియా! ప్రియా! అని బహువిధముల పలుకుచు నిట్టూర్పులను విడుచుచుండును. (45)

ఓ దేవీ! మహాత్ముడైన ఆ రాజకుమారుడు సర్వదా "సీతా! సీతా!" అని పలవరించుచు నీ కొఱకై పరితపించుచున్నాడు. అతడు కఠిననియమములను పాటించుచు నిన్నుపొందుటకే ప్రయత్నించుచున్నాడు." (46)

శ్రీరాముని గుణ సంకీర్తన శ్రవణప్రభావమున వైదేహి శోకము తొలగిపోయెను. కాని శ్రీరాముడు శోకమగ్నుడైన విషయములనువిని ఆమెయు శోకమగ్నయయ్యెను. శరత్కాలప్రారంభమున మేఘములచే కప్పబడిన చంద్రుడు ప్రకాశింపడు, మేఘములు తొలగినంతనే పూర్ణచంద్రుడు ఆహ్లాదకరుడై ప్రకాశించునట్లు సీతాదేవి శ్రీరామునిగుణసంకీర్తన వినినంతనే ప్రసన్నమైన ముఖముతో శరత్కాలరాత్రివలె శోభిల్లుచుండెను. సీతాదేవిస్థితియు శరత్కాలరాత్రివలె ఒప్పుచుండెను.(47)

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే సుందరకాండే షట్త్రింశస్సర్గః (36)

వాల్మీకిమహర్షివిరచితమై ఆదికావ్యమైన శ్రీమద్రామాయణమునందలి సుందరకాండమునందు ఇది ముప్పదిఆఱవసర్గము.

-- * * * --

1) వానప్రస్థులు ఆహారపదార్థములను (కందమూలఫలములను) ఐదుభాగములుగా జేసి మొదటి నాలుగుభాగములను వరుసగా దేవతలకును, పితృదేవతలకును, అతిథులకును భూతగణములకును అర్పించి, మిగిలిన ఐదవభాగమును మాత్రము వారు స్వీకరించెడివారు. - గోవిందరాజీయ వ్యాఖ్య

37. ముప్పదిఏడవ సర్గము

శ్రీరామచంద్రుని శీఘ్రముగా తీసికొనిరమ్మని సీతాదేవి మారుతిని గోరుట, హనుమంతుడు తన వెంట రమ్మని జానకీదేవిని ప్రార్థించుట-ఆమె అందులకు నిరాకరించుట

సీతా తద్వచనం శ్రుత్వా పూర్ణచంద్రనిభాననా।
హనూమంతమువాచేదం ధర్మార్థసహితం వచః। 1

అమృతం విషసంసృష్టం త్వయా వానర భాషితమ్।
యచ్చ నాన్యమనా రామో యచ్చ శోకపరాయణః। 2

ఐశ్వర్యే వా నువిస్తీర్ణే వ్యసనే వా నుదారుణే।
రజ్జ్వేవ పురుషం బద్ధ్వా కృతాంతః పరికర్షతి। 3

విధిర్నానమసంహార్యః ప్రాణినాం ప్లవగోత్తమ।
సామిత్రిం మాం చ రామం చ వ్యసనైః పశ్య మోహితాన్। 4

శోకస్యాస్య కదా పారం రాఘవోఽధిగమిష్యతి।
ప్లవమానః పరిశ్రాంతో హతనౌస్సాగరే యథా। 5

రాక్షసానాం వధం కృత్వా సూదయిత్వా చ రావణమ్।
లంకామున్మూలితాం కృత్వా కదా ద్రక్ష్యతి మాం పతిః। 6

న వాచ్యస్సంత్వరస్వేతి యావదేవ న పూర్యతే।
అయం సంవత్సరః కాలః తావద్ధి మమ జీవితమ్। 7

వర్తతే దశమో మాసో ద్వౌ తు శేషౌ ప్లవంగమ।
రావణేన నృశంసేన సమయో యః కృతో మమ। 8

విభీషణేన చ భ్రాత్రా మమ నిర్యాతనం ప్రతి।
అమనీతః ప్రయత్నేన న చ తత్కురుతే మతిమ్। 9

మమ ప్రతిప్రదానం హి రావణస్య న రోచతే।
రావణం మార్గతే సంఖ్యే మృత్యుః కాలవశంగతమ్। 10

హనుమంతునిద్వారా శ్రీరామచంద్రుని కుశల సమాచారములను వినినంతనే సీతాదేవిముఖము నిండుచంద్రునిశోభలను వెదజల్లెను. ఆమె హనుమంతునితో ధర్మసమ్మతములై అర్థవంతములైన వచనములను ఇట్లు పలికెను. "ఓ వానరోత్తమా! 'శ్రీరాముడు తదేకధ్యాసతో ఎల్లప్పుడు నిన్నే స్మరించుచున్నాడు' అని నీవు నుడివిన వచనములు నాకు అమృతతుల్యములు. అవి ఆనందదాయకములు 'అతడు శోకమగ్నుడైయున్నాడు' అని నీవు తెల్పినమాటలు నాకు విషసదృశములు. ఇవి దుఃఖకారకములు (1-2)

అంతులేని ఐశ్వర్యమునందుగాని, దారుణమైన దుఃఖమునందు గాని త్రాడువలె బంధించి, దైవము పురుషుని లాగికొనిపోవును. (3)

ఓ వానరోత్తమా! విధివశమున ఆపదకులోనైన నన్ను, శ్రీరాముని, లక్ష్మణుని చూడుము. ప్రాణులకు విధి నిర్ణయము అనుల్లంఘనీయము సుమా![1] (4)

మహాసముద్రమునందు నౌక బ్రద్దలుకాగా ఈదుచు అలసిపోయినవానివలెనున్న శ్రీరాముడు ఈ శోకసముద్రము నుండి ఎప్పటికి బయటపడగలడు?. (5)

శ్రీరాముడు రాక్షసులనువధించి, రావణుని హతమార్చి, లంకానగరమును రూపుమాపి, నన్ను ఎప్పుడు చేరునోగదా? (6)

ఓ వానరోత్తమా! దుష్టుడైన రావణుడు నాకు ఒక సంవత్సరకాలము గడువు పెట్టియుండెను. అతడు విధించిన ఆ ఒకసంవత్సరకాలవ్యవధిలో పదియవనెల నడచుచున్నది. ఇక రెండుమాసములే మిగిలియున్నవి. ఆ గడువు ముగియువఱకే నేను జీవించియుందును. 'కావున త్వరపడుమ'ని శ్రీరామునితో విన్నవింపుము. (7-8)

"సీతాదేవిని శ్రీరామునకు తిరిగి అప్పగింపుము" అని అతని సోదరుడైన విభీషణుడు ఎంతగా బ్రతిమాలి చెప్పినను రావణుడు ఆతని మాటను ఏమాత్రమూ లక్ష్యపెట్టుటలేదు. శ్రీరామునకు నన్ను అప్పగించుట రావణునకు బొత్తిగా సమ్మతముగాదు. ఆయువుమూడిన రావణుని రణరంగమున కబళించుటకు మృత్యుదేవత ఎదురుచూచుచున్నది. (9-10)

1. వ్యసనము = కోరిక, క్రోధము, ఆపద. నేను బంగారులేడికై కోరికపడుట, నా కోరికను తీర్చుటకై శ్రీరాముడు మోహావశుడై లేడిని వెంబడించుట, నేను లక్ష్మణుని కోపగించుట ఈ ఆపదలకు మూలములు, ఈ వ్యసనముల ఫలితముగా విచక్షణను కోల్పోయితిమి. ఇదియంతయు విధినిర్ణయము.

జ్యేష్ఠా కన్యాఽనలా నామ విభీషణసుతా కపే।
తయా మమేదమాఖ్యాతం మాత్రా ప్రహితయా స్వయమ్। 11

అవింధ్యో నామ మేధావీ విద్వాన్ రాక్షసపుంగవః।
ధృతిమాన్ శీలవాన్ వృద్ధో రావణస్య సునమ్మతః। 12

రామాత్ క్షయమనుప్రాప్తం రక్షసాం ప్రత్యచోదయత్।
న చ తస్య స దుష్టాత్మా శృణోతి వచనం హితమ్। 13

ఆశంసేయం హరిశ్రేష్ఠ క్షిప్రం మాం ప్రాప్స్యతే పతిః।
అంతరాత్మా హి మే శుద్ధః తస్మింశ్చ బహవో గుణాః। 14

ఉత్సాహః పౌరుషం సత్త్వమ్ అనృశంస్యం కృతజ్ఞతా।
విక్రమశ్చ ప్రభావశ్చ సంతి వానర రాఘవే। 15

చతుర్దశసహస్రాణి రాక్షసానాం జఘాన యః।
జనస్థానే వినా భ్రాత్రా శత్రుః కస్తస్య నోద్విజేత్। 16

న స శక్యస్తులయితుం వ్యసనైః పురుషర్షభః।
అహం తస్య ప్రభావజ్ఞా శక్రస్యేవ పులోమజా। 17

శరజాలాంశుమాన్ శూరః కపే రామదివాకరః।
శత్రురక్షోమయం లోకమ్ ఉపశోషం నయిష్యతి। 18

ఇతి సంజల్పమానాం తాం రామార్థే శోకకర్శితామ్।
అశ్రుసంపూర్ణనయనామ్ ఉవాచ వచనం కపిః। 19

శ్రుత్వైవ తు వచో మహ్యం క్షిప్రమేష్యతి రాఘవః।
చమూం ప్రకర్షన్ మహతీం హర్యృక్షగణసంకులామ్। 20

అథవా మోచయిష్యామి త్వామద్యైవ వరాననే।
అస్మాద్దుఃఖాదుపారోహ మమ పృష్ఠమనిందితే। 21

త్వాం హి పృష్ఠగతాం కృత్వా సంతరిష్యామి సాగరమ్।
శక్తిరస్తి హి మే వోఢుం లంకామపి సరావణామ్। 22

అహం ప్రస్రవణస్థాయ రాఘవాయాద్య మైథిలి।
ప్రాపయిష్యామి శక్రాయ హవ్యం హుతమివానలః। 23

ద్రక్ష్యస్యద్యైవ వైదేహి రాఘవం సహలక్ష్మణమ్।
వ్యవసాయసమాయుక్తం విష్ణుం దైత్యవధే యథా। 24

ఓ కపివరా! 'అనల' అనునామె విభీషణుని పెద్దకూతురు. ఆమె తనతల్లి పంపగా ఇచటికివచ్చి, నాతో స్వయముగా ఇట్లు పలికెను. అవింధ్యుడు అను ఒక వృద్ధ రాక్షసుడు గలడు. అతడు మిక్కిలి తెలివిగలవాడు, విద్వాంసుడు, ధైర్యశాలి, ఉత్తమస్వభావము గలవాడు, రావణునికడ చొరవగలవాడు. అతడు 'రామునివలన రాక్షసులనాశము తథ్యము' అని రావణునితో నొక్కి చెప్పెను. కాని ఆ దుష్టరావణుడు అతని హితవచనములను పెడచెవిని బెట్టెను.". (11-13)

ఓ కపీశ్వరా! నా స్వామి త్వరలోనే నన్ను చేరగలడు. ఇది నా పరమనిశ్వాసము. నా అంతరాత్మ పవిత్రమైనది, శ్రీరామునిలో ఉత్సాహము, పౌరుషము, బలము, కరుణ, కృతజ్ఞత, పరాక్రమము, శక్తి మొదలగు పలుసద్గుణములు గలవు. (14-15)

శ్రీరాముడు సోదరునితోడు లేకుండగనే తానొక్కడే దండకారణ్యమునందు పదునాలుగువేలమంది రాక్షసులను హతమార్చెను. అట్టి మహావీరునకు ఏ శత్రువు భయపడడు? (16)

ఎట్టి క్లిష్టపరిస్థితులును ఆ మహాపురుషుని చలింప జేయజాలవు. దేవేంద్రునిశక్తి శచీదేవికి తెలిసినట్లు ఆయన ప్రభావము నాకు తెలియును. (17)

సూర్యుడు తనతీవ్రకిరణములచే నీటిని పూర్తిగా ఇంకింపజేసినట్లు, శూరుడైన శ్రీరాముడు, తన బాణపరంపరలచే శత్రురాక్షససమూహములను నుగ్గు నుగ్గు గావింపగలడు."(18)

శ్రీరామునియెడబాటుకారణముగా శోకముతో కృశించినదియు, కనులయందు అశ్రువులు నిండినదియు అగు సీతాదేవి ఈ విధముగా పలుకగా ఆమెతో హనుమంతుడు ఇట్లనెను. (19)

"శ్రీరాముడు నా మాటలను వినినంతనే భల్లూకవానర సమూహములతోగూడిన మహాసైన్యమును వెంటనిడుకొని, శీఘ్రముగా రాగలడు. (20)

లేనిచో, అమ్మా! నేడే నిన్ను ఈ దుఃఖములనుండి విముక్తురాలనుగా చేయగలను. ఓ పూజ్యురాలా! నా వీపును అధిరోహింపుము. నిన్ను నావీపుపై చేర్చుకొని, ఈ మహాసముద్రమును దాటగలను, రావణునితోగూడ ఈ లంకను పెకలించి తీసికొనిపోగలశక్తి నాకు గలదు.(21-22)

ఓ మైథిలీ! అగ్నిదేవుడు హవ్యమును ఇంద్రునకు అందజేసినట్లు, ప్రస్రవణగిరిపైనున్న శ్రీరామునకు నేడే నిన్ను అప్పగింతును. ఓ వైదేహీ! దైత్యసంహారమునకు సన్నద్ధుడైన విష్ణువువలె, లక్ష్మణునితోగూడియున్న శ్రీరాముడు రాక్షసులను వధించుటకై సిద్ధముగా ఉన్నాడు.

త్వద్దర్శనకృతోత్సాహమ్ ఆశ్రమస్థం మహాబలమ్।
పురందరమివాసీనం నాగరాజస్య మూర్ధని। 25

పృష్ఠమారోహ మే దేవి మా విక్లాంక్షస్వ శోభనే।
యోగమన్విచ్ఛ రామేణ శశాంకేనేవ రోహిణీ। 26

కథయంతీవ చంద్రేణ సూర్యేణ చ మహార్చిషా।
మత్పృష్ఠమధిరుహ్య త్వం తరాకాశమహార్ణవౌ। 27

న హి మే సంప్రయాతస్య త్వామితో నయతోఽంగనే।
అనుగంతుం గతిం శక్తాః సర్వే లంకానివాసినః। 28

యథైవాహమిహ ప్రాప్తః తథైవాహమసంశయః।
యాస్యామి పశ్య వైదేహి త్వాముద్యమ్య విహాయసమ్। 29

మైథిలీ తు హరిశ్రేష్ఠాత్ శ్రుత్వా వచనమద్భుతమ్।
హర్షవిస్మితసర్వాంగీ హనుమంతమథాబ్రవీత్। 30

హనుమన్ దూరమధ్వానం కథం మాం వోఢుమిచ్ఛసి।
తదేవ ఖలు తే మన్యే కపిత్వం హరియూథప। 31

కథం వాల్పశరీరస్త్వం మామితో నేతుమిచ్ఛసి।
నకాశం మానవేంద్రస్య భర్తుర్మే ప్లవగర్షభ। 32

సీతాయా వచనం శ్రుత్వా హనుమాన్ మారుతాత్మజః।
చింతయామాస లక్ష్మీవాన్ నవం పరిభవం కృతమ్। 33

న మే జానాతి పత్యం వా ప్రభావం వాఽసితేక్షణా।
తస్మాత్ పశ్యతు వైదేహి యద్రూపం మమ కామతః। 34

ఇతి సంచింత్య హనుమాన్ తదా ప్లవగసత్తమః।
దర్శయామాస వైదేహ్యాః స్వరూపమరిమర్దనః। 35

స తస్మాత్ పాదపాద్ధీమాన్ ఆప్లుత్య ప్లవగర్షభః।
తతో వర్ధితుమారేభే సీతాప్రత్యయకారణాత్। 36

మహా బలశాలియు, ఆశ్రమనివాసియు, నిన్ను చూచుటకై కుతూహలపడుచున్నవాడును. ఐన శ్రీరాముడు ఇంద్రుడు ఐరావతముమీపుసైనున్నట్లు ప్రస్రవణగిరిపై ఆసీనుడై యున్నాడు. అట్టి ప్రభువును నీవు నేడే చూడగలవు.(23-25)

ఓ మంగళదాయినీ! దేవీ! నా వీపును అధిరోహింపుము. కాదనవలదు. రోహిణి చంద్రునిజేరినట్లు శ్రీరాముని జేరుటకు నిశ్చయించుకొనుము. (26)

నీవు నానీపుపై ఆసీనవై, చంద్రునితోను, మహాతేజశ్శాలియైన సూర్యునితోను సంభాషించుచున్నట్లు ఆకాశమార్గమున పయనించుచు ఈ మహాసముద్రమును దాటుము. (27)

ఓ దేవీ! ఇక్కడినుండి ఆకాశమార్గమున నిన్ను తీసికొనిపోవునప్పుడు నావేగగతిని అనుసరించుటకు ఈ లంకానివాసులకెవ్వరికిని శక్యముగాదు. (28)

ఓ వైదేహీ! నేను ఇక్కడికి వచ్చిన విధముగనే, ఆకాశమార్గమున నిన్ను దీసికొని వెళ్లగలను సుమా! ఇందు సంశయము లేదు." (29)

సీతాదేవి కపివరుని అద్భుతవచనములను విని, ఆనందాశ్చర్యములతో పులకితగాత్రయై, హనుమంతునితో ఇట్లు పలికెను. (30)

"ఓ హనుమంతుడా! ఇంతదూరము నన్ను ఎట్లు మోసికొనివెళ్లగలవు? దీనినిబట్టి నీవానరలక్షణము ప్రకటితమగుచున్నది. (31)

ఓ కపివరా! నీ శరీరమేమో చిన్నది. నన్ను ఇచటినుండి మహాపురుషుడైన నాస్వామికడకు ఎట్లు తీసికొని పోగలవు?(32)

సర్వశక్తిసంపన్నుడును, వాయుసుతుడును ఐన హనుమంతుడు సీతాదేవి వచనములనువిని, తనకు అది ఒక అవమానముగా భావించెను. (33)

సీతాదేవి నా బలమునుగాని, ప్రభావమునుగాని ఎఱుగదు. అందువలన నాయిచ్ఛానుసారము ఆమెకు నా పర్వతాకారరూపమును ప్రకటింతును. (34)

వానరోత్తముడును, శత్రువులను పరిమార్చువాడును ఐన హనుమంతుడు ఇట్లాలోచించి, సీతాదేవికి తన బృహద్రూపమును జూపెను. (35)

ధీశాలియగు ఆ కపివరుడు ఆ చెట్టువేదికనుండి[1] ఒక్కగంతులో కొంతదూరమునకు చేరి, సీతాదేవికి నమ్మకము కల్గించుటకై శరీరమును పెంచసాగెను. (36)

1) 33వ సర్గలో మొదటి శ్లోకమునందు- అంజనేయస్వామి వృక్షముపైనుండి క్రిందికిదిగి, సీతాదేవి సమీపమునకు చేరినట్లు పేర్కొనబడినది. కావున ఇంతవఱకును, మారుతి వృక్షమూలముననే యున్నట్లు భావింపవలెను. ఇప్పుడు సీతాదేవికి తన బృహద్రూపమును జూపుటకై చెట్టుమూలమునుండి కొంతదూరమునకు జరిగినట్లు గ్రహింపవలెను.

మేరుమందరసంకాశో బభౌ దీప్తానలప్రభః।
అగ్రతో వ్యవలస్థే చ సీతాయా వానరోత్తమః। 37

హరిః పర్వతసంకాశః తామ్రవక్త్రో మహాబలః।
వజ్రదంష్ట్రనఖో భీమో వైదేహీమిదమబ్రవీత్। 38

సపర్వతవనోద్దేశాం సాట్టప్రాకారతోరణామ్।
లంకామిమాం సనాథాం వా నయితుం శక్తిరస్తి మే। 39

తదవస్థాప్యతాం బుద్ధిః అలం దేవి విశంకయా।
విశోకం కురు వైదేహి రాఘవం సహలక్ష్మణమ్। 40

తం దృష్ట్వాఽచలసంకాశమ్ ఉవాచ జనకాత్మజా।
పద్మపత్రవిశాలాక్షీ మారుతస్యారనం సుతమ్। 41

తవ సత్త్వం బలం చైవ విజానామి మహాకపే।
వాయోరివ గతిం చైవ తేజశ్చాగ్నేరివాద్భుతమ్। 42

ప్రాకృతోఽన్యః కథం చేమాం భూమిమాగంతుమర్హతి।
ఉదధేరప్రమేయస్య పారం వానరపుంగవ। 43

జానామి గమనే శక్తిం నయనే చాపి తే మమ।
అవశ్యం సంప్రధార్యాఽఽతు కార్యసిద్ధిర్మహాత్మనః। 44

అయుక్తం తు కపిశ్రేష్ఠ మమ గంతుం త్వయాఽనఘ।
వాయువేగసవేగస్య వేగో మాం మోహయేత్తవ। 45

అహమాకాశమాపన్నా హ్యపర్యుపరి సాగరమ్।
ప్రపతేయం హి తే పృష్ఠాత్ భయాద్వేగేన గచ్ఛతః। 46

పతితా సాగరే చాహం తిమినక్రఝషాకులే।
భవేయమాశు వివశా యాదసామన్నముత్తమమ్। 47

న చ శక్ష్యే త్వయా సార్ధం గంతుం శత్రువినాశన।
కళత్రవతి సందేహః త్వయ్యపి స్యాదసంశయః। 48

హ్రియమాణాం తు మాం దృష్ట్వా రాక్షసా భీమవిక్రమాః।
అనుగచ్ఛేయురాదిష్టా రావణేన దురాత్మనా। 49

హనుమంతుడు మేరు, మందరగిరులతో సమానముగాపెఱిగి, ప్రజ్వలించుచున్న అగ్నిజ్వాలలవలె వెలుగొందుచు సీతాదేవి సమ్ముఖమున నిలిచెను. (37)

పర్వతసదృశుడును, ఎఱ్ఱని ముఖముగలవాడును, మిక్కిలిబలశాలియు, వజ్రమువలె తీక్ష్ణములైనకోరలు, నఖములు, భయంకరమైన ఆకారముగలవాడై హనుమంతుడు సీతాదేవితో ఇట్లు పలికెను. (38)

"పర్వతములతో వనప్రదేశములతో ఒప్పుచున్నదియు, కోటబురుజులతో, ప్రాకారములతో, ముఖద్వారములతో విలసిల్లుచున్నదియు అగు ఈ లంకానగరమును రావణ సహితముగా తీసికొనిపోగలశక్తి నాకుగలదు. (39)

దేవీ! అందువలన సందేహమును వీడుము. మనస్సును కుదుటపఱచుకొనుము. నీవు నావీపును అధిరోహించి రామలక్ష్మణులకడకుచేరి, వారి శోకమును తొలగింపుము." (40)

పద్మపత్రములవలె విశాలములైన నేత్రములుగల ఆ జానకి, పర్వతసమానుడగు ఆ వాయుసుతునితో ఇట్లనెను. "ఓ వానరోత్తమా! నీ బలపరాక్రమములను, వాయువేగ గమనమును అగ్నిజ్వాలలవంటి నీ అద్భుతతేజస్సును నేను తెలిసికొంటిని. ఓ వానరపుంగవా! సామాన్య మానవుడెవ్వడైనను, ఊహకుఅందని సముద్రమునుదాటి ఈ ప్రదేశమునకు రాగలడా? (41-43)

నీగమనవేగమును, నన్ను తీసికొనివెళ్లగల నీశక్తిని నేనెఱుగుదును. మహాత్ములు తమకార్యసిద్ధికై ముందుగా బాగుగా ఆలోచించెదరు. నేను గూడ ముందువెనుకలు ఆలోచించి, ఒక నిర్ణయమునకు రావలసియున్నది. (44)

ఓ పుణ్యపురుషా! కపివరా! నేను నీతో ప్రయాణము చేయుట యుక్తముకాదు. నీ వాయువేగగమనము నాకు తత్తఱపాటును కలిగింపవచ్చును. (45)

సముద్రమునకు ఎంతోయెత్తున మిక్కిలివేగముతో ఆకాశమార్గమున వెళ్లుచున్న నీవీపుపైనుండి భయముతో నేను క్రింద పడిపోవచ్చును. సముద్రము తిమింగిలములతో, మొసళ్లతో పెద్దపెద్ద చేపలతో నిండియుండును. నేను పట్టుదప్పి అందు పడిపోయినచో వెంటనే ఆ జలజంతువులు నన్ను భక్షించును. (46-47)

ఓ అరిసూదన! నీతో ప్రయాణముచేయుటకు నాకు ధైర్యముచాలదు. ఏలనన నన్ను రక్షించు ప్రయత్నమున నీ భద్రతకును ముప్పువాటిల్లవచ్చును. (48)

నీవు నన్నుతీసికొనిపోవుచుండగా జూచి, భయంకరులైన రాక్షసయోధులు దురాత్ముడైన రావణుని ఆదేశముతో మనలను వెంటాడుదురు. (49)

తైస్త్వం పరివృతః శూరైః శూలముద్గరపాణిభిః।
భవేస్త్వం సంశయం ప్రాప్తే మయా వీర కళత్రవాన్। 50

సాయుధా బహవో హ్యేమ్ని రాక్షసాస్త్వం నిరాయుధః।
కథం శక్ష్యసి సంయాతుం మాం చైవ పరిరక్షితుమ్। 51

యుధ్యమానస్య రక్షోభిః తవ తైః క్రూరకర్మభిః।
ప్రపతేయం హి తే పృష్ఠాత్ భయార్తా కపిసత్తమ। 52

అథ రక్షాంసి భీమాని మహాంతి బలవంతి చ।
కథంచిత్ సాంపరాయే త్వాం జయేయుః కపిసత్తమ। 53

అథవా యుధ్యమానస్య పతేయం విముఖస్య తే।
పతితాం చ గృహీత్వా మాం నయేయుః పాపరాక్షసాః। 54

మాం వా హరేయుఃత్వద్దస్తాత్ విశేయురథాపి వా।
అవ్యవస్థా హి దృశ్యేతే యుద్ధే జయపరాజయౌ। 55

అహం వాపి విపద్యేయం రక్షోభిరభితర్జితా।
త్వత్ప్రయత్నో హరిశ్రేష్ఠ భవేన్నిష్ఫల ఏవ తు। 56

కామం త్వమసి పర్యాప్తో నిహంతుం సర్వరాక్షసాన్।
రాఘవస్య యశో హీయేత్ త్వయా శస్తైస్తు రాక్షసైః। 57

అథవాఽఽదాయ రక్షాంసి న్యసేయుః సంప్రతే హి మామ్।
యత్ర తే నాభిజానీయుః హరయో నాపి రాఘవౌ। 58

ఆరంభస్తు మదర్థోఽయం తవ నిరర్థకః।
త్వయా హి సహ రామస్య మహానాగమనే గుణః। 59

మయి జీవితమాయత్తం రాఘవస్య మహాత్మనః।
భ్రాతౄణాం చ మహాబాహో తవ రాజకులస్య చ। 60

తౌ నిరాశౌ మదర్థం తు శోకసంతాపకర్శితౌ।
సహ సర్వర్క్షహరిభిః త్యక్ష్యతః ప్రాణసంగ్రహమ్। 61

ఓ వీరుడా! శూలములను, ఇనుపగుదియలను చేతబట్టిన రాక్షసవీరులు నిన్ను చుట్టుముట్టెదరు. అప్పుడు నన్ను రక్షించుచున్న నీ పరిస్థితియు ప్రమాదములోబడును. నీవేమో ఒంటరివాడవు, నిరాయుధుడవు, రాక్షసులేమో పెక్కుమంది, పైగా ఆయుధములుగలవారు. అట్టి స్థితిలో ఆకాశమున నీవు ముందుకు ఎట్లు ప్రయాణింపగలవు? నన్ను ఎట్లు రక్షింపగలవు? (50-51)

ఓ కపివరా! క్రూరకర్మలను చేయునట్టి ఆ రాక్షసులతో నీవు యుద్ధము చేయునప్పుడు నేను భయకంపితనై నీ వీపునుండి జాఱిపడిపోవచ్చును. (52)

ఓ వానరోత్తమా! రాక్షసులు మిక్కిలి భయంకరులు, స్థూలకాయులు, బలవంతులు వారు ఏదేని ఒకరీతిగా నిన్ను యుద్ధమున జయింపగలరు. (53)

లేక- నీవు వారితో యుద్ధముచేయుచు నా విషయమున ఏమరుపాటుతో ఉన్నచో నేను పడిపోగలను. అప్పుడు పాపులైన రాక్షసులు పడిపోయిన నన్ను తీసికొని పోవుదురు. లేదా! నీ చేతినుండి నన్ను వారు హరించుకొని పోవుదురు. లేక, చంపివేయుదురు. 'యుద్ధమునందు జయాపజయములు అస్థిరములు' అని అందఱెఱిగినదే గదా! (54-55)

ఓ వానరోత్తమా! రాక్షసులచేత భయపెట్టబడినదానన్నై నేను ఆపదలపాలునూగావచ్చును. అప్పుడు నీ కృషియంతయు వృథాయే యగును. (56)

రాక్షసులనందఱిని చంపివేయుటకు నీవు మిక్కిలి సమర్థుడవే కావచ్చును. రాక్షసయోధులనందఱిని నీవే చంపి, నన్ను దీసికొనిపోయినచో శ్రీరామునికీర్తికి భంగమువాటిల్లును. (57)

లేదా, రాక్షసులు నన్ను దీసికొనిపోయి, ఆవానరులు గాని రామలక్ష్మణులుగాని తెలిసికొనలేనంత రహస్య ప్రదేశమున దాచియుంచగలరు. (58)

అందువలన నన్ను దీసికొనిపోవుటకై నీవు సంకల్పించిన ప్రయత్నమంతయును వ్యర్థమేయగును. కావున ఇక్కడికి శ్రీరాముడు నీతోగలిసివచ్చుటయే మంచిది. (59)

ఓ మహావీరుడా! మహాత్ముడైన శ్రీరాముడు, ఆయన సోదరులు, నీవు, నీరాజైనసుగ్రీవుడు ఆయన పరివారము వీరియందఱి జీవితములు నాపైననే ఆధారపడియున్నవి గదా! (60)

ఆ రామలక్ష్మణులు ఇరువురును నిరాశపడి, శోకసంతాపములచే కృశించినవారై, వల్లూకవానరులతో గూడ ప్రాణములను విడుతురు. (61)

భర్తుర్భక్తిం పురస్కృత్య రామాదన్యస్య వానర।
నాహం స్పృష్టుం స్వతో గాత్రమ్ ఇచ్ఛేయం వానరోత్తమ। 62

యదహం గాత్రసంస్పర్శం రావణస్య బలార్దితా।
అనీశా కిం కరిష్యామి వినాథా వివశా సతీ। 63

యది రామో దశగ్రీవమ్ ఇహ హత్వా సబాంధవమ్।
మామితో గృహ్య గచ్ఛేత తత్తస్య సదృశం భవేత్। 64

శ్రుతా హి దృష్టాశ్చ మయా పరాక్రమా
మహాత్మనస్తస్య రణావమర్దినః ।
న దేవగన్ధర్వభుజంగరాక్షసా
భవంతి రామేణ సమా హి సంయుగే । 65

సమీక్ష్య తం సంయతి చిత్రకార్ముకం
మహాబలం వాసవతుల్యవిక్రమమ్ ।
సలక్ష్మణం కో విషహేత రాఘవం
హుతాశనం దీప్తమివానిలేరితమ్ । 66

సలక్ష్మణం రాఘవమాజిమర్దనం
దిశాగజం మత్తమివ వ్యవస్థితమ్ ।
సహేత కో వానరముఖ్య సంయుగే
యుగాంతసూర్యప్రతిమం శరార్చిషమ్ । 67

న మే హరిశ్రేష్ఠ సలక్ష్మణం పతిం
సయూథపం క్షిప్రమిహోపపాదయ ।
చిరాయ రామం ప్రతి శోకకర్శితాం
కురుష్వ మాం వానరముఖ్య హర్షితామ్ । 68

ఓ వానరపుంగవా! నా పాతివ్రత్య ధర్మమునను సరించి, శ్రీరామునిదప్ప, మఱియొక పురుషునిశరీరమును నా బొందిలో ప్రాణము ఉండునంత వరకు తాకను. (62)

రావణుడు బలవంతముగా నన్ను అపహరించుకొని వచ్చునప్పుడు నాకు వాని శరీరస్పర్శ కలిగినది. ఏలనన స్వయముగా ఎదుర్కొనగలశక్తి లేనిదానను, పరాధీనురాలను, పైగా నన్ను రక్షించునాథుడు అచట లేకుండెను. నేను ఏమి చేయగలను? (63)

శ్రీరాముడు దశకంఠుని సపరివారముగా పరిమార్చి, నన్ను ఇచటినుండి తీసికొనిపోవుటయే ఆ మహావీరుని స్థాయికి తగినపని. (64)

రణరంగమున శత్రుసమూహములను నుగ్గునుగ్గు గావించు ఆ మహాత్ముని పరాక్రమవైభవములను వినుటయేగాక నేను స్వయముగా చూచితిని, దేవతలలో, గంధర్వులలో, నాగులలో, రాక్షసులలో ఎవ్వరును శ్రీరామునకు సమరభూమియందు సాటికాగలవారులేరు. (65)

శ్రీరాముడు అద్భుతమైన ధనుస్సుగలవాడు, మహాబలశాలి, పరాక్రమమున దేవేంద్రుని మించినవాడు. వాయువుతోడై మహాజ్వాలలతో మీదికెగయుఅగ్నివలె, లక్ష్మణుడుతోడై, తేజరిల్లుచుండెడి ఆ మహావీరుని జూచి సంగ్రామరంగమున ఎదురుగా నిలబడగలవాడెవ్వడు?"(66)

ఓ వానరోత్తమా! యుద్ధమున శత్రువులను మర్దించు శ్రీరాముడు లక్ష్మణసహితుడై బాణములనెడి కిరణములను విరజిమ్ముచు, ప్రళయకాలసూర్యునివలె తేజరిల్లుచు, కదనరంగమున మదించిన దిగ్గజమువలె నిలిచియున్నప్పుడు ఆ వీరునిఎదుర్కొనగల యోధుడెవ్వడు? (67)

కావున ఓ కపివరా! లక్ష్మణునితో, వానరసమూహములతో గూడియున్న నాస్వామిని వెంటనే ఇచటకు తీసికొనిరమ్ము. చాలకాలమునుండి రామవిరహశోకముతో కృశించియున్నదానను. శ్రీరాముని తోడ్కొనివచ్చి నాకు ఆనందమును గూర్చుము.(68)

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే సుందరకాండే సప్తత్రింశస్సర్గః (37)

వాల్మీకిమహర్షివిరచితమై ఆదికావ్యమైన శ్రీమద్రామాయణమునందలి సుందరకాండమునందు ఇది ముప్పదిఏడవసర్గము.

-- * * * --

38. ముప్పదిఎనిమిదవసర్గము

అభిజ్ఞానార్థము సీతాదేవిచే కాకాసుర వృత్తాంత కథనము, చూడామణీ ప్రదానము, శ్రీరాముని శీఘ్రముగా దీసికొని రమ్మని కోరుట

తతస్స కపిశార్దూలః తేన వాక్యేన హర్షితః।
సీతామువాచ తచ్ఛ్రుత్వా వాక్యం వాక్యవిశారదః। 1

అంతట హనుమంతుడు యుక్తియుక్తములైన సీతాదేవి వచనములనువిని పొంగిపోయెను. అనంతరము మాటనేర్పరియైన అతడు ఆమెతో ఇట్లు పలికెను. (1)

యుక్తరూపం త్వయా దేవి భాషితం శుభదర్శనే।
సదృశం స్త్రీస్వభావస్య సాధ్వీనాం వినయస్య చ। 2

స్త్రీత్వం న తు సమర్థం హి సాగరం వ్యతివర్తితుమ్।
మామధిష్ఠాయ విస్తీర్ణం శతయోజననాయతమ్। 3

ద్వితీయం కారణం యచ్చ బ్రవీషి వినయాన్వితే।
రామాదన్యస్య నార్హామి సంస్పర్శమితి జానకి। 4

ఏతత్ తే దేవి సదృశం పత్న్యాస్తస్య మహాత్మనః।
కా హ్యన్యా త్వామ్ ఋతే దేవి బ్రూయాద్వచనమీదృశమ్। 5

శ్రోష్యతే చైవ కాకుత్స్థః సర్వం నిరవశేషతః।
చేష్టితం యత్త్వయా దేవి భాషితం మమ చాగ్రతః। 6

కారణైర్బహుభిర్దేవి రామప్రియచికీర్షయా।
స్నేహప్రణున్నమనసా మయైతత్ సముదీరితమ్। 7

లంకాయా దుష్ప్రవేశత్వాత్ దుస్తరత్వాన్మహోదధేః।
సామర్థ్యాదాత్మనశ్చైవ మయైతత్ సముదీరితమ్। 8

ఇచ్ఛామి త్వాం సమానేతుమ్ అద్యైవ రఘుబంధునా।
గురుస్నేహేన భక్త్యా చ నాన్యథైతదుదాహృతమ్। 9

యది నోత్సహసే యాతుం మయా సార్ధమనిందితే।
అభిజ్ఞానం ప్రయచ్ఛ త్వం జానీయాద్రాఘవో హి యత్। 10

ఏవముక్తా హనుమతా సీతా సురసుతోపమా।
ఉవాచ వచనం మందం బాష్పప్రగ్రథితాక్షరమ్। 11

ఇదం శ్రేష్ఠమభిజ్ఞానం బ్రూయాస్ త్వం తు మమ ప్రియమ్।
శైలస్య చిత్రకూటస్య పాదే పూర్వోత్తరే పురా। 12

తాపసాశ్రమవాసిన్యాః ప్రాజ్యమూలఫలోదకే।
తస్మిన్ సిద్ధాశ్రమే దేశే మందాకిన్యా హ్యదూరతః। 13

"అమ్మా! మంగళస్వరూపిణీ! నీ వచనములు సహేతుకములు, మిక్కిలి యుక్తియుక్తములు. అవి స్త్రీ స్వభావమునకును, పతివ్రతలనమ్రతకును తగియున్నవి. (2)

నా పీపుపై అధిష్ఠించి, విశాలమై నూఱుయోజనముల పొడవుగల మహాసాగరమును దాటుట స్త్రీసహజమైన భయస్వభావమునకు అనువుకానిది. (3)

అమ్మా! ఓ వినయశీలా! 'నా భర్తయైన శ్రీరామునితప్ప అన్యపురుషుని తాకను' అని నీవు పేర్కొనిన రెండవ కారణము ఆ మహాపురుషునియొక్క పత్నివగు నీకే తగును. ఓ దేవీ! నీవుతప్ప ఇట్టివచనమును ఏ స్త్రీ పలుకగలదు? ఓ దేవీ! ఇచటి నీ ప్రతిచర్యను, నాతో నీవు పలికిన ప్రతి వచనమును, శ్రీరామునకు నేను పూసగ్రుచ్చినట్లు[1] పూర్తిగా వివరింతును. (4-6)

ఓ తల్లీ! నీకును శ్రీరామునకును ప్రియమును చేకూర్పవలెననుకోరికతోడను, ఆ స్వామిపైగల స్నేహాతిరేకమున మనస్సునకు లోచకపోవుటవలనను, ఇంకను పెక్కుకారణముల చేతను నీతో ఇట్లు (నిన్ను నా పీపుపై మోసికొనిపోయి శ్రీరామునియొద్దకు చేర్చెదనని) చెప్పియుంటిని. (7)

లంకాప్రవేశము అసాధ్యమగుటవలనను, మహా సముద్రము దాటశక్యముగానిది యగుటచేతను, నాకు నిన్ను తీసికొనివెళ్లగల సామర్థ్యము ఉండుటవలనను నేనిట్లు పలికితిని. (8)

తల్లీ! శ్రీరామునిపైగల విశేషమైన భక్తిప్రపత్తులచేత, నేడే శ్రీరామునికడకు నిన్ను చేర్చవలెనను కోరికతోడను ఇట్లు నుడివితిని. మఱియొక కారణమేదియు లేదు. (9)

ఓ పూజ్యురాలా! నా వెంట వచ్చుటకు నీకు సమ్మతము కానిచో శ్రీరాముడు గుర్తింపగల ఏదైన నొక 'ఆనవాలు'ను దయతో ప్రసాదింపుము." (10)

దివ్యకాంతవంటి సీతాదేవి హనుమంతునివచనములను విన్న పిమ్మట కన్నీరుపెట్టుచు తడబడుచు తిన్నగా (రాకాసిమూకలకు వినబడకుండ) ఇట్లు పలికెను. (11)

నా స్వామికి గుర్తుగా శ్రేష్ఠమైన ఈకథను తెలుపుము. "చిత్రకూటపర్వతమునకు ఈశాన్యభాగమున ఒక ఉపపర్వతము గలదు. అచ్చట ఫలమూలములు, ఉదకములు, సమృద్ధిగాగలవు. ఆ ప్రదేశమున మందాకినీ నదీసమీపమున ఒక సిద్ధాశ్రమము ఉన్నది. అందు పూర్వము నేను నీతో తాపసాశ్రమవాసినిగా ఉన్నప్పుడు ఈ కథ జరిగినది. (12-13)

---

1) రావణుడు నిన్ను భయపెట్టుట, నీవు రావణుని తృణీకరించుట, రాక్షసస్త్రీలు నిన్ను బెదిరించుట, విరహ తాపమునకు తట్టుకొనలేక నీవు ప్రాణత్యాగమునకు సిద్ధపడుట, నిరంతరము శ్రీరామునే ధ్యానించుచుండుట, నీ పాతివ్రత్యధర్మాచరణము, శ్రీరామునకు నీసందేశము మున్నగు విషయములను యథాతథముగ శ్రీరామునకు తెలుపుదును. ఈవిషయములను అన్నింటిని వృక్షముపైనున్న నేను గమనించియే యుంటిని.

తస్యోపవనషండేషు నానాపుష్పసుగంధిషు।
విహృత్య సలిలక్లిన్నా తవాంకే సముపావిశమ్। 14

ఆ సిద్ధాశ్రమసమీపమున నానాపుష్పపరిమళములతో నిండిన పెక్కుఉపవనములు విలసిల్లుచున్నవి. ఆ ఉపవనములయందు విహరించి, అలసి, స్వేదజలములతో తడిసి, నేను నీ యొడిలో కూర్చొనియుంటిని. (14)

తతో మాంససమాయుక్తో వాయసః పర్యతుండయత్।
తమహం లోష్టముద్యమ్య వారయామి స్మ వాయసమ్। 15

ఇంతలో ఒకకాకి వచ్చి, మాంసమునకు ఆశపడి, నా స్తనములమధ్య తన ముక్కుతో పొడిచెను. నేనా వాయసమును ఒక మట్టిపెడ్డతో వారించితిని. (15)

దారయన్ స చ మాం కాకః తత్రైవ పరిలీయతే।
న చావ్యపారమన్మాంసాత్ భక్షార్థీ బలిభోజనః। 16

ఆ కాకి నన్ను పదేపదే బాధించుచు, నామండి తప్పించుకొనుచు అచటనే తిరుగుచుండెను. ఆహారకాంక్షగల ఆ కాకి మాంసముకొఱకైన తనప్రయత్నమును విరమించుకొనలేదు. (16)

ఉత్కర్షంత్యాం చ రశనాం క్రుద్ధాయాం మయి పక్షిణి।
ప్రస్యమానే చ వసనే తతో దృష్ట్వా త్వయా హ్యహమ్। 17

నేను కోపముతో ఆ వాయసమును అదలించుచు, సడలిన ఒడ్డాణమును సరిచేసికొనుచు, జాటిపోవుచున్న వస్త్రమును సర్దుకొనుచుంటిని అప్పుడు నీవు నన్ను చూచితివి. (17)

త్వయాపహసితా చాహం క్రుద్ధా సంలజ్జితా తదా।
భక్షగృధ్నేన కాకేన దారితా త్వాముపాగతా। 18

వాయసముపై క్రుద్ధురాలనైయున్న నన్ను నీవు పరిహసింపగా నేను సిగ్గుపడితిని. ఆహారముపైగల ఆశతో వాయసము నన్ను చీరగా నేను నీ కడకు వచ్చితిని. (18)

ఆసీనస్య చ తే శ్రాన్తా పునరుత్సంగమావిశమ్।
క్రుధ్యన్తీ చ ప్రహృష్టేన త్వయాహం పరిసాన్త్వితా। 19

అలసియున్న నేను, కూర్చొనియున్న నీయొడిలో జేరితిని. కోపముతోనున్న నన్ను నీవు నవ్వుచు ఓదార్చితివి. (19)

బాష్పపూర్ణముఖీ మందం చక్షుషీ పరిమార్జతీ।
లక్షితాహం త్వయా నాథ వాయసేన ప్రకోపితా। 20

వాయసబాధకారణముగా కుపితనైన నాకన్నులలో నీరునిండెను. మెల్లగా ఆ అశ్రువులను తుడుచుకొనుచున్న నన్ను నీవు చూచితివి." (20)

పరిశ్రమాత్ ప్రసుప్తా చ రాఘవాంకేఽప్యహంచిరమ్।
పర్యాయేణ ప్రసుప్తశ్చ మమాంకే భరతాగ్రజః। 21

నేను మిక్కిలి అలసటచెందియుండుటవలన శ్రీరాముని యొడిలో చాలాసేపు నిద్రించితిని. నేను మేల్కొనిన పిమ్మట శ్రీరాముడు నాయొడిలో నిద్రించెను. (21)

న తత్ర పునరేవాథ వాయసస్సముపాగమత్।
తతస్సుప్తప్రబుద్ధాం మాం రామస్యాంకాత్ సముత్థితామ్।
వాయసస్సహసాగమ్య విదదార స్తనాంతరే। 22

అటుపిమ్మట కొంతసేపటికి ఆ వాయసము మఱల అచటికి వచ్చెను. శ్రీరామునిఒడిలో నిద్రించి, మేల్కొని లేచిన నన్ను ఆ కాకివేగముగా సమీపించి, నా స్తనములమధ్య చీరెను. (22)

పునఃపునరథోత్పత్య విదదార స మాం భృశమ్।
తతస్సముక్షితో రామో ముక్తైశ్శోణితబిందుభిః। 23

అది మాటిమాటికి ఎగిరి యెగిరి నన్ను మిక్కిలి బాధించెను. అంతట శ్రీరాముడు నా వక్షఃస్థలమునుండి స్రవించుచున్న రక్తబిందువులతో తడిసెను. (23)

వాయసేన తతస్తేన బలవత్ క్లిశ్యమానయా।
స మయా బోధితశ్శ్రీమాన్ సుఖసుప్తః పరంతపః। 24

అప్పుడు ఆ వాయసముచేత ఎంతయు బాధింపబడుచున్న నేను సకలైశ్వర్యసంపన్నుడు, అరిసూదనుడైన శ్రీరాముని గాఢనిద్రనుండి మేల్కొల్పితిని. (24)

స మాం దృష్ట్వా మహాబాహుః వితున్నాం స్తనయోస్తదా।
ఆశీవిష ఇవ క్రుద్ధః శ్వసన్ వాక్యమభాషత। 25

మహాబాహువులుగలవాడైన ఆ రాముడు అప్పుడు ఆ కాకముచే స్తనములమధ్య పీడింపబడుచున్న నన్ను జూచి, రెచ్చిపోయి బుసలుకొట్టుచున్న త్రాచుపామువలె క్రుద్ధుడై, నిట్టూర్పులు విడుచుచు ఇట్లుపలికెను. (25)

కేన తే నాగనాసోరు విక్షతం వై స్తనాంతరమ్।
కః క్రీడతి సరోషేణ పంచవక్త్రేణ భోగినా। 26

విక్షమాణస్తతస్తం వై వాయసం సముదైక్షత।
నఖై స్పరుధిరై స్తీక్ష్ణైః మామేవాభిముఖం స్థితమ్। 27

పుత్రః కిల స శక్రస్య వాయసః పతతాం వరః।
ధరాంతరగతశ్శీఘ్రం పవనస్య గతౌ సమః। 28

తతస్తస్మిన్ మహాబాహుః కోపసంవర్తితేక్షణః।
వాయసే కృతవాన్ క్రూరాం మతిం మతిమతాం వరః। 29

స దర్భం సంస్తరాద్గృహ్య బ్రాహ్మేణాస్త్రేణ యోజయత్।
స దీప్త ఇవ కాలాగ్నిః జజ్వాలాభిముఖో ద్విజమ్। 30

స తం ప్రదీప్తం చిక్షేప దర్భం తం వాయసం ప్రతి।
తత స్తం వాయసం దర్భః సోఽంబరేఽనుజగామ హ। 31

అనుసృష్టస్తదా కాకో జగామ వివిధాం గతిమ్।
త్రాణకామ ఇమం లోకం సర్వం వై విచచార హ। 32

స పిత్రా చ పరిత్యక్తః సురైశ్చ సమహర్షిభిః।
త్రీన్ లోకాన్ సంపరిక్రమ్య తమేవ శరణం గతః। 33

న శర్మ లబ్ధ్వా లోకేషు తమేవ శరణం గతః।
స తం నిపతితం భూమౌ శరణ్యశ్శరణాగతమ్।
వధార్హమపి కాకుత్స్థః కృపయా పర్యపాలయత్। 34

పరిద్యూనం విషణ్ణం చ స తమాయాంతమబ్రవీత్।
మోఘం కర్తుం న శక్యం తు బ్రాహ్మమస్త్రం తదుచ్యతామ్।
హినస్తు దక్షిణాక్షి త్వచ్ఛర ఇత్యథ సోఽబ్రవీత్। 35

తతస్తస్యాక్షి కాకస్య హినస్తి స్మ స దక్షిణమ్।
దత్వా స దక్షిణం నేత్రం ప్రాణేభ్యః పరిరక్షితః।
(తదాప్రభృతికాకానామ్ ఏకమక్షీతి విశ్రుతమ్)। 36

ఓ సుందరీ! సీతా! నీస్తనమధ్యభాగమున గాయపఱిచిన వాడెవడు. కోపముతోనున్న విస్తృతమైన పడగగల భయంకరమైన మహాసర్పముతో ఆడుకొనుచున్న వాడెవడు? (26)

శ్రీరాముడు అటునిటు పరికించుచు రక్తసిక్తములైన వాడిగోళ్లతో నాకెదురుగా నిలిచియున్న ఆ కాకిని జూచెను.(27)

ఆ వాయసము ఇంద్రునికుమారుడట! అతడు పక్షులలోశ్రేష్ఠుడట. శీఘ్రగమనమున వాయుతుల్యుడట. అతడు (శ్రీరామునిజూచి) తనరక్షణకై మఱియొక ప్రదేశమునకు వెళ్ళెను. (28)

పిమ్మట, మహాబుద్ధిశాలియు, గొప్పబాహువులుగల శ్రీరాముడు కోపముతో కన్నులు ఎఱ్ఱజేసినవాడై, వాయసమును గట్టిగా శిక్షించుటకై నిర్ణయమును తీసికొనెను. (29)

అతడు తన ఆస్తరణమునుండి దర్భను దీసికొని, దానిని బ్రహ్మాస్త్రముగా అభిమంత్రించెను. ఆ అస్త్రము మండుచున్న ప్రళయకాలాగ్నివలె ఆ పక్షియెదుట మంటలను ఎగజిమ్మెను. (30)

పిమ్మట రాముడు ఆ జ్వలించుచున్న దర్భను (బ్రహ్మాస్త్రమును) ఆ వాయసముపై ప్రయోగించెను. అప్పుడు భలే! ఆ ఋషికాస్త్రము (బ్రహ్మాస్త్రము) ఆకాశమున పాటిసోవుచున్న ఆ పక్షిని వెంటాడెను. (31)

అట్లు ఆ అస్త్రము వెంటాడుచుండగా ఆ కాకి దాని ప్రమాదమునుండి తప్పించుకొనుటకై వివిధప్రదేశములకు వెళ్లెను. తనను రక్షించువారికొఱకై ఈ లోకము నందంతటను సంచరించెను. (32)

తండ్రియగుదేవేంద్రుడును, ఇతరదేవతలును, మహర్షులును ఆకాకమును రక్షించుటకు తమ అశక్తతను ప్రకటించిరి. అంతట అది ముల్లోకములనుగాలించి, తనను రక్షింపగలవారినిగానక తిరిగివచ్చి, ఆ శ్రీరామచంద్రునే శరణుపొందెను. సర్వలోకశరణ్యుడైన ఆ రాఘవుడు తనను శరణుగోరి నేలపై సాగిలపడిన ఆ వాయసము వధార్హమేయైనను దయదలచి దానిని రక్షించెను. (33-34)

పశ్చాత్తాపముతో విషాదమునకులోనై తనను శరణువేడిన ఆ వాయసముతో శ్రీరాముడు ఇట్లు పలికెను. "నేను ప్రయోగించిన బ్రహ్మాస్త్రము వ్యర్థకారాదు. కనుక ఏమి చేయవలెనో తెల్పుము." (35)

పిమ్మట ఆ కాకి "నీ బ్రహ్మాస్త్రము నాకుడికంటిని రూపుమాపుగాక" అని నుడివెను. అప్పుడు శ్రీరాముడు ఆ వాయసముయొక్క దక్షిణనేత్రమును తీసివేసెను. ఆ వాయసము గూడ తనకుడికంటిని సమర్పించి, ప్రాణములతో బయటపడెను. (అప్పటినుండి కాకులన్నియు ఒకే కన్నుగలవియైనట్లు- ప్రసిద్ధి) (36)

స రామాయ నమస్కృత్వా రాజ్ఞే దశరథాయ చ।
విసృష్టస్తేన వీరేణ ప్రతిపేదే స్వమాలయమ్। 37

మత్కృతే కాకమాత్రే తు బ్రహ్మాస్త్రం సముదీరితమ్।
కస్మాద్యో మాఽహరత్ త్వత్తః క్షమసే తం మహీపతే। 38

స కురుష్వ మహోత్సాహః కృపాం మయి నరర్షభ।
త్వయా నాథవతీ నాథ హ్యనాథా ఇవ దృశ్యతే। 39

అనృశంస్యం పరో ధర్మః త్వత్త ఏవ మయా శ్రుతమ్।
జానామి త్వాం మహావీర్యం మహోత్సాహం మహాబలమ్। 40

అపారపారమక్షోభ్యం గాంభీర్యాత్ సాగరోపమమ్।
భర్తారం సనముద్రాయా ధరణ్యా వాసవోపమమ్। 41

ఏవమస్త్రవిదాం శ్రేష్ఠః సత్త్వవాన్‌బలవానపి।
కిమర్థమస్త్రం రక్షస్సు న యోజయసి రాఘవ। 42

న నాగా నాపి గంధర్వా నాఽసురా న మరుద్గణాః।
రామస్య సమరే వేగం శక్తాః ప్రతిసమాధితుమ్। 43

తస్య వీర్యవతః కశ్చిత్ యద్యస్తి మయి సంభ్రమః।
కిమర్థం న శరైస్తీక్ష్ణైః క్షయం నయతి రాక్షసాన్। 44

భ్రాతురాదేశమాదాయ లక్ష్మణో వా పరంతపః।
కస్య హేతోర్న మాం వీరః పరిత్రాతి మహాబలః। 45

యది తౌ పురుషవ్యాఘ్రౌ వాయ్వగ్నిసమతేజసౌ।
సురాణామపి దుర్ధర్షౌ కిమర్థం మాముపేక్షతః। 46

మమైవ దుష్కృతం కించిత్ మహదస్తి న సంశయః।
సమర్థావపి తౌ యన్మాం నావేక్షేతే పరంతపౌ। 47

ఆ వాయసము శ్రీరామచంద్రప్రభువునకు నమస్కరించి, రామునకు కన్నతండ్రియు, తనకు స్వర్లోకమిత్రుడును ఐన దశరథమహారాజునకు మనస్సులోనే ప్రణతులు చెల్లించి, మహావీరుడైన రాముని నుండి సెలవుగైకొని, తన ఇంటికి చేరెను. (37)

"నా కొఱకై ఒక కాకిమీద బ్రహ్మాస్త్రమునే ప్రయోగించిన ఓ స్వామీ! నన్ను అపహరించిన ఈ రావణుని హతమార్చక ఉపేక్షించుటకు కారణమేమి? (38)

ఓ ప్రాణనాథా! నీవు మహాపురుషుడవు, మిక్కిలి ఉత్సాహశక్తిగలవాడవు. ఇక్కడ నీ ధర్మపత్ని ఒక దిక్కులేని దానివలె పడియున్నది. నాపై కనికరము చూపుము. (39)

'దీనులపై కరుణచూపుట పరమధర్మము' అని నీవే నాకు తెలిపియుంటివి. నీ పరాక్రమవైభవమును, మహోత్సాహ శక్తిని, మహాబలసంపదను నేనెఱుగుదును. (40)

నీ గుణములు, కర్మలు అనంతములు, అవి ఊహకు అందనివి, నిన్నెవ్వరును క్షోభపెట్టజాలరు. గాంభీర్యమున సముద్రునివంటివాడవు. సముద్రములే హద్దులుగాగల విశాలభూమండలమునకు ప్రభుడవు. ఐశ్వర్యమున దేవేంద్రుడవు. (41)

ఓ స్వామీ! నీవు అస్త్రవిద్యలలో అరితేఱినవాడవు, సత్యపరాక్రముడవు. మహాబలశాలివి. ఐనప్పటికిని రాక్షసులపై అస్త్రములను ఏల ప్రయోగించుటలేదు." (42)

నాగులు, గంధర్వులు, అసురులు, మరుద్గణములవారు వీరిలో ఎవ్వరును సమరభూమియందు రామునిధాటికి తట్టుకొనజాలరు. (43)

నామీద ఆ మహావీరునకు ఏ కొంచెమైనను తొట్రుపాటు ఉన్నచో ఆయన తనతీక్ష్ణశరములచేత రాక్షసులను ఏల నశింపజేయడు? (44)

మహావీరుడు, మిక్కిలిబలశాలి, శత్రువులను రూపుమాపువాడు అయిన లక్ష్మణుడైనను అన్నగారి ఆజ్ఞను గైకొని, నన్ను ఎందులకు కాపాడుటలేదు? (45)

వాయుదేవునివలె మహాబలసంపన్నులును, అగ్నిదేవునివలె మిక్కిలితేజశ్శాలురును ఐన ఆ మహాపురుషులు దేవతలకును ఎదిరింపశక్యముగాని వారు. ఐనప్పటికిని నన్నెందులకు ఉపేక్షించుచున్నారు? నేను చేసికొనిన పాపము కొద్దిగనో గొప్పగనో యుండియేతీరును. అందు సందేహములేదు. లేనిచో శత్రువులను పరిమార్చుటయందు మిక్కిలి సమర్థులై యుండియు వారు నాపైపే తిరిగిచూచుట లేదేమి? (47)

వైదేహ్యా వచనం శ్రుత్వా కరుణం సాశ్రుభాషితమ్।
అథాబ్రవీన్మహాతేజా హనుమాన్ మారుతాత్మజః। 48

త్వచ్ఛోకవిముఖో రామో దేవి సత్యేన మే శపే।
రామే దుఃఖాభిపన్నే చ లక్ష్మణః పరితప్యతే। 49

కథంచిద్భవతీ దృష్టా న కాలః పరిశోచితుమ్।
ఇమం ముహూర్తం దుఃఖానాం ద్రక్ష్యస్యంతమనిందితే। 50

తావుభౌ పురుషవ్యాఘ్రౌ రాజపుత్రౌ మహాబలౌ।
త్వద్దర్శనకృతోత్సాహౌ లంకాం భస్మీకరిష్యతః। 51

హత్వా చ సమరే క్రూరం రావణం సహబాంధవమ్।
రాఘవస్త్వాం విశాలాక్షి నేష్యతి స్వాం పురీం ప్రతి। 52

బ్రూహి యద్రాఘవో వాచ్యో లక్ష్మణశ్చ మహాబలః।
సుగ్రీవో వాపి తేజస్వీ హరయోఽపి సమాగతాః। 53

ఇత్యుక్తవతి తస్మింశ్చ సీతా సురసుతోపమా।
ఉవాచ శోకసంతప్తా హనుమంతం ప్లవంగమమ్। 54

కౌసల్యా లోకభర్తారం సుషువే యం మనస్వినీ।
తం మమార్థే సుఖం పృచ్ఛ శిరసా చాభివాదయ। 55

విసృజ్య సర్వరత్నాని ప్రియాయాశ్చ వరాంగనాః।
ఐశ్వర్యం చ విశాలాయాం పృథివ్యామపి దుర్లభమ్।
పితరం మాతరం చైవ సమ్మాన్యాభిప్రసాద్య చ। 56

అనుప్రవ్రజితో రామం సుమిత్రా యేన సుప్రజాః।
అనుకూల్యేన ధర్మాత్మా త్యక్త్వా సుఖమనుత్తమమ్। 57

అనుగచ్ఛతి కాకుత్స్థం భ్రాతరం పాలయన్ వనే।
సింహస్కంధో మహాబాహుః మనస్వీ ప్రియదర్శనః। 58

మహాతేజస్సంపన్నుడును, వాయుసుతుడును ఐన హనుమంతుడు, సీతాదేవి కన్నీరుగార్చుచు పలికిన జాలిగొలుపు వచనములనువిని ఇట్లు నుడివెను. (48)

"శ్రీరాముడు నీయెడబాటువలన కలిగిన దుఃఖముచే ఎల్లవేళలా నిన్నే తలంచుకొనుచు, ఇతర విషయములన్నింటి యందును. విముఖుడైయున్నాడు. దీనిని ఒట్టుపెట్టుకొని చెప్పుచున్నాను. దుఃఖమగ్నుడైన రామునిజూచి లక్ష్మణస్వామి పడుచున్న పరితాపమునకు మేరయే లేకున్నది. (49)

ఓ పూజ్యురాలా! ఎట్టకేలకు నేను నిన్ను కనుగొంటిని. ఇది దుఃఖింపదగిన సమయముగాదు. త్వరలోనే ఈ దుఃఖములన్నియు తొలగిపోవుట నీవు చూడగలవు. (50)

పురుషశ్రేష్ఠులు, రాజకుమారులు, మహాబలసంపన్నులు, నిన్నుజూచుటకై ఆరాటపడుచున్నవారు ఐన రామ లక్ష్మణులు ఇరువురును లంకను భస్మమొనర్పగలరు. (51)

ఓ విశాలాక్షీ! శ్రీరాముడు క్రూరుడైన రావణుని సమరాంగణమున సపరివారముగ హతమార్చి, నిన్ను తన నగరమైన అయోధ్యకు గొనిపోవును. (52)

ప్రభువైన శ్రీరామునకు, మహాబలశాలియైన లక్ష్మణస్వామికి, తేజస్వియైన సుగ్రీవునకు, సముద్రతీరమునకు చేరియున్న వానరయోధులకు నీవు ఈయదలచుకొనిన సందేశమును తెల్పుము." (53)

ఆ హనుమంతుడు ఇట్లుపలికిన పిమ్మట దివ్యభామిని వలె ఒప్పుచున్న సీతాదేవి శోకముచే తపించుచున్నదై, ఆ వానరశ్రేష్ఠునితో ఇట్లనెను. (54)

"విశాలహృదయయైన కౌసల్యాదేవియొక్క కడుపు పంటయు, జగన్నాథుడును ఐన నా స్వామి కుశలమును అడిగినట్లు తెల్పుము. ఆయనకు నా ప్రణామములను అర్పింపుము. (55)

ఓ పావనీ! లక్ష్మణుని గుణగుణములను గూర్చి ఎంతచెప్పినను తక్కువయే. అతడు అన్ని విధములైన భోగ్యవస్తువులను వదలిపెట్టెను. తనకు ప్రియమునుగూర్చు భార్యను, ఆమె సఖులను, విశాలమైన భూమండలమును, దుర్లభమైన ఐశ్వర్యమును త్యజించెను. తండ్రిని, తల్లిని గౌరవించి, వారి అనుగ్రహాశీస్సులను పొంది, కన్నతల్లి సుమిత్రాదేవికి పేరుదెచ్చినసుపుత్రుడు లక్ష్మణుడు. ధర్మాత్ముడైన అతడు నిండైన సుఖజీవితమును పరిత్యజించి, శ్రీరాముని అనుసరించి, వనవాసమునకు వచ్చెను. అతడు సోదరుడైన శ్రీరామునకు కుడిభుజముగానుండి, వనమున అనుకూలములైన సేవలను అందించుచు ఆయనవెంట నడిచెను. (56-57)

అతడు సింహమువంటి భుజబలముగలవాడు, దీర్ఘబాహువు, మంచిమనస్సుగలవాడు, చూచువారికి ముచ్చటగొలుపువాడు,

పితృవద్వర్తతే రామే మాతృవన్మాం సమాచరన్।
హ్రియమాణాం తదా వీరో న తు మాం వేద లక్ష్మణః। 59

వృద్ధోపసేవీ లక్ష్మీవాన్ శక్తో న బహుభాషితా।
రాజపుత్రః ప్రియః శ్రేష్ఠః సదృశః శ్వశురస్య మే। 60

మత్తః ప్రియతరో నిత్యం భ్రాతా రామస్య లక్ష్మణః।
నియుక్తో ధురి యస్యాంతు తాముద్వహతి వీర్యవాన్। 61

యం దృష్ట్వా రాఘవో నైవ వృత్తమార్యమనుస్మరేత్।
స మమార్థాయ కుశలం వక్తవ్యో వచనాన్మమ। 62

మృదుర్నిత్యం శుచిర్దక్షః ప్రియో రామస్య లక్ష్మణః।
యథా హి వానరశ్రేష్ఠ దుఃఖక్షయకరో భవేత్। 63

త్వమస్మిన్ కార్యనిర్యోగే ప్రమాణం హరిసత్తమ।
రాఘవః త్వత్సమారంభాత్ మయి యత్నపరో భవేత్। 64

ఇదం బ్రూయాశ్చ మే నాథం శూరం రామం పునః పునః।
జీవితం ధారయిష్యామి మాసం దశరథాత్మజ।
ఊర్ధ్వం మాసాన్న జీవేయం సత్యేనాహం బ్రవీమి తే। 65

రావణేనోపరుద్ధాం మాం నికృత్యా పాపకర్మణా।
త్రాతుమర్హసి వీర త్వం పాతాళాదివ కౌశికీమ్। 66

తతో వస్త్రగతం ముక్త్వా దివ్యం చూడామణిం శుభమ్।
ప్రదేయో రాఘవాయేతి సీతా హనుమతే దదౌ। 67

ప్రతిగృహ్య తతో వీరో మణిరత్నమనుత్తమమ్।
అంగుల్యా యోజయామాస న హ్యస్య ప్రాభవద్భుజః। 68

మణిరత్నం కపివరః ప్రతిగృహ్యాభివాద్య చ।
సీతాం ప్రదక్షిణం కృత్వా ప్రణతః పార్శ్వతఃస్థితః। 69

శ్రీరాముని, తండ్రిగా, నన్ను తల్లిగా భావించి, సేవించుచుండువాడు. రావణుడు నన్ను అపహరించి, ఇచ్చటికి తీసికొనివచ్చిన విషయమును మహావీరుడైన లక్ష్మణుడు అప్పుడెఱుగడు. అతడు పెద్దలను సేవించువాడు, శుభలక్షణములుగలవాడు, శక్తిశాలి, మితభాషి, ఆ రాజకుమారుడు శ్రీరామునకు అత్యంతప్రీతిపాత్రుడు, మారక్షణవిషయమున మామగారైన దశరథునివంటివాడు. వనవాస సమయమున అతడును- వెంటనుండుటవలన మా అత్తమామలు మా కడలేనిలోపము కనబడలేదు.(58-60)

సోదరుడైనలక్ష్మణుడు శ్రీరామునకు నాకంటెను మిక్కిలి ప్రియమైనవాడు. అప్పగించిన ప్రతికార్యమును ఆ వీరుడు వెంటనే చక్కగా నెఱవేర్చుచుండెడివాడు. అతనినిజూచి శ్రీరాముడు స్వర్గస్థుడైన తనతండ్రిని గూర్చినబెంగనుగూడ మఱచిపోయెడివాడు. అట్టి లక్ష్మణుని క్షేమసమాచారములను అడిగినట్లు నామాటగా దెల్పుము. (61-62)

ఓ వానరశ్రేష్ఠా! శ్రీరామునకు ప్రియవిధేయుడు సర్వదా మృదుస్వభావముగలవాడు, పవిత్రముగానుండువాడు, సర్వసమర్థుడు, ఐన లక్ష్మణుడు నా దుఃఖములను రూపుమాపుటకును, శ్రీరాముడు నన్ను ఈ చెఱనుండి విడిపించుటకును నీవే పూనుకొనుము. ఈ కార్య నిర్వహణమునకు నీవే దక్షుడవు. (63-64)

మహావీరుడును, నా స్వామియు ఐన శ్రీరామునకు పదేపదే ఈ విషయమును నొక్కిచెప్పుము. "ఓ దశరథాత్మజ! ఒకమాసమువఱకే నేను ప్రాణములతో నుందును. నెలముగిసిన పిమ్మట ఒక్కక్షణముకూడ నేను బ్రతికియుండను. ఈమాట ముమ్మాటికిని నిజము.(65) క్రూరకర్ముడైన రావణుడు నన్ను వంచనతో అపహరించి, నిర్బంధములోనుంచినాడు. అట్టి నన్ను ఓ మహావీర! పాతాళమునుండి ఇంద్రునిఐశ్వర్యమును విష్ణువు కాపాడినట్లు[1] నన్ను రక్షించుటకు నీవే సమర్థుడవు." (66)

అనంతరము సీతాదేవి తన కొంగుముడివిప్పి, అందున్న శుభప్రదమైన దివ్యచూడామణిని దీసి 'దీనిని శ్రీరామునకు సమర్పింపుము' అని పల్కుచు హనుమంతునకు ఇచ్చెను. (67)

అప్పుడు వీరుడైన హనుమంతుడు అత్యుత్తమమైన ఆ చూడామణిని (మణిశిరోభూషణమును) గ్రహించెను. అది భుజమున ఇమిడదు గావున దానిని తన చేతివ్రేలియందు భద్రపఱచుకొనెను. పిదప సీతాదేవికి నమస్కరించి, ప్రదక్షిణ మొనర్చి, వినమ్రుడై ప్రక్కకుచేరి నిలబడెను. (68-69)

1) పూర్వము వృత్రాసురుని చంపిన కారణముగా ఇంద్రుడు బ్రహ్మహత్యాపాపమునకు లోనయ్యెను. అందువలన ఇంద్రునిఐశ్వర్యము పాతాళమును జేరెను. దేవతలు, విష్ణువు, వైష్ణవ అశ్వమేధయాగమునొనర్చి ఇంద్రుని పవిత్రునిగా జేసిరి. విష్ణువు పాతాళమునుండి ఇంద్రుని సంపదలను తీసికొనివచ్చి, అతనికి ఇచ్చెను.

హర్షేణ మహతా యుక్తః సీతాదర్శనజేన సః।
హృదయేన గతో రామం శరీరేణ తు విష్ఠితః। 70

సీతాదేవిని దర్శించుటవలన అతడు మహదానందమును పొందెను. శారీరకముగా అతడు ఇచ్చటనేయున్నను ఆతని మనస్సుమాత్రము రాముని సన్నిధికి చేరెను. (70)

మణివరముపగృహ్య తం మహార్హం
జనకనృపాత్మజయా ధృతం ప్రభావాత్।
గిరిరివ పవనావధూతముక్తః
సుఖితమనాః ప్రతిసంక్రమం ప్రపేదే। 71

ఇంతవఱకును సీతాదేవిశిరమున అలంకృతమైయున్న అమూల్యమైన ఆ చూడామణిని ఆంజనేయుడు గ్రహించెను. దానిప్రభావమున, మహావాయువుచే కంపితమై నిలద్రొక్కికొనిన పర్వతమువలె, ఇప్పటివఱకును ఊగిసలాటకులోనైన అతడు స్వస్థచిత్తుడై తిరుగుప్రయాణమునకు సన్నద్ధుడాయెను.[1] (71)

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే సుందరకాండే అష్టత్రింశస్సర్గః *(38)*

వాల్మీకిమహర్షివిరచితమై ఆదికావ్యమైన శ్రీమద్రామాయణమునందలి సుందరకాండమునందు ఇది ముప్పది ఎనిమిదవ సర్గము.

-- * * * --

39. ముప్పదితొమ్మిదవ సర్గము

శ్రీరామునకు సీతా సందేశము-ఆంజనేయుడు ఆమెను వీడ్కొలుట ,వానరుల సముద్రతరణవిషయమున సీతాదేవికి గల సందేహము - మారుతి దానిని నివారించుట

మణిం దత్వా తతస్సీతా హనుమంతమథాఽ బ్రవీత్।
అభిజ్ఞానమభిజ్ఞాతమ్ ఏతద్రామస్య తత్త్వతః। 1

శిరోభూషణమును ఇచ్చిన పిమ్మట సీతాదేవి హనుమంతునితో ఇట్లు నుడివెను. "శ్రీరాముడు ఈ ఆనవాలును పూర్తిగా గుర్తింపగలడు. (1)

మణిం దృష్ట్వా తు రామో వై త్రయాణాం సంస్మరిష్యతి।
వీరో జనన్యా మమ చ రాజ్ఞో దశరథస్య చ। 2

వీరుడైనశ్రీరాముడు ఈ మణిని జూచినవెంటనే నా తల్లిని, నాతండ్రియైన జనకుని, దశరథమహారాజును సంస్మరించును. అట్లే నన్నును గుర్తుకు తెచ్చు కొనగలడు. (2)

స భూయస్త్వం సముత్సాహో చోదితో హరిసత్తమ।
అస్మిన్ కార్యసమారంభే ప్రచింతయ యదుత్తరమ్। 3

ఓ కపివరా! మఱల ఉత్సాహమును పొందినవాడవై, ఈ కార్యసిద్ధికై అనంతరకర్తవ్యమును ఆలోచింపుము. ఓ కపీశ్వరా! ఈ కార్యనిర్వహణమునకు నీవే తగినవాడవు. ఓ మారుతీ! నడుముబిగించి, నా దుఃఖములను తొలగించుటకు పూనుకొనుము. (3-4)

త్వమస్మిన్ కార్యనిర్యోగే ప్రమాణం హరిసత్తమ।
హనుమన్ యత్నమాస్థాయ దుఃఖక్షయకరో భవ। 4

తస్య చింతయతో యత్నో దుఃఖక్షయకరో భవేత్।
స తథేతి ప్రతిజ్ఞాయ మారుతిర్భీమవిక్రమః।
శిరసాఽఽ వంద్య వైదేహీం గమనాయోపచక్రమే। 5

నీవు బాగుగా ఆలోచించి ప్రయత్నించినచో నిజముగా నా దుఃఖములు దూరమగును.!" పిమ్మట మిక్కిలి పరాక్రమశాలియైన ఆ మారుతి 'అట్లే చేయుదును' అని ప్రతిజ్ఞచేసి, వైదేహికి శిరసాప్రణమిల్లి, వెళ్లుటకు ఉపక్రమించెను. (5)

---

1) ధైర్యశాలియైన హనుమంతునకు ఎదురైన అవరోధప్రభంజనములు- వాటిని అధిగమించిన తీరు తెన్నులు.
సముద్ర తీరమునకు చేరునప్పటికే అన్వేషణ- అవధి ముగియుటచే సుగ్రీవాజ్ఞవలన మరణభయము, సముద్రలంఘన సమయమున ఎదురైన అవరోధములు, దుర్భేద్యమైన లంకలో ప్రవేశించుట, విశాలమైన లంకలో సీతాన్వేషణమును కొనసాగించుట- సీతజాడ తెలియక నిస్పృహకులోనై, ప్రాణత్యాగమునకు సిద్ధపడుట- సీతాదేవి దర్శనమైనను ఆమె మారుతిని రావణునిగా భావించి, ఆయనతో మాట్లాడకుండుట- ప్రబలములైన ఈ ఆటంకములను అధిగమించి, ఆమెకు రాముద్రికను ఇచ్చి, ఆమె నుండి చూడామణిని గ్రహించిన పిమ్మట ఆ మారుతి మనస్సు కుదుటబడెను.

జ్ఞాత్వా సంప్రస్థితం దేవీ వానరం మారుతాత్మజమ్।
బాష్పగద్గదయా వాచా మైథిలీ వాక్యమబ్రవీత్। 6

హనూమన్ కుశలం బ్రూయాः సహితౌ రామలక్ష్మణౌ। 7

సుగ్రీవం చ సహామాత్యం సర్వాన్ వృద్ధాంశ్చ వానరాన్।
బ్రూయాస్త్వం వానరశ్రేష్ఠ కుశలం ధర్మసంహితమ్। 8

యథా స చ మహాబాహుः మాం తారయతి రాఘవः।
అస్మాద్దుःఖాంబుసంరోధాత్ త్వం సమాధాతుమర్హసి। 9

జీవంతీం మాం యథా రామः సంభావయతి కీర్తిమాన్।
తత్తథా హనుమన్ వాచ్యం వాచా ధర్మ మవాప్నుహి। 10

నిత్యముత్సాహయుక్తాశ్చ వాచశ్రుత్వా మయేరితాः।
వర్ధిష్యతే దాశరథేः పౌరుషం మదవాప్తయే। 11

మత్సందేశయుతా వాచः త్వత్తः శ్రుత్వైవ రాఘవः।
పరాక్రమవిధిం వీరో విధివత్ సంవిధాస్యతి। 12

సీతాయా వచనం శ్రుత్వా హనుమాన్ మారుతాత్మజः।
శిరస్యంజలిమాధాయ వాక్యముత్తరమబ్రవీత్। 13

క్షిప్రమేష్యతి కాకుత్స్థో హర్యృక్షప్రవరైర్వృతः।
యస్తే యుధి విజిత్యారీన్ శోకం వ్యపనయిష్యతి। 14

న హి పశ్యామి మర్త్యేషు నాఽసురేషు సురేషు వా।
యస్తస్య క్షిపతో బాణాన్ స్థాతుముత్సహతేఽగ్రతః। 15

అప్యర్కమపి పర్జన్యమ్ అపి వైవస్వతం యమమ్।
న హి సోఢుం రణే శక్తః తవ హేతోర్విశేషతः। 16

న హి సాగరపర్యంతాం మహీం శాసితుమీహతే।
త్వన్నిమిత్తో హి రామస్య జయో జనకనందిని। 17

తస్య తద్వచనం శ్రుత్వా సమ్యక్ సత్యం సుభాషితమ్।
జానకీ బహుమేనేఽథ వచనం చేదమబ్రవీత్। 18

తతస్తం ప్రస్థితం సీతా వీక్షమాణా పునःపునः।
భర్తుస్స్నేహాన్వితం వాక్యం సౌహార్దాదనుమానయత్। 19

వాయుసుతుడైన హనుమంతుడు బయలుదేఱుచున్నట్లు తెలిసికొని, సీతాదేవి కంటనీరుపెట్టుచు గద్గదస్వరముతో ఇట్లు వచించెను. (6)

ఓ హనుమంతుడా! రామలక్ష్మణులిద్దఱికిని, అమాత్యులతో గూడిన సుగ్రీవునకును నేను వారి క్షేమసమాచారములను అడిగినట్లు తెలుపుము. ఓ వానర శ్రేష్ఠా! ఇంకను వృద్ధులైన భల్లూకవానరులందఱికిని ధర్మక్రమముననుసరించి, వారి వారి కుశలముల నడిగినట్లు తెలుపుము. (7, 8)

ఆజానుబాహువైన రాఘవుడు నన్ను ఈ దుఃఖ సముద్రము నుండి ఉద్ధరించునట్లు చేయుటకు నీవే తగినవాడవు. (9)

ఓ మారుతీ! 'ధర్మపరిరక్షకుడు' అని వాసిగాంచిన శ్రీరాముడు నన్నాదుకొని, నా ప్రాణములను నిలుపునట్లు తగినవిధముగా విన్నవించి, నీవు పుణ్యముకట్టుకొనుము. (10)

అనుక్షణము ఆయనలో ఉత్సాహమునింపు నా మాటలను విన్నపిమ్మట శ్రీరామునకు నన్ను పొందుటకై పౌరుషము ఇనుమడించును. (11)

నా సందేశముతోగూడిన ఈ మాటలను నీవలన వినినంతనే వీరుడైనశ్రీరాముడు తనపరాక్రమమును ప్రకటించుటకు తగినరీతి నిర్ణయింపగలడు." (12)

వాయుసుతుడైన హనుమంతుడు సీతాదేవి పలికిన వచనములనువిని, వినమ్రుడై ఆమెకు నమస్కరించి, ఇట్లు ప్రత్యుత్తరమిచ్చెను. (13)

"శ్రీరాముడు భల్లూకవానరయోధులతో గూడినవాడై శీఘ్రముగా ఇచటికిరాగలడు, ఆ స్వామి యుద్ధమున శత్రువీరులను తునుమాడి, నీ దుఃఖమును రూపుమాపగలడు. (14)

శ్రీరాముడు బాణములను వేయునప్పుడు ఆయనకు ఎట్టెదుట నిలబడుటకు సాహసింపగలవానిని మనుష్యులలోగాని సురాసురులలోగాని నేను ఇంతవఱకు చూడలేదు, ఇక ముందుచూడబోను. (15)

ఆ ప్రభువు రణరంగమున తీక్షకిరణుడగు సూర్యునైనను, ఇంద్రునైనను, సూర్యపుత్రుడైన ఆయమునిసైతము ఎదిరింపగల సమర్థుడు. ఇక నీ నిమిత్తముగా ఐనచో చెప్పవలసిన పనియేమి? (16)

శ్రీరాముడు సముద్రములే ఎల్లలుగాగల ఈ సమస్త భూమండలమును పాలింపగోరుచున్నాడు. ఓ జానకీ! నీనిమిత్తముగా ఆయనకు జయము తప్పక కలుగును." (17)

జానకీదేవి ఆ హనుమంతుడు పలికిన సహేతుకములైన, పరమార్థదాయకములైన, వీనులవిందు గావించు వచనములను విని, అతనిని ప్రశంసించుచు ఇట్లు నుడివెను. (18)

అంతట సీతాదేవి బయలుదేఱుచున్న అతనిని మాటి మాటికి చూచుచు, తనభర్తయైన శ్రీరామునిపై భక్తి పూర్ణములైన అతనిమాటలను వాత్సల్యముతో అభినందించెను. (19)

యది వా మన్యసే వీర వసైకాహమరిందమ।
కస్మింశ్చిత్ సంవృతే దేశే విశ్రాంతః శ్వో గమిష్యసి। 20

మమ చైవాల్పభాగ్యాయాః సాన్నిధ్యాత్ తవ వానర।
అస్య శోకస్య మహతో ముహూర్తం మోక్షణం భవేత్। 21

గతే హి హరిశార్దూల పునరాగమనాయ తు।
ప్రాణానామపి సందేహో మమ స్యాన్నాత్ర సంశయః। 22

తవాదర్శనజశ్శోకో భూయో మాం పరితాపయేత్।
దుఃఖాద్దుఃఖపరామృష్టాం దీపయన్నివ వానర। 23

అయం చ వీర సందేహః తిష్ఠతీవ మమాగ్రతః।
సుమహాంస్త్వత్సహాయేషు హర్యృక్షేషు హరీశ్వర। 24

కథం ను ఖలు దుష్పారం తరిష్యంతి మహోదధిమ్।
తాని హర్యృక్షసైన్యాని తౌ వా నరవరాత్మజౌ। 25

త్రయాణామేవ భూతానాం సాగరస్యాస్య లంఘనే।
శక్తిస్స్యాద్వైనతేయస్య తవ వా మారుతస్య వా। 26

తదస్మిన్ కార్యనిర్యోగే వీరైవం దురతిక్రమే।
కిం పశ్యసి సమాధానం త్వం హి కార్యవిదాం వరః। 27

కామమస్య త్వమేకైకః కార్యస్య పరిసాధనే।
పర్యాప్తః పరవీరఘ్న యశస్యస్తే ఫలోదయః। 28

బలైస్సమగ్రైర్యది మాం రావణం జిత్య సంయుగే।
విజయీ స్వపురీం యాయాత్ తత్తు మే స్యాద్యశస్కరమ్। 29

శరైస్తు సంకులాం కృత్వా లంకాం పరబలార్దనః।
మాం నయేద్యది కాకుత్స్థః తత్ తస్య సదృశం భవేత్। 30

తద్యథా తస్య విక్రాంతమ్ అనురూపం మహాత్మనః।
భవేదాహవశూరస్య తథా త్వముపపాదయ। 31

తదర్థోపహితం వాక్యం సహితం హేతుసంహితమ్।
నిశమ్య హనుమాన్‌శేషం వాక్యముత్తరమబ్రవీత్। 32

ఓ మహావీర! అరిమర్దన! నీకు ఇష్టమైనచో ఇచట ఒక దినము ఉండుము. ఏదైననొక రహస్యప్రదేశమున విశ్రాంతిగైకొనుము. రేపు వెళ్లవచ్చును. (20)

ఓ వానరోత్తమా! నీవు సమీపమున ఉండుటవలన మందభాగ్యురాలనైన నాయొక్క ఈ అంతులేని శోకమునకు ఒక క్షణకాలముపాటైనను శాంతి లభింపగలదు. (21)

ఓ కపివరా! నీవు వెళ్లి తిరిగివచ్చువఱకు నా ప్రాణములు నిలుచునో? లేదో? అనునది సందేహాస్పదమే! ఇది తథ్యము. (22)

ఓ కపీశ్వరా! నీ రాక నాకు కొంతఊరట గూర్చినది. కాని నీవు కనబడకుండపోయినచో కలుగు దుఃఖము, ఇంతవఱకును నాకున్న దుఃఖమునకుతోడై అది నన్ను ఇంకను పరితపింపజేయును. (23)

మహావీరుడవైన ఓ కపివరా! నీకు సహాయకులైన భల్లూకవానరుల విషయమున నాలో ఒక తీరని సందేహము మెదలుచున్నది. (24)

దాటశక్యముగాని ఈ మహాసముద్రమును ఆ వానరభల్లూకసైన్యములుగాని, ఆ రాజకుమారులుగాని ఎట్లు దాటగలరు? ఈ సాగరమును లంఘించుటకు గరుత్మంతునకును, నీకును, ఆవాయుదేవునకును (ఈ ముగ్గురికి) మాత్రమే సాధ్యమగును. (25-26)

అందువలన మిక్కిలి క్లిష్టమైన ఈ కార్యసాఫల్యమునకు నీకు తోచుచున్న ఉపాయమేమి? ఏలనన కార్యసాధకులలో నీవే అగ్రేసరుడవు. (27)

ఓ శత్రుసంహారకా! ఈ కార్యమును సాధించుటలో నీవు ఒక్కడవు మాత్రమే సమర్థుడవు. ఇది నిజము. కాని ఇట్లు చేయుట వలన ఈకీర్తి నీకుమాత్రమే దక్కును. రామునకు లభింపదు. ఈ కార్యసిద్ధివలన నీ కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడించును. (28)

శ్రీరాముడు యుద్ధమునందు రావణుని, ఆతని సైన్యములను జయించి, నన్ను గ్రహించి, జయ పతాకములతో తన పురమునకు (అయోధ్యకు) వెళ్లినచో అది నాకు శోభను చేకూర్చును. శత్రుబలములను పరిమార్చువాడైన శ్రీరాముడు తనశరపరంపరలతో లంకను అతలాకుతలమొనర్చి, నన్ను తీసికొనివెళ్లినచో అది ఆయన పరాక్రమమునకు వన్నె దెచ్చును. (29-30)

అందువలన సమరశూరాగ్రణియైన ఆ మహాత్ముని యొక్క నిరుపమానపరాక్రమమునకు తగినట్లుగా కార్య సాధనవిధానమును రూపొందింపుము." (31)

హనుమంతుడు అర్థవంతములైన, ఆమోదయోగ్యములైన, యుక్తియుక్తములైన సీతాదేవి వచనములను విని, ఇంకను చెప్పవలసియున్న మాటలను ఆమెతో ఇట్లు పలికెను. (32)

దేవి హర్యృక్షసైన్యానామ్ ఈశ్వరః ప్లవతాం వరః।
సుగ్రీవస్సత్త్వసంపన్నః తవార్థే కృతనిశ్చయః। 33

స వానరసహస్రాణాం కోటీభిరభిసంవృతః।
క్షిప్రమేష్యతి వైదేహి రాక్షసానాం నిబర్హణః। 34

తస్య విక్రమసంపన్నాః సత్త్వవంతో మహాబలాః।
మనస్సంకల్పసంపాతా నిదేశే హరయః స్థితాః। 35

యేషాం నోపరి నాధస్తాత్ న తిర్యక్ సజ్జతే గతిః।
న చ కర్మసు సీదంతి మహత్త్వమితతేజసః। 36

అనకృత్తైర్మహోత్సాహైః ససాగరధరాధరా।
ప్రదక్షిణీకృతా భూమిః వాయుమార్గానుసారిభిః। 37

మద్విశిష్టాశ్చ తుల్యాశ్చ సంతి తత్ర వనౌకసః।
మత్తః ప్రత్యవరః కశ్చిత్ నాస్తి సుగ్రీవసన్నిధౌ। 38

అహం తావదిహ ప్రాప్తః కిం పునస్తే మహాబలాః।
న హి ప్రకృష్టాః ప్రేష్యంతే ప్రేష్యంతే హీతరే జనాః। 39

తదలం పరితాపేన దేవి శోకో వ్యపైతు తే।
ఏకోత్పాతేన తే లంకామ్ ఏష్యంతి హరియూథపాః। 40

మమ పృష్ఠగతౌ తౌ చ చంద్రసూర్యావివోదితౌ।
త్వత్సకాశం మహాసత్త్వౌ నృసింహావాగమిష్యతః। 41

తౌ హి వీరౌ నరవరౌ సహితౌ రామలక్ష్మణౌ।
ఆగమ్య నగరీం లంకాం సాయకైర్విధమిష్యతః। 42

సగణం రావణం హత్వా రాఘవో రఘునందనః।
త్వామాదాయ వరారోహే స్వపురం ప్రతి యాస్యతి। 43

తదాశ్వసిహి భద్రం తే భవ తం కాలకాంక్షిణీ।
నచిరాద్ద్రక్ష్యసే రామం ప్రజ్వలంతమివానలమ్। 44

నిహతే రాక్షసేంద్రేఽస్మిన్ సపుత్రామాత్యబాంధవే।
త్వం సమేష్యసి రామేణ శశాంకేనేవ రోహిణీ। 45

అమ్మా! సీతాదేవీ! వానరశ్రేష్ఠుడైనసుగ్రీవుడు భల్లూకవానర సైన్యములకు ప్రభువు, అతడు మహాబల సంపన్నుడు, ఎట్లైనను నిన్ను ఆదుకొనుటకై కృతనిశ్చయుడై యున్నాడు. (33)

ఓ వైదేహీ! అతడు కోట్లకొలది వానరసమూహములతో గూడినవాడై రాక్షసులను సంహరించుటకు త్వరలోనే ఇక్కడికి రాగలడు. (34)

పరాక్రమవంతులును, శక్తిసంపన్నులును, మిక్కిలి బలశాలురును, మనోవేగమున ఒక్కగంతులో ఎక్కడికైనను చేరగలవారును ఐన వానరులు అయన ఆజ్ఞను ఎల్లవేళల శిరసావహింతురు. (35)

భూమ్యాకాశములయందును, వివిధదిశలయందును వారిగమనములకు అడ్డులేదు. వారు అమిత తేజస్సంపన్నులు, ఎట్టి క్లిష్టకార్యములను సైతము చేయుటకు వెనుకాడరు. (36)

మహోత్సాహశక్తిగల ఆ భల్లూకవానరులు ఆకాశమార్గమున సంచరించుచు, మహాసముద్రములతో, గొప్ప గొప్ప పర్వతములతో గూడిన ఈ భూమండలమును పెక్కు పర్యాయములు చుట్టివచ్చిరి. (37)

ఆ సుగ్రీవుని సన్నిధిలోగల భల్లూకవానరులు ఎల్లరును నా కంటెను ఘనులు, నాతో సమానులు, వారిలో నా కంటెను తక్కువవాడు ఒక్కడును లేడు. (38)

అల్పుడనైన నేనే ఇచటికి రాగలిగితిని, ఇక మహాబల సంపన్నులమాట చెప్పనేల? సాధారణముగా లోకములో సామాన్యులనే పంపుదురు. శ్రేష్ఠులను పంపరుగదా![1] అమ్మా! అందువలన పరితాపపడుట మానుము. నీ శోకము తొలగిపోవును. ఆ వానరయోధులు ఒక్క గంతులో లంకకుచేరగలరు. (39-40)

మహాశక్తిసంపన్నులు, నరోత్తములు ఐన ఆ రామలక్ష్మణులు నా వీపును అధిష్ఠించి, ఉదయించిన సూర్యచంద్రులవలె నీ సన్నిధికి రాగలరు. (41)

వీరులు, మహాపురుషులు ఐన ఆ రామలక్ష్మణులు ఇద్దఱునువచ్చి, లంకానగరమును తమ శరములచే ధ్వంసము చేసెదరు. (42)

ఓ సీతాదేవీ! రఘువంశమునకు ఆనందదాయకుడైన రాఘవుడు సపరివారముగా రావణుని హతమార్చి, నిన్ను దీసికొని తనఅయోధ్యానగరమునకు చేరగలడు. (43)

అందువలన అమ్మా! ఊరడిల్లుము, నీకు శుభమగుగాక, నీవు తగినసమయమునకై వేచియుండుము. జ్వాలలతో వెలుగుచున్న అగ్నివలెతేజరిల్లు శ్రీరామచంద్రుని త్వరలోనే నీవు దర్శింపగలవు. (44)

పుత్రులతో, అమాత్యులతో, బంధువులతోగూడ ఈ రావణుడు నేలగూలిన పిమ్మట రోహిణి చంద్రుని జేరినట్లు నీవు శ్రీరామచంద్రప్రభువును జేరగలవు. (45)

1. ఈ మాటలు మారుతి వినయమునకు మచ్చుతునకలు. ఇవి సీతాదేవి మనస్సులో ధైర్యమును నింపును.

క్షిప్రం త్వం దేవి శోకస్య పారం యాస్యసి మైథిలి।
రావణం చైవ రామేణ నిహతం ద్రక్ష్యసేఽచిరాత్। 46

ఏవమాశ్వాస్య వైదేహీం హనుమాన్ మారుతాత్మజః।
గమనాయ మతిం కృత్వా వైదేహీం పునరబ్రవీత్। 47

తమరిఘ్నం కృతాత్మానం క్షిప్రం ద్రక్ష్యసి రాఘవమ్।
లక్ష్మణం చ ధనుష్పాణిం లంకాద్వారముపస్థితమ్। 48

నఖదంష్ట్రాయుధాన్ వీరాన్ సింహశార్దూల విక్రమాన్।
వానరాన్ వారణేంద్రాభాన్ క్షిప్రం ద్రక్ష్యసి సంగతాన్। 49

శైలాంబుదనికాశానాం లంకామలయసానుషు।
నర్దతాం కపిముఖ్యానామ్ ఆర్యే యూథాన్యనేకశః। 50

స తు మర్మణి ఘోరేణ తాడితో మన్మథేషుణా।
న శర్మ లభతే రామః సింహార్దిత ఇవ ద్విపః। 51

మా రుదో దేవి శోకేన మా భూత్ తే మనసోఽప్రియమ్।
శచీవ పత్యా శక్రేణ భర్త్రా నాథవతీ హ్యసి। 52

రామాద్విశిష్టః కోఽన్యోఽస్తి కశ్చిత్ సౌమిత్రిణా సమః।
అగ్నిమారుతకల్పౌ తౌ భ్రాతరౌ తవ సంశ్రయౌ। 53

నాస్మింశ్చిరం వత్స్యసి దేవి దేశే
రక్షోగణైరధ్యుషితేఽతిరౌద్రే ।
న తే చిరాదాగమనం ప్రియస్య
క్షమస్య మత్సంగమకాలమాత్రమ్। 54

ఓ సీతాదేవీ! నీవు అతిత్వరలో ఈ శోకమునుండి బయటపడగలవు. అచిరకాలములోనే శ్రీరాముని చేతిలో రావణుడు హతమగుట చూడగలవు. (46)

వాయుసుతుడైన హనుమంతుడు ఈ విధముగా వైదేహిని ఓదార్చి, బయలుదేఱుబోవుచు ఆమెతో మఱల ఇట్లు వచించెను. శత్రువులను పరిమార్చుటకు కృతనిశ్చయుడైన ఆ రాముని, ధనుర్ధారియైన లక్ష్మణుని త్వరలోనే లంకానగరమున ప్రవేశించుచుండగా నీవు చూడగలవు. (47-48)

వానరులు నఖములు, దంతములు ఆయుధములుగా గలవారు, వారు మహావీరులు, సింహవ్యాఘ్రములవలె గొప్ప పరాక్రమము గలవారు, మదగజములవలె ఉన్నతములైన శరీరములుగలవారు, వారందఱును కలిసి త్వరలో ఇచ్చటికి వచ్చుటను నీవు కాంచగలవు.[1] (49)

ఓ పూజ్యురాలా! పర్వతములతో, మేఘములతో సమానులైన అసంఖ్యాకులైన వానరయోధుల సమూహములు లంకయందును, మలయపర్వత శిఖరములపైనను గర్జించుచుండుట శీఘ్రముగానే నీవు చూడగలవు. (50)

క్రూరమైన మన్మథబాణములతాకిడికిలోనైన ఆ శ్రీరాముడు సింహముచే పీడింపబడిన ఏనుగువలె శాంతిని పొందుటలేదు. (51)

ఓ సీతాదేవీ! ఇంక ఏడువవలదు, నీ మనస్సు శోకముచే వ్యాకులపాటును చెందకుండుగాక, ఇంద్రునితోగూడిన శచీదేవివలె నీవు నీభర్త రక్షణలోనేఉన్నావు. శ్రీరాముని కంటెను శ్రేష్ఠుడెవడు? లక్ష్మణస్వామికి సాటికాగల వాడెవ్వడు? అగ్నివాయువులవలె ఆ సోదరులు ఇద్దఱును నీకు అండగాగలరు. ఇంక చింతయెందులకు? (52-53)

రాక్షసుల సమూహములతోనిండి, అతిభయంకరమైన ఈ ప్రదేశమునందు నీవింక ఎంతోకాలము ఉండవలసిన పనిలేదు. నీ స్వామి అతిత్వరలోనే ఇచ్చటికి విచ్చేయును. నేను వెళ్లి శ్రీరామునితోగలిసి వచ్చువఱకు ఓపిక పట్టుము. (రావణుడు సపరివారముగాహతుడగుట నీవు తప్పక చూడగలవు.) (54)

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే సుందరకాండే ఏకోనచత్వారింశస్సర్గః (39)

వాల్మీకిమహర్షివిరచితమై ఆదికావ్యమైన శ్రీమద్రామాయణమునందలి సుందరకాండమునందు ఇది ముప్పదితొమ్మిదవసర్గము.

-- * * * --

1. శ్రీరామలక్ష్మణులు ఒంటరివారుగారు. వారిని వెన్నంటి నడచు మహావానరసైన్యము అపారమైనది, అజేయమైనది.

40. నలుబదియవ సర్గము

హనుమంతుని ద్వారా శ్రీరామునకు సీతాసందేశము - మారుతి ఆమెను ఓదార్చుట

శ్రుత్వా తు వచనం తస్య వాయుసూనోర్మహాత్మనః।
ఉవాచాత్మహితం వాక్యం సీతా సురసుతోపమా। 1

త్వాం దృష్ట్వా ప్రియవక్తారం సంప్రహృష్యామి వానర।
అర్ధసంజాత సస్యేవ వృష్టిం ప్రాప్య వసుంధరా। 2

యథా తం పురుషవ్యాఘ్రం గాత్రైశ్శోకాభికర్శితై :।
సంస్పృశేయం సకామాహం తథా కురు దయాం మయి। 3

అభిజ్ఞానం చ రామస్య దద్యా హరిగణోత్తమ।
క్షిప్తామిషీకాం కాకస్య కోపాదేకాక్షిశాతనీమ్। 4

మనశ్శిలాయాస్తిలకో గండపార్శ్వే నివేశితః।
త్వయా ప్రణష్టే తిలకే తం కిల స్మర్తుమర్హసి। 5

న వీర్యవాన్ కథం సీతాం హృతాం సమనుమన్యసే।
వసంతీం రక్షసాం మధ్యే మహేంద్రవరుణోపమః। 6

ఏష చూడామణిర్దివ్యో మయా సుపరిరక్షితః।
ఏతం దృష్ట్వా ప్రహృష్యామి వ్యసనే త్వామివానఘ। 7

ఏష నిర్యాతిత శ్శ్రీమాన్ మయా తే వారిసంభవః।
అతః పరం న శక్ష్యామి జీవితుం శోకలాలసా। 8

అసహ్యాని చ దుఃఖాని వాచశ్చ హృదయచ్ఛిదః।
రాక్షసీనాం సుఘోరాణాం త్వత్కృతే మర్షయామ్యహమ్। 9

ధారయిష్యామి మాసం తు జీవితం శత్రుసూదన।
మాసాదూర్ధ్వం న జీవిష్యే త్వయా హీనా నృపాత్మజ। 10

దివ్యభామినివంటిసీతాదేవి మహాత్ముడైన ఆ వాయుసూనుని మాటలనువిని, తనకు హితకరమైన వచనములను ఇట్లు పలికెను. (1)

ఓ వానరోత్తమా! పైరుసగమువఱకు పెఱిగియుండగా వర్షముపడగానే వికసించినభూమివలె ప్రియభాషివైన నిన్నుజూచి, నేను మిక్కిలిసంతోషపడుచున్నాను. (2)

శోకముచే నేను మిక్కిలి కృశించియున్నాను. ఎట్లైనను మహాపురుషుడైన నా స్వామితో స్పర్శసుఖమును పొందగోరుచున్నాను. నాయందు దయయుంచి, నామనోరథము ఈడేరునట్లు చూడుము. (3)

ఓ కపివరా! నాడు శ్రీరాముడు కోపోద్రిక్తుడై 'ఇషీకము' అను తృణమునుమంత్రించి, కాకియొక్క ఒకకన్నును తొలగించెను. ఆ కథను నా ప్రభువునకు ఆనవాలుగా తెలుపుము. (4)

"రామా! ఒకనాడు నానుదుట తిలకము చెదరగా నీవు మణిసిలగంధతిలకమును నుదుటిపై ఉంచుటకు మాఱుగా నా చెక్కిలిపై దిద్దితివి. ఆ విషయమును జ్ఞప్తికి దెచ్చుకొనుము. (5)

మహేంద్రునితో, వరుణునితో సమానమైన పరాక్రమము గలవాడవైనను నీ భార్యయైన సీత (నేను) రావణునిచే అపహరింపబడి, రాక్షసులమధ్య కాలము వెళ్లబుచ్చుచుండగా నీవెట్లు ఓర్చుకొనుచున్నావు. (6)

ఓ సత్పురుషా! ఈ దివ్యచూడామణిని నేను ఇంత వఱకును కాపాడుకొనుచువచ్చితిని, ఈ దుఃఖ సమయమునగూడ దీనిని చూచినప్పుడెల్ల నిన్నే దర్శించినట్లు సంతోషపడుచుంటిని. (7)

రత్నాకరమునందు[1] పుట్టి మిలమిలలాడుచున్న ఈ చూడామణిని నీకు పంపుచున్నాను. శోకమగ్నుడనైన నేను (ఇది లేకుండా) ఇక మీదట జీవించియుండజాలను- (8)

భయంకరులైన రాక్షసస్త్రీలు నాకు కలిగించిన దుఃఖములు భరింపరానివి, పలికినపలుకులు హృదయ విదారకములు, వాటిని అన్నింటిని నీకొఱకై (ఏనాటికైనను నీవువచ్చి నన్ను రక్షింతువను ఆశతో) ఇంతవఱకును సహించుచువచ్చితిని. (9)

ఓ శత్రుసంహారకా! ఒకనెలవఱకుమాత్రమే నా ప్రాణములను నిలుపుకొనియుందును. ఓ రాజకుమారా! నీవు రానిచో అటుపైన నా ప్రాణములు నిలువవు. (10)

---

1) రత్నాకరమునందు పుట్టిన ఈ చూడామణిని సముద్రుడు వరుణునకు ఇయ్యగా అతడు జనకునకు ఇచ్చెను. ఆ జనకమహారాజు ఆ మణిని తన భార్యద్వారా దశరథుని సమక్షమున సీతాదేవికి ఆమె వివాహకాలమున ఇచ్చెను-

ఘోరో రాక్షసరాజోఽయం దృష్టిశ్చ న సుఖా మయి।
త్వాం చ శ్రుత్వా విసృజ్యంతం న జీవేయమహం క్షణమ్। 11

రాక్షసరాజైన ఈ రావణుడు మిక్కిలి క్రూరుడు. వాని చూపులు నన్నెంతగానో బాధించుచున్నవి. నీవు వచ్చుట ఆలస్యమైనచో గడువునకు (నెలకు) పిమ్మట ఒక్కక్షణము గూడ ప్రాణములతో నుండజాలను." (11)

నైదేహ్యా వచనం శ్రుత్వా కరుణం సాశ్రుభాషితమ్।
అథాబ్రవీన్మహాతేజా హనుమాన్ మారుతాత్మజః। 12

మహాతేజశ్శాలియు, వాయుసూనుడును ఐన హనుమంతుడు, సీతాదేవి కన్నీరుగార్చుచు పలికిన దీన వచనములను విని, పిమ్మట ఇట్లు నుడివెను. (12)

త్వచ్ఛోకవిముఖో రామో దేవి సత్యేన తే శపే।
రామే దుఃఖాభిభూతే తు లక్ష్మణః పరితప్యతే। 13

ఓ సీతాదేవీ! శ్రీరాముడు నీ శోకములోమునిగి, సుఖ భోగములకు విముఖుడైయున్నాడు, 'ఇది సత్యము' అని శపథపూర్వకముగా తెలుపుచున్నాను! శ్రీరాముడు దుఃఖమగ్నుడగుటనుజూచి, లక్ష్మణుడును మిక్కిలి పరితపించుచున్నాడు. (13)

కథంచిద్భవతీ దృష్టా న కాలః పరిశోచితుమ్।
క్షమం ముహూర్తం దుఃఖానామ్ అంతం ద్రక్ష్యసి భామిని। 14

ఓ భామినీ! ఎట్టకేలకు నీవునాకు కనబడితివి. ఇది శోకింపవలసిన సమయముగాదు, ఇక ఈక్షణమునుండి నీ దుఃఖము దూరమైనట్లు భావింపుము. (14)

తావుభౌ పురుషవ్యాఘ్రౌ రాజపుత్రావరిందమౌ।
త్వద్దర్శనకృతోత్సాహౌ లంకాం భస్మీకరిష్యతః। 15

శత్రుసంహారకులు, మహాపురుషులు ఐన ఆ రాజకుమారులు ఇరువురును నీదర్శనమునకై ఆరాటపడుచున్నారు. ఈకారణముగా వారు లంకను భస్మమొనర్తురు. (15)

హత్వా తు సమరే క్రూరం రావణం సహబాంధవమ్।
రాఘవౌ త్వాం విశాలాక్షి స్వాం పురీం ప్రాపయిష్యతః। 16

ఓ విశాలాక్షీ! ఆ రామలక్ష్మణులు దుర్మార్గుడైన రావణుని బంధుమిత్రపరివారసహితముగా రణభూమికి బలియిచ్చి, నిన్ను అయోధ్యానగరమునకు తీసికొని వెళ్లెదరు. (16)

యత్తు రామో విజానీయాత్ అభిజ్ఞానమనిందితే।
ప్రీతిసంజననం తస్య భూయస్త్వం దాతుమర్హసి। 17

ఓ పూజ్యురాలా! శ్రీరామునకు సంతోషమును గూర్చునట్టి అయన గుర్తింపగల్గిన ఏదైన మఱియొక ఆనవాలును ఇమ్ము.(17)

సాబ్రవీద్దత్తమేవేతి మయాఽభిజ్ఞానముత్తమమ్।
ఏతదేవ హి రామస్య దృష్ట్వా మత్కేశభూషణమ్। 18

"ఓ వీరుడా! నేనిదివఱకే ఉత్తమమైన నా చూడామణిని ఆనవాలుగా ఇచ్చియున్నాను. ఓ హనుమంతుడా దీనిని చూచినపిమ్మట శ్రీరాముడు నీ మాటలను పూర్తిగా విశ్వసించును." అని సీతాదేవి పలికెను. (18)

శ్రద్ధేయం హనుమన్ వాక్యం తవ వీర భవిష్యతి।
స తం మణివరం గృహ్య శ్రీమాన్ ప్లవగసత్తమః। 19

సర్వశుభలక్షణసంపన్నుడైన ఆ వానరోత్తముడు ఆ మణిభూషణమును తీసికొని, సీతాదేవికి శిరసా ప్రణమిల్లి, వెళ్లుటకు ఉపక్రమించెను. (19)

ప్రణమ్య శిరసా దేవీం గమనాయోపచక్రమే।
తముత్పాతకృతోత్సాహమ్ అవేక్ష్య హరిపుంగవమ్। 20

ఎగురుటకుసిద్ధమైనవాడును, దేహమును పెంచుచున్న వాడును, మహావేగముగలవాడును ఐన ఆ వానరశ్రేష్ఠుని జూచి,

వర్ధమానం మహావేగమ్ ఉవాచ జనకాత్మజా।
అశ్రుపూర్ణముఖీ దీనా బాష్పగద్గదయా గిరా। 21

ఆ జానకి కన్నులలో అశ్రువులునిండగా, గద్గదస్వరముతో దీనముగా ఇట్లు నుడివెను. (20-21)

హనుమన్ సింహసంకాశౌ భ్రాతరౌ రామలక్ష్మణౌ।
సుగ్రీవం చ సహామాత్యం సర్వాన్ బ్రూయా హ్యనామయమ్। 22

"ఓ హనుమంతుడా! సింహపరాక్రములైన ఆ రామలక్ష్మణ సోదరులను, అమాత్యులతోగూడిన సుగ్రీవుని, తదితరులందఱిని కుశలప్రశ్నలతో అడిగినట్లు తెలుపుము. (22)

యథా చ స మహాబాహుః మాం తారయతి రాఘవః।
అస్మాద్దుఃఖాంబుసంరోధాత్ త్వం సమాధాతుమర్హసి। 23

ఆజానుబాహుడైన ఆ శ్రీరామచంద్రుడు నన్ను ఈ దుఃఖసాగరమునుండి గట్టెక్కించుటకు తగిన ఉపాయమును నీవే ఆలోచింపుము. (23)